ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం : fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

1-5-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 91 పేజీలు: 16 వెల: 6.50


**400 సీట్ల లక్ష్యం సాధిస్తాం: రాజ్‌నాథ్ సింగ్** 5లో

**కొవిషీల్డ్ సైడ్ ఎఫెక్ట్స్.. అంగీకరించిన ఆస్ట్రాజెనెకా**




# 'షణ్ముఖ' వ్యూహం

## టిడిపి-జనసేన-బిజెపి కూటమి ఉమ్మడి మేనిఫెస్టో విడుదల

యువతకు 20 లక్షల ఉద్యోగాలు
నిరుద్యోగులకు రూ.3వేలు భృతి
రైతులకు యేటా రూ.20వేల ఆర్థిక సాయం
మహిళలకు ఉచిత బస్సు
యేడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం
ప్రజారాజధానిగా అమరావతి పునర్నిర్మాణం
తెలుగుజాతికి పూర్వవైభవం కోసమే మూడు పార్టీలు జట్టుకట్టాం: చంద్రబాబు
భవిష్యత్ ఆకాంక్షలు సాకారం చేసేలా ఉమ్మడి మేనిఫెస్టో: పవన్


మంగళవారం ఉండవల్లిలో కూటమి ఉమ్మడి మేనిఫెస్టో విడుదల చేస్తున్న చంద్రబాబు, పవన్ కల్యాణ్, సిద్ధార్థనాథ్

**అమరావతి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి 'కూటమి' గా బరిలోకి దిగిన టిడిపి-జనసేన-బిజెపి పార్టీలు తమ ఎన్నికల మేనిఫెస్టోని విడుదల చేశాయి. మంగళవారం మధ్యాహ్నం ఉండవల్లిలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు నివాసంలో ఈ మూడు పార్టీల నేతలు కలిసి మేనిఫెస్టోను ఆవిష్కరించారు. జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్, బిజెపి సీనియర్ నేత సిద్ధార్థ్‌నాథ్ సింగ్‌తోపాటు ఆయా పార్టీల ముఖ్యనేతలు హాజరయ్యారు. ఈసందర్భంగా అగ్రనేతలు మాట్లాడుతూ, అభివృద్ధి,సంక్షేమం, సామాజిక న్యాయం కోసం 'సూపర్ సిక్స్' పేరుతో ఆరు హామీలను ప్రజల ముందుకు ఉంచటం జరిగిందన్నారు. జనసేన పార్టీ నాడు ప్రతిపాదించిన 'షణ్ముక వ్యూహం' అంశాలను పొందుపరిచామని, వాటిని ప్రజలందరూ ఆమోదించటం మరింత ప్రోత్సాహాన్నిచ్చిందని అన్నారు. ఈ మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలన్నింటినీ 'కూటమి' ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తుందని, కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వ సహకారంతో రాష్ట్రానికిఅవసరమైన నిధులను సాధించి రాష్ట్రపునర్నిర్మాణానికి కృషిచేస్తాని తెలిపారు.

టిడిపి అధినేత చంద్రబాబు మాటాడుతూ, రాష్ట్ర అభివృద్ధికి, తెలుగుజాతికి >>2


మంగళవారం టంగుటూరు సభలో మాట్లాడుతున్న సిఎం జగన్, హాజరైన ప్రజలు

# వారివి బోగస్ హామీలు

నాది ప్రోగ్రెస్ రిపోర్ట్.. చంద్రబాబుది బోగస్ రిపోర్టు
ఇచ్చిన ప్రతిహామీని నెరవేర్చాం
ఇంటింటి అభివృద్ధికి ఎంతో చేస్తున్నా..
టంగుటూరు ప్రచారంలో సిఎం జగన్

**ఒంగోలు, ప్రభాతవార్త:** అభివృద్ధి విషయంలో నాది ప్రోగ్రెస్ రిపోర్ట్.. చంద్రబాబుది బోగస్ రిపోర్ట్.. అలాంటి చంద్రబాబు అభివృద్ధి కింగ్ ఎలా అవుతాడని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ యుద్ధంలో అటువైపు ఉన్నది కౌరవ సైన్యం, దుష్టచతుష్టయం. చంద్రబాబుకు మద్దతుగా రెండు జాతీయ పార్టీలు, ఒక వదినమ్మ, ఒక దత్తపుత్రుడు, ఒక ఈనాడు, ఒక ఆంధ్రజ్యోతి, ఒక టీవీ5 వీరందరూ సరిపోరు అన్నట్లుగా కుట్రలు, కుతంత్రాలు, మోసాలు, అబద్ధాలు ఉన్నాయని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ప్రకాశం జిల్లా టంగుటూరులో ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1పేదవాడికి ఎప్పుడు ఎలాంటి మంచి చేసిన చరిత్ర లేని వీళ్ళంతా కూటమిగా మీ బిడ్డపై యుద్ధం చేస్తున్నారని అన్నారు. ప్రజలను మోసం చేసేందుకు సూపర్ సిక్స్, సూపర్ సెవెన్, ఇంటింటికి కేజీ బంగారం, బెంజీ కారు అంటున్నారు. మీ బిడ్డ నమ్ముకున్నది మిమ్మల్ని, పైనున్న దేవుడిని నమ్ముకున్నామన్నారు. మేనిఫెస్టోను బైబిల్, ఖురాన్, భగవద్గీతగా భావిస్తూ 99శాతం హామీలను అమలు చేసి మళ్ళీ ఆశీర్వాదం కోరడం కోసం మీ బిడ్డ మీ ముందుకు వచ్చారని అన్నారు. పేదలకు మరింత మంచి చేస్తూ ఇంటింటి అభివృద్ధి, పౌర సేవలు, ఇంటికే పథకాలు కొనసాగింపుగా వైఎస్సార్‌సీపీ 2024 మేనిఫెస్టోను రూపొందించామన్నారు. సినిమాకు వెళ్ళినప్పుడు హీరో మంచి చేస్తాడు కాబట్టి అందరికి నచ్చుతాడు. హీరోలా మానవత్వం ఉంది కాబట్టి నచ్చుతాడా, విలన్ ఎందుకని నచ్చడు అని ప్రశ్నించాడు. విలన్ మోసాలు, అబద్ధాలు, కుట్రలు చేస్తాడు కాబట్టి నచ్చడు, నిత్య జీవితంలో కూడా ఆలోచన చేయండి ఎవ్వరు విలన్, ఎవ్వరు హీరో అని. నాయకుడు అంటే ప్రజల్లో నమ్మకం ఉండాలి. ఒక మాట చెప్తే చేస్తాడనే నమ్మకం ఆ నాయకుడిపై ఉండాలన్నారు. ఈ 55నెలల కాలంలో సీఎంగా మీకు మంచి మీ అందరి సమక్షంలో ఒక వైపు ఉన్న మరో వైపు గతంలో 14 ఏళ్లు ముఖ్యమంత్రి చేసిన పేదలకు మేలు చేయని పెత్తందారి ఉన్నాడని ఆయన పేర్కొన్నారు. నేడు జరుగుతున్న ఎన్నికలు ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలు మాత్రమే కాదు. జగన్‌కు ఓటేస్తే పథకాలు కొనసాగింపు, చంద్రబాబుకు ఓటేస్తే పథకాలు ముగింపు అని అన్నారు. చందబ్రాబుకు ఓటేస్తే చంద్రముఖి లేస్తుందన్నారు. ఐదేళ్ల మీ రక్తం తాగుతుందని అన్నారు. ఇక ఎవరు వంచన చేసేవారో, ఎవ్వరు న్యాయం చేశారో చూద్దామా అని అడుగుతున్నా. 2014లో జాబ్ రావాలంటే బాబు రావాలని చంద్రబాబు చెప్పిన మాటలు విని ఓటేస్తే ఏమి జరిగిందని ఆయననిలదీశారు. మేము అధికారంలోకి >>2

## నేటి నుంచి 3రోజులు

# వృద్ధులకు పెన్షన్లు పంపిణీ

డిబిటి ద్వారా బ్యాంకు ఖాతాలు లేదా ఇంటివద్ద అందజేత

**విజయవాడ,ఏప్రిల్30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఎన్నికల కమీషన్ ఆదేశాలు, మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రభుత్వం మే 1 నుంచి మూడు రోజుల పాటు పెన్షన్లు పంపిణీ చేయనున్నారు.పెన్షన్లు సాధ్యమైనంత వరకు డిబిటీ ఖాతాల్లో, సాంకేతికం శాల ఉంటే ఇంటి వద్దకు వెళ్ళి ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది.ఎవ్వరు ఎండన పడి పెన్షన్లు కోసం సచివాలయాలకు రావద్దని ప్రభుత్వ ఉత్తర్వుల్లో స్పష్టం చేసారు.ఉదయం 8.30 గంటల నుంచి 11గంటలలోపు డీబీటీ అకౌంట్లలో పెన్షన్ డబ్బులను జమచేయనున్నారు. మే 1న పెన్షన్లు లబ్దిదారుల బ్యాంక్ ఖాతాల్లోకి జమచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.సీఈసీ ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు సంబంధించిన ఆదేశాలు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. డీబీటీ పంపిణిలో ఎవరికైనా మిస్ అయితే 3న ఫించను డబ్బులను ఇంటికి తీసుకుని వెళ్ళి డబ్బులను అందజేస్తారు.వృద్దులు, వితంతువులు, దివ్యాంగులు, బ్యాంకు అకౌంటు ఆధార్ లింక్‌కాని వారికి ఇంటి వద్దకు పెన్షన్ పంపిణీ చేయనున్నారు.ఏపీలో 65 లక్షల 49వేల864 మంది పెన్షనర్లు ఉన్నారు. వాకిలొ 48లక్షల 92వవేల 503 మందికి బ్యాంకుల్లో జమచేయనున్నారు. మిగిలిన వాళ్ళకు ఇంటి వద్దకే పెన్షనులు అందజేస్తారు.ఇంతకు ముందు వాలంటీర్లు ఇంటి వద్దకే వెళ్ళి పెన్షన్లు అందజేసేవారు. కొంతమంది సామాజిక వాదులు ఎన్నికల సమయంలో >>2

# పవన్‌ను పిఠాపురంలో ఓడిస్తా

లేకుంటే పేరు మార్చుకుంటా
రాష్ట్రం చంద్రబాబు తాత జాగీరు కాదు..
తుని రైలు ఘటనకు చంద్రబాబే కారణం
మాజీ మంత్రి ముద్రగడ సవాల్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, కిర్లంపూడి / గండేపల్లి, ఏప్రియల్ 30, ప్రభాతవార్త :** పిఠాపురంలో పవన్ కళ్యాణ్‌ను ఓడిస్తానని లేకుంటే తన పేరును మార్చుకుంటానని, రాష్ట్రం చంద్రబాబు తాత జాగీరు కాదని, తుని రైలు సంఘటనకు చంద్రబాబే కారణమంటూ మాజీ మంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్రగడ పద్మనాభం సవాల్ విసిరారు.కాకినాడ జిల్లా కిర్లంపూడి ముద్రగడ స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. విషయం మీద అవగాహన లేక తెలుసుకోవడానికి ఖాళీ లేక పవన్ కళ్యాణ్ ఏవేవో మాట్లాడుతున్నారని విమర్శించారు. తుని రైలు దహనం జరిగినప్పుడు నీ పక్కన ఉన్న నెహ్రూ వైసీపీలోనే ఉన్నారని తెలుసుకోవాలన్నారు. తుని రైలు సంఘటనకి చంద్రబాబే కారణమని పవన్ కళ్యాణ్ తెలుసుకోవాలన్నారు. నన్ను తీహార్ జైలుకి పంపించాలని చంద్రబాబు ప్రయత్నం చేశారన్నారు. నేను చవటను దద్దమ్మను కాపులు కోసం నువ్వు ఎందుకు రోడ్డు ఎక్కలేదు పవన్ కళ్యాణ్ నాపై తప్పుడు మాటలు మాట్లాడుతున్నారన్నారు. నోటికి ఏది వస్తే అది మాట్లాడటం సభ్యత కాదన్నారు. వైసీపీ కాపు ఎమ్మెల్యేలను తిట్టడానికి పవన్‌కి హక్కేంటి అని ముద్రగడ ప్రశ్నించారు. కాపు ఉద్యమానికి ఎప్పుడు మద్దతు ఎందుకు ఇవ్వలేదని పవన్‌ని ముద్రగడ ప్రశ్నించారు. పవన్‌ను పిఠాపురంలో నేను ఓడించకపోతే నాపేరు పద్మనాభం కాదు పద్మనాభరెడ్డిగా మార్చుకుంటానని సవాల్ విసిరారు. ఎమ్మెల్యే పదవి కోసం హైదరాబాద్ నుంచి పిఠాపురం ఎందుకు పారిపోయి వచ్చారు.. అసలు పవన్ కళ్యాణ్ అడ్రెస్ ఏంటి ఎక్కడ పుట్టాడు.. తెలంగాణాలో మీరు పెట్టిన అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలిచారు కదా.. సినిమాలలో నటించండి రాజకీయాల్లో కాదు అంటూ వ్యంగ్యంగా విమర్శించారు. నీ పార్టీ త్వరలో ప్యాకప్ అవుతుందన్నారు. పిఠాపురంలో నిన్ను తన్ని తరిమేస్తారని, సినిమా వాళ్ళు ఎప్పుడైనా ప్రజలను అక్కున చేర్చుకున్నారా అని ప్రశ్నించారు. ఉప్మా, కాఫీ అని నన్ను పవన్ అవమానిస్తున్నారన్నారు. గౌరవం చేయడం మా అలవాటు సిగ్గు లేదా అలా అనడానికి నీ ఇంట్లో ఎప్పుడైనా ఎవరికి అయినా కనీసం కాఫీ ఇచ్చారా అని ప్రశ్నించారు. 1978లో చంద్రబాబు నేను ఒకేసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి వెళ్లామన్నారు. 78లో చంద్రబాబు శిథిలమైన పెంకుటిల్లుకు మరమ్మతులు చేయించడానికి కూడా మీకు డబ్బులు లేవు కదా ఆ సంగతి మర్చిపోయారా.. అప్పుడున్న పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఇప్పుడున్న పరిస్థితి మీకు అప్పుడున్న ఆస్తులు ఎంత ఇప్పుడున్న ఆస్తులు ఎంత వివరాలు తెలియజేయగలరని ముద్రగడ చంద్రబాబుకు సవాల్ విసిరారు.

ఈ మీడియా సమావేశంలో తనయుడు ముద్రగడ గిరిబాబు, గౌతు స్వామి, గణేశుల లచ్చబాబు, గోపు చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.


మంగళవారం కిర్లంపూడిలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ముద్రగడ

# 'గాజు గ్లాసు'పై హైకోర్టుకు జనసేన

## ఇండిపెండెంట్లకు ఆగుర్తు ఇవ్వొద్దని అభ్యర్థన

## విచారణ నేటికి వాయిదా

**విజయవాడ,ఏప్రిల్30,ప్రభాతవార్తప్రతినిధి:** స్వతంత్ర అభ్యర్థులకు తమ పార్టీకి కామన్ సింబల్‌గా కేటాయించిన గాజు గ్లాసు గుర్తును ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ జనసేన పార్టీ ఏపీ హైకోర్టులో పిటిషన్ వేసింది.దీనిపై స్పందించిన హైకోర్టు పిటిషన్‌పై మంగళవారం విచారణ చేపట్టింది.విచారణ సందర్భంలో ఎన్నికల కమీషన్ తరపు న్యాయవాది ఈ గుర్తుపై ఈసీ మరో 24గంటల్లో నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు.దాంతో హైకోర్టు విచారణను బుధవారానికి వాయిదా వేసింది.ఎన్నికల సంఘం తమ పార్టీకి కామన్ సింబల్ గాజు గ్లాసును కేటాయించిందని జనసేనపార్టీ ప్రధాన కార్యదర్శి తరపున దాఖలు చేసిన పిటిషన్‌లో పేర్కొన్నారు.ఆ పార్టీ న్యాయవాది కోర్టులో ఆదివారం ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. తెలుగుదేశం పార్టీ,భారతీయ జనతాపార్టీ పొత్తులో ఉన్న కారణంగా ,ఈ గుర్తును స్వతంత్ర అభ్యర్థులకు కేటాయించటం వల్ల కూటమి నష్టం వస్తుందన్నారు.ఈ వాదన సందర్భంలో జనసేన ఇచ్చిన అభ్యర్థనపై 24 గంటల్లో ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంటుందని ఈసీ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు.దీన్ని పరిగణనలో తీసుకున్న న్యాయస్థానం తదుపరి విచారణను బుధవారానికి వాయిదా వేసింది.ఈ వ్యాజ్యంలో తెలుగుదేశం పార్టీ సైతం వాదనలు వినిపించేందుకు అనుబంధ పిటిషన్ వేసింది.జనసేన పోటీలో లేని పలు శాసనసభ,లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో స్వతంత్ర అభ్యర్థులకు ఎన్నికల సంఘం "గాజు గ్లాసు" గుర్తు కేటాయించింది. తెలుగుదేశం పార్టీ, భారతీయ జనతా పార్టీ పొత్తులో భాగంగా జనసేన 21,శాసనసభ స్థానాలను, 2 రెండులోక్‌సభ స్థానాల్లో పోటీ చేస్తోంది.ఆ పార్టీ బరిలో లేని నియోజకవర్గాల్లో గాజు గ్లాసు గుర్తును ఎన్నికల సంఘం ఫ్రీ సింబల్స్ జాబితాలో పెట్టి, స్వతంత్ర అభ్యర్థులకు కేటాయించింది.

## కుటుంబ సభ్యులను హత్యచేసి

# వైద్యుని ఆత్మహత్య

## విజయవాడలో విషాదం

**విజయవాడ,ఏప్రిల్30,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలోని గురునానక్ నగర్‌లో మంగళవారం దారుణ ఘటన చోటుచేసుకుంది. ఎటువంటి ఆర్థిక ఇక్కట్లు,ఇబ్బందులు ఎదురైనాయో, అసలు కారణం ఎంటో ఏమో తెలియదు గానీ..ఓ డాక్టర్ తనతోపాటు మొత్తం కుటుంబం సభ్యులను హత్య చేసాడు.తరువాత తాను ఆత్మహత్యకు చేసుకున్నాడు,ఈ ఘటన పలువురిని ఆవేదనకు,విస్మయానికి గురిచేసింది. మృతుల్లో భార్యా భర్త, ఇద్దరు పిల్లలు, ఒక వృద్ధురాలు ఉన్నట్లు గుర్తించారు.వివరాల్లో కెళ్ళితే స్థానిక గురునానక్ నగర్‌లో నివాసముంటున్న ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ శ్రీనివాస్(40) కుటుంబ సభ్యులను హత్య చేసి అనంతరం ఆత్యహత్య >>2

# 'హోదా' ఇచ్చేదాకా వదలను

## యేటా జాబ్ క్యాలెండర్ ఏదీ?, ఒక బిడ్డకు అమ్మఒడి ఇస్తే మిగిలిన బిడ్డలను చదువుకు దూరం చేయాలా?: అంబాజీపేటలో పిసిసి చీఫ్ షర్మిల

**అంబాజీపేట,ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** విద్యా ప్రోత్సాహంలో బాగంగా ప్రతీ ఇంటిలో ఎంతమంది విద్యార్థులంటే అంతమందికి అమ్మఒడి పథకాన్ని వర్తింపచేస్తామని 2019 ఎన్నికల సమయంలో వైఎస్సార్‌సీపీ అద్యక్షులు జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీని వైసీపీ ప్రభుత్వం చేపట్టాక విస్మరించారని ఏపీసీసీ అద్యక్షురాలు వైఎస్. షర్మిల వైసీపీ ప్రభుత్వంను ఘాటుగా విమర్శించారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం అంబాజీపేటలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో వైఎస్.షర్మిల పాల్గొన్నారు.స్థానిక నాలుగురోడ్ల సెంటర్‌లో ప్రత్యేక వాహనంపై నుండి పి.గన్నవరం కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొండేటి చిట్టిబాబు,అమలాపురం పార్లమెంటు అభ్యర్థి జంగా గౌతమ్‌లతో కలిసి ప్రజలనుద్దేశించి షర్మిల ప్రసంగించారు.అమ్మఒడి పథకం ద్వారా విద్యార్థుల తల్లుల ఖాతాలో డబ్బులు వేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న వైసీపీ ప్రభుత్వం,ఒక ఇంటిలో >>2


అంబాజీపేటలో మాట్లాడుతున్న షర్మిల

# 'షణ్ముఖ' వ్యూహం

>> పూర్వవైభవం తీసుకురావాలనే ధ్యేయంతోనే మూడు పార్టీలుకలిసి కూటమిగా జట్టుకట్టామని తెలిపారు. రాష్ట్రాన్ని పునర్నిర్మాణంలో కాపాడుకోవడంతోపాటు పేద ప్రజల సంక్షేమం ముఖ్యఉద్దేశ్యంతోనే 'సూపర్ సిక్స్' పథకాలతో ప్రజల ముందుకు కొచ్చినట్టు పేర్కొన్నారు. జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ మాట్లాడుతూ, భవిష్యత్ ఆకాంక్షలను సాకారం చేసేవిధంగా తమ కూటమి మేనిఫెస్టోను రూపొందించినట్టు చెప్పారు. రాష్ట్రంలో విధ్వంస పాలన సాగుతోందని, రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు, అరాచక పాలనను ఇంటికి పంపించేందుకు 'ఉమ్మడి' కూటమి ముందుకు వచ్చిందన్నారు. రైతుల ఆత్మ హత్యల్లో రాష్ట్రం మూడవ స్థానంలో ఉందనిచెబుతూ, పోలవరం ప్రాజెక్టులను వైఎస్సార్సీపీ ప్రభుత్వం గోదావరిలో ముంచేసిందన్నారు. అదేవిధంగా ప్రజారాజధాని అయిన అమరావతిని విధ్వంసం చేసిందన్నారు. ప్రభుత్వం వందకు పైగా సంక్షేమ కార్యక్రమాలను రద్దుచేసిందని, పేదల లక్షలాది ఎకరాల భూములు, ఆస్తులను కబ్జా చేసిందన్నారు. అంతేకాకుండా స్థానిక సంస్థలకు కేంద్రం ఇచ్చి రూ.12వేల కోట్లను మళ్లించారని దుయ్యబట్టారు.

**టిడిపి-జనసేన-బిజెపి ఉమ్మడి 'కూటమి' మేనిఫెస్టోలో ప్రధానంగా అంశాలు ఇలా ఉన్నాయి.**

**సూపర్ సిక్స్:** యువతకు 20 లక్షల ఉద్యోగాలు, నెలకు రూ.3వేల నిరుద్యోగ భృతి. పాఠశాలకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15,000 ఇవ్వనున్నట్టు కూటమి తన మేనిఫెస్టోలో పేర్కొంది.. అదే విధంగా ప్రతి రైతుకు ఏటా రూ.20వేల ఆర్థికసాయం, ప్రతి మహిళలకు నెలకు రూ.1500 (19 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వరకు), ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా 3 వంట గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రకటించారు.

**సూపర్ సిక్స్ 2.0/ 'షణ్ముక వ్యూహం':** ఇంటింటికీ కుళాయికనెక్షన్, పూర్ టు రిచ్ పథకం కింద పేదలను సంపన్నులను చేసే దిశగా, పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్టనర్‌షిప్ (పి4) పథకాలు అమలు చేస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా స్కిల్ సెన్సస్ చేపట్టి తద్వారా ప్రజల నైపుణ్యత స్థాయిని పెంచేలామని మేనిఫెస్టోలో పేర్కొన్నారు. అదేవిధంగా సౌభాగ్యపథం పథకం కింద చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు, అంకుర సంస్థలకు ప్రాజెక్టు వ్యయంలో గరిష్ఠంగా రూ.10లక్షల వరకు సబ్సిడీ ఇస్తామన్నారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తిని త్వరితగతిన పెంచటానికి పటిష్ఠమైన చర్యలు తీసుకుంటామని పొందుపరిచారు.. అదేవిధంగా ప్రజారాజధాని అమరావతి నిర్మాణాన్ని కొనసాగిస్తూ అన్ని ప్రాంతాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు.

**యువత సంక్షేమం:** రాష్ట్రంలో యువత సంక్షేమానికి తమ మేనిఫెస్టోలో పెద్దపీట వేశామని టిడిపి-జనసేన-బిజెపి కూటమి ప్రకటించింది. ముఖ్యంగా మెగా డిఎస్సీ, ఏటా జాబ్ క్యాలెండ్ అందిస్తామని పేర్కొంది. ఉత్తరాంధ్ర, కోస్తా,రాయలసీమ ప్రాంతాల అభివృద్ధి, ఉద్యోగ కల్పనకు ప్రత్యేక ఎంప్లాయ్‌మెంట్ జోన్‌లఏర్పాటు, అత్యధిక ఉద్యోగ కల్పన చేసే ఎంఎస్ఎంఇ సెక్టార్‌కు ప్రోత్సాహకాలు, మూతబడ్డ ప్రతి నైపుణ్య శిక్షణా కేంద్రాల పున:ప్రారంభం-విస్తరణ ఉంటుందన్నారు. పరిశ్రమల అవరసాలకు అనుగుణంగా యవతకు నైపుణ్యశిక్షణ అందించి ఉద్యోగాలు కల్పిస్తామని పేర్కొన్నారు.

**క్రీడలు:** ప్రపంచస్థాయి క్రీడా మౌలిక సదుపాయాలు అభివృద్ధి పరిచి, రాష్ట్ర యువతను అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దటం, భవిష్యత్‌లో జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీలకు రాష్ట్రాన్ని వేదికగా మారుస్తామన్నారు.

**డిజిటల్ లైబ్రరీలు:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పరీక్షలకు ప్రిపేర్ కావటం కోసం డిజిటల్ లైబ్రరీల స్థాపన ఉంటుందన్నారు. ఎన్డీయే ప్రభుత్వం తెచ్చిన 10శాతం ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లను అమలు చేస్తామని, ప్రతి 5 ఏళ్లకు ఒకసారి ఆర్థిక సర్వే చేసి రిజర్వేషన్ల అమలు చేస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్నారు.

బిసి డిక్లరేషన్: బీసీలకు 50 సంవత్సరాలకే నెలకు రూ.4వేల పెన్షన్, బీసల రక్షణ కోసం ప్రత్యేక చట్టం, బీసీ సబ్‌ప్లాన్ ద్వారా ఐదేళ్లలోరూ.లక్షన్నర కోట్లు ఖర్చుచేస్తామని తెలిపారు.

**బిసీలకు రాజకీయ ప్రాధాన్యత:** స్థానిక సంస్థలు, నామినేటెడ్ పదవుల్లో 34శాతం రిజర్వేషన్, చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ కోసం తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తామని తెలిపారు. తక్కువ జనాభాతో , ఎన్నికల్లో పోటీ చేయలేని వర్గాలకు నామినేటెడ్ ద్వారా రాజకీయ భాగస్వామ్యం కల్పిస్తామని తెలిపారు. అదేవిధంగా దామాషా ప్రకారం కార్పొరేషన్లకు నిధులు, స్వయం ఉపాధికి ఐదేళ్లలో రూ.10వేల కోట్లు వ్యయం, రూ.5వేల కోట్లతో 'ఆదరణ' పథకం పునరుద్ధరణ వంటి అంశాలను పేర్కొన్నారు. అంతేకాకుండా శాశ్వత కుల ధృవీకరణ పత్రాలు జారీ, యాదవ/కురుబ వర్గాలకు అత్యాధునిక ప్రమాణాలతో గొర్రెల పెంపకం యూనిట్లు స్థాపనకు రాయితీలు, గొర్రెలు, మేకల పెంపకం యూనిట్‌లకు బీమా సౌకర్యం వర్తింపజేయనున్నట్టు ప్రకటించారు.

**మహిళా సంక్షేమం:** స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలను రూ.3లక్షల నుంచి రూ.10 లక్షల వరకు పెంపుదల. ప్రత్యేక పథకం ద్వారా పి4 మోడల్‌లో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయటానికి చర్యలు. అంగన్‌వాడీ కార్యకర్తలకు సుప్రీం కోర్టు తీర్పు మేరకు గ్రాట్యూటీ చెల్లింపు, ఆశా వర్కర్లకు కనీస వేతనం పెంపుదిశగా చర్యలు. ఉద్యోగాలు చేసే మహిళలకు హాస్టల్ వసతి కల్పన, విద్యార్థినులకు 'కలలకు రెక్కలు' పథకం ద్వారా రుణాలు, పండుగ కానుకలు పెళ్లి కానుకలు పునరుద్ధరణ వంటి అంశాలన పొందుపరిచారు.

**అగ్రవర్ణ పేదల సంక్షేమం:** కమ్మ, రెడ్డి, వెలమ ఇతర అగ్రకుల కార్పొరేషన్‌లకు తగువిధంగా నిధులు కేటాయించి వారి సాధికారత, అభివృద్ధికి చర్యలు

**ఎక్స్‌సర్వీస్‌మెన్ సంక్షేమానికి ప్రత్యేక చొరవ:** ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఎక్స్‌సర్వీస్‌మెన్ సంక్షేమానికి కృషి, సమస్యలకు పరిష్కారం.

**సామాజిక భద్రత పింఛన్లు పెంపు:** రూ.3వేల నుంచి రూ.4వేలక పెంపుదల, ఏప్రిల్ 2024 నుంచి అమలు. దివ్యాంగుల పింఛన్ రూ.6వేలకు పెంపుదల, పూర్తిస్థాయిలోవైకల్యానికి గురైనవారికి నెలకు రూ.15వేల పింఛన్, కిడ్నీ, తలసీమియా వంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులకు నెలకు రూ.10వేల పింఛన్.

**పేదలందరికీ నాణ్యమైన ఇళ్లు:** గృహనిర్మాణానికి పట్టణాల్లో 2సెంట్లు, గ్రామాల్లో 4 సెంట్ల స్థలం మంజూరు. ఇప్పటి వరకు మంజైరై పట్టాలు పొందినవారికి ప్రభుత్వం నుంచి. పక్కా ఇళ్ల నిర్మాణం

**ప్రజారాజధానిగా అమరావతి పునర్నిర్మాణం:** నవ్యాంధ్ర ప్రగతికి దోహదం చేసే రాజధాని అమరావతి పునర్నిర్మాణానికి పటిష్టమైన చర్యలు, ఆర్థిక ప్రగతికి చేయూత నివ్వనున్నట్టు ప్రకటించారు. అంతేకాకుండా మౌలిక వసతుల కల్పన,పారిశ్రామికీకరణ, పెట్టుబడులు, పర్యాటకం,ఫుడ్ ప్రాసెసింగ్, దేవాలయాలు-బ్రాహ్మణుల సంక్షేమం, ఆక్వా రంగం, సమగ్రాభివృద్ధి, ఉత్తరాంధ్ర, రాయలసీమ అభివృద్ధికి చర్యలు , పంచాయతీరాజ్ డిక్లరేషన్, జర్నలిస్టుల సంక్షేమం, న్యాయవాదులు, అగ్రిగోల్డ్ ఆస్తుల అమ్మి బాధితులకు అందేలా చర్యలు, గుడ్ గవర్నెన్స్ వంటి అంశాలను టిడిపి-జనసేన-బిజెపి తమ ఉమ్మడి కూటమి మేనిఫెస్టోలో ప్రస్తావించింది.



మంగళవారం అల్లాదుర్గం సభలో మోడీకి జ్ఞాపికను అందజేస్తున్న బిబి పాటిల్. చిత్రంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, లక్ష్మణ్ తదితరులు

# వారివి బోగస్ హామీలు

>> వచ్చిన తరువాత ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చామని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మొత్తం 4లక్షల ఉద్యోగాలు ఇస్తే మేము వచ్చిన తరువాత 2లక్షల 30వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. బాబు రిపోర్టు బోగస్ కాదా అని అడుగుతున్నా. రైతు రుణమాఫీపై తొలి సంతకం అన్నాడు, బ్యాంకులలో పెట్టిన బంగారం వేలం వేయించాడని ఆయన పేర్కొన్నారు. ఇన్‌టైమ్‌లో రైతులకు ఏ ఒక్క మంచి పని అయినా చేశాడా అని నిలదీశాడు. వ్యవసాయం దండగా అని చెప్పింది చంద్రబాబు కాదా అని ప్రశ్నించారు. రైతులకు ఉచిత కరెంటు ఇస్తే ఆ తీగలమీద బట్టలు ఆరేసుకోవాలని చెప్పిన మాటలు చంద్రబాబు కాదా అని ప్రశ్నల వర్షం కురిపించారు. పెట్టుబడికి సాయంగా, రైతులకు అండగా ఉన్నామన్నారు. పగటి పూట రైతులకు తొమ్మిది గంటలు ఉచిత విద్యుత్ అందిస్తామని అన్నారు. చంద్రబాబునాయుడు చేసిన అభివృద్ధి ఏమైనా కనిపిస్తుందా అని ప్రశ్నించారు. గ్రామ స్వరాజ్యానికి అద్దం చెప్తూ సచివాలయాలు కట్టింది ఎవరు అని అడుగుతున్నా, ప్రతి గ్రామానికి ఫైబర్ గ్రిడ్, డిజిటల్ లైబ్రరీ, నాడు-నేడుతో బడులు, ఆసుపత్రులు బాగుపడ్డాయని జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు వైసీపీ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సురేష్, మాజీ మంత్రి, ఒంగోలు వైసీపీ అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకర్, వేమూరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ తలసీల రఘురాం తదితరులు ఉన్నారు.

## నేడు చీరాల, గుంటూరులో చంద్రబాబు 'ప్రజాగళం'

**అమరావతి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్నికల ప్రచార పర్యటనల్లో భాగంగా టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు బుధవారం చీరాల, గుంటూరు-1, గుంటూరు-2 అసెంబ్లీ నియోజకవర్గాల్లో జరిగే సభల్లో పాల్గొనున్నారు. ఉదయం చీరాలలో ప్రజాగళం సభలో బాబు ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. సాయంత్రం గుంటూరు పశ్చిమ, గుంటూరు తూర్పు నియోజకవర్గాల్లో సభలో సభలో చంద్రబాబు పాల్గొంటారు.. ఈసందర్భంగా గుంటూరు సిటీలో రోడ్‌షోలు అనంతరం జిన్నాటవర్ సెంటర్‌లో 'ప్రజాగళం' బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడతారు.

# 'హోదా' ఇచ్చేదాకా వదలను

>> ఒక బిడ్డకే పథకం వర్తింపజేస్తున్నారని,మిగిలిన బిడ్డలను చదువులకు దూరం చెయ్యాలాని ప్రశ్నించారు.మిగిలిన బిడ్డలను జగన్‌కు దత్తత ఇస్తే ఆయనే చదివిస్తారని హేళనచేసారు.రాష్ట్రాన్ని మద్యాంధ్రప్రదేశ్‌గా మార్చేసారని,2024 ఎన్నికల నాటికి రాష్ట్రంలో మద్యంను పూర్తిగా నిషేదిస్తామని,అలాకాని పక్షంలో ఓట్లు అడిగే ప్రసక్తేలేదని ప్రకటించిన సీఎం జగన్మోహన్‌రెడ్డిని ప్రజలే ప్రశ్నించాల న్నారు. కల్తీ మద్యంతో ఎంతోమంది అనారోగ్యం పాలవుతున్నారన్నారు.నూతన రాష్ట్రం ఏర్పడి పదేళ్ళుగా గడిచినా చంద్రబాబునాయుడు,జగన్మోహన్‌రెడ్డిలు చెరో ఐదేళ్ళ పాలనలో ప్రత్యేకహోదా కోసం పాటుపడలేదన్నారు.రాష్ట్రంలో విచిత్రమైన ట్రయాంగిల్ లవ్ స్టోరీ నడుస్తోందని,చంద్రబాబు,జగన్‌లు మోడీతో అంటకాగుతున్నారని షర్మిల విమర్శించారు. కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం కనుసన్నల్లో టీడీపీ,వైసీపీలు పని చేస్తున్నాయని,వీటిలో ఎవరికి ఓటు వేసినా బీజేపీకే వేసినట్లన్నారు.బీజేపీతో రాష్ట్రానికి ప్రత్యేక హోదా,పోలవరం ప్రాజెక్టు నిర్మాణం,రాజధాని ఏర్పాటు జరగవని,కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు.రాష్ట్రానికి ప్రత్యేకహోదా సాధించేంతవరకు వదిలే ప్రసక్తేలేదని షర్మిల అన్నారు.23 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలకు మెగా డీఎస్సీ వేస్తామని,నాలుగున్నరేళ్ళు ఊరించి 6 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలకు దగా డీఎస్సీవేసారని వైసీపీ ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పించారు.రాజన్నరాజ్యం కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని,అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసిన వైసీపీ ప్రభుత్వానికి మరోసారి ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు.ప్రతీ ఏటా జాబ్ క్యాలెండర్ అని చెప్పి నిండా ముంచారన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారం చేపడితే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీతో పాటు,పంటలకు కొత్త మద్దతు ధర,వ్యవసాయ పెట్టుబడిపై 50 శాతం లాభంతో కూడిన మద్దతు ధరను అందిస్తామని షర్మిల తెలిపారు.ఉపాధి హామీ పథకం కాంగ్రెస్‌పార్టీయే ప్రారంబించిందని,ఉపాది కూలీలకు రోజువారి వేతనం రూ.400లు వచ్చేలా కృషి,రూ.5 లక్షలతో పక్కా ఇళ్ళు నిర్మాణం,ప్రతీ కుటుంబానికి నెలకు రూ.8,333లతో ఏడాదికి ఒక లక్ష,ఐదేళ్ళకు 5 లక్షలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.దళితులపై దాడులు,హత్యలు చేసినవారిని,చిన్నాన్నను హత్య చేసినవారిని జగన్మోహన్‌రెడ్డి అక్కున చేర్చుకున్నారని ఆరోపించారు.ఇసుక, మట్టి,గనులు దోసుకునేవారికి అండగా నిలుస్తున్నారని ఆరోపించారు.వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వంలో ఫీజు రీఎంబర్స్‌మెంట్,పేదలకు పక్కా ఇళ్ళు,ఆరోగ్యశ్రీ వంటి ఎన్నో పథకాలను అమలుచేసి ప్రజల ఆదరణను అందుకున్నారన్నారు.రాజన్న పాలన అందించేందుకు రాజన్న బిడ్డ షర్మిల మీముందుకు వచ్చిందని,కాంగ్రెస్‌పార్టీని ఆదరించాలని కోరారు.పి.గన్నవరం నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి కొండేటి చిట్టిబాబు,అమలాపురం పార్లమెంటు అభ్యర్థి జంగా గౌతమ్‌లను హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మండపేట, అమలాపురం,ముమ్మిడివరం, రాజోలు,కొత్తపేట,రామచంద్రాపురం ఎమ్మెల్యే అభ్యర్థులు కామన ప్రభాకరరావు,అయితాత్తుల సుభాషిని,పాలెపు ధర్మారావు,సరెళ్ళ ప్రశన్నకుమార్,రౌతు ఈశ్వరరావు,కోట శ్రీనివాసరావు,నాయకులు గిడుగు రుద్రరాజు,ఎండీ.ఆరిఫ్,నెల్లి వెంకటరమణ,చిట్టాల రామజోగేశ్వరరావు,అప్పన శ్రీరామకృష్ణ,శాస్త్రి,ములపర్తి మోహన్‌రావు,ఎండీ ఉస్మాయిల్,ఆదుర్తి నారాయణ మూర్తి,నాగవరపు నాగరాజు,నేతల నాగరాజు,కొండేటి వెంకటేశ్వరరావు,వాసర్ల మరిడి,అంటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**SINGAM KUIL GREEN TUESDAY**
**DrawDate on:30/04/24**

| DAY - SINGAM SERIES Dr No:237 | DAY - KUIL SERIES Dr No:237 |
|---|---|
| 1st Prize Rs.100000/- 216952 | 1st Prize Rs.100000/- 197813 |
| 2nd Prize Rs.7000/- 61898 | 2nd Prize Rs.7000/- 78792 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15667 40104 59572 75129 75856 | 35284 56976 58815 59160 59586 |
| 77802 77853 79048 89088 96996 | 60118 63864 69473 89485 97517 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1431 2716 2944 3469 4151 4788 5391 | 2669 3422 5117 6056 6834 6853 7633 |
| 7288 8668 9446 | 8225 8344 8789 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1472 1985 3822 4657 6496 7423 7493 | 1775 1901 2619 3640 5571 7240 7499 |
| 8645 9574 9959 | 8204 8546 9334 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0324 1510 2885 3744 5163 7062 9141 | 0044 1142 2320 3424 5167 6830 9184 |
| 0375 1564 3012 3762 5235 7158 9280 | 0071 1252 2479 3482 5532 6941 9289 |
| 0451 1614 3027 3784 5268 7276 9290 | 0097 1268 2498 3491 5641 7190 9331 |
| 0569 1882 3051 3925 5359 7608 9369 | 0205 1324 2512 3528 5706 7364 9459 |
| 0620 1920 3106 3963 5383 7685 9697 | 0279 1377 2766 3532 5806 7370 9680 |
| 0708 1968 3170 3972 5616 7982 9714 | 0325 1482 2792 3625 5893 7471 9845 |
| 0728 1980 3362 4001 5662 8109 9734 | 0341 1502 2868 3761 6015 7516 9913 |
| 0813 2048 3436 4058 5883 8114 9795 | 0412 1515 2896 4121 6094 7545 9967 |
| 0847 2155 3437 4114 6185 8141 9945 | 0506 1604 2968 4173 6280 7728 9984 |
| 0991 2200 3482 4599 6366 8404 9953 | 0582 1651 3112 4301 6304 7975 9998 |
| 1023 2250 3507 4656 6410 8406 | 0634 1677 3161 4327 6484 8163 |
| 1132 2256 3551 4789 6619 8472 | 0751 1916 3200 4680 6549 8722 |
| 1133 2265 3635 4894 6782 8659 | 0826 2001 3206 4692 6697 9115 |
| 1140 2364 3640 4949 6937 8755 | 0974 2009 3376 4708 6808 9124 |
| 1438 2548 3686 4959 6949 8836 | 1039 2290 3392 5068 6810 9177 |

**ROSA DEAR SUPER TUESDAY**
**DrawDate on:30/04/24**

| DAY - ROSA SERIES Dr No:237 | DAY - DEAR SERIES Dr No:237 |
|---|---|
| 1st Prize Rs.100000/- 471594 | 1st Prize Rs.100000/- 985409 |
| 2nd Prize Rs.7000/- 26527 | 2nd Prize Rs.7000/- 17595 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01475 16184 17654 22774 24784 | 01087 02125 06887 09574 18852 |
| 25440 29048 35991 46994 49473 | 49812 56175 64260 73955 74928 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2314 2645 2695 3655 4164 6426 7768 | 0846 2477 3517 3600 4773 5372 7157 |
| 8774 8941 9380 | 8393 8780 9024 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0905 1420 2226 3793 6627 7058 7177 | 0058 1216 2108 3174 4772 4880 5599 |
| 8082 8194 8850 | 7479 8742 9999 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0104 1915 2942 4187 5659 7692 9142 | 0113 1470 3126 4425 6080 7534 8931 |
| 0257 1918 2999 4278 5973 7798 9390 | 0148 1607 3136 4640 6216 7656 9115 |
| 0541 2136 3182 4444 6206 7851 9446 | 0505 1653 3139 4664 6249 7692 9191 |
| 0688 2192 3297 4658 6335 7990 9496 | 0604 1822 3632 4854 6301 7716 9291 |
| 0877 2272 3399 4805 6403 8032 9541 | 0637 1880 3674 5017 6620 7798 9391 |
| 0898 2318 3533 4842 6477 8079 9558 | 0825 1911 3821 5109 6763 8007 9436 |
| 1094 2413 3552 5048 6493 8398 9648 | 0870 1996 3844 5322 6844 8034 9801 |
| 1174 2431 3560 5064 6592 8436 9817 | 0874 2013 3948 5328 6870 8111 9839 |
| 1194 2513 3610 5088 7103 8474 9933 | 0957 2033 4020 5363 7064 8270 9887 |
| 1195 2617 3640 5367 7209 8510 9991 | 0987 2306 4098 5596 7132 8302 9920 |
| 1206 2715 3872 5458 7356 8766 | 1026 2711 4118 5607 7146 8335 |
| 1250 2750 3882 5543 7420 8908 | 1101 2841 4203 5610 7285 8433 |
| 1510 2825 4077 5545 7430 9019 | 1122 2874 4301 5724 7299 8536 |
| 1563 2887 4112 5596 7490 9043 | 1351 2897 4331 5962 7319 8642 |
| 1866 2900 4122 5640 7618 9101 | 1395 3065 4333 5984 7517 8675 |

**THANGAM VAIRAM CHANCE TUESDAY**
**DrawDate on:30/04/24**

| DAY - THANGAM SERIES Dr No:237 | DAY - VAIRAM SERIES Dr No:96 |
|---|---|
| 1st Prize Rs.100000/- 339136 | 1st Prize Rs.50000/- 193611 |
| 2nd Prize Rs.7000/- 84510 | 2nd Prize Rs.7000/- 35163 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05035 24257 25486 30273 35986 | 03599 29034 48909 49690 52634 |
| 57603 73018 76073 92663 98810 | 70256 70384 79068 89966 95431 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0831 1509 1733 2345 2370 3469 4757 | 1465 2100 2391 2894 3160 3297 5446 |
| 5069 6943 7128 | 6210 7314 7684 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0639 2062 2768 2935 3365 3602 3760 | 0386 0498 1999 2305 2799 3033 5647 |
| 4377 5012 6323 | 5763 7732 8132 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0402 1599 2762 4239 6308 7606 8598 | 0013 1479 2960 4689 6811 8121 9055 |
| 0404 1617 2771 4319 6569 7663 8762 | 0014 1585 3042 4943 6908 8135 9082 |
| 0489 1666 2805 4460 6591 7686 8823 | 0222 1666 3093 5019 7063 8256 9128 |
| 0621 1700 2812 4471 6659 7785 8961 | 0623 1668 3205 5268 7072 8402 9257 |
| 0670 1723 3191 4581 6704 7801 9139 | 0726 1728 3319 5343 7098 8549 9391 |
| 0734 1780 3355 4683 6716 7979 9231 | 0731 1751 3553 5349 7114 8631 9401 |
| 0941 1813 3596 4906 6739 7991 9254 | 0734 1942 3670 5891 7120 8644 9610 |
| 1260 1998 3666 5109 6809 8044 9268 | 0773 1952 3934 5964 7281 8706 9617 |
| 1292 2089 3861 5121 6918 8153 9369 | 0776 2362 4103 5981 7421 8713 9640 |
| 1326 2099 3966 5281 6956 8192 9384 | 0800 2406 4251 6032 7597 8731 9657 |
| 1410 2101 3996 5439 6994 8480 | 0870 2489 4381 6142 7629 8822 |
| 1446 2403 4017 5772 7010 8500 | 0970 2681 4420 6248 7655 8837 |
| 1449 2417 4019 6076 7089 8507 | 1079 2793 4423 6418 7856 8873 |
| 1516 2537 4083 6241 7176 8518 | 1230 2842 4497 6477 7911 8923 |
| 1563 2570 4202 6242 7320 8537 | 1457 2857 4624 6571 8031 8932 |

**NALLANERAM MANI CHANCE TUESDAY**
**DrawDate on:30/04/24**

| DAY - NALLANERAM SERIES Dr No:237 | DAY - MANI SERIES Dr No:96 |
|---|---|
| 1st Prize Rs.50000/- 429121 | 1st Prize Rs.50000/- 971720 |
| 2nd Prize Rs.7000/- 25207 | 2nd Prize Rs.7000/- 76272 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08215 12917 21003 35759 59374 | 01456 02806 03371 07599 19940 |
| 73308 73520 86400 89585 89691 | 22746 31304 52665 60896 83920 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0163 0541 2820 3043 5993 7061 7070 | 0189 1674 3213 6541 6723 7110 8102 |
| 8222 8500 8588 | 8897 9026 9054 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1099 1488 3316 3749 4920 5094 6673 | 1394 2012 2289 5533 5918 6316 8555 |
| 7661 7714 9988 | 8600 9302 9718 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0123 1544 2865 4731 6374 7752 9091 | 0072 2121 3611 4929 6451 7631 9092 |
| 0155 1596 3000 4732 6474 7781 9092 | 0293 2257 3631 4957 6468 7637 9217 |
| 0326 1608 3253 4761 6497 7876 9155 | 0358 2281 3671 4994 6509 7696 9231 |
| 0349 1658 3332 4775 6740 7887 9235 | 0448 2343 3812 5073 6513 7860 9261 |
| 0386 1659 3455 4791 6926 7941 9423 | 0603 2536 3903 5232 6529 8047 9305 |
| 0422 1665 3563 4820 7001 7951 9501 | 0804 2596 4229 5283 6565 8049 9378 |
| 0725 1675 3825 4827 7014 8069 9510 | 0858 2661 4454 5309 6573 8066 9552 |
| 0730 1688 3956 5005 7098 8091 9526 | 1439 2682 4519 5572 6618 8140 9824 |
| 0786 1838 3969 5254 7167 8465 9588 | 1448 2804 4633 5611 6706 8198 9839 |
| 0877 2244 4422 5264 7195 8539 9824 | 1482 2890 4640 5642 6805 8263 9844 |
| 0996 2585 4434 5442 7205 8670 | 1501 3009 4659 5694 6848 8379 |
| 1107 2629 4487 5804 7371 8694 | 1578 3045 4668 5943 6932 8402 |
| 1188 2710 4586 6186 7423 8732 | 1634 3117 4669 6042 7285 8479 |
| 1303 2771 4611 6192 7692 8804 | 1744 3458 4712 6066 7484 8559 |
| 1475 2815 4704 6292 7734 8914 | 1884 3472 4832 6175 7550 8581 |

**KUMARAN VISHNU MOON TUESDAY**
**DrawDate on:30/04/24**

| DAY - KUMARAN SERIES Dr No:237 | DAY - VISHNU SERIES Dr No:237 |
|---|---|
| 1st Prize Rs.50000/- 829623 | 1st Prize Rs.50000/- 137506 |
| 2nd Prize Rs.7000/- 62507 | 2nd Prize Rs.7000/- 57238 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07322 07620 09527 19011 29574 | 02309 11600 26907 31518 44566 |
| 32531 33796 41096 90364 97278 | 45803 46310 59425 79011 88171 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0246 0752 2926 2968 3809 6389 7285 | 0631 0765 1267 2057 2690 2964 4003 |
| 7623 7735 7753 | 6617 6764 7109 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0796 1733 3323 3352 4018 5682 6596 | 1991 2018 3278 3523 3887 4456 5180 |
| 6959 7607 9743 | 6896 6941 7813 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0177 1961 3057 4573 5687 7557 9177 | 0097 1502 3247 4618 5543 6534 8519 |
| 0360 2008 3062 4805 5728 7705 9321 | 0101 1709 3649 4769 5596 6614 8572 |
| 0374 2127 3385 4842 5753 7822 9653 | 0205 1878 3722 4827 5769 6828 8659 |
| 0510 2224 3401 4860 5825 7834 9759 | 0230 1894 3775 4902 5801 6911 8823 |
| 0699 2228 3435 4938 5888 7866 9870 | 0282 2075 3881 4974 5948 6963 8970 |
| 0700 2282 3734 4961 5984 8001 9871 | 0322 2382 4040 5030 5961 7147 9172 |
| 0785 2568 3812 5025 5997 8118 9880 | 0373 2442 4210 5034 6039 7419 9273 |
| 1166 2635 3957 5082 6073 8301 9900 | 0547 2542 4211 5059 6104 7444 9285 |
| 1310 2651 4132 5236 6128 8464 9977 | 0585 2702 4223 5084 6144 7588 9927 |
| 1311 2750 4163 5246 6154 8563 9991 | 0702 2774 4227 5097 6180 7698 9985 |
| 1352 2839 4185 5365 6369 8611 | 0719 2991 4269 5187 6296 7953 |
| 1622 2871 4362 5468 6444 8743 | 0844 3023 4292 5238 6351 7981 |
| 1628 2901 4367 5527 6641 8801 | 0857 3101 4384 5284 6376 8006 |
| 1767 2947 4419 5669 7193 9042 | 1069 3131 4474 5304 6399 8036 |
| 1887 2981 4570 5680 7437 9130 | 1094 3209 4608 5317 6437 8499 |

**SWARNALAXMI LION CORAL TUESDAY**
**DrawDate on:30/04/24**

| SWARNALAXMI SERIES Dr No:237 | DAY - LION SERIES Dr No:96 |
|---|---|
| 1st Prize Rs.50000/- 761932 | 1st Prize Rs.50000/- 836631 |
| 2nd Prize Rs.7000/- 48668 | 2nd Prize Rs.7000/- 69842 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15277 26219 26934 48410 59630 | 14592 25947 47588 58157 69430 |
| 61240 72507 83369 83915 94757 | 71541 82546 93244 93619 93818 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0915 4255 5227 6286 6343 6700 8391 | 1940 3080 3946 4035 5381 6621 7031 |
| 8554 9053 9092 | 8443 8703 8734 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0220 2658 3058 3490 3556 6071 6262 | 1380 1442 1499 2969 4693 7491 7524 |
| 6566 6662 8559 | 9088 9214 9749 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0042 1531 4006 5438 6605 7702 9079 | 0047 3315 4694 5644 7178 8268 9087 |
| 0241 1968 4138 5542 6619 7893 9282 | 0212 3373 4733 5673 7197 8345 9125 |
| 0365 2036 4283 5554 6654 7916 9418 | 0711 3379 4764 5752 7218 8347 9206 |
| 0384 2133 4367 5646 6815 7927 9461 | 0767 3471 4771 6078 7267 8481 9308 |
| 0540 2377 4385 5792 6889 7985 9463 | 0819 3481 4963 6277 7277 8633 9661 |
| 0626 2618 4402 5827 7027 8311 9628 | 0821 3529 4985 6411 7357 8648 9783 |
| 0633 2663 4507 5966 7055 8474 9930 | 1310 3837 5005 6468 7653 8655 9845 |
| 0831 2691 4668 6007 7124 8477 9943 | 1409 3842 5027 6482 7724 8668 9950 |
| 0886 2744 4850 6165 7139 8575 9953 | 1449 4115 5148 6568 7826 8751 9987 |
| 0965 2970 4875 6311 7185 8670 9955 | 2037 4193 5283 6644 7837 8778 9992 |
| 1134 3041 4906 6351 7257 8816 | 2082 4272 5371 6729 7940 8955 |
| 1172 3144 5008 6446 7275 8884 | 2202 4276 5454 6764 8183 8958 |
| 1177 3578 5058 6487 7405 8890 | 2340 4492 5493 6775 8211 8967 |
| 1227 3818 5271 6497 7446 8895 | 2968 4514 5551 7093 8230 8987 |
| 1430 3839 5404 6527 7453 8989 | 3051 4551 5607 7118 8239 9005 |

# వైద్యుని ఆత్మహత్య

>> చేసుకున్నట్టు పోలీసులు అందించిన ప్రాథమిక సమాచారం. ఈ ఘటనలో డాక్టర్ శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకోగా, అంతకు ముందు ఆయన భార్య ఉష(38), ఇద్దరు పిల్లలు శైలజ(9), శ్రీహాన్(8), తల్లి రమణమ్మ (65)లను హత్యచేయడంతో మరణించారు.ఆత్మహత్యకు ముందు డాక్టర్ శ్రీనివాస్ సూసైడ్ నోట్ రాసినట్లు పోలీసులు గుర్తించారు. ఆ సూసైడ్ నోట్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం ఉదయం వారి పనిమనిషి ఇంటికి వచ్చి చూడగా, బాల్కనీలో డాక్టర్ శ్రీనివాస్ ఉరివేసుకుని కనిపించారు. భయభ్రాంతులకు గురైన ఆమె వెంటనే కేకలు వేస్తూ చుట్టు పక్కల వారిని పిలిచింది. అనంతరం పోలీసులకు కూడా సమాచారం అందించారు. డాక్టర్ శ్రీనివాస్ విజయవాడ ఇటీవల భారీ స్థాయిలో ఆస్పత్రి పెట్టారు.ఇందు కోసం భారీగా అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టారు.అందుకు తగినట్లుగా ఆదాయం లేకపోవడంతో ఆస్పత్రి అమ్మేసారు.ఇంకా అప్పులు,ఇతరి ఇబ్బందులు ఉండటంతో ఆయన కుటుంబం అంతటిని హతమార్చి,తాను ఆత్మహత్య చేసుకున్నారు.అయితే ఈ కేసుపై పోలీసులు అనుమానస్పద మృతుల పరిధిలో కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



జమ్మూలోని రాంబస్ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడటం వల్ల మంగళవారం జమ్మూ-శ్రీనగర్ జాయతీయ రహదారిని మూసివేడయంతో బస్టాండ్‌లోనే ఉండిపోయిన ప్రయాణికులు

## నేటి నుంచి 3రోజులు వృద్ధులకు పెన్షన్లు పంపిణీ

>> గ్రామ వాలంటీర్లు పెన్షన్లు ఇవ్వడం వలన వారిని పంపిణీకి దూరంగా పెట్టాలని న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.ఎన్నిల సంఘానికి ఫిర్యాదు చేసారు.దీంతో గ్రామవాలంటీర్లుకు సచివాలయాల వద్ద పెన్షన్ ఇవ్వాలని నిర్ణయించారు.చివరి క్షణంలో ఇంటి వద్దకు గ్రామ సచివాలయ సిబ్బందిని ఇంటికి పంపించి పెన్షన్లు ఇవ్వాలని నిర్ణయంచారు,ఈ క్రమంలో 34 మంది వృద్దులు పెన్షన్లు తీసుకునేందుకు సచివాలయాలకు వస్తూ మరణించినట్లు కథనాలు వచ్చాయి.దాంతో ఈ నెల పెన్షనులకు ఖాతాలు ఉన్నవారికి డీబీటీ ద్వారా, లేని వారికి ఇంటి వద్ద అందిస్తున్నారు.

# కత్తులతో తల్లీకూతుళ్ల పరస్పర దాడి

## కుమార్తె మృతి, తల్లికి తీవ్రగాయాలు

**బెంగళూరు, ఏప్రిల్ 30:** కర్ణాటకలోని బనశంకరి పోలీస్ ఫరిధిలోని శాస్త్రినగర్‌లో తల్లీకూతుళ్లమధ్యజరిగిన వివాదంలో ఒకరినొకరు కత్తులతో పొడుచుకోవడంతో కుమార్తె అక్కడికక్కడే చనిపోయింది. 60 ఏళ్ల మహిళ అమె 19 ఏళ్లకుమార్తె ఘర్షణపడి తీవ్రస్థాయికి వెళ్లారు. మృతురాలు సాహిత్య పియుసి పూర్తిచేసింది. ఇరువురుకత్తులు తీసుకుని ఒకరినొకరు పొడుచుకున్నట్లు స్థానికులు చెప్పారు. తల్లి కుమార్తెను మెడపైఅ మూడుసార్లు, పొట్టలోను పొడిస్తే కుమార్తె ఆమె తల్లిని నాలుగుసార్లు పొడిచింది. వీరిద్దరి ఘర్షణను తెలుసుకున్న ఇరుగుపొరుగు వారు ఇంట్లోకి వెళ్లి పోలీసులకు సమాచారం అందించారు. ఇద్దరూ కూడా విపరీతమైన రక్తస్రావం కావడంతో అచేతనంగా పడి ఉన్నారు. పోలీసులు ఇరువురినీ స్థానికాసుపత్రికి తరలించారు. కుమార్తె సాహిత్యను చనిపోయినతర్వాత ఆసుపత్రికి తెచ్చారని వైద్యులు నిర్ధారించారు. తల్లిపేరును వెల్లడించలేదు. ఆమెకు తీవ్ర గాయాలయ్యాయని చికిత్స జరుగుతున్నదని తెలిపారు. తల్లికోలుకున్న తర్వాత మాత్రమే ఈ కత్తిపోట్లకు కారణం తెలుస్తుందని ఆమె వాంగ్మూలం సేకరిస్తామని పోలీసులు తెలిపారు. కేసునమోదుచేసి దర్యాప్తుప్రారంభించామన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 01-05-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, బహుళపక్షం,
సప్తమి ఉ.5.46, అష్టమి తె.4.02,
శ్రవణం, రా.3.10
వర్జ్యం ఉ.7.59-9.31
దు.ఉ.11.47-12.38
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** వ్యాపార రంగాలలో అభి వృద్ధిని సాధిస్తారు. విదేశాలకు వెళ్ళాలన్న ఆలోచన చేస్తారు.

**వృషభం :** కుటుంబ సమస్యలను అధిగమించగలుగుతారు. ఉద్యోగం పట్ల అంకిత భావంతో మెలుగుతారు.

**మిథునం:** నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడ తాయి. ఆర్థిక పరిస్థితి మామూలు ఉంటుంది.

**కర్కాటకం :**ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా. అధిగమించగలుగుతారు. ఋణాలు కొంతవరకు తీరుస్తారు.

**సింహం :** జీవిత భాగస్వామితో ఏర్పడిన విభేదాలు తొలగుతాయి. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**కన్య :** భాగస్వామ్య వ్యాపారాలలో పురోగతిని సాధిస్తారు. మీలోని నైపుణ్యం వెలుగులోనికి వస్తుంది.

**తుల :** సామాజికంగా ఉన్నత స్థానం లోని వారితో పరిచయాలు ఏర్పడ తాయి. దైవ సందర్శనం చేస్తారు.

**వృశ్చికం:** వ్యాపారస్తులు రహస్య కార్యాచరణను రూపొందించు కుంటారు. పనిభారం పెరుగుతుంది.

**ధనుస్సు:** సంఘసేవా కార్యక్రమా లలో పాల్గొంటారు. భాగస్వామితో ఏర్పడిన అభిప్రాయ భేదాలు పరి ష్కరించు కుంటారు.

**మకరం :** దూరప్రాంతం నుండి అను కూలమైన సమాచారాన్ని అందు కుంటారు. ఒక అవకాశాన్ని వదులు కుంటారు.

**కుంభం :** ఆత్మీయ వర్గం పురోగతి బాగుంది. పొదుపు ప్రయత్నాలు ఆచరణలో కొంతవరకు అవుతుంది.

**మీనం :** ఉద్యోగస్తులకు బదిలీల సూచన. నూతన బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

01-5Pg3exHMNWJQEP.qxd:01-5Pg3exHMNWJQEP.qxd 1/1/02 6:01 AM Page 1



## జనాన్ని మేల్కొలిపిన మహనీయుడు శ్రీ.శ్రీ: చంద్రబాబు

**అమరావతి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** మహాకవి శ్రీశ్రీ జయంతి సందర్భంగా టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. సాటి మనిషి కష్టాన్ని దోచుకునే దోపిడీదారులు, ప్రజల స్వేచ్ఛను హరించే నియంతలులేని శాంతియుత సమసమాజాన్ని సృష్టించుకోటానికి పోరాడక తప్పదంటూ జనాన్ని మేల్కొలిపిన మహామనిషి శ్రీశ్రీ అని కొనియాడారు.. అక్షర ఆయుధాలను అందించిన మహానుభావుడు శ్రీశ్రీ జయంతి సందర్భంగా ఆ మహాకవి సాహితీ సేవలను, సామాజిక స్ఫూర్తిని స్మరించుకుందామని చంద్రబాబు పేర్కొన్నారు.

## సునీత, బిటెక్ రవిల వ్యాజ్యాల నుంచి తప్పకున్న హైకోర్టు మరో ధర్మాసనం

**విజయవాడ,ఏప్రిల్30,ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసుపై మాట్లాడొద్దంటూ కడప జిల్లా కోర్టు(పీడీజె) ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ ఆయన కుమార్తె నర్రెడ్డిడ సునీత, పులివెందుల తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి దాఖలు చేసిన వ్యాజ్యాల దాఖలు చేసిన వ్యాజ్యాలపె విచారణ నుంచి జస్టిస్ యు.దుర్గాప్రసాదరావు, జస్టిస్ జె.సుమతిలతో కూడిన ధర్మాసనం తప్పుకుంది. మరో బెంచ్ ముందుకు విచారణకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని హైకోర్టు రిజిస్ట్రీని ఆదేశించింది. ఈ వ్యాజ్యాల విచారణ నుంచి ఇప్పటికే జస్టిస్ ఏవీ శేషసాయి నేతృత్వంలోని ధర్మాసనం తప్పుకుంది.వివేకానందరెడ్డి హత్య కేసులో వైకాంగ్రెస్పార్టీ అధ్యక్షుడు, ఆ పార్టీ నేతలపై ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దని,

న్యాయస్థానంలో పెండింగ్లో ఉన్న ఏ కేసుల గురించి మాట్లాడొద్దంటూ కడప హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.ఎన్నికల ప్రచారంలో తరచు సందర్భంగా వివేకానంద రెడ్డి హత్య కేసులో అంశాలను సునీత,బిటెక్ రవి, మరి కొంత మంది ప్రస్తావించడాన్ని తప్పుపడుతూ కడప కోర్టులో పిటిషన్ దాఖలైంది.

## నా బిసిలు .. అంటూనే దాడులా?

**- జగన్ పాలనలో అరాచకాలు**
**- బిసి సంక్షేమ సంఘం ఆగ్రహం**



మీడియాతో కుమ్మర క్రాంతి కుమార్

**అమరావతి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఒక నియంత పాలన సాగుతోందని అనటానికి పుంగనూరులో రామచంద్రయ్య యాదవ్పై జరిగిన దాడి సంఘటన ప్రత్యక్ష నిదర్శనమని బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి కుమ్మరక్రాంతి కుమార్ ధ్వజమెత్తారు. మంగళవారం గుంటూరులో మీడియాతో ఆయన మాట్లాడారు.. రాష్ట్రంలో వైఎస్సార్సీ అరాచక పాలనను అంతం చేయటానికి టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి కూటమికి తమ సంఘం మద్దతు తెలుపు తోందని అన్నారు. రామచంద్రయ్య యాదవ్పై పుంగనూరునియోజకవర్గంలో పలుమార్లు దాడులు జరిగాయని ఎన్నికల కమిషన్ ఈ అంశంపై లోతుగా విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నా మన్నారు. ఎవరు ఏ ఉద్యమంచేపట్టినా, ప్రభుత్వం వారిని అణగదొక్కటమే పనిగా పెట్టుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాటిమాటికీ జగన్రెడ్డి నా బీసీలు..అంటూనే వారిపై దాడులు జరుగుతున్నా సిఎం ఎందుకు స్పందించరని ప్రశ్నించారు. వైఎస్సార్సీ ఫ్యాక్షనిజంతో పల్నాడులో హత్యలు జరిగిన సంఘటనలు న్నాయని తెలిపారు.. ప్రజాస్వామ్యంలో అరాచకాలను నిలదీసిన ప్రతిఒక్కరిపై హింసాత్మక చర్యలకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. స్వేచ్ఛలేని రాష్ట్రంలో స్వేచ్ఛాయుత వాతావరణం కల్పించాలంటే జగన్ను ఇంటికి పంపించాలన్నారు. కాగా రామచంద్రయ్య యాదవ్కు బిసి సంక్షేమ సంఘం అండగా నిలుస్తుందన్నారు.



సమావేశంలో పాల్గొన్న భారత్ జర్మనీ బృందాలు

## తిరుపతి ఐఐటి, ఐసర్లో జర్మన్ ఇన్స్టిట్యూట్ల భాగస్వామ్యం

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 30 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని పుణ్యక్షేత్రాలలో వెలసిన ఐఐటి,ఐసర్ విద్యాసంస్థలతో జర్మన్ ఇన్స్టిట్యూట్ల మధ్య భావిభాగస్వామ్యానికి మంగళవారం పునాది పడింది. ఇది మెరుగైన విద్యాసంబంధ సహకారాన్ని పెంపొందించటానికి పునాది వేస్తుందని వక్తలు వివరించారు. రెండు దేశాల మధ్య విద్యాసంబంధ ప్రకృతి దృశ్యాన్నిను సంపన్నం చేసే అకడమిక్ అన్వేషణలు మరియు క్రాస్ కల్చరల్ ఎక్స్చేంజీల కొత్త శకాన్ని తెలియజేసిందని వివరించారు.

**మద్రాసు ఐఐటి స్థాపనలో జర్మనీ సహకారం కీలకం:** శ్రీకాళహస్తికి సమీపంలోని ఏర్పేడు మండల కేంద్రంలో తిరుపతి ఐఐటి, ఐసర్ విద్యాసంస్థలను కేంద్రం ఏర్పాటు చేసిందని ఐఐటి డైరెక్టర్ కె.యస్.సత్యనారాయణ వివరించారు. ఐదేళ్ళ కాలంలో తిరుపతి ఐఐటి ఎన్నో సంచలనాలు సృష్టించిందన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న ఐఐటిల వరుసలో తిరుపతి చేరనున్నట్లు వివరించారు.జర్మని భారత్ దేశం మధ్య బలమైన సహకారానికి అవకాశాలున్నాయని వివరించారు. ఇరుదేశాల మధ్య సత్సంబంధాలను గుర్తు చేస్తూ మద్రాసులో ఐఐటిని స్థాపించటంలో జర్మని నుంచి లభించిన సహకారాన్ని సభకు సత్యనారాయణ వివరించారు.మాగ్దే బర్గ్లో ఇంటెల్ యొక్క 'సిలికాన్ ఇంజెక్షన్' స్థాపన కారణంగా రెండు దేశాల విద్యార్థులు మరియు పరిశోధకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రెండు దేశాల అవసరాలను పరిష్కరించే క్లిష్టమైన,అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలలో పని చేయాలని ఆయన తన అభిప్రాయంగా వివరించారు.

**జర్మని ప్రతినిధులకు ఘనస్వాగతం:** సినర్జిని జరుపుకోవటానికి ప్రముఖ జర్మన్ఇన్స్టిట్యూట్ల నుంచి వచ్చిన విశిష్ట ప్రతినిధుల బృందానికి తిరుపతి ఐఐటి ప్రతినిధి వర్గం ఘనస్వాగతం పలికింది. తిరుపతి ఐఐటి,ఐసర్ కు చెందిన రెక్టార్ ప్రొఫెసర్ డాక్టర్ ఇంగ్, జెన్స్ స్ట్రాకేల్జన్, అలాగే హైడెల్ బర్గ్ యూనివర్శిటి,యూనివర్శిటి ఆఫ్ కోలోన్,,ఫ్రియూనివర్శిటి బెర్లిన్కు చెందిన ప్రతిష్టాత్మక జర్మన్ విశ్వవిద్యాలయాల ప్రతినిధులు,పరిశ్రమ-విద్యాసంస్థల ద్వారా ద్వైపాక్షిక విద్యా మరియు ఆర్అండ్డి సహకారాన్ని పెంపొందించటానికి ఇండో జర్మన్ సైన్స్ అండ్ టెక్నాలజి కో ఆపరేషన్ చొరవలో భాగంగా బెర్లిన్లోని భారత రాయబారి కార్యాలయం ఈ పర్యటనను సమన్వయం చేసినట్లు ప్రతినిధుల బృందం వివరించింది.ఈ సమావేశానికి ఆరయబారి హరిష్ పర్వతనేని సారధ్యం వహించారు. ఆయనతో పాటు సైంటిఫిక్ అడ్వైజర్ డాక్టర్ రామానుజబెనర్జి ఉన్నారు.వారు తిరుపతి ఐఐటికి వచ్చిన సందర్భంగా వారికి తిరుపతి ఐఐటి డైరెక్టర్ కె.యస్.సత్యనారాయణ సారధ్యంలో ఘనస్వాగతం పలికారు.

**సహకారాలపై ఉన్నత స్థాయి చర్చలు:** జర్మని ప్రతినిధి బృందం తిరుపతి ఐఐటికి వచ్చిన సందర్భంగా రెండు దేశాల మధ్య పలు విద్యా సంబంధమైన చర్చలు జరిగాయి. పోజిషినింగ్ అండ్ ప్రెసిషన్ టెక్నాలజీపై టెక్నాలజీ ఇన్నొవేషన్హబ్ మరియు ఆధునాతన తయారి మరియు ఇవి టెక్నాలజీపై విప్రో-సీమెన్స్ ఐఐటితిరుపతి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ల విస్తృత పర్యటనలతో ఈ ప్రయాణం ప్రారంభం అయ్యింది. విద్యార్థుల చైతన్యం, ఉమ్మడి పరిశోధన ప్రయత్నాలు,ద్యూయల్ డిగ్రీ ప్రోగ్రామ్లు మరియు ఫ్యాకల్టీ ఎక్స్చేంజీలు వంటి అంశాలతో కూడిన వ్యూహాత్మక సహకారాన్ని పెంపొందించటానికి రెండు ప్రతినిధి బృందాల సభ్యులు విస్తృతస్థాయిలో చర్చించుకున్నారు. సెమికండక్టర్ మరియు ఎలక్ట్రానిక్స్ రీసెర్చ్ ఎస్టిఐఎం మరియు సోషల్ సైన్స్తో సహ రెండు దేశాలకు వ్యూహాత్మక ప్రాముఖ్యత కల్గిన ఫోకస్ ప్రాంతాలు చర్చల్లో భాగంగా ఉన్నాయి.ఈ సందర్భంగా డైరెక్టర్ కె.యస్.సత్యనారాయణ తిరుపతి ఐఐటి, ఐసర్ సందర్శనకు వచ్చిన బృందానికిఅత్యద్భుతంగా

స్వాగతించి విజయవంతం చేయటంలో సమగ్ర పాత్ర పోషించిన వారి సహకారానికి అభినందించారు.

## తిరుమల సమాచారం

## వేంకటేశ్వరస్వామి అనుగ్రహంతోనే 'గోవిందకోటి'

**- పదిలక్షలసార్లు రాసిన తొలి భక్తురాలు కీర్తన**



**తిరుమల,ఏప్రిల్ 30ప్రభాతవార్తప్రతినిధి:** కులదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి అనుగ్రహంతో బాటు తమ పెద్దలు, ఊరివాళ్ళు చిన్నతనంలో రామకోటి రాయడం స్ఫూర్తిగా తీసుకుని "గోవిందకోటి" రాశానని విద్యార్థిని కీర్తన విశ్వాసం వ్యక్తం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానమ్ కల్పించిన ఈ గోవిందకోటిరాసే అవకాశం తనకు కలగడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని తెలిపారు. 2023వ సంవత్సరంలో నవరాత్రుల నుండి ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం గోవిందకోటి భక్తిశ్రద్ధలతో రాయడం ప్రారంభించినట్లు చెప్పారు. చిన్నతనం నుండే శ్రీవేంకటేశ్వరస్వామిపై భక్తివిశ్వాసాలు ఉన్నాయని, స్వామివారి అనుగ్రహంతోనే తాను తక్కువ సమయంలో 10లక్షల మార్లు గోవిందకోటి రాయగలిగానన్నారు. గోవిందకోటి రాస్తున్న సమయంలో తాను సాక్షాత్తు శ్రీవేంకటేశ్వరస్వామి సన్నిధిలో ఉన్న అనుభూతి కలిగిందని తెలిపారు. టిటిడి చేపట్టిన గోవిందకోటిని మొట్టమొదటి సారిగా బెంగుళూరుకు చెందిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని కీర్తన 10,01,116 సార్లు రాసింది. విద్యార్థులు,చిన్నపిల్లలు, యువతీయువకులలో ఆధ్యాత్మికతను పెంపొందించేందుకు గోవిందకోటి రాసే బృహత్తర కార్యక్రమాన్ని టిటిడి కల్పించడం, 10లక్షలురాసిన వారికి మాత్రమే బ్రేక్ దర్శనం, కోటిసార్లు రాసిన వారికి వారి కుటుంబంతో శ్రీవారి బ్రేక్ దర్శనం కల్పించాలని సంకల్పించిన విషయం విదితమే. కీర్తన 10లక్షలు సార్లు రాయడంతో ఆమె మంగళవారం ఉదయం తిరుమలకు చేరుకుని రాసిన గోవిందకోటిని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్రెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాధం,ఆలయ పేష్కార్ శ్రీహరికి అందజేసింది. దీంతో ఆమెకు విఐపి బ్రేక్ దర్శనం కల్పించి స్వామివారి దర్శనం చేయించారు.

## మేనెల 3నుండి భాష్యకార్ల ఉత్సవం



**తిరుమల,ఏప్రిల్ 30ప్రభాతవార్తప్రతినిధి:** రామానుజులు జన్మించిన వైశాఖమాస ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని మేనెల 12వతేదీ భాష్యకార్ల సాత్తుమొర తిరుమలలో నిర్వహిస్తారు. మేనెల 3వతేదీ నుండి 21వరకు భాష్యకార్ల ఉత్సవం నిర్వహించనున్నారు. ఈ ఉత్సవం సందర్భంగా 19రోజులపాటు ఉభయం సమర్పణ జరగనుంది. భాష్యకార్ల సాత్తుమొర సందర్భంగా సాయంత్రం సహస్రదీపాలంకార సేవ అనంతరం శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామిని ఒక తిరుచ్చిపై, భాష్యకార్లను మరోతిరుచ్చిపై ఆలయ వీధుల్లో ఊరేగిస్తారు. ఆ తరువాత ఆలయంలో విమానప్రాకారం చుట్టూ ప్రదక్షిణ చేస్తారు. 19రోజులు రాత్రి 7గంటల నుండి 9గంటల వరకు ఆలయంలో భాష్యకార్ల సన్నిధిలో సాత్తుమొర నిర్వహిస్తారు. ప్రత్యేక ఆభరణాలతో సళ్ళింపు చేపడతారు.

## శ్రీవారిని దర్శించుకున్న ఉషావెంకయ్య

**తిరుమల,ఏప్రిల్ 30ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని మంగళవారం ఉదయం మాజీ ఉప రాష్ట్రపతి సతీమణి ఉషావెంకయ్యనాయుడు దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం తిరుమల ఆలయంలోనికి చేరుకున్న ఆమెకు టిటిడి అధికారులు స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## మంగళగిరిని గోల్డెన్హబ్గా తయారుచేస్తాం

**- చేనేత, స్వర్ణకారులను ఆదుకుంటాం, ప్రజా ప్రభుత్వం వచ్చాక ప్రోత్సాహకాలు అందిస్తాం: నారా బ్రాహ్మణి**

**మంగళగిరి,ఏప్రిల్ 30,ప్రభాతవార్త :** 2014-2019మధ్య చంద్రబాబు పాలనలో అమరావతికి వచ్చి వెళ్ళే వారితో మంగళగిరిలో వ్యాపారాలు బాగా సాగాయని,గడిచిన ఐదేళ్ళుగా వ్యాపారాల్లేక ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చేనేత వ్యాపారులు,స్వర్ణకారులు నారా బ్రాహ్మణీ ఎదుట ఆవేదన వ్యక్తంచేశారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా బ్రాహ్మణి మంగళగిరిలోని పలు కాలనీల్లో పర్యటించారు.షరాఫ్బజార్లో బంగారుషాపులు,ఆభరణాల తయారీ యూనిట్ను పరిశీలించారు.వ్యాపారాలు సాగుతున్న తీరు,బంగారం తయారీ విధానం గురించి షాపుల యజమానులను అడిగి తెలుసుకున్నారు.ఓ జ్యూయలరీ షాపులో స్వయంగా జుమ్కీలు కొనుగోలు చేశారు.లోకేష్ను గెలిపించడం ద్వారా మంగళగిరిని గోల్డెన్హబ్గా తయారు చేసుకుందామని వ్యాపారులకు విజ్ఞప్తి చేశారు.



**- చేనేతకు కేరాఫ్ మంగళగిరి** :మంగళగిరిలో చేనేతకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు నారా లోకేష్ అహర్నిశలు కృషిచేస్తున్నారని బ్రాహ్మణీ అన్నారు.పలు షాపుల్లో చేనేత వస్త్రాలను స్వయంగా పరిశీలించారు.అనంతరం మంగళగిరి పట్టుచీరలను కొనుగోలు చేశారు.ఎన్నికల తర్వాత లోకేష్తో కలసి మంగళగిరిలో పర్యటిస్తామని చెప్పారు.

**- పచ్చళ్ల తయారీ కేంద్ర పరిశీలన:** మంగళగిరి పట్టణంలో విజయ పచ్చళ్ళ తయారీ కేంద్రాన్ని నారా బ్రాహ్మణీ పరిశీలించారు.వర్కర్లతో కలసి ఆవకాయ పచ్చడిని కలిపారు.నిర్వాహకులు తయారు చేసిన కొత్త అవకాడ పచ్చడిని రుచి చూశారు.పచ్చడి తింటుంటే చిన్నప్పుడు అమ్మపెట్టిన ఆవకాయ గుర్తొస్తుందన్నారు.చిరు వ్యాపారులు తమ కాళ్ళపై తాము నిలబడి ఉపాది పొందేలా అన్ని రకాలుగా సహాయ,సహకారాలు అందిస్తామని చెప్పారు.అనంతరం చెరకు రసం అమ్మే మహిళతో మాట్లాడారు.చెరకురసం తాగారు,తనకు సొంతిల్లు లేదని,లోకేష్ కి చెప్పి ఇప్పించాలని ఆ మహిళా కోరగా,తప్పకుండా సొంతింటి కల నెరవేరుస్తామని బ్రాహ్మణీ భరోసా ఇచ్చారు.

## మహిళా మండలి వైఎస్సార్కు కంచుకోట

**ఎంపి పెద్దిరెడ్డి వెంకట మిథున్రెడ్డి**

**పీలేరు, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని స్తంభాలు వలె నిలబెడుతున్న మహిళా మండలి పార్టీకి విజయసారధులని రాజంపేట వైఎస్సార్ పార్టీ ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకట మిథున్రెడ్డి అన్నారు. బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు అవ్వాతాతలకు ఒకటో తేదీన పెన్షన్ అందకుండా తమ అనుచర గ్రహాన్ని రెచ్చ కొట్టి మోసం చేశారు. అదేవిధంగా మోసకారి చంద్రబాబును నమ్మితే ప్రజలు నట్టేట మునిగినట్లే అని ఎంపీ అన్నారు. పీలేరు నియోజకవర్గ పరిధిలో ఉన్న సన్న, చిన్న కారు రైతులు నవ్వుతూ బ్రతకాలన్నా హంద్రీనీవా కాలువను పూర్తిచేసి అడవిపల్లె ప్రాజెక్టు ద్వారా నియోజకవర్గంలో ఉన్న చెరువులను నీటితో నింపి ప్రభుత్వ ఫలాలను అందిస్తేనే రైతులు సంతోషంగా ఉంటారని, వారి సంతోషం కోసం ఎన్నికలు పూర్తైన అనంతరం మొట్టమొదటిగా హంద్రీ నీవా కాలువలను పూర్తిచేసి పేదల ముఖాలలో వెలుగులు నింపేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కషిచేస్తుందని ఆయన అన్నారు. అదేవిధంగా వద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలకు పెన్షన్ అందించాలంటే మరోసారి వై ఎస్సార్ పార్టీని ఆశీర్వదించాలని ఆయన కోరారు.సమావేశంలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, రాష్ట్ర మాజీ మార్కెఫెడ్ ఛైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి , మైనారిటీ కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ ఇక్బాల్అహ్మద్ వైఎస్సార్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబు, ఆయన అనుచరుల కారణంగానే పెన్షనర్లకు అవస్థలు

**- కూటమి మేనిఫెస్టోతో ప్రజలను చంద్రబాబు, పవన్ దగా చేయాలని చూస్తున్నారు**

**వైఎస్సార్సీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణా రెడ్డి**

**విజయవాడ,ఏప్రిల్30,ప్రభాతవార్త ప్రతినిధి:** చంద్రబాబు, ఆయన అనుచరుల కారణంగానే పెన్షనర్లకు ఈ అవస్థలు అని వైఎస్ఆర్సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రాయకృష్ణా రెడ్డి ఆరోపించారు. పలు అమలుగాని వాగ్దానాలతో కూడిన మేనిఫెస్టోతో మరో సారి చంద్రబాబు. పవన్ కల్యాణ్లు ప్రజలను దగా చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు.ఇప్పటికే తాము అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు కొత్త పేర్లుపెట్టి ఓటర్లు ఆకట్టుకోవాలని ఆరాటపడుతున్నారన్నారు. తాడేపల్లిపోని వైఎస్ఆర్సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అవ్వాతాతలకు ప్రతి నెలా ఇస్తున్న పెన్షన్ విధానానికి చంద్రబాబు అండ్ టీం అడ్డుతగలడంపై ఫైర్ అయ్యారు. 2014-2019 మధ్య ఏం జరిగిందనేది ప్రజలు మరిచిపోలేదని చంద్రబాబు పాలనను గుర్తు చేశారు. పెన్షనర్ల ఉసురు చంద్రబాబుకు తప్పదని హెచ్చరించారు. అధికారులపై లేనిపోని దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ప్రతినెలా ఒకటో తేదీన పెన్షనర్లకు డబ్బులు అందకూడదనే చంద్రబాబు కుట్ర చేశారని ఆరోపించారు. సీఎం జగన్ ను ఇష్టం వచ్చినట్లు తిడుతున్నారన్నారు. టీడీపీ హయాంలో పెన్షన్ల కోసం వృద్ధులు నానా హైరానా పడ్డారని తెలిపారు. వాలంటార్ల సేవలను అడ్డుకుంది చంద్రబాబే అని ధ్వజమెత్తారు. తన పాలనలో ఏనాడు పెన్షన్లు సరిగా ఇవ్వలేదని విమర్శించారు. కులాల మధ్య చిచ్చు పెట్టే అలవాటు చంద్రబాబు, పవన్కు మాత్రమే ఉందని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో కూటమి డిపాజిట్లు గల్లంతవ్వడం ఖాయమని జోస్యం చెప్పారు. సీఎం జగన్ చుక్కల భూముల సమస్యను పరిష్కరించారని చెప్పారు సజ్జల రామకృష్ణా రెడ్డి, ప్రభుత్వం మీద



వ్యవస్థల మీద చంద్రబాబు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. బ్లూ కలర్ ఎక్కడ కనిపించినా చంద్రబాబుకు పీడకలలు వస్తాయని చురకలు అంటించారు. చంద్రబాబు బాధ్యత కల్గిన వ్యక్తిగా వ్యవహరించడం లేదన్నారు. ఈ దేశంలో ఉండే అర్హతను చంద్రబాబు కోల్పోయారన్నారు. గతంలో పెన్షన్ల పంపిణీ ఆపేందుకు చేసిందంతా చేసి ఇప్పుడు ఏం తెలియనట్లు సీఎం జగన్ పై అధికారులపై దుష్ప్రచారం చేయిస్తున్నారన్నారు.

## సంక్షేమ పథకాల అమలు జగన్తోనే సాధ్యం

**సిఎం జగన్ సతీమణి వైఎస్ భారతిరెడ్డి**

**వేంపల్లె, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రజలు మెచ్చేలా, లబ్ధి పొందేలా సంక్షేమ పథకాల అమలు వైఎస్ జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి సతీమణి వైఎస్ భారతిరెడ్డి అన్నారు. వేంపల్లెలో మంగళవారం మండల వైఎస్ఆర్సీపీ కన్వీనరు చంద్ర ఓబుళరెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ వైఎస్ అవినాష్రెడ్డి సతీమణి సమతారెడ్డి, శాసనమండలి డిప్యూటిమాజీ ఛైర్మన్ ఎస్వి సతీష్రెడ్డితో కలిసి ఆమె ప్రచారం నిర్వహించారు. మరోపక్క శాసనమండలి డిప్యూటిమాజీ ఛైర్మన్ ఎస్వి సతీష్రెడ్డి, ఎంపీపీ గాయత్రి, జేసీఎస్ కన్వీనరు ఆర్.శ్రీనులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడపకు వెళ్లి సీఎం జగన్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ ఎన్నికల్లో కూడా సీఎం జగన్, ఎంపీ అవినాష్రెడ్డిలను గెలిపించేందుకు ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి అఖండ మెజార్టీ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లైస్ డైరెక్టరు షబ్బీర్వలి, మైనింగ్ డైరెక్టరు సల్మా, షాదీఖానా ఛైర్మన్ షేక్షావలి, మండల ఉపాధ్యక్షుడు బాబాషరీఫ్, ఎంపీటీసీ భారతి, కోఆప్షన్ సభ్యులు హసానయ్య, మాజీ ఉప సర్పంచి మునీర్, కార్యకర్తలు చాను, షామీర్బాషా, జిలాన్బాషా, తదితరులు పాల్గొన్నారు.



## హుండీల ద్వారా దుర్గమ్మకు రు.1 కోటి 91లక్షలు కానుకలు

**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 30, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో మంగళవారం జరిగిన హుండీ లెక్కింపుల్లో భక్తులు దుర్గమ్మకు కానుకలుగా రు.1,91,27,261లు లభించాయని ఇఒ కెఎస్ రామారావు తెలిపారు. బంగారం 370 గ్రాములు, వెండి 3కెజిల 850 గ్రాములు, విదేశీ కరెన్సీ యుఎస్ఎ 516 డాలర్లు, ఒమన్ 100 బైంసా, యుకె 20 పౌండ్లు, ఇంగ్లాండ్ 40 పౌండ్లు, ఆస్ట్రేలియా 100 డాలర్లు, 5 యూరోలు, సింగపూర్ 2 డాలర్లు, యుఎఇ 25 దిర్హమ్స్, కువైట్ 1 దినార్, కతార్ 24 రియాల్స్, కొరియా 1000 వాన్లు, ఈ లెక్కింపుల్లో భక్తులుసమర్పించారన్నారు. ఈ హుండీ ద్వారా రు.44,831లు లభించాయని ఇఒ తెలిపారు. దుర్గమ్మను తమ నృత్య కౌశలంతో ఆరాధించిన జార్ఖండ్ కళాకారుల ప్రతిభ వీక్షకులను ఆకట్టుకుంది. విజయవాడకు చెందిన శ్రీ శారద నృత్య కళాపీఠం వారి ఆధ్వర్యంలో జార్ఖండ్కు చెందిన ప్రముఖ నృత్యకారుడు తరిత్ సర్కార్ ప్రదర్శించిన కథక్ నృత్యం, పశ్చిమబెంగాల్కు చెందిన ప్రముఖ కళాకారుడు హేమంత్ విశ్వకర్మ ప్రదర్శించిన మణిపురి నృత్యమువీక్షకులను అబ్బురపరచింది. శ్రీ శారదా నృత్యపీఠంకు చెందిన పిల్లలు భరతనాట్యంతో అలరించారు.



జార్ఖండ్ కళాకారుల నృత్యనీరాజనం

## ఎస్ఇబి ఆధ్వర్యంలో కలకడ మండలంలో కేసులు నమోదు

**పీలేరు, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని కలకడ మండలంలో పీలేరు ఎస్ఈబీ వారికి అందిన సమాచారం మేరకు మంగళవారం ఉదయం కలకడ మండలం ముడియంవారిపల్లె వద్ద తనికీ చేస్తుండగా సైఫుల్లా వద్ద 40 డ్యూటీ పెయిడ్ లిక్కర్ బాటిల్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు. అలాగే కదిరాయ చెరువు వద్ద తనిఖీచేస్తుండగా సుధాకర్ వద్ద 30 డ్యూటీపెయిడ్ లిక్కర్ బాటిల్ స్వాధీనం చేసుకుని కేసు నమోదుచేసినట్లు ఎస్ఈబీ సీఐ శ్యాంప్రసాద్ తెలిపారు. ఈదాడిలో ఎస్సై లక్ష్మీ నరసయ్య, సిబ్బంది యోగానంద, గిరిబాబు, సుధాకర్, సురేష్, రమేష్, జయభాను, గంగా మహేశ్వరిలు పాల్గొన్నారు.

## జగన్ మేనిఫెస్టో గాలిలో మంత్రం .. ఉమ్మడి మేనిఫెస్టోలో అన్ని వర్గాలకు లబ్ధి : ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త** సిఎం జగన్ మేనిఫెస్టో గాలిలో మంత్రం వేసినట్లు వేశారని, అదే ఎన్డీయే మేనిఫెస్టోలో అన్ని వర్గాలకు లబ్ధి కలుగుతుందని ఎమ్మెల్సీ, కుప్పం తెదేపా సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎన్టీఆర్ భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బుధవారం తెదేపా అధినేత చంద్రబాబునాయుడు, జనసేనాని పవన్ కళ్యాణ్, బిజెపి ముఖ్యనేత సిద్ధార్థసింగ్లు విడుదల చేసిన సూపర్సిక్స్,షణ్ముఖ వ్యూహం పథకాలను ఎన్డీయే ప్రభుత్వం అధికారంలో రాగానే అమలు చేస్తామన్నారు. ఉమ్మడి మేనిఫెస్టోకు అన్ని రైతులు, యువత, మహిళల నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు. మహాశక్తి పథకం, మహిళలకు ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణాలు ఉచితంగా చేస్తామన్నారు. అలాగే తల్లికి వందనం కింద చదువుకునే ప్రతి పిల్లాడికి ఏటా 15వేలు అందిస్తామన్నారు. సిఎం జగన్ పథకాల్లో కోత విధించారన్నారు. రైతులకు ఏటా అన్నదాత కింద ఇరవై వేలసాయం, యువతకు ప్రతినెలా 3వేల నిరుద్యోగ భృతి అందిస్తామన్నారు. అలాగే జల్జీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి కొళాయినీరు అందిస్తామన్నారు. అలాగే ఏటా మెగా డిఎస్సీ, జనవరిలో జాబ్ కేలండర్లు విడుదల చేసి ఉద్యోగాల భర్తీ చేయడం జరుగుతుందన్నారు. బిసిలకు స్థానిక సంస్థల రిజర్వేషన్లు 33శాతానికి పెంచడం జరుగు తుందన్నారు. నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్లు కల్పించడం జరుగుతుందన్నారు. నా బిసి, నా ఎస్సీలు, నా మైనార్టీలు అనే సిఎం జగన్ బిసిలకు న్యాయం చేయలేదన్నారు. బిసిలకు గతంలో తెదేపా ప్రభుత్వం అమలు చేసిన పథకాలు రద్దు చేశారన్నారు. మరలా ఎన్డీయే ప్రభుత్వం అధికారంలో రాగానే బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం అమలు చేయడంతో పాటు బిసిలకు ఆదరణ పథకం పునరుద్ధరించడం జరుగుతుందన్నారు.



మీడియా సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్

వార్త

ఇతరుల తప్పులు కార్ల హెడ్‌లైట్ వంటివి. మీ తప్పుల కంటే కూడా అవి చాలా ఎక్కువగా తళతళమని మెరుస్తుంటాయి.

-హెచ్. కోచెన్

# ఆచరణకు నోచుకోని చట్టాలెందుకు?


మాదక ద్రవ్యాలు, నవ జాతిని పట్టిపీడిస్తున్న మద్యపానం, ధూమపానాన్ని పారద్రోలే విషయంలో పాలకులకు ఆరాటమే కానీ, పోరాటం లేదని చెప్పాలి. ఈ రెండు వ్యసనాలు దేశవ్యాప్తంగా ఎన్నో కోట్ల కుటుంబాల్లో చిచ్చుపెడుతున్నాయి. మరెన్నో లక్షల కుటుంబాలు శిధిలమైపోతున్నాయి. ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో, ఎంతటి మారణహోమం సృష్టిస్తున్నాయో పాలకులకు తెలియందికాదు. చట్టాలు చేస్తున్నారు, ఉపన్యాసాలు ఇస్తున్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రకటనలు ఇస్తున్నారు. కానీ త్రికరణశుద్ధిగా నియంత్రించేందుకు ప్రయత్నాలు చేయడం లేదు. కొందరిని కొంత కాలం మోసం చేయొచ్చు. అందరిని కొంత కాలం దగా చేయొచ్చు. కానీ అందరిని ఎల్లకాలం మోసం చేయాలనుకుంటే భ్రమే అవుతుంది. అలా ప్రజలను మోసం చేసిన వారు వేదించినవారు ఎందరో చక్రవర్తులు, రాజులు, నేతలు కాలగర్భంలో కలిసిపోయారు. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి, ప్రజావసరాలను గుర్తించి, వారి బాగోగులను పట్టించుకొని మాట నిలబెట్టుకున్నవారు, ప్రజల ఆదరాభిమానాలు పొంది వారి హృదయాల్లో చిరస్థాయిగా స్థానం సంపాదించుకున్నారు. మద్యం విషయంలో ఆదాయం పెంచుకునేందుకు పాలకులు వ్యవహరిస్తున్న తీరు ప్రజాస్వామ్యవాదుల్లో ఆవేదన వ్యక్తమవుతున్నది. అన్నింటికంటే ముఖ్యంగా ఎన్నికల సమయంలో విచ్చలవిడిగా సరఫరా చేస్తున్న మద్యం ప్రధానంగా చీప్ లిక్కర్‌ను పరిశీలిస్తే వైద్యరంగ నిపుణులే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ చీప్ లిక్కర్‌తో ఎందరో ప్రాణాలు పోతున్నాయి. మద్యం సరే, సారాను నిషేధించారు. తెలుగు రాష్ట్రాల్లో చూసినా ఈ నిషేధం ఏ మాత్రం అమలు అవుతున్నదో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. మంచినీరు దొరకని గ్రామాలు ఉన్నాయేమో కానీ, సారా దొరకని గ్రామం లేదు. నాటుసారా ఒక కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. ఈ సారా అక్రమ వ్యాపారాన్ని అడ్డుకోలేకనే చీప్ లిక్కర్‌ను సరఫరా చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లోకానీ, పొరుగునున్న రాష్ట్రాల్లో కానీ అమ్ముడవుతున్న మద్యంలో అధికశాతం చీప్ లిక్కరే. ఈ చీప్ లిక్కర్ తాగి దేశవ్యాప్తంగా కోట్లాది మంది అనారోగ్యానికి గురవుతున్నారు. రోడ్డు ప్రమాదాల్లో అధికశాతం వాహన చోదకులు మద్యం మత్తులోనే ఉన్నట్లు పోలీసుల దర్యాప్తులో వెలుగు చూసింది. ఇక హత్యలు, అత్యాచారాలు లాంటి తీవ్ర నేరాలకు పాల్పడిన వారిలో అధికశాతం మద్యంమత్తులో ఉన్నవారేనని పోలీసు రికార్డులే వెల్లడిస్తున్నాయి. వీటన్నింటిని విస్మరించి ప్రజాక్షేమమే తమ ధ్యేయమని చెప్పుకుంటున్న నేతలే మద్యాన్ని ప్రోత్సహించడం ఏమాత్రం సమంజసమో విజ్ఞతతో ఆలోచించాలి. ఒకనాడు వందల్లో ఉన్న ఆదాయం నేడు వేలాది కోట్లకు చేరుకున్నది. ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ఈ యేడాదికి దాదాపు నలభైవేల కోట్ల రూపాయలకుపైగా వస్తుందని అంచనా వేస్తున్నారు. మద్యపానం, ధూమపానం రెండూ మానవ జాతిని పట్టి పీడిస్తున్న భూతాలు. మద్యపానాన్ని ఆదాయం కోసం పెంచిపోషిస్తున్న పెద్దలు ధూమపానాన్ని నియంత్రించేందుకు కొన్ని చర్యలు చేపడుతున్నారు. నిబంధనలు పెడుతున్నారు. కానీ అవేమీ నిరోధించలేకపోతున్నాయి. మద్యపానం కంటే ధూమపానం ప్రజారోగ్యానికి అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తున్నది. ఊపిరితిత్తుల కేన్సర్, గుండెజబ్బులు లాంటి ఎన్నో వ్యాధులకు ధూమపానం కేంద్ర బిందువుగా మారుతున్నది. అన్నింటి కంటే ముఖ్యంగా కేన్సర్‌ను విస్తరింప చేయడంలో ధూమపానం అగ్రస్థానంలో ఉందని చెప్పొచ్చు. పొగ తాగేవారే కాదు వారు తాగి వదిలిన పొగను పీల్చి చుట్టుపక్కల ఉన్న వారు కూడా రకరకాల వ్యాధులకు లోనవుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా 130 కోట్ల మందికిపైగా ధూమపానంలో మునిగి తేలుతున్నారని అంచనా. భారతదేశానికి సంబంధించి ఇరవై కోట్ల మందికిపైగా పొగాకుకు అలవాటుపడ్డారు. బీడి సిగిరెట్లు తాగడం సరదాగా ఆరంభమై క్రమేపీ అలవాటుగా మారిపోతున్నది. పదిహేనేళ్ల వయసులోనే పొగతాగడం ఆరంభం కావడం ఆందోళన కలిగించే అంశం. అవి అనేక రోగాలకు కారణాలవుతున్నాయని వైద్యనిపుణులు ఏనాటి నుంచో హెచ్చరిస్తూనే ఉన్నారు. పొగాకును నిషేధించేందుకు గత రెండు, మూడు దశాబ్దాలుగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. చట్టాలు చేస్తున్నారు. నిబంధనలను విధిస్తున్నారు. కానీ అవేమీ అమలు కావడం లేదు. ఎవరు అమలు చేస్తారో స్పష్టత లేదు. చట్టంలో కూడా ఎన్నో లొసుగులు ఉన్నాయి. దీనికితోడు ఈ బీడీ పరిశ్రమ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కోట్లాది మందికి బతుకు తెరువు ఇస్తున్న మాట వాస్తవం. అడవుల్లో ఉన్న లక్షలాది మంది గిరిపుత్రులకు బీడీ ఆకుల సేకరణ ప్రధాన ఆదాయ వనరుల్లో ఒకటి. కొన్ని శతాబ్దాలుగా అదొక కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. పొగాకు సాగుపై ఆధారపడి లక్షలాది మంది జీవనం సాగిస్తున్నారు. యేటా దేశంలో నలభైవేల కోట్ల రూపాయలకుపైగా పొగాకు వ్యాపారం జరుగుతున్నది. ఈ కుటుంబాలు వీధిపాలు కాకుండా చూడాల్సిన బాధ్యతను పాలకులు విస్మరించి కాగితాల్లో నిషేధాన్ని ప్రకటించి చేతులు దులుపుకుంటున్నారు. అందుకే అది ఆచరణ కావడం లేదు. పాలకులకు చిత్తశుద్ధి ఉంటే జీవనోపాధి కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయం చూపి పొగాకు ఉత్పత్తులను, అమ్మకాలను భూటాన్ దేశంలో లాగా పూర్తిగా నిషేధించాలి. అప్పుడే దీనికి పరిష్కారం దొరుకుతుంది.

విజయం మేధావిని వినయవంతుణ్ని చేస్తుంది. సామాన్యుడిని ఆశ్చర్యపరుస్తుంది. అవివేకిని అహంభావిగా మారుస్తుంది.



స్వామి వివేకానంద

ధైర్యం, పట్టుదల, ఆత్మవిశ్వాసం ఈ మూడింటితోనే చాలా మంది సామాన్యులు నాయకులైనారు.



మహాత్మాగాంధీ

# కార్మికవర్గ ఐక్యతే 'మే డే' కర్తవ్యం

*వివిధ ప్రభుత్వాలు ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, డిఏలు, పెన్షన్స్‌లో కోత విధించాలని నిర్ణయించాయి. కార్పొరేట్ వర్గాలకు రాయితీలు, పారిశ్రామిక వర్గాలకు ప్యాకేజీలు ప్రకటిస్తూ, కార్మిక, ఉద్యోగ వర్గ సదుపాయలలో కోతలు విధించాలనే నిర్ణయాలు ఆమోదయోగ్యం కాదు. పాలకుల విధానాల వల్ల నష్టపోతున్న, కష్టాలకు గురవుతున్న వివిధ తరగతుల ప్రజానీకాన్ని ఐక్యం చేయడం, ప్రభుత్వరంగ సంస్థలను జాతీయ ఇన్సూరెన్స్ రంగాన్ని కాపాడుకోవడం, దేశ సమైఖ్యత,సమగ్రత, కార్మిక వర్గ ఐక్యతకు ముప్పు తెచ్చే విచ్ఛిన్నకర శక్తులకు వ్యతిరేకంగా కార్మికవర్గ ఐక్యతను నిలబెట్టుకోవడం నేటి మన 'మేడే' కర్తవ్యం.*

**జి.కిషోర్ కుమార్**

అమెరికా సామ్రాజ్యవాదుల శ్రమదోపిడీకి వ్యతిరేకంగా 20గంటలు పనిచేయాల్సిన దుర్భర పరిస్థితి నుండి 8గం.ల పనిదినం కోసం అమెరికన్ కార్మికవర్గం ఇచ్చిన పిలుపు యావత్ ప్రపంచ కార్మికవర్గాన్ని కదిలించింది. భూస్వామ్య పెట్టుబడిదారీ వర్గాలకు వ్యతిరకంగా శ్రామిక వర్గం చర్యలకు పూనుకొన్నాయి. 8గంటల పనిదినం కోసం 1886మే 1వ తేదీ నుండి సమ్మెకు అమెరికాలోని కార్మిక వర్గం పిలుపు నిచ్చింది. మే 3వ తేదీన 'మేకారి మక్ హార్వేస్టర్ వర్క్' వద్ద సమ్మె చేస్తున్న కార్మికులపై పోలీసులు కాల్పులు జరుపగా 6గురు కార్మికులు అక్కడికక్కడే మరణించారు. ఈ సంఘటనకు నిరసనగా మే 4వ తేదీన 'హేమార్కెట్ స్క్వేర్'లో సభ ఏర్పాటు చేశారు. కార్మిక నాయకులు ఫార్సన్స్, స్పైస్,కార్మికులనుద్దేశించి ప్రసంగించారు. కొద్ది సేపట్లో సభ ప్రశాంతంగా ముగుస్తుందనగా పోలీసులు రంగప్రవేశం చేసి పథకం ప్రకారం బాంబు ప్రయోగించి విచ్చలవిడిగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 8 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోగా పెద్దఎత్తున కార్మికులకు గాయాలయ్యాయి. శ్రామిక వర్గం హక్కులకోసం చేస్తున్న పోరాటానికి పెట్టుబడిదారీ వర్గం ఇచ్చిన ప్రతిఫలం అది. అనంతరం జరిగిన బూటకపు విచారణలో 'హేమార్కెట్ స్క్వేర్'లో ప్రసంగించిన కార్మిక నాయకులు ఫార్సన్స్, స్పైస్‌లకు ఉరిశిక్ష,ఫియల్డన్, స్వాబ్, లూయిలింగ్, ఆస్కార్ నీబ్‌లకు యావజ్జీవ జైలుశిక్ష విధించారు. ఉరిశిక్ష విధించిన నేపథ్యంలో సైతం కార్మిక నాయకులు స్పైస్ కార్మికవర్గ చైతన్యాన్ని గుర్చిహెచ్చరిస్తూ 'మమ్మల్ని ఉరితీసి కార్మికోద్యమాన్ని తీరని కోరికలతో దీనస్థితిలో ఉన్న లక్షలాది కార్మికులు తమ విముక్తి సాధించుకునేందుకు సాగించే ఉద్యమాన్ని ఆపగలరనుకుంటే అలాగే ఉరితీయండి. ఇక్కడ మీరు ఒక నిప్పురవ్వను ఆర్పివేయవచ్చు కానిఅక్కడ, ఇక్కడ మీ ముందు,వెనుక ఎక్కడపడితే అక్కడ అగ్నిజ్వాలలు ఎగిసిపడుతాయి. అది ఒక అంతరజ్వాల. దీనిని మీరుఆపలేరు' అని స్పైస్ పేర్కొన్నారు.1888 డిసెంబర్‌లో అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ లేబర్, ఆ తర్వాత 1889జులైలో 2వ అంతర్జాతీయ కార్మిక సంస్థ, 1890 మే'1'తేదీన దేశవ్యాపిత సమ్మె ద్వారా 'మేడే' పాటించాలని పిలుపు నిచ్చాయి.మనదేశంలో మొదటిసారిగా 1862లో హౌరాలోని రైల్వేకార్మికులు8గంటలు పనిదినం కోసం సమ్మె చేశారు. 1923మే 1న మన దేశంలో మొట్టమొదటిసారిగా మద్రాసు బీచ్‌లో సింగారవేలు చెట్టియార్ నాయకత్వంలో మేడే జరిగింది.1967లో పశ్చిమ బెంగాల్‌లోని యునైటెడ్ ఫ్రండ్ ప్రభుత్వం 'మేడే'ను జీతంతో కూడిన సెలవుగా ప్రకటించింది. ప్రపంచ బ్యాంకు, ఐఎమ్ఎఫ్ ప్రైవేటీకరణ విధానాల ఫలితంగా ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ, పెట్టుబడుల ఉపసంహరణ, కార్మిక చట్టాలలో మార్పులు వీఆర్ఎస్,పెన్షన్ సంస్కరణలు, ఉద్యోగుల సంఖ్య కుదింపు, డిఏ నిలుపుదల,ఎల్‌టిసి రద్దు, కంపాసినేట్ నియామకాల రద్దు, వివిధరకాల అడ్వాన్సులు, అలవెన్సులు,సౌకర్యాలు, సదుపాయాల ఉపసంహరణ వంటిఅంశాలు కార్మిక వర్గాన్ని తీవ్రపోరాటాలవైపు నెట్టుతున్నాయి.లాభాలు ఆర్జిస్తున్న ప్రభుత్వరంగ సంస్థలను సైతం ప్రవేటీకరణ చేయటం ప్రభుత్వాలకు రివాజుగా మారింది. కార్మిక చట్టాలను లేబర్ కోడ్‌లుగా మార్పుచేసే ప్రక్రియ యజమానులకు అనుకూలంగాను, కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీసేవి గాను ఉండి కార్మికవర్గ భవిష్యత్తును




సవాలుచేస్తున్నవి. దేశ కార్మికవర్గంలో 60%గాఉన్న వ్యవసాయకార్మికులకు సమగ్ర చట్టం లేకపోగా వ్యవసాయ చట్టాలలో మార్పులపేరుతో ప్రభుత్వం పెద్దఎత్తున రైతులప్రయోజనాలను దెబ్బతీసేందుకు ఉపక్రమంచింది. ఇటీవల జరిగిన రైతాంగ పోరాటం, రైతుల వ్యవసాయ రంగం దయనీయ పరిస్థితులను దేశప్రజల ముందుంచింది. సమరశీల రైతాంగ పోరాటానికి తలొగ్గి ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో తిరిగి మరల దేశ రైతాంగంఉద్యమానికి సంసిద్ధమయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి.దేశ కార్మికవర్గంలో అధికశాతంగా వున్న అసంఘటితరంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించటం వలన దేశీయ పరిశ్రమ దివాలాతీస్తోంది.చిన్న, సూక్ష్మతరహా పరిశ్రమలు అనేకం లక్షలాదిగా మూతపడుతున్నాయి. అన్ని రకాల సీలిం గులు తొలగిస్తూ, బోనస్ చెల్లింపుల చట్టానికి సవరణ తీసు కురావాలని కార్మికవర్గం పోరాటం చేస్తుండగా మరొక పక్క ప్రభుత్వం పిఎఫ్‌పై వడ్డీ తగ్గింపు, ఏపిఎఫ్‌పై ఇన్‌కంటాక్స్ విధించటం, నూతనపెన్షన్ స్కీమ్ అమలు, పెన్షన్ నిధుల ప్రైవేటీకరణ వంటి చర్యల ద్వారా కార్మికులు సాధించుకున్న సదుపాయాలను హరిస్తున్నది. ఆర్థిక వ్యవస్థను దారిలో పెట్టాలనే సాకుతో,కఠిన నిర్ణయాల పేరుతో ప్రభుత్వాలు ప్రకటించే కార్మికవ్యతిరేక నిర్ణయాలను, సవాళ్లను ఎదుర్కొనే సంసిద్ధతతో కార్మికులు,ఉద్యోగులు భవిష్యత్తులో కార్యోన్ముఖులవటం నేటి మన 'మేడే'ప్రధాన కర్తవ్యం. ఇన్సూరెన్స్, డిఫెన్స్,రైల్వేస్ వంటి కీలక రంగాలలో విదేశీ పెట్టుబడులను అనుమతించటంతో పాటుగా క్రమేపీ ఎఫ్‌డిఐ శాతాన్ని పెంచుతున్నారు. లాభాలలో ఉన్న పబ్లిక్ రంగ సంస్థలను, దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న ఎల్ఐసి వంటి కీలక ఆర్థిక సంస్థలలో కూడా డిజిన్వెస్ట్‌మెంట్ విధానాన్ని అమలు చేస్తున్నారు.కార్మిక చట్టాలనులేబర్ కోడ్‌లుగా మార్పుచేయటంతోపాటు వాటినిదేశవ్యాప్తంగా అమలు చేయడానికి ప్రభుత్వం పూనుకుంటోంది. సంస్కరణలను వేగవంతం చేయడంలో భాగంగా శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగాలను కల్పించే స్థానంలో 'హైర్ అండ్ ఫైర్', కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానాలను అమలుపరుస్తున్న ఫలితంగా దేశంలో నిరుద్యోగం తారాస్థాయికి చేరింది. విదేశీ పర్యాటకులకు ప్రాముఖ్యతనిస్తూ, పలు బహుళజాతి కంపెనీలను ఆహ్వానించటం చూస్తూనే ఉన్నాం. వ్యవసాయం కుదేలై బహిరంగంగా రైతులు ఆత్మహత్యలకు పాల్పడే దయనీయపరిస్థితికి దేశం దిగజారింది. ప్రణాళిక సంఘాన్ని రద్దు చేయడం, "మేకిన్ ఇండియా" నినాదం, నోట్లరద్దు, జిఎస్‌టి, న్యాయ వ్యవస్థలో జోక్యం,బ్యాంకుల విలీనం,ఎల్ఐసి, బ్యాంకులు వంటి ఆర్థిక సంస్థల డిజిన్వెస్ట్‌మెంట్, రాజ్యాంగం ప్రసాదించిన ప్రజా-కార్మిక హక్కులను అణచివేయడం, పోరాటాలు, ఉద్యమాలపై నిర్బంధాలు వంటివి వివాదాస్పదంగా మారాయి. దేశంలో కార్పొరేట్లే సంపదను సృష్టిస్తున్నారని,సంపద పంపిణీ ప్రభుత్వ బాధ్యత కాదని ప్రకటించి కార్పొరేట్ అధినేతలకి తన విధానమేమిటో తెలియపరచటంతోపాటు తీవ్రమైన ఆదాయ అంతరాలకు దారితీసే విధానాలకు ప్రభుత్వం పాల్పడుతున్నది. వివిధ ప్రభుత్వాలు ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, డిఏలు, పెన్షన్స్‌లో కోత విధించాలని నిర్ణయించాయి. కార్పొరేట్ వర్గాలకు రాయితీలు,పారిశ్రామిక వర్గాలకు ప్యాకేజీలు ప్రకటిస్తూ, కార్మిక, ఉద్యోగ వర్గ సదుపాయలలో కోతలు విధించాలనే నిర్ణయాలు ఆమోదయోగ్యం కాదు.పాలకుల విధానాల వల్ల నష్టపోతున్న,కష్టాలకు గురవుతున్న వివిధతరగతుల ప్రజానీకాన్ని ఐక్యం చేయడం, ప్రభుత్వ రంగ సంస్థలను జాతీయ ఇన్సూరెన్స్ రంగాన్ని కాపాడుకోవడం,దేశసమైఖ్యత,సమగ్రత,కార్మిక వర్గ ఐక్యతకు ముప్పు తెచ్చే విచ్ఛిన్నకర శక్తులకు వ్యతిరేకంగా కార్మికవర్గ ఐక్యతను నిలబెట్టుకోవడం నేటి మన 'మేడే' కర్తవ్యం. ●

# ఉష్ణోగ్రత పెరుగుదలతో జనం ఉక్కిరిబిక్కిరి

**మోటె చిరంజీవి**

భూమిపై రోజురోజుకు అనేక మార్పులు సంభవిస్తున్నాయి. మనదేశం సమశీతోష్ణ పరిస్థితులకు అనుకూలంగా ఉంటుంది. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో వాతావరణంలో అనేక మార్పులు కనిపిస్తున్నాయి. దానికి కారణం పర్యావరణ కాలుష్యం. భూమిపై వివిధరకాల జీవులు, అవి ఏర్పరుచుకునే సహజ నమూనాలు ప్రపంచ పర్యావరణంపై పనిచేయడానికి సహాయపడతాయి. కలుషితమైన గాలి, నీరు, క్షీణించిన నేల, పట్టణ పెరుగుదల అన్నీకూడా పర్యావరణంపై ప్రభావం చూపిస్తాయి. వాతావరణంలో గ్రీన్‌హౌస్ వాయువులు, అతినీలాలోహిత కిరణాలు, ఏరోసాల్స్, ఓజోన్లలో దీర్ఘకాలిక మార్పులను పర్యవేక్షించడం వలన వాతావరణ మార్పులు కనబడుతున్నాయి. వేడి, పొడి కారణంగా సంభవించే అడవి మంటలు, సముద్రపు ఆమ్లీకరణ, వేడెక్కడం వల్ల తుఫానులు, సముద్ర మట్టం పెరుగుదల కారణంగా తీర ప్రాంత వరదలు, ఎడారి కారణంగా వాతావరణంలో మార్పులవల్ల ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. దీని ద్వారా సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలో పెరుగుదల అలాగే సముద్ర ఉష్ణోగ్రతలు ఎక్కువ లోతులలో పెరగడం, తరుచుగా సముద్రపు వేడి తరంగాలు, పీహెచ్ విలువ తగ్గడం, సముద్రం వేడెక్కడం, మంచు పలకలు ద్రవీకరణ చెందడం, ఇవన్నీకూడా పర్యావరణ మార్పుల వల్ల వస్తున్నాయి. రానున్న రోజుల్లో మనదేశం తీవ్రమైన వడగాడ్పులతో ఇబ్బంది పడుతుందని, వాతావరణ మార్పులపై వాతావరణ శాఖ నివేదిక గత సంవత్సరం ప్రభుత్వాన్ని హెచ్చరించింది. తాజాగా ప్రపంచ బ్యాంకు సైతం ఇదే విషయంపై అనేక ఆందోళనకర విషయాలను తెలిపింది. వేడిగాలుల వల్ల భారత దేశంలోని ప్రజల ఆయుష్షు తగ్గి పెద్ద సంఖ్యలో మరణాలు సంభవిస్తాయని తెలిపింది. గత సంవత్సరం దేశ రాజధాని ఢిల్లీలో ఏప్రిల్ నెలలో 46 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదైతే ఈ సంవత్సరం ఎండాకాలంలో ఇది మరింత పెరిగే అవకాశం ఉంది. మే నెలలో అయితే ఎండలు తీవ్రస్థాయిలోకి చేరి వడగాలులతో ప్రజలు ఉక్కిరిబిక్కిరయ్యే అవకాశాలున్నాయి. ఇప్పటికే వడగాలులతో ప్రజలు అనేక ఇబ్బందులు పడి డిహైడ్రేషన్‌కులోనై, నీరసంగా, బలహీనంగా కనిపిస్తున్నారు.





1981-1990 మధ్యకాలంలో 413 రోజులు, 2011-2020 మధ్యకాలంలో 600 రోజులు తీవ్ర వడగాడ్పులు వీచాయని భారతపర్యావరణ విభాగం వెల్లడించింది.అనగా 1990 నుండి 2019లో భారత్‌లో వడగాడ్పుల తీవ్రత 15శాతం పెరిగినట్లు లాన్సెట్ నివేదిక తెలిపింది. ఈవిధంగా ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల వడగాలులు వీచి వీటిప్రభావం అనేక వాటిపై కనిపిస్తుంది. రైతులు, వివిధ కార్యాలయాల్లో సిబ్బంది పనిచేయలేక తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. ఉష్ణోగ్రత పెరుగుదల వల్ల భూమిపై ఉన్న జీవులపై కూడా ప్రభావం చూపుతుంది. కోళ్ల పెంపకం, గొర్రెలు, మేకల పెంపకం, చెరువులో పెంచే చేపల పెంపకంలో అనుకున్న స్థాయిలో కన్నా దిగుబడి తగ్గుతుంది. ఇవేకాక పాలిచ్చే జంతువులైన ఆవులు, గేదెల్లో కూడా పాల దిగుబడి తగ్గుతుంది. ఉష్ణతాపం రవాణా వ్యవస్థపై కూడా ప్రభావం చూపి, ఆహార ధాన్యాలరేట్లు పెరిగి, ప్రజలకు భారమవుతుంది. ఆహారధాన్యాల నిలువల కోసం,వాటిని శీతలీకరణ గిడ్డంగుల్లో ఉంచడానికి,వాటిని చల్లపరచడానికి ఎసిలు, కూలర్లు, ఫ్యాన్లు అవసరమవుతాయి. తద్వారా కరెంటు బిల్లు కూడా అధికంగా వచ్చినష్టపోయే అవకాశం ఉంది. పర్యావరణంలో ఉష్ణోగ్రతల తగ్గుదలకోసం అనేకచర్యలుచేపట్టాలి. చెట్లను అధికంగా నాటడం, వాటిని రక్షించడం ద్వారా కొంతమేర ఉష్ణోగ్రతను అరికట్టవచ్చు.ఒక్కొక్క గృహానికి అనేక వాహనాలు వాడడం,ఎసి,రిఫ్రిజరేటర్లు వాడడం వల్ల మొబైల్‌లు వాడటం, వాటి టవర్ల నుండి వచ్చే రేడియేషన్ ద్వారా, ఫ్యాక్టరీలనుండి వెలువడే వ్యర్థాలను కాల్చడం ద్వారా వాతావరణం కలుషితమై భూమిపై కార్బన్ డయాక్సైడ్,కార్బన్ మోనాక్సైడ్ ఎక్కువగా విడుదలై, ఓజోన్‌పై ప్రభావం చూపి, భూమిపై ఉష్ణోగ్రత, వడగాలులు పెరుగుతాయి.వీటిని అరికట్టడానికి ప్రత్యేక కార్యాచరణ, ప్రణాళికను రూపొందించి, క్షేత్రస్థాయిలో ప్రతిష్టంగా అమలు చేసినట్లయితే భూమిపై ఉష్ణతాపాన్ని అరికట్టవచ్చు. వేసవికాలంలో ఉష్ణతాపాన్ని, వడగాలులను అధిగమించాలంటే వాతావరణం చల్లగా ఉన్నప్పుడు మాత్రమే బయటికి వెళ్లాలి. అత్యవసర పరిస్థితుల్లో తప్ప మిగతా సమయంలో బయటకు వెళ్లకూడదు.బయటికి వెళ్లేటప్పుడు గొడుగుపట్టుకొని మరికొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.అలాంటప్పుడే వడగాలుల నుండి మనల్ని మనం రక్షించుకోగలం.నీటిని నాలుగు నుండి ఐదు లీటర్ల వరకు తాగాలి. ఎండతాకిడికి ఏమైనా ఆరోగ్య సమస్యలు వస్తే డాక్టర్‌ను సంప్రదించి పలు జాగ్రత్తలు పాటించాలి. ●

# కూటమిపై మైనారిటీ రిజర్వేషన్ల పోటు

**కైలసాని శివప్రసాద్**

తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల కూటమికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముస్లిం రిజర్వేషన్ల అంశం గుదిబండగా మారే పరిస్థితులు కనిపిస్తున్నాయి. భారతీయ జనతాపార్టీ జాతీయ అగ్రనేతలైన ప్రధాని నరేంద్రమోడీ, అమిత్ షా, జెపి నడ్డా, రాజ్‌నాథ్ సింగ్, పీయూష్‌గోయల్ లాంటి వారు తాము మతపరమైన రిజర్వేషన్లకు వ్యతిరేకమని ఇటీవల పలు సందర్భాల్లో కుండబద్దలు కొట్టారు. దేశ సంపదను కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు దోచిపెట్టాలని చూస్తోందని ప్రధాని నరేంద్రమోడీ కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేశారు. 2009లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ముస్లింల గురించి చేసిన వ్యాఖ్యలను,అప్పట్లో ఉమ్మడిఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలకు కేటాయించిన నాలుగు శాతం రిజర్వేషన్లను ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ ఉటంకించడం గమనార్హం. అదే విధంగా బిజెపి అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లు తొలగిస్తామని రెండు రోజుల క్రితం తెలంగాణ రాష్ట్రంలో అమిత్ షా, ఆంధ్రప్రదేశ్‌లో పీయూష్ గోయల్‌లు వ్యాఖ్యానించారు.ముస్లింలలో పేదవారుగా ఉన్న వారందరిని ఆదుకోవాలని, అటువంటి పేద ముస్లింలకు దేశ సంపదపై మొదటి హక్కు ఉంటుందని 2009లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ వ్యాఖ్యలు చేశారు. మన్మోహన్ సింగ్ చేసిన ఈ వ్యాఖ్యల తరువాత దేశంలో 2014, 2019లో పార్లమెంటుకు ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికల్లో మోడీతోపాటు ఏ ఇతర బిజెపి జాతీయ నాయకుడూ మన్మోహన్ సింగ్ ముస్లింల గురించి చేసిన వ్యాఖ్యలు ప్రస్తావించిన దాఖలాలు లేవు. దేశవ్యాప్తంగా ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల సమయంలో బిజెపి అగ్రనేతలంతా మూకుమ్మడిగా పదిహేను సంవత్సరాల క్రితం మన్మోహన్ సింగ్ చేసిన వ్యాఖ్యలు ఎన్నికల బహిరంగ సభలలో ప్రస్తావించడం పరిశీలిస్తే భారతీయ జనతాపార్టీ బలహీనపడిందనే అనుమానాలు ప్రజలలో తలెత్తుతున్నాయి. అదే సమయంలో బిజెపి మత రాజకీయాలకు మళ్లీ తెరదీసిందనే అనుమానాలు కూడా ప్రజలకు కలుగుతుండడం గమనార్హం. ఉత్తరాదిన మత రాజకీయాలకు ప్రాముఖ్యత ఉంటుందని గతంలో అనేక పర్యాయాలు రుజువు అయ్యాయి. కానీ దక్షిణాదిన ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మత రాజకీయాలకు తావులేదు అనేది నిర్వివాదాంశం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కుల రాజకీయాలకు పెట్టింది పేరు. అయినా మత రాజకీయాలకు పెద్దపీట వేసే బిజెపితో తెలుగుదేశం పార్టీ పొత్తు పెట్టుకుంటుందంటే దానికి అనేక కారణాలు ఉన్నా




యి. భవిష్యత్తు రాజకీయ పరిణామాల దృష్ట్యా కేంద్రంలో అండ కొరకే తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో బిజెపితో పొత్తు పెట్టుకుందని కచ్చితంగా చెప్పవచ్చు. తెలుగుదేశం పార్టీకి చెందిన అధిక భాగం కార్యకర్తలు, నాయకులలో బిజెపితో పొత్తు పెట్టుకోవడంపై అసంతృప్తిగా ఉన్నారు. అధినేత నారా చంద్రబాబు నాయుడు స్వయంగా చొరవతీసుకుని వెంటపడి బిజెపితో పొత్తుపెట్టుకోవడంతో ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు తమ అసంతృప్తిని మనసులోనే పెట్టుకుని కుమిలిపోతున్నారు. బిజెపికి ఆరు పార్లమెంటు స్థానాలు కేటాయించడాన్ని కూడా టిడిపి శ్రేణులు జీర్ణించుకోలేక పోతున్నారు. రాజధాని లేకుండా కట్టుబట్టలతో నడిరోడ్డుపై నిలబడ్డ రాష్ట్రానికి సంజీవని లాంటి ప్రత్యేకహోదా, రైల్వే జోన్ లాంటి అనేక ముఖ్యమైన విభజన హామీలు పది సంవత్సరాలు కేంద్రంలో అధికారంలో ఉండి కూడాఅమలు చేయకపోవడం, 32 మంది ప్రాణాలు కోల్పోవడంతో వచ్చిన విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేట్‌పరం చేయడంలాంటి విషయాల వలన రాష్ట్ర ప్రజలలో బిజెపిపట్ల ఏర్పడిన వ్యతిరేకతే దానికి ప్రధాన కారణం. అదే సమయంలో ఎన్నికలు జరుగుతున్న తరుణంలో ముస్లింలవిషయంలో బిజెపి అనుసరిస్తున్న వైఖరి తెలుగుదేశం పార్టీకి కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. అదేవిధంగా తెలుగుదేశం పార్టీకి ప్రధాన రాజకీయ ప్రత్యర్థి పార్టీ అయిన వై.సి.పికి ఈ పరిణామం కలసివచ్చే అంశంగా మారింది. రాష్ట్రంలో ముస్లింలు పది శాతంపైగా ఉన్నారు. వారిలో అధికభాగం వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీవైపుఉన్నారు.ముస్లింలను రాష్ట్రంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన ఓటు బ్యాంకుగా చెప్పవచ్చు. తెలుగుదేశం,జనసేన పార్టీలలో ముస్లింలు కొద్దిశాతం మాత్రమే ఉన్నారు.బిజెపి తాము అధికారంలోకివస్తే ముస్లిం రిజర్వేషన్లు తొలగిస్తామని చెపుతుండడంతో టిడిపి, జనసేన పార్టీలలో ప్రస్తుతం ఉన్నముస్లింలు కూడా కూటమికి ఓట్లు వేసే పరిస్థితి కనిపించడం లేదు.అదేవిధంగా వైసిపిలోఉండి ఆ పార్టీపై అసంతృప్తితో ఉన్న ముస్లింలు కూడా ప్రస్తుత పరిస్థితులలో ఆపార్టీ వదలి టిడిపికి వచ్చే అవకాశం లేదు. ప్రధాని నరేంద్రమోడీ మే 3,4 తేదీలలో రెండు రోజుల పాటు రాష్ట్రంలో పర్యటించి పలు ఎన్నికల బహిరంగ సభలలో ప్రసంగించనున్నారు. ప్రధాని నరేంద్రమోడీ ఆంధ్రప్రదేశ్‌లో ముస్లిం రిజర్వేషన్ల విషయం ప్రస్తావించినా, ప్రస్తావించకపోయినా కూటమికి ప్రత్యేకంగా ఒరిగేదేమీ లేదు. ఇప్పటికే కూటమికి ముస్లింల విషయంలో జరగాల్సిననష్టం జరిగిపోయింది. యన్.డి.ఏ కూటమి రాష్ట్రంలో అధికారంలోకి వస్తే బిజెపికి దశ,దిశ నిర్దేశించే ప్రధాని నరేంద్రమోడీ, అమిత్ షాల వ్యాఖ్యల ప్రకారం ముస్లింలకు రిజర్వేషన్లు తొలగిస్తారని ముస్లిం ప్రజలలోకి బలంగా వెళ్లింది. ఈ సమస్యను తెలుగుదేశం, జనసేన పార్టీల అధినేతలు ఎలా అధిగమిస్తారో అంతుచిక్కని అంశం. ●

# ప్రజావాక్కు



## అక్రమ నిర్మాణాలను ఆపాలి

తెలంగాణ రాష్ట్రంలో చెరువులు,కుంటలలో అక్రమ నిర్మాణాలు ఆపాలి అని హైకోర్టుతో చెప్పించుకునే పరిస్థితి రావడం విచారించాల్సిన విషయమే.అంతేకాదు కాకతీయులు తెలంగాణకు ఇచ్చిన అరుదు అయిన అమూల్యమైన సంపద చెరువులు, కుంటలు. ఈ చెరువులు కుంటల ద్వారా దాదాపు 150 నుండి200 టిఎంసిల నిల్వ సామర్థ్యం ఉన్నదని ప్రభుత్వ లెక్కలు చెపుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఇంత ఉదాసీనంగా వ్యవహరించడం మంచిది కాదు. మళ్లీ వర్షాకాలం రాగానే అక్రమ కట్టడాలు అన్ని చెరువులు, కుంటలుగా మారిపోతాయి. అంతేకాదు పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుంది. కాబట్టి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలి.

-భారత అవినాష్, జనగామ

## పిల్లల్లో పఠనాసక్తిని పెంచాలి

ఇటీవల ప్రభుత్వ విద్యాశాఖ కొన్ని తరగతుల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం బాగా తగ్గిందని సెలవుల్లో వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించేందుకు ఆలోచించారు. అయితే కొన్ని ఏళ్ల నుండి పిల్లలకు వేసవి సెలవులు ఆలోచించి ముందు జాగ్రత్తగాపెట్టారు.ఆ ఎండతాకిడికి పెద్దవారేబయటకు పోవడానికి భయపడుతున్నారు.పిల్లలను బయటకు పంపకుండా ఇంటివద్దనే వారి జిజ్ఞాసను పెంచే కార్యక్రమాలు జరపాలి. వ్యాకరణం,బాలసాహిత్యం, సైన్స్‌ప్రయోగాలు నేర్పించాలి. క్రమశిక్షణ అలవాటు చేయాలి. విద్యాభివృద్ధిలో మెరుగుదల దశలవారీగా తల్లిదండ్రులు కృషి చేయాలి. చదువు మీద దీక్ష పెరిగేలా చూడాలి.

-బొల్లోజు మేఘనాథము, విశాఖపట్నం

## పగటి కలలు

ఆగిన కారు ఇక ముందుకి కదలదని అందులో కూర్చుని తామెక్కడకీ వెళ్లలేమని భావించిన తాజాగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎంపిలు, మాజీలు, ఛోటామోటా నాయకులు కారు దిగి వెళ్లిపోయారు. వారిలో కొందరుచేయి అందుకున్నారు.మరికొందరు పువ్వుని పట్టుకుని దాని పరిమళాన్ని ఆస్వాదిస్తున్నారు. వీరిలానే ఇంకా చాలామంది కారు దిగి చెయ్యి అందుకోవడానికి పువుపరిమళం ఆస్వాదించడానికి రెడీగా ఉన్నారు. ఈ కారణంతో కారులో ప్రయాణించే వారి సంఖ్య తగ్గుతోంది. చివరికి కూర్చునే వారు ఒక్కరు కూడా లేక కారు ఖాళీ అయినా ఆశ్చర్యం లేదు.

-మిథునం, హైదరాబాద్

## ఇంటివద్దనే పింఛన్లు అందించాలి

లబ్ధిదారులకు సామాజికపింఛన్లు బ్యాంకుల్లో జమచేస్తామనడం పండుటాకులను ఇబ్బందులకు గురిచేసేదిగా ఉంది. పల్లెల్లో బ్యాంకులుండవు. పింఛను పొందాలంటే కిలోమీటర్ల దూరం పయనించాలి. మానసిక వ్యథతోపాటు ఖర్చుతో కూడుకున్నది. ఎండలు, వడగాడ్పులతో యువకులే బయటకురాలేని పరిస్థితి. నెలమొదట్లో ప్రభుత్వ అసంఘటిత రంగసంస్థల, ఇతర ఉద్యోగులజీతాలు,ప్రభుత్వ పెన్షనర్లతో బ్యాంకులన్నీరద్దీగా ఉంటాయి.వయోభారం, పూటలకొద్దీ ఎదురుచూడగల ఓపికలేకపోవడం, వేలిముద్రల వారికి ఎటిఎం కార్డులు లేకపోవడం, అమాయకత్వం మూలంగా కొందరి సొమ్ము చోరికి గురయ్యే ప్రమాదముంది. వలంటరీ వ్యవస్థ లేని రాష్ట్రాల్లో కూడా సక్రమంగా పింఛన్లు చెల్లిస్తున్న సంగతి గమనంలోకి తీసుకోవాలి. ప్రతి గ్రామంలోసచివాలయ ఉద్యోగులు ఉన్నందున వారితోనే పింఛన్ల పంపిణీ చేసేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి..

-యర్రమోతుధర్మరాజు, ధవళేశ్వరం

## ఎన్నికల వాగ్దానాలు

ఎన్నికల రాజకీయాల్లో ఉచితపథకాలు ఒక అంతర్భాగమైపోయాయి.తాయిలాలు ఇస్తామని రాజకీయ నాయకులు హామీలు గుప్పిస్తూ, రాష్ట్రాలను అప్పుల ఊబిలో నెట్టేస్తున్నారు. ప్రజలు కూడా తాయిలాలకు అలవాటైపోయి, నాయకులను గుడ్డిగా నమ్ముతున్నారు. దేశభవిష్యత్తును దృష్టిలోపెట్టుకొని పరిపాలన కొనసాగిస్తే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుంది. ఉచిత పథకాల స్థానంలో నిత్యావసర వస్తువుల ధరలు పెరగకుండా అదుపులో ఉంచగలిగితే అందరికీ ఉపయోగకరంగా ఉంటుంది. తాయిలాల స్థానంలో గ్యాస్ ధరలు, పెట్రో ధరలు, నిత్యావసర ధరలు తగ్గిస్తే ప్రజలందరికీ మేలు జరుగుతుంది. ప్రభుత్వాల దగ్గర నిధులుంటే ఉచిత పథకాలు అమలు చేయవచ్చు.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## అనుమతి లేని ట్యుటోరియల్స్‌ను రద్దుచేయాలి

తెలంగాణ రాష్ట్రంలో 2024-25 విద్యాసంవత్సరంలో మండల కేంద్రాలలో విద్యాశాఖ అనుమతి లేకుండా నడుస్తున్న ట్యుటోరియల్స్‌ను రద్దుచేయాలి.నిర్వాహకులపై కఠినచర్యలు తీసుకోవాలి. విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.నిర్వాహకులు కనీసం ఉపాధ్యాయశిక్షణ కూడా లేకుండా ట్యుటోరియల్స్ నడిపిస్తున్నారు.ఫీజుల కోసంకనీస వసతుల్లేకుండాతమ సొంతఇంటిలో విద్యాసంస్థలను నడిపిస్తున్నారు.

-రాపాక రవీందర్, జనగం

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

01-5pg5.qxd:01-5pg5.qxd 1/1/02 5:45 AM Page 1



# బంగారం అమ్మి ఇల్లు కొంటే పన్నుల్లేవ్..

## అమల్లోకి వచ్చిన ఐటి చట్టంలో సవరణ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** పూర్వీకులనుంచి వారసత్వంగా అందుకున్న బంగారు ఆభరణాలను అమ్మగా వచ్చిన లాభాలు దీర్ఘకాల మూలధన లాభాలేనని ఆదాయపు పన్ను అప్పిలేట్‌ట్రిబ్యునల్ స్పష్టంచేసింది. ఒక కేసులో ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 54 ఎఫ్‌ను ఉదహరిస్తూ అప్పిలేట్‌ట్రిబ్యునల్ బెంగళూరు బెంచ్ తీర్పు వెలువరించింది. ఈ సెక్షన్ కింద పన్ను మినహాయింపు కోరుతూ ఓ వ్యక్తి క్లెయిమ్ దాఖలు చేసుకోగా ఐటి సమీక్షాధికారి తిరస్కరించారు. దీనితో బాధితుడు అప్పిలేట్‌ట్రిబ్యునల్‌ను ఆశ్రయించాడు. దీనిపై బెంగళూరు బెంచ్ విచా రణ జరిపింది. వారసత్వంగా అందుకున్న నగలను అమ్మి ఇంటిని కొనుగోలుచేస్తే ఆ నగల అమ్మకం ద్వారావచ్చిన మొత్తానికి దీర్ఘకాల మూలధన లాభాలకింద పన్నుమినహాయింపు వర్తిస్తుందని స్పష్టంచేసింది. ఆదాయపు పన్ను చట్టం 1961 సెక్షన్ 54 ఎఫ్ ప్రకారం దీర్ఘకాల మూలధన ఆస్తులు షేర్లు, బాండ్లు, ఆభరణాలు, బంగారం అమ్మగా వచ్చిన ఆదాయానికి పన్ను మినహాయింపు వర్తిస్తుంది. అయితే వాటి అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఇంటి కొనుగోలుకు వినియోగించకపోతే మాత్రమే ఈసెక్షన్ వర్తిస్తుంది. అదేవిధంగా పూర్వీకులనుంచి ఇంటినివారసత్వంగా పొందితే దానిని దీర్ఘకాల మూలధన ఆస్థిగా కూడా పరిగణించరు. వ్యక్తులు, హిందూ అవిభాజ్య కుటుంబాలకు సెక్షన్ 54 ఎఫ్ కింద ఈ మినహాయింపు వర్తిస్తుంది. దీర్ఘకాల ఆస్తుల విక్రయం ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఇల్లుకొనుగోలుకు మాత్రమే వినియోగించాలి. ఒకవేళ పన్నుచెల్లింపు దారుడిపేరిట అప్పటికే మరొక ఇల్లు ఉంటే ఈ మినహాయింపు వర్తించదు. వారసత్వ నగలను అమ్మగా వచ్చినమొత్తం ఇంటికొనుగోలుకు ఖర్చుచేసిన మొత్తం సమానమైతే పన్ను ఉండదు. 2024 ఏప్రిల్ ఒకటినుంచి అమలులోకి వచ్చినసవరణ ప్రకారం గరిష్టంగా రూ.10 కోట్లవరకూ పన్ను మినహాయింపు ఉంటుంది. ఒకవేళ వారసత్వంగా అందుకున్న బంగారాన్ని అమ్మితే వచ్చిన మొత్తం 10 కోట్లు దాటినాఇంటికొనుగోలుకు అయిన మొత్తంకన్నా ఎక్కువగా ఉన్నా ఆ మిగిలిన మొత్తంపై పన్ను చెల్లించాల్సి ఉంటుంది. బంగారం అమ్మిన వెంటనే కొనేందుకు నచ్చిన ఇల్లు దొరక్కపోవడం, ఈలోగా ఐటిఆర్ గడువు సమీపిస్తే బంగారం అమ్మగా వచ్చినమొత్తాన్ని ఆదాయంగా చూపించి నిబంధనలమేరకు పన్ను చెల్లించాల్సి ఉందే.

ఇలాంటి సందర్భాల్లో పన్ను మినహాయింపునకు వీలుకల్పించేదే క్యాపిటల్ గెయిన్స్ అకౌంట్‌స్కీం. పూర్వీకుల బంగారం అమ్మగా వచ్చినసొమ్మును తాత్కాలికంగా ఈ ఖాతాలో డిపాజిట్‌చేస్తే ఆ ఏడాదికి పన్ను మినహాయింపు పొందవచ్చు. తర్వాత ఏడాది ఐటిఆర్ గడబువు సమీపించేలోగా ఇంటిని కొనుగోలుచేయవచ్చు.

## కొవిషీల్డ్‌తో సైడ్‌ఎఫెక్ట్స్.. అంగీకరించిన ఆస్ట్రాజెనెకా



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** కరోనా మహమ్మారి అధికంగా విజృంభించిన సమయంలో బ్రిటిష్ ఫార్మా దిగ్గజం ఆస్ట్రాజెనెకా కూడా కొవిడ్ వ్యాక్సిన్ అందించింది. అయితే ఆ వ్యాక్సిన్ దుష్ప్రభావానికి కారణమవుతుం దని ఇటవల అంగీకరించింది. ఆస్ట్రాజెనెకా అందించిన కొవిషీల్డ్ కొన్ని సందర్భాల్లో బ్లాట్‌క్లాట్స్, తక్కువ ప్లేట్‌లెట్ కౌంట్‌కు దారితీసే అవకాశం ఉందని వ్యాక్సిన్ తయారీదారులు వెల్లడించింది. ఆస్ట్రాజెనెకా, ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ అభివృద్ధి చేసిన కొవిషీల్డ్, సీరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియాచే ఉత్పత్తి చేసింది. దీనిని దేశంలో విస్తృతంగా ఉపయోగించారు. ఆస్ట్రాజెనెకా వ్యాక్సిన్ అనేక సందర్భాల్లో మరణానికి లేదా తీవ్ర గాయాలకు కారణమైందని 51 మంది బాధితులు 100 మిలియన్ పౌండ్ల వరకు నష్టపరిహారాన్ని కోరుతూ యుకె హైకోర్టులో ఇప్పటికే పిటిషన్ వేశారు. జామీ స్కాట్ 2021 ఏప్రిల్‌లో న్యాయ పోరాటం ప్రారం భించారు. ఆ తరువాత చా లామంది దీనిపై కేసులు వేయడం మొదలుపెట్టారు. ప్రారంభంలో ఆస్ట్రాజెనెకా కంపెనీ క్లెయిమ్ లను వ్యతిరేకించింది. అయితే ఇటీవల కొవిషీల్డ్ అరుదైన సందర్భాల్లో టిటిఎస్ రక్తం గడ్డకట్టడం, బ్లడ్ ప్లేట్‌లెట్ కౌంట్ తక్కువ వుతుందని అంగీకరించింది.

# రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు రద్దుచేసే కుట్ర ఎన్డీయేదే!

## భింద్ ర్యాలీలో రాహుల్ గాంధీ ధ్వజం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** రాజ్యాంగ మార్పులు, రిజర్వే షన్ల వ్యవహారంలో కాషాయ పార్టీ లక్ష్యంగా కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ తనదైన శైలిలో విమర్శలు దాడిచేసారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం భింద్‌లోజరిగిన ర్యాలీని ఉద్దేశించి రాహుల్ మాట్లాడారు. తాము ఎన్నికల్లో విజయం సాధిస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని దాన్ని రదు చేస్తామని అమిత్‌షా సహ బిజెపి అగ్రనేతలు స్పష్టంగా చెప్పారని వెల్లడించారు. రాజ్యాంగం లోని దేశంలోని పేద ప్రజల ఆత్మ అని రాహుల్ అన్నారు. రాజ్యాంగాన్ని ఏ ఒక్కరూ తాకలేరని, ఈ ప్రపంచంలో ఏశక్తి దాన్ని మార్చలేదని కానీ బిజెపి నేతలు మాత్రం కలలు కంటున్నారని అన్నారు. బాబాసాహెబ్‌తోపాటుబ్రిటిషర్లతో పోరాడిన వ్యక్తులు ప్రజల గొంతుకగా రాజ్యాంగాన్ని తయారుచేసారని గుర్తుచేసారు. రాజ్యాంగాన్ని చెరిపేయడాన్ని రైతులు కార్మికులు సహించరని దాన్ని తాము కాపాడి తీరుతామని స్పష్టంచేసారు. కాగా మోడీప్రభుత్వం మూడో సారి అధికారపగ్గాలుచేపడితే బిజెపి దేశ రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నంచేస్తోందని కాంగ్రెస్ సహ విపక్షాలు కాషాయపార్టీపై ఆరోపణలు చేస్తున్నాయి. అయితే రాజ్యాంగాన్ని మార్చే ప్రసక్తేలేదని ప్రధానిమోడీ సహ బిజెపి అగ్రనేతలు పదేపదే చెపుతున్నారుచరాజ్యాంగాన్ని మార్చాలని రిజర్వేషన్లను రద్దుచేయాలని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌కోరుకున్నా అది సాధ్యం కాదని ప్రధానిమోడీ అన్నారు. కాంగ్రెస్ విపక్ష ఇండియా కూటమి కుట్రలను ఛేదిం చేందుకే ఎన్డీయే కూటమికి 400కిపైగా సీట్లుకట్టబెట్టాలని ప్రజలనుకోరుతున్నట్లు మోడీ అన్నారు.

# పాక్‌కు బాలాకోట్ దాడుల సమాచారం ముందే ఇచ్చాం: ప్రధాని మోడీ



**బెంగళూరు, ఏప్రిల్ 30:** లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. 2019 నాటి పాకిస్తాన్ బాలాకోట్‌పై జరిపిన సర్జికల్ స్ట్రైక్స్ విషయాన్ని దాడి తర్వాత ఆ దేశానికి తెలిపామని అన్నారు. మంగళవారం కర్ణాటకలోని బాలాకోట్‌లో నిర్వహించిన ర్యాలీలో ప్రధాని మోడీ పాల్గొని మాట్లాడారు. వెనుక నుంచి దాడులు చేయడాన్ని మోడీ నమ్మడు. దేనినైనా ధైర్యంగా ముఖాముఖి చేస్తాడు. బాలాకోట్‌పై సర్జికల్ స్ట్రైక్ చేసిన తర్వాత మీడియాకు సమాచారం అందించాలని భద్రతా బలగాలు చెప్పాయి. ఈ విషయాన్ని అదే రాత్రి పాకిస్తాన్‌కు టెలిఫోన్ ద్వారా చెప్పడానికి ప్రయత్నం చేశాం. కానీ పాక్ టెలిఫోన్ కాల్‌కు స్పందించలేదు. తర్వాతే ఈ దాడుల విషయాన్ని ప్రపంచానికి తెలియజేశాం. మోడీ ఎటువంటి విషయాన్ని దాచిపెట్టడు. ప్రతి విషయాన్ని బహిరంగంగా వెల్లడిస్తాడు అని ప్రధాని మోడీ తెలిపారు. దేశంలో అమాయక ప్రజలకు బలి తీసుకోవాలనుకునేవారిని మోడీ హెచ్చరించారు. ఇది కొత్త భారత్ అని అన్నారు. పాకిస్తాన్‌లోని బాలాకోట్‌లో సర్జికల్ స్ట్రైక్స్ జరిపినప్పుడు, చాలా మంది కర్ణాటకలోని బాలాకోట్ అనుకున్నారు. అందుకే వెంటనే తాము సర్జికల్ స్ట్రైక్స్ సంబంధించి మీడియాకు సమాచారం ఇచ్చాం అని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఇక పుల్వామాలో జైష్ ఎ మొహమ్మద్ ఉగ్రవాదులు జరిపిన దాడులకు ప్రతీకారంగా భారత బలగాలు పాక్‌లోని బాలాకోట్‌పై దాడి చేసిన విషయం తెలిసిందే.

### కాంగ్రెస్ కనీసం ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి అవసరమయ్యే సీట్లలో కూడా పోటీ చేయడం లేదు: ప్రధాని నరేంద్రమోడీ ఎద్దేవా

లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని మోడీ విపక్షాలపై మాటల దాడి పెంచారు. మంగళవారం మహారాష్ట్రలోని సోలాపూర్‌లో జరిగిన ఎన్నికల ప్రచారం సభలో ప్రధాని మాట్లాడారు. కాంగ్రెస్ కనీసం ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి అవసరమయ్యే సీట్లలో కూడా పోటీ చేయడం లేదని ఎద్దేవా చేశారు. విదర్భ ప్రాంతంలో రైతుల దుస్థితికి ఎన్సీపి, కాంగ్రెస్ పార్టీయే కారణమని మండిపడ్డారు. దేశం కాంగ్రెస్ పార్టీకి 60యేళ్ల చాన్స్ ఇచ్చింది. ఈ 60 ఏళ్లలో ఎన్నో దేశాల రూపురేఖలు మారిపోయాయి. ఇక్కడ మాత్రం కాంగ్రెస్ కనీసం పొలాలకు నీళ్ల ఇవ్వలేకపోయింది. ఈ ప్రాంతం నుంచి ఒక పెద్ద లీడర్ 15 సంవత్సరాల క్రితం సిఎంగా చేశారు. కరువు ప్రాంతాలకు నీళ్లిస్తానని చెప్పి పదవిలోకి వచ్చాడు. కానీ ఆయన చెప్పినవేవీ జరగలేదు. ఇప్పుడు ఆయనను శిక్షించాల్సిన సమయం వచ్చింది అని మాజీ సిఎం సుశీల్‌కుమార్‌సిండేను ఉద్దేశించి ప్రధాని పరోక్షంగా వ్యాఖ్యానించారు. ప్రస్తుత ఎన్నికల్లో సుశీల్‌కుమార్ షిండే కుమార్తె ప్రణతి షిండే సోలాపూర్ నుంచి కాంగ్రెస్ ఎంపి బరిలో ఉన్నారు.

# నార్త్‌కరోలినాలో కాల్పులు నలుగురు పోలీసులు దుర్మరణం



**నార్త్‌కరోలినా(యుఎస్), ఏప్రిల్ 30:** నార్త్‌కరోలినా రాష్ట్రంలో కాల్పుల కలకలంచెలరేగింది. చార్లోట్‌లోని గాల్వే డ్రైవ్ వద్దనివసిస్తున్న ఓపాత నేరస్తుడు అక్రమంగా మారణాయుధాన్ని కలిగి ఉండటంతో అరెస్టు వారంట్ జారీచేసేందుకు వెళ్లిన పోలీసులపై నిందితుడు విచక్షణారహితంగా కాల్పులు జరిపాడు. ఈ కాల్పుల్లో నలుగురు పోలీసులు దుర్మరణం చెందగా మరో నలుగురు పోలీసులు గాయపడ్డారు. హుటా హుటిన రంగంలోకి దిగిన స్వాట్ టీమ్‌లు ఎదురుకాల్పులు జరిపి నిందితుడిని మట్టుబెట్టాయి. అలాగే మరో ఇద్దరు అనుమానితులను అరెస్టుచేసాయి. ఈ విషయాన్ని చార్లోట్ మెక్లెన్‌బర్గ్ పోలీస్ డిపార్ట్‌మెంట్ సోషల్‌మీడియా ఖతాలోప్రకటించింది. మృతుల్లో ముగ్గురు యుఎస్ మార్షల్స్ టాస్క్‌ఫోర్స్‌కు చెందినవారని చార్లోట్‌మెక్లెన్‌బర్గ్ పోలీస్ ఛీఫ్ జానీ జెన్నింగ్స్ తెలిపారు. మరొకరు తమ డిపార్టుమెంట్‌కు చెందిన వారని చెప్పారు. చార్లోట్ నగరానికి పోలీస్ శాఖకు ఇది అత్యంత విషాదకరమైన రోజని మరన సమాజాన్ని సురక్షితంగా ఉంచేందుకు పనిచేస్తున్న కొందరు హీరోలు విధినిర్వహణలో భాగంగా కోల్పోయామని జెన్నింగ్ ఆవేదన వ్యక్తంచేసాడు.

మరోవైపు కాల్పుల ఘటన గురించి ఉన్నతాధికారులు అధ్యక్షుడు జోబైడెన్‌కు సమాచారం ఇచ్చారు. దీనితో ఆయన నార్త్క రోలినా గవర్నర్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు.

# ఫ్రాన్స్ వర్సిటీకి పాకిన పాలస్తీనా అనుకూల నిరసనలు

## టెంట్ల నుంచి విద్యార్థులను ఈడ్చిపారేసిన పోలీసులు



**పారిస్, ఏప్రిల్ 30:** పాలస్తీనా అనుకూల నిరసనలతో అమెరికాలో ప్రఖ్యాత యూనివర్సిటీలు అట్టుడుకుతున్న విషయం తెలిసిందే. గాజాపై ఇజ్రాయెల్ యుద్ధంలో పాలస్తీనాకు అనుకూలంగా విద్యార్థులు రోజురోజుకూ నిరసనలు తీవ్రతరం చేస్తున్నారు. తరగతుల బహిష్కరణతోపాటు విద్యార్థుల నిరసనలు, అరెస్టులతో వర్సిటీ లన్నీ అట్టుడుకుతున్నాయి. ఇప్పుడు తాజాగా ఈ నిరసనలు ఫ్రాన్స్ యూనివర్సిటలకు కూడా పాకాయి. సోమవారం పారిస్‌లోని ప్రతిష్ఠాత్మక సోర్బోన్ విశ్వవిద్యాలయంలో విద్యార్థులు నిరసనలకు దిగారు. వర్సిటీ ప్రాంగణంలో టెంట్లు ఏర్పాటున చేసి పాలస్తీనాకు అనుకూలంగా నిరసన తెలుపుతున్నారు. అధికారులు నిరసన తెలుపుతున్న విద్యార్థులను విశ్వవిద్యాలయం బహిష్కరించారు. దీంతో అక్కడ గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో రంగంలోకి దిగిన పోలీసులు నిరసనకారులను ఎక్కడికక్కడ అరెస్టు చేస్తున్నారు. విద్యార్థులను టెంట్ల నుంచి పోలీసులు ఈడ్చిపడేసి వాటిని అక్కడి నుంచి తొలగించారు. ఇందుకు సంబంధించిన విడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి.

**అట్టుడుకుతున్న వర్సిటీలు.. 900 మంది అరెస్టు**

మరోవైపు విద్యార్థుల అరెస్టులు, తరగతుల బహిష్కరణతో గత కొన్ని రోజులుగా అమెరికా వర్సిటీలు అట్టుకుదుతున్నాయి. గాజాపై ఇజ్రాయెల్ యుద్ధంలో పాలస్తీనాకు అనుకూలంగా విద్యార్థులు రోజురోజుకూ నిరసనలు తీవ్రతరం చేస్తున్నారు. ఇక న్యూయార్క్‌లోని కొలంబియా వర్సిటీలో ఈ నెల 18న జరిగిన సామూహిక అరెస్టుల తర్వాత అమెరికా వ్యాప్తంగా ఉన్న వర్సిటీల్లో సుమారు 900 మందిని పోలీసులు అరెస్టు చేసినట్లు యుఎస్ మీడియా తెలిపింది. ఇదిలా ఉండగా ప్రముఖ హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో నిరసనకారులు పాలస్తీనా జెండాను ఎగురవేయడం కలకలం సృష్టించింది.

**వైట్‌హౌస్‌ను తాకిన నిరసన సెగలు**

మరోవైపు ఈ నిరసనల సెగలు అమెరికా అధ్యక్షుడి నివాస భవనమైన వైట్‌హౌస్‌ను కూడా తాకాయి. బైడెన్ వైట్‌హౌస్‌లో ఇచ్చే ఎన్నికల యేడాది విందుకు హాజరైన వేలాది జర్నలిస్టులు, రాజకీయ నాయకులు, సెలబ్రిటీలను నిరసనకారులు విమర్శించారు. పాలస్తీనాకు స్వేచ్ఛ ఇవ్వండి అంటూ నినాదాలు చేశారు.

# ఎన్నికలకుముందు కేజ్రీవాల్‌ను ఎందుకు అరెస్టుచేసారు?

## ఇడిని నేరుగా ప్రశ్నించిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** ఎన్నికలకు ముందు ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను ఎందుకు అరెస్టుచేసారని ఈడీని సుప్రీంకోర్టునేరుగా ప్రశ్నించింది. ఈడీ తనను అరెస్టుచేయడాన్ని సవాల్‌చేస్తూ సుప్రీంలో కేజ్రీవాల్‌పిటిషన్ దాఖలుచేయడంతో ఈపిటిషన్‌ను మంగళవారం సుప్రీంకోర్టు విచారించింది. విచారణసందర్భంగా జస్టిస్ సంజీవ్‌ఖన్నా మాట్లాడుతూ జ్యుడిషియల్ ప్రొసీడింగ్స్ లేకుండానే మీరు క్రిమినల్ ప్రొసీడింగ్‌ను ప్రారంభించవచ్చా అని ప్రశ్నించారు. ఢిల్లీ లిక్కర్‌పాలసీలో ఇంతవరకూ ఒక్క అటాచ్‌మెంట్ చర్యకూడా తీసుకోలేదని, ఒకవేళ జప్తు జరిగితే కేసుతో కేజ్రీవాల్‌కు ఉన్న సంబంధం ఏమిటో చూపించాలని జస్టిస్ ఖన్నా అన్నారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు కేజ్రీవాల్‌ను ఎందుకు అరెస్టు చేశారో చెప్పాలని అడిగారు. ఈ కేసులో ఇంతవరకూ కేజ్రీవాల్‌కు ఉన్న సంబంధాన్ని ఈడీ వెలికి తీయలేకపోవడం విచిత్రంగా ఉందని న్యాయమూర్తులు వ్యాఖ్యానించారు.

# కరోనా జన్యు గుట్టువిప్పిన శాస్త్రసవేత్తకు చైనా వేధింపులు

**షాంఘై, ఏప్రిల్ 30:** చైనాలో వెలుగుచూసి ప్రపంచాన్ని వణికించిన కరోనా వైరస్ సీక్వెన్స్‌ను తొలిసారి ప్రచురించిన శాస్త్రవేత్త ఇప్పుడు అష్టకష్టాలు పడుతున్నాడు. కొంతకాలంగా ఆ దేశాధికారుల నుంచి వేధింపులన ఎదుర్కొంటున్నాడు. తాజాగా ఆయన పనిచేస్తున్న ల్యాబ్ నుంచి వెళ్లిపోవాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయి. దాంతో చేసేది లేక అదే ల్యాబ్ ఎదుట ఆయన నిరసనకు దిగాడు. తనతోపాటు తన బృందాన్ని కూడా ప్రయోగశాల నుంచి బయట వెళ్లాలని అధికారులు ఆదేశించారని పేర్కొంటూ వైరాలజిస్టు జాంగ్ యోంగ్‌జెన్ ఓ సామాజిక మాధ్యమంలో పోస్టు చేశాడు. వర్షం కురుస్తున్నప్పటికీ ఆదివారం నుంచి ల్యాబ్ వెలుపలే కూర్చొని నిరసన చేపట్టినట్లు అందులో పేర్కొన్నాడు. అనంతరం ఆ పోస్టును ఆయన తొలగించినప్పటికీ.. కార్యాలయం బయటే ఆందోళన కొనసాగిస్తున్నట్లు తెలిసింది. దీనిపై స్పందించాలని మీడిగా కోరగా.. మాట్లాడేందుకు అనువైన పరిస్థితులు లేవని బదులిచ్చాడు. జనవరి 2020లో కొవిడ్-19కు కారణమైన వైరస్ సీక్వెన్స్‌ను ప్రచురించిన మొదటి చైనా శాస్త్రవేత్తగా జాంగ్ నిలిచారు. నాటి నుంచి ఆయనపై వేధింపులు మొదలైనట్లు సమాచారం.

డిమోషన్లతోపాటు పలు కార్యక్రమాల్లో బహిష్కరణలు వంటివి ఎదుర్కొంటున్న క్రమంలోనే తాజా పరిణామాలు చోటుచేసుకున్నాయి. మరోవైపు కరోనా వైరస్‌పై పరిశోధనలు చేసే శాస్త్రవేత్తల మీద ఒత్తిడి పెంచడంతోపాటు వారిని నియంత్రించేందుకు చైనా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందనే విమర్శలు ఉన్నాయి. ముఖ్యంగా కరోనా వైరస్ వ్యాప్తి నిరోధానికి సంబంధించి చర్యలను పరిశీలించే వారిని కూడ చాలాకాలంగా బీజింగ్‌లోని జిన్‌పింగ్ సర్కారు ఇబ్బందులు పెడుతోంది.

# ట్రక్కు కారు ఢీ, చిన్నారి సహా ఆరుగురు మృతి

**భాగల్పూర్, ఏప్రిల్ 30:** ట్రక్కు, కారు ఢీకొన్న ప్రమాదంలో ఆరుగురు చనిపోయారు. వీరిలో ఒకచిన్నారి కూడా ఉంది. భారీ లోడుతో ఉన్న ట్రక్కు అదుపుతప్పి బోల్తావేయడం అటుగా వస్తున్న ఎస్‌యువిపై పడటంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. 80వ జాతీయ రహదారిపై జరిగిన ఈప్రమాదస్థలికి పోలీసులు వెనువెంటనే చేరుకున్నారు. ఆమాపూర్‌గ్రామం వద్ద జరిగిన ఈప్రమాదంలో ఎస్‌యువి నుజ్జునుజ్జయింది. ఎస్‌యువిలోప్రయాణిస్తున్న వారు ఒక పెళ్లి విందుకు హాజరయ్యేందుకు వెళుతున్నారు. ముంగేర్‌లోని ధాపారినుంచి ఖహల్‌గాంవ్‌లోని శ్రీమత్‌పూర్‌గ్రామానికి వెళుతుండగా ఈ ప్రమాదంజరిగి మృత్యులోకానికి వెళ్లిపోయారు. ఇనుపరాడ్లతో వేగంగా వెళుతున్న ట్రక్కు రోడ్డుపైనే తిరబడి కారుపైపడిపోయింది. ఇందుకు కారణం ట్రక్కు టైరుపేలిపోవడమేనని పోలీసులు చెపుతున్నారు.

# 'పోల్' పదనిసలు



మంగళవారం న్యూఢిల్లీలో నామినేషన్ వేస్తున్న బిజెపి అభ్యర్థి బన్సూరి స్వరాజ్

## 400 సీట్ల లక్ష్యం సాధిస్తాం: రాజ్‌నాథ్ సింగ్



**లక్నో, ఏప్రిల్ 30:** లోక్‌సభ ఎన్నికల్లో 400 పైగా సీట్ల లక్ష్యాన్ని భారతీయ జనతా పార్టీ సాధించి తీరుతుందని, కేంద్రంలో మూడోసారి తమ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని దేశ ప్రజల స్థిర నిశ్చయంతో ఉన్నారని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ పొత్తు ఎలాంటి ప్రభావం చూపించదని, కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా యూపీ ప్రజలు లబ్ది పొందుతున్నారని రాజ్‌నాథ్ చెప్పారు. కుల, మత ప్రసక్తి లేకుండా ఎలాంటి వివక్షతకు తావులేని విధంగా తాము పనిచేస్తున్నామని, ప్రజలు కూడా దీనిని అర్థం చేసుకున్నారని అన్నారు. విపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో కూడా ఎలాంటి పస లేదని, తాము అమేథీ, రాయబరేలిలో కూడా గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. దక్షిణాదిలోనూ బీజేపీ మంచి ఫలితాలను సాధిస్తుందని రాజ్‌నాథ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి పాపులారిటీకి తిరుగులేదని, దక్షిణాదిలోనూ బీజేపీ సీట్లు కచ్చితంగా పెరుగుతాయిని చెప్పారు. కేరళ, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణలో తాను పర్యటించానని ఆయా చోట్ల వాతావరణం బీజేపీకి అనుకూలంగా ఉందని తెలిపారు. భారత్ సామాజిక వ్యవస్థలో రిజర్వేషన్లు అంత ర్జాతీయలో భాగమని, అవి యధాతథంగా కొనసాగుతాయని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. రాజ్‌పుత్ ఓటర్లతో బీజేపీ పటిష్ఠ బంధం కలిగి ఉందనే విషయం అందిరికీ తెలిసిందేనని అన్నారు. 'రిజర్వే షన్లు ఉన్నాయి. అలాగే ఉంటాయ్ను అని ఆయన స్పష్టం చేశారు. రాజ్‌నాథ్ సింగ్ తాజా లోక్‌సభ ఎన్నికల్లో లక్నో నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. ఈ నెల 29న ఆయన నామినేషన్ వేశారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి కూడా రాజ్‌నాథ్ నామినేషన్ కార్యక్రమం పాల్గొన్నారు. లోక్‌సభ 5వ విడద ఎన్నికల్లో భాగంగా 20న లక్నోలో పోలింగ్ జరుగనుంది. ఒకప్పుడు మాజీ ప్రధాని దివంగత వాజ్‌పేయి ప్రాతినిథ్యం వహించిన లక్నోనియోజకవర్గంలో రాజ్‌నాథ్ వరుసగా మూడోసారి గెలుపును ఆశిస్తున్నారు. లక్నో నుంచి ఆయనపై సమాజ్‌వాది పార్టీ అభ్యర్థి రవిదాస్ మెహ్రోత్రా పోటీ చేస్తున్నారు.

## ఓటర్ల సంఖ్యను పెంచడానికి కొత్త వ్యూహం



**భోపాల్, ఏప్రిల్ 30:** లోక్‌సభ ఎన్నికల రెండు దశలు ఇప్పటికే పూర్తయ్యాయి. ఇది వరకు నమోదైన విధంగా తక్కువ ఓటింగ్ శాతాన్ని ఓటింగ్ శాతాన్ని పరిష్కరించడానికి లేదా ఓటింగ్ శాతాన్ని పెంచుకోవడానికి భోపాల్ అధికారుల ఓ కొత్త వ్యూహాన్ని రూపొందించారు. ఓటు ప్రాముఖ్యతను గుర్తించిన ఓటర్లను ఆకర్షించడానికి లక్కీడ్రా నిర్వహించడానికి అధికారులు కంకణం కట్టుకున్నారు. మధ్య ప్రదేశ్ రాష్ట్రంలో ఇప్పటికే 13 ఎంపీస్థానాలకు ఓటింగ్ ప్రక్రియ పూర్తయింది. మిగిలిన స్థానాలకు మూడు, నాలుగవ దశల్లో ఓటింగ్ జరగనుంది. ఈ దశల్లో ఓటర్లను ఎక్కువ సంఖ్యలో ఆకర్షించడానికి పోలింగ్ రోజు ప్రతి రెండుగంటలకు ఒక లక్కీడ్రా నిర్వహించడానికి అధికారులు సంకల్పించారు. లక్కీడ్రా డైమండ్ రింగ్స్, రిఫ్రిజిరేటర్‌లు, టెలివిజన్ వంటి ఆకర్షణీయమైన బహుమతులు అందించనున్నారు. ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల్లో మధ్యప్రదేశ్ అంతటా 8.5శాతం ఓటింగ్ తగ్గింది. 2019ఎన్నికలలో కూడా ఓటింగ్ శాతం 65.7%మాత్రమే. ఈసారి మాత్రం ఓటు హక్కును తప్పకుండా అందరూ ఉపయోగించుకోవాలని అనే నేపథ్యంలో ఈ లక్కీడ్రా విధానం ప్రవేశపెట్టారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కౌశలేంద్ర విక్రమ్ సింగ్ ఈ లక్కీడ్రా గురించి మాట్లాడుతూ.. పోలింగ్ రోజు ప్రతి బ్రూట్ వద్ద ఉదయం 10గంటలకు, మధ్యాహ్నం 3గం.లకు, సాయంత్రం 6గం.కు లక్కీడ్రాలో విజేతలను ప్రకటిస్తాము. ఎన్నికలు పూర్తయిన ఒకటి లేదా రెండు రోజుల్లో వారికి గిఫ్ట్ ఇచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఓటరులో చైతన్యాన్ని తీసుకురావడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్షమని కౌశలేంద్ర పేర్కొన్నారు. భోపాల్ పార్లమెంటరీ నియోజకవర్గం 2,097పోలింగ్ బూతులను కలిగి ఉంది. పోలింగ్ రోజున ప్రతి పోలింగ్ బూత్ వద్ద ఒక వాలంటీర్‌ను నియమిస్తారు. ఓటు వేసిన తరువాత ఓటరు పేరు, మొబైల్ నెంబర్ రాసి వారి దగ్గర ఇవ్వాల్సి ఉంటుంది. ఆ తరువాత జరిగే లక్కీడ్రాలో విజేతలను ఎంపిక చేయడం జరుగుతుంది.

## హింజలిలో నామినేషన్ దాఖలు చేసిన నవీన్ పట్నాయక్




**భువనేశ్వర్, ఏప్రిల్ 30:** ఒడిషా సీఓఎం, బీజేడీ చీఫ్ నవీన్ పట్నాయక్ గంజా జిల్లా హింజలి అసెంబ్లీ స్థానం నుంచి మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ఆయనవెంట పలువురు సీనియర్ నేతలు ఉన్నారు. కంతబంజి, హింజలి అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి సీంఎ నవీన్ పట్నాయక్ అసెంబ్లీ బరిలో నిలిచారు. లోక్‌సభ ఎన్నికలతోపాటు13 నుంచి జూన్ 1వరకు ఒడిశా అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇక ఒడిసాలో ప్రధానంగా బీజేపీ, బీజేడీ మధ్య పోటీ నెలకొనగా కొన్ని ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ కొంతమేర ప్రభావం చూపే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇక బీజేపీ, బీజేడీ మధ్య కుమ్మక్కయ్యాయని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఇటీవల ఎన్నికల ప్రచార ర్యాలీలో ఆరోపించారు. ఈ రెండు పార్టీలు వివాహ బంధంతో ఒక్కటయ్యాయని పైకి మాత్రం ఒకరిపై ఒకరు పోటీ చేస్తున్నట్లు నటిస్తాయిని ఎద్దేవా చేశారు. మోడీ, నవీన్‌పట్నాయక్ కద్దిమంది సంపన్నుల బాగుకోసం పనిచేస్తారని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ ఎమ్మెల్యే రాజీనామా, బిజెపిలో చేరిక

**భోపాల్, ఏప్రిల్ 30:** ఎన్నికల వేళ మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్‌కు వరుసవెంబడి షాక్‌లు తగులుతున్నాయి. ఇండోర్ అభ్యర్థి పోటీనుంచి ఉపసంహరించుకున్న షాక్‌నుంచి తేరుకోకముందే పార్టీసీనియర్ ఎమ్మెల్యే రామ్‌నివాస్‌రావత్ రాజీనామాచేసారు. కాంగ్రెస్‌కు రాజీనామాచేసి వెంటనే బిజెపిలో చేరారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్‌యాదవ్ ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు సీనియర్ నేత రామ్‌నివాస్‌రావత్ దూరం కావడం కాంగ్రెస్ పార్టీకి గట్టిషాక్ అనే చెప్పాలి. రామ్‌నివాస్ షియోపూర్ అసెంబ్లీ నియోజకవర్గంనుంచి ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఎన్నికల సమయంలో అటు గుజరాత్‌లోను, ఇటు మధ్యప్రదేశ్‌లోను కాంగ్రెస్‌కకు ఎదురవుతున్న వరుస షాక్‌లు పార్లమెంటు ఎన్నికల పోలింగ్‌పై ప్రభావంచూపిస్తాయని పరిశీలకులఅంచనా. పార్టీ నేతలు సైతం ఇలాంటి నాయకులను టికెట్లకోసం ఎంపికచేయవద్దని, కష్టపడి అంకితభావంతో పార్టీలో ఉన్న వారిని ఇప్పటికైనా గుర్తించాలని హైకమాండ్‌కు విజ్ఞప్తులు చేస్తున్నారు.

## అభ్యంతరకర విడియోల ఘటన.. ఎంపీ ప్రజ్వల్‌పై సస్పెన్షన్ వేటు



**బెంగళూరు, ఏప్రిల్ 30:** కర్ణాటక రాజకీయాల్లో అభ్యంతరకర వీడియోలపై దూమారం రేగడంతో ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణపై వేటుపడింది. హసన్ సిటింగ్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణపైవచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణలు కన్నడ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. అదే సమయంలో జేడీఎస్ కీలక నిర్ణయం తీసుకుంది. మంగళవారం ప్రజ్వల్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. ఈ మేరకు పార్టీ కోర్ కమిటీ నిర్ణయం తీసుకుంది. అలాగే ఆయనకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఇదిలా ఉంటే. ఈ పరిణామానికిముందు ప్రజ్వల్ బాబామ్, మాజీ ముఖ్యమంత్రి హెచ్.డి. కుమారస్వామి మీడియాతోమాట్లాడారు. ఈ వివాదం వెనుక కర్ణాట ఉపముఖ్యమంత్రి డేకే శివకుమార్ హస్తం ఉందని ఆరోపించారు. వెంటనే ఆయన్ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. 'ఆ వీడియ్లో ప్రజ్వల్ ముఖం కనిపిస్తోందా? అవి అతడివేన్న ఆధారం ఏంటి? అయినా సరే నైతికతక ఆధారంగా చర్యలు ఉంటాయి అని వ్యాఖ్యానించారు.

# వైఎస్సార్సీకి అమ్ముడుపోయిన నేతల్ని ప్రజలు విశ్వసించరు

### -'జనసేన'ను వీడినవారు వైఎస్సార్సీ కోవర్టుల్లా పనిచేశారు -పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ పి.గౌతంరాజ్

**అమరావతి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం వైకాపా గూటికి చేరి, జనసేన పార్టీని విమర్శించే నాయకుల్ని ప్రజలు విశ్వసించబోరని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ పి.గౌతంరాజ్ అన్నారు.. మంగళవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. పార్టీ సిద్ధాంతాలు నచ్చి జనసేనలో చేరామని మాట్లాడి ఉన్నత పదవులు పొందిన పి.విజయ్‌బాబు వైకాపా కోవర్టులా వ్యవహరించారన్నారు. జనసేన అధ్యక్షుడు ఆయనకు రాష్ట్ర అధికార ప్రతినిధిగా అవకాశం కల్పించి పార్టీలో సముచిత స్థానమిచ్చారని, వైకాపా నుంచి భారీ ప్యాకేజ్ తీసుకున్న కొందరు నేతలు జనసేనపై అవాకులు, చవాకులు పేలటం మానుకోవాలన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో పవన్‌కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు చేసిన ప్రజలకు తెలుసు అని అన్నారు. అంబేద్కర్ భావజాలంతో స్థాపించిన జనసేన పార్టీ దళితులకు, బలహీనవర్గాలకు అండగా నిలుస్తుందన్నారు. స్వార్థ ప్రయోజనాల కోసం కొందరు పార్టీని వీడినా జనసేన పార్టీపై ఎలాంటి ప్రభావం ఉండదని అన్నారు.

## నిషేధ కాలంలో జీవనోపాధి కోల్పోయిన మత్స్యకారులకు ఎన్యూమరేషన్

### మత్స్యశాఖ కమిషనర్ ఎ.సూర్యకుమారి

**సచివాలయం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** వేట నిషేధ కాలంలో జీవనోపాధి కోల్పోయిన మత్స్యకారులకు జీవన భృతి చెల్లించుటకు మే 2వ తేదీ నుండి ఎన్యూమరేషన్ ప్రారంభించి, అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు మత్స్య శాఖ కమిషనర్ ఏ.సూర్యకుమారి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సముద్రజలాల్లో 61 రోజుల పాటు చేపల వేట నిషేధించినందున మత్స్యకారులు జీవనోపాధి కోల్పోతున్న కారణంగా ప్రతి సంవత్సరం చెల్లిస్తున్న విధంగా ఈ సంవత్సరం కూడా జీవనభృతిని చెల్లించ నున్నట్లు తెలిపారు. జీవనభృతి చెల్లించుటకు ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా అనుమతిని కూడా తీసుకున్నామన్నారు. మే 2వ తేది నుండి ఎన్యూమరేషన్ ప్రారంభించి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. మత్స్య కారులందరూ సహకరించవలసినదిగా మత్స్య శాఖ కమిషనర్ ఏ.సూర్యకుమారి ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎన్నికల ప్రచారంలో సత్తాచాటుకున్న ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతలరామచంద్రారెడ్డిలు

**పీలేరు, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** పీలేరు నియోజకవర్గ పరిధిలో ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం కలికిరిలో మొట్టమొదటిసారి బహిరంగ సభ ఏర్పాటుచేసి ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డిని ఆహ్వానించడమే కాకుండా సభను విజయవంతం చేసి ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామ చంద్రా రెడ్డిలు తమ సత్తా చాటుకున్నారు. అసలే సూర్యుడు భగభగ మండు తుంటే 45 డిగ్రీల ఎండలో ఎండను సైతం లెక్కచేయకుండా పీలేరు నియోజక వర్గంలోని ఆరు మండలాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వేలాదిమంది సభకు హాజరై విజయవంతం చేయడంతో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డిని పలువురు అభినందిస్తున్నారు. గతంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ఉన్న ప్రతి గడపను తొక్కడమే కాకుండా ఓటర్లను పలకరించి వారిని ఆకర్షించడంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ముందుకు వెళుతున్నట్లు సంకేతాలు తెలియజేసినట్లు పలువురు వారిని అభినందించారు. ఏది ఏమైనప్పటికి అతి తక్కువ సమయంలో కలికిరిలో జరిగే సీఎం సభను విజయవంతం చేయడం పట్ల నియోజకవర్గ ప్రజలు హాజరవడం పట్ల ఎంపీ, ఎమ్మెల్యేలు ప్రజలకు కతజ్ఞతలు తెలియజేశారు.

## ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను దర్శించుకున్న నందమూరి రామకృష్ణ

### - నేటి నుంచి ఎన్నికల ప్రచారం



**అమరావతి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి వ్యవస్థాపకులు, మాజీ సిఎం నందమూరి తారక రామారావు తనయుడు నందమూరి రామకృష్ణ మంగళవారం రాత్రి ఇంద్ర కీలాద్రిపై కనక దుర్గ మ్మను దర్శించుకున్నారు. బుధవారం నుంచి ఆయన టిడిపి తరపున ఎన్నికల ప్రచారంలో పాల్గొనున్నారు. ఉమ్మడి గుంటూరు, కృష్ణా, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఎన్నికల ప్రచార సభల్లో ఆయన ప్రసంగించనున్నారు. కాగా బుధవారం ఉదయం నిమ్మకూరులో ఎన్టీఆర్ దంపతుల విగ్రహాలకు నివాళి అర్పించిన అనంతరం ఎన్నికల ప్రచారం ప్రారంభించనున్నారు. తొలుత గుడివాడలో రోడ్‌షో, పెడన, పామర్రులో నందమూరి రామకృష్ణ ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొంటారు.

## శనీశ్వర, కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం పునర్నిర్మించిన ప్రసాద్ చదలవాడి

**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 27, ప్రభాత'వార్త':** విజయవాడలోని సీతమ్మవారి పాదాల వద్ద పవిత్ర కృష్ణానది పుష్కరఘాట్‌వద్ద వేంచేసియున్న శ్రీ శనీశ్వర స్వామి మరియు శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామివార్ల దేవాలయాన్ని ఆగమోక్తంగా పున:ప్రారంభించారు. ఈ ఆలయాన్ని పునర్నిర్మించిన సాయి సిల్క్ కళామందిర్ లిమిటెడ్ ఎండి ప్రసాద్ చదలవాడి ఆయన సతీమణి చదలవాడి వెంకట ఝాన్సీ రాణి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. శ్రీ స్వామివార్ల విగ్రహ ప్రతిష్ట ఇతర పూజా కార్యక్రమాలను శ్రీ సచ్చిదానంద సరస్వతి మార్గనిర్దేశనంలో జరిపారు. పూజా కార్యక్రమాల అనంతరం దర్శనం కోసం భక్తులను అనుమతించారు. ఈ సందర్భంగా ఆలయ పునర్నిర్మాణానికి సహకరించిన ఎస్ఎస్‌కెఐ డైరెక్టర్లతో పాటు ప్రమోటర్లను ఆలయ అర్చకులు ఆశీర్వదించి ప్రసాదాలందించారు. ఈ సందర్భంగా ప్రసాద్ చదలవాడి మాట్లాడుతూ విజయవాడతో పాటు ఏపి, తెలంగాణ కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల్లో విస్తృత శ్రేణిలో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు.



పెనుగంచిప్రోలులో కొత్త యువ ఓటర్ల అవగాహన ర్యాలీలో పాల్గొన్న ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ నరేందర్ సింగ్ బాలి

## ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కు వినియోగం అత్యంత కీలకం

### - కొత్త ఓటర్ల అవగాహన ర్యాలీలో ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ నరేందర్ సింగ్ బాలి

**జగ్గయ్యపేట_పెనుగంచిప్రోలు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కు వినియోగం అత్యంత కీలకమైనదని, ప్రతి ఒక్కరూ శక్తివంతమైన తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జగ్గయ్యపేట, మైలవరం, నందిగామ అసెంబ్లీ నియోజకవర్గాల ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ నరేందర్ సింగ్ బాలి పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అసెంబ్లీ పరిధిలోని మండల కేంద్రమైన పెనుగంచిప్రోలు మేజర్ పంచాయితీలో మంగళవారం నిర్వహించిన స్వీప్ కార్యక్రమంలో ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ నరేందర్ సింగ్ బాలి పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయం నుండి పోలీస్‌స్టేషన్ వరకు కొత్త యువ ఓటర్లతో ర్యాలీ జరిపి మానవహారం నిర్వహించారు. ఈసందర్భంగా నరేందర్ సింగ్ బాలీ మాట్లాడుతూ అధిక ఓటింగ్ శాతం నమోదు చేయటం ద్వారా ఆదర్శంగా నిలవాలన్నారు. ఓటు ప్రాముఖ్యత, ఓటర్ల బాధ్యత, ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. కొత్త ఓటర్లకు ఓటరు గుర్తింపు కార్డులు పంపిణీచేశారు. కార్యక్రమంఠ యువ ఓటర్లు ప్రదర్శించిన నృత్యాలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామవాసులను అలరించాయి. కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి జి వెంకటేశ్వర్లు, స్వీప్ నోడల్ అధికారి యు శ్రీనివాస్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## విజయ్‌కుమార్ హఠాన్మరణం దిగ్భ్రాంతి కల్గించింది: పవన్‌కళ్యాణ్

**అమరావతి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన పార్టీపై అమితమైన అభిమానంతో అమెరికా నుంచి వచ్చి ఎన్నికల ప్రచారంలో భాగస్వాములైన కటకం విజయ్‌కుమార్ హఠాన్మరణం దిగ్భ్రాంతి కల్గించిందని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ పేర్కొన్నారు.. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నాని తెలిపారు. అమెరికాలో వ్యాపార రంగంలో ఉన్న విజయ్‌కుమార్ , అక్కడి జనసేన ప్రవాసాంధ్ర విభాగంలో క్రియాశీలకంగా ఉన్నారని పేర్కొన్నారు.. పార్టీ గెలుపుకోసం నెల రోజుల నుంచి మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలో ప్రచారం చేస్తున్నారని, ఆయన గుండెపోటుతో కన్నుమూశారని తెలిసి బాధపడ్డానని పవన్ పేర్కొన్నారు. విజయ్‌కుమార్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని పవన్ పేర్కొన్నారు.

## చంద్రబాబు, రేవంత్‌రెడ్డి కుట్రలో భాగంగానే షర్మిల విమర్శలు చేస్తోంది: సిఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్30,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మరో పక్షం రోజుల్లో జరిగే ఎన్నికల కురుక్షేత్రంలో తాను అభిమన్యుడిలా పద్మవ్యూహంలో చిక్కుని పోతాననే భ్రమలో విపక్షాలున్నాయని సీఎం జగన్ వ్యాఖ్యానించారు.ఒక జాతీయ ఛానల్, పత్రికలకు ఇచ్చిన ఇంటర్వ్యూల్లో తాను ఎన్నికల్లో అర్జునుడినని, ప్రజా పార్థసారధుల సారధ్యంలో తన అడుగులు ముందుకు పడుతున్నాయన్నారు. తనపై కుట్రల్లో భాగంగా చంద్రబాబు,తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన చెల్లెలు వైఎస్ షర్మిలపై సీఎం జగన్ కీలక వ్యాఖ్యలు చేసారు.తనపై అక్రమ కేసులు పెట్టిన వాళ్ళలో చంద్రబాబు,కాంగ్రెస్ పార్టీ ఉన్నాయన్నారు. అదే పార్టీలో తన చెల్లెలు చేరడం,పోటీ చేయడం తనకు బాధ కలిగించిందన్నారు. షర్మిల పోటీ చేసినా డిపాజిట్లు కుడా దక్కవని షర్మిల ఎలాగు ఓటమి చెందడం ఖాయం అన్నారు.తన చెల్లి



కాంగ్రెస్‌లో ఉన్నప్పటికి దాని వెనుక ఉన్నది చంద్రబాబు అన్నారు. ఐఎన్‌సీసీ,బిజెపి అనే రిమోట్‌ను చంద్రబాబు తన చేతుల్లో పెట్టుకుని ఏపీ నడిపిస్తున్నారన్నారు. తన సొదరి షర్మిలను అడ్డం పెట్టుకొని చంద్రబాబు కుట్రలకు పాల్పడుతున్నారన్నారు.సీఎం జగన్ ఈ మధ్య షర్మిల నేరుగా విమర్శిస్తున్నారు.జగన్ వలనే అక్రమాస్తుల కేసుల్లో తన తండ్రి పేరును చేర్చారని ఆమె ఆరోపించారు.

## బిసిపై పార్టీ ప్రచార వాహనాలను ధ్వంసం చేసిన కేసులో ఏడుగురు అరెస్టు

**పీలేరు, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** పీలేరు-మదనపల్లె జాతీయ రహదారిపై మండలంలోని వేపులబైలు పంచాయతీ జంగంపల్లె సమీపంలో జరిగిన బీసీవై పార్టీ ప్రచార రథాల ధ్వంసం చేసిన ఘటనలో ఏడు మందిని అరెస్టు చేసినట్లు రాయచోటి డీఎస్పీ సయ్యద్ మహబూబ్‌బాషా తెలిపారు. మంగళవారం ఉదయం స్థానిక సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పై ఘటనలో రెండు వాహనాలు ధ్వంసం రెండు వాహనాలు దహనం అయినట్లు తెలిపారు. మండల అభివద్ధి అధికారి , ఎంసీసీటీం లీడర్ ఉపేందర్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి ప్రాథమిక సమాచారం మేరకు ఏడుగురు నిందితుల్ని అదుపులోకి తీసుకుని వారిని విచారించగా వారందరూ వైసీపీ సానుభూతి పరులని డీఎస్పీ మహబూబ్‌బాషా తెలిపారు. ఈదాడులలో మరికొంతమంది ఉన్నట్లు భావించి వారిని కూడా త్వరలోనే అరెస్టు చేస్తామని తెలిపారు. అరెస్టు అయినవారు సురేష్‌కుమార్‌రెడ్డి సునీల్ కుమార్‌రెడ్డి, దీపు, ఖలీల్, మదు, సాయి, వెంకటరమణలుగా తెలిపారు.

## ప్రభుత్వ పథకాలు కొనసాగాలంటే జగన్‌కే ఓటు వేయాలి

### ప్రభుత్వ పథకాలు రద్దుకావాలంటే మోసకారి బాబుకే వేయాలి :కలికిరి సభలో సిఎం జగన్



సమావేశంలో మాట్లాడుతున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమావేశానికి హాజరైన వైసీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు

**పీలేరు ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** ప్రభుత్వ పథకాలు పేద ప్రజల కోసం రద్దుకాకుండా ఎప్పటిలాగే కొనసాగాలంటే జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటువేసి గెలిపించాలని అదేవిధంగా పథకాలు రద్దుచేసి ప్రజలను మోసం చేయాలంటే చంద్రబాబుకు ఓటు వేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కలికిరి పట్టణంలో బస్సు యాత్రలో భాగంగా పట్టణంలో ఊరేగింపుగా వచ్చిన అనంతరం నాలుగురోడ్ల కూడలిలో ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలతో కలిసి ఆయన ప్రసంగిస్తూ రాబోయే ఎన్నికలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక స్థానాలలో గెలిపిస్తే 56 నెలలుగా కొనసాగిన ప్రభుత్వ పథకాలు మరో ఐదేళ్ల పాటు విజయవంతంగా కొనసాగుతాయని అదేవిధంగా మోసగారి చంద్రబాబును నమ్మి పొరబాటున ఓటువేస్తే అఘాతంలోకి తొక్కుతారని, ప్రభుత్వ పథకాలు రద్దుకావమే కాకుండా ప్రజలకు రక్షణ లేకుండా పోతుందని సీఎం అన్నారు. గతంలో గడిచిన 56 నెలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళల కోసం 31 లక్షల ఇళ్ల పట్టాలు పంపిణీ చేశామని అవ్వా తాతలకు ప్రతి నెల ఆదివారమైనా కూడా ఒకటోతేదీనే పెన్షన్ పంపిణీ చేశామని , ఈబీసీ నేస్తం కింద మహిళలకు రుణాలు మంజూరు చేశామని, ఆయన అన్నారు.అదే విధంగా మేనిఫెస్టోలో చెప్పిన విధంగా గతంలో ప్రకటించిన విధానం ప్రకారం నవరత్నాలు పూర్తిగా అమలు చేశామని, మహిళలకు రక్షణ కల్పించామని, పేద కుటుంబాలకు గూడు కల్పించడమే కాకుండా సన్న చిన్నకారు వ్యాపారస్తులకు ఆర్థిక సాయం అందించామని జీవన విధానంలో మెరుగుపరచడానికి రజక, వివిధ వత్తుల వారికి వడ్డీలేని రుణాలు అందించామని, ఆటోవారికి సైతం ప్రతి సంవత్సరం రూ.10వేలు ఆర్థిక సాయం అందించిన ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీదేనని ఆయన సభలో తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రతి మహిళకు ఆర్థిక సాయం అందించి వారి జీవనశైలిలో మార్పులు తెచ్చి కుటుంబ పోషణ కోసం వడ్డీలేని డ్వాక్రా రుణాలు అందజేసి అర్హత ఉన్న ప్రతి మహిళకు ఇంటి పట్టాలు పంపిణీ చేసి మహిళల అభివద్దే వైసీపీ కాంగ్రెస్ పార్టీ ధ్యేయంగా 56 నెలలు పనిచేసిన ఘనత కూడా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీదేనని సీఎం అన్నారు. రాబోయే ఎన్నికలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిను, ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డిలను గెలిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలు నియోజకవర్గం లోని ఆరు మండలాల వైఎస్సార్‌పార్టీ కుటుంబ సభ్యులు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజ్యాంగానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న ప్రధాని మోడీ, అమిత్‌షాలకు నోటీసులివ్వాలి

### బిఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రాదు: సిపిఐ నారాయణ

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నోటీసులు ఇవ్వడానికి బదులుగా రాజ్యాంగానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాలకు ఎన్నికల కమిషన్ నోటీసులు ఇవ్వాలని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించే ఢిల్లీ, జార్ఖండ్ సీఎంలను ఇప్పటికే జైలులో పెట్టారని, కొత్తగా సీఎం రేవంత్‌రెడ్డిని జైలులో పెట్టేందుకు బీజేపీ ఏర్పాట్లు చేస్తోందని నారాయణ మండిపడ్డారు. సీపీఐ రాష్ట్ర కార్యాలయమైన మగ్దూం భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నారాయణతోపాటు నాయకులు పల్లా వెంకట్‌రెడ్డి, ఈటీ నర్సింహ పాల్గొన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా విజృంభించే వారిని ఏదోపద్ధతిలో ఇబ్బందికి గురిచేస్తూ వారిని ఇరికించే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. ఢిల్లీ పోలీసులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నోటీసులు ఇవ్వడాన్ని నారాయణ ఖండించారు. సోషల్ మీడియాలో వచ్చే వాటిని పరిశీలించేందుకు కేంద్ర మంత్రి అమిత్‌షా కేంద్ర పరిధిలో ఉండే ఢిల్లీ పోలీసులకు ప్రత్యేక బాధ్యతలను అప్పగించారన్నారు.

## జగన్ రాకతో స్వాతంత్ర్యం కోల్పోయిన ప్రజలు

### - వివేకా హత్యకేసులో ప్రశ్నలు తప్ప సమాధానాలు లేవు - శివశంకర్‌రెడ్డి అరెస్టు తరువాతనే తప్పుడు కేసులు నమోదు - పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించిన డాక్టర్ సునీత

**పులివెందుల, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రావడంతో పులివెందులలోను, కడప జిల్లాలోని ప్రజలు స్వాతంత్ర్యం కోల్పోయారని, అండగా ఉండాల్సిన అన్నని దూరం పెట్టాడని, వివేకా హత్యకేసులో ప్రశ్నలు తప్ప సమాధానాలు దొరకడం లేదని, మేము తప్పు చేసి ఉంటే అధికారం ఉండి తొమ్మిది నెలల్లోనే ఎందుకు కేసు దర్యాప్తు చేయలేకపోయారని మాజీమంత్రివైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె డాక్టర్ సునీతరెడ్డి ప్రశ్నించారు. దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి అరెస్టు తరువాతనే వివిధ సందర్భాల్లో తప్పుడు కేసులు పెట్టారన్నారు. పులివెందుల పట్టనంలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివేకా హత్య సంఘటనలపైన తలెత్తిన పలు అనుమానాలపై వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నోరు తెరిస్తే అన్ని అపద్దాలే తప్ప ఒక్కటి కూడా నిజం ఉండదన్నారు. వివేకానందరెడ్డి 2019 మార్చి 15న హత్యకు గురయ్యారని, ఈ విషయాన్ని సాక్షి ఛానల్‌లో వివేకా గుండెపోటుతో మృతిచెందాడని స్క్రోలింగ్ పెట్టారని ఆమె అన్నారు. అదే సమయంలో హైదరాబాదులోని లోటస్‌పాండ్‌లో అప్పటి ప్రతిపక్షనేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ నాయకులు, ఐఏఎస్ అధికారి అజయ్‌కల్లాం, తదితరులతో 2019 మార్చి 15న తెల్లవారుజామున సమావేశాన్ని నిర్వహిస్తుండగా 5.30గంటల ప్రాంతంలో ఒక వ్యక్తి జగన్ దగ్గరకు వచ్చి సార్ భారతమ్మ పిలుస్తుందని చెప్పడంతో జగన్‌రెడ్డి ఇంటిలోకి వెళ్లగానే మీ చిన్నాన్న గుండెపోటుతో చనిపోయాడని భారతమ్మ జగన్‌కు చెప్పడంతో వెంటనే జగన్‌రెడ్డి ఆ సమావేశాన్ని రద్దు చేశాడన్నారు. అప్పటి ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి 6.26గంటలకు వివేకా నివాసానికి చేరుకున్నారన్నారు.

అప్పటికే వివేకం సార్ ఇంటి వద్ద సుమారు 100మంది ప్రజలు ఉన్నారని చెప్పారు. కానీ అక్కడ ఒక పది మంది కూడా లేరన్నారు. ఇంటిలోకి ఎవరినీ అనుమతించకుండా రక్తపు మరకలను అవినాష్‌రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో తుడిసి వేశారన్నారు. నవీన్ అనే వ్యక్తిని వైఎస్ అవినాష్ ఫోన్ చేసి కొన్ని నిమిషాలు మాట్లాడారని, ఏమి మాట్లాడారో తెలియాల్సి ఉందన్నారు. వివేకా హత్యలో పాల్గొన్న నిందితులకు ఫోన్ చేయడంతో పాటు అవినాష్ నివాసంలో ఉన్న వారితో కలిసి సమావేశాన్ని నిర్వహించారన్నారు.

ఆ తరువాత జరిగిన అంశాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌లో ఆమె వివరించారు. గతంలో దివంగత నేతలు వైఎస్ రాజారెడ్డి, వైఎస్ వివేకానందరెడ్డిల దగ్గరకు వచ్చి పులివెందుల ప్రజలు మాకు అన్యాయం జరిగిందని చెప్పిన వెంటనే వారు న్యాయం చేసే వారన్నారు. కానీ ప్రస్తుతం జగన్‌రెడ్డిని కలవాలంటే ఎవరికీ అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదన్నారు.

మరోసారి నిందితులకు ఓటు వేయవద్దని, కడప కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వైఎస్ షర్మిళారెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. రేపో, మాపో పదవి కోల్పోయే ఫ్రస్టేషన్‌లో జగన్‌రెడ్డి ఉన్నాడని, వారి భయాలకు ఎవరు భయపడకుండా ప్రజలు న్యాయానికి ఓట్లు వేయాలని ఆమె కోరారు.

## వందే భారత్ రైలులో రూ.50 లక్షల నగదు పట్టివేత

**నెల్లూరు క్రైమ్,ఏప్రిల్ 30,ప్రభాతవార్త:** ఎటువంటి పత్రాలు లేకుండా తరలిస్తున్న రూ.50 లక్షల నగదును నెల్లూరు ఆర్ పి ఎఫ్ పోలీసులు పట్టుకున్నారు.హైదరాబాదు నుండి నెల్లూరు వస్తున్న వందే భారత్ రైలులో ఇద్దరు వ్యక్తులు రూ.50 లక్షలు నగదు తరలిస్తున్నారనే సమాచారంతో ఆర్పిఎఫ్ పోలీసులు తనిఖీ చేయగా పవన్,కుమార్ అనే వారి వద్ద నగదును పట్టుకున్నారు.పట్టుకున్న నగదును స్థానిక సి ఆర్ పి పోలీసులకు అందజేశారు.ఎటువంటి రసీదులు లేకపోవడంతో ఆ నగదును ఆదేపన్ను శాఖ అధికారులకు వారు అప్పచెప్పారు.అయితే ఈ విషయాన్ని స్థానిక సి ఆర్ పి పోలీసులు గోప్యంగా ఉంచడం పలు అనుమానాలకు తావిస్తోంది.నగదు తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు ఒకరు హైదరబాద్ కు చెందిన వారు గాక మరొకరు నెల్లూరుకు చెందిన వారిగా పోలీసులు టుర్తించారు.వీళ్ళిద్దరూ జిల్లాలోని ప్రాంతానికి చెందిన అధికార పార్టీ ఎమ్మెల్యే మనుషులుగా భావిస్తున్నారు.

## సిబిఐ ఛార్జిషీట్‌లో వైఎస్సార్ పేరును చేర్పించింది కాంగ్రెస్ కాదు!

### - కేసుల నుంచి బయట పడటం కోసమే తండ్రి పేరును ఛార్జిషీట్‌లో జగన్ చేర్పించారు :ఏపి పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , ఏప్రియల్ 30, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి ప్రధాని మోడీ చేతిలోనూ, ఇంట్లో భార్య చేతిలోనూ రిమోట్ కంట్రోల్ అని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఎద్దేవా చేశారు. డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం సి.ఆర్.సి వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ చంద్రబాబు చేతిలో రిమోట్ కంట్రోల్ అని, రాజశేఖరరెడ్డి పేరును సిబిఐ ఛార్జిషీట్‌లో చేర్పించింది కాంగ్రెస్ పార్టీయే అని ఒక ఇంగ్లీషు ఛానెల్‌లో జగన్ చేసిన వ్యాఖ్యలపై ఈ మీడియా సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాజశేఖరరెడ్డి పేరును సిబిఐ ఛార్జిషీట్‌లో చేర్చింది కాంగ్రెస్ పార్టీయే అని జగన్ చేసిన ఆరోపణలు వాస్తవం కాదన్నారు. నిజానికి రాజశేఖరరెడ్డి పేరు ఎఫ్ఐఆర్‌లో కూడా లేకపోతే జగన్ మోహనరెడ్డి ఈ కేసుల నుంచి బయట పడటం అసాధ్యం అని ప్రస్తుతం ఏఐజీగా ఉన్న పొన్నవోలు సుధాకర్‌రెడ్డి సిబిఐ కోర్టు, హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో అదే పనిగా ఫిటిషన్లు వేశారన్నారు. దీంతో సిబిఐ రాజశేఖరరెడ్డి పేరును ఛార్జిషీట్‌లో చేర్చిందన్నారు.కాంగ్రెస్ పార్టీ కాదని ప్రజలు గమనించాలని కోరారు. తన మనిషి అయిన పొన్నవోలు సుధాకర్ రెడ్డితో జగన్ ఈ పని చేయించారన్నారు. దానికి ప్రతిఫలంగా కేవలం ఆరు రోజుల్లోనే ఆయనకు ఏఐజిగా పదవి కట్టబెట్టారని ఆరోపించారు. కొడుకై ఉండి తన స్వార్థం కోసం జగన్ తన తండ్రి రాజశేఖరరెడ్డి పేరునే ఛార్జిషీట్‌లో చేర్పించారన్నారు. ఇది ఎంత దుర్మార్గమో, ఎంత సిగ్గుచేటో ఆంధ్రప్రదేశ్ ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఇంత దుర్మార్గమైన చర్యకు పాల్పడటమే కాకుండా ఆ బురదను వేరే వారిపై చల్లాలను కోవడం దారుణం అన్నారు. వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడిగా ఉన్న అవినాష్‌రెడ్డి జగన్ కడప ఎంపీ సీటు ఇచ్చిన కారణంగా తాను కడప బరిలో పోటీ చేస్తున్నానని స్పష్టం చేశారు. పెదనాన్న, చిన్నాన్నల బిడ్డలలో ఎవరో ఒకరికి సీటు ఇచ్చి ఉంటే తాను కడపలో పోటీ చేసేదాన్ని కాదన్నారు. సొంత చిన్నాన్న వివేకానందరెడ్డిని ఘోరంగా గొడ్డలితో నరికి చంపేస్తే సాక్షి పేపర్, టీవీల్లో హార్ట్ ఎటాక్ అని ఎందుకు చెప్పారో జగన్ మోహనరెడ్డి ఇంకా సమాధానం చెప్పలేదన్నారు.

## ప్రజలకు బంగారు భవిష్యత్తు ఇచ్చేవాడే ప్రజా నాయకుడు: చంద్రబాబు



**ప్రభాతవార్త-ఏలూరు:** ప్రజా నాయకుడు అంటే సింహాన్ని,పులి అని చెప్పుకునే వాడు కాదని మీ పిల్లలకు బంగారు భవిష్యత్ ఇచ్చే వాడు నాయకుడని టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు అన్నారు,కార్యకర్తలకు హామి ఇస్తున్నారని,తప్పుడు కేసులు పెట్టిన ప్రతి ఒక్కరూ శిక్ష అనుభవిస్తురని,వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తామన్నారు.ఇన్నాళ్లు తన మంచి తనాన్నే చూసారరని ఇకపై తన కటినత్వాన్ని కుడా రాబోయే రోజుల్లో చూడబోతున్నారు, ప్రజా గళం ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఏలూరు జిల్లా దెందులూరు గ్రామంలో ఎన్టీఆర్ కూడలిలో దెందులూరు టిడిపి కూటమి అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు.చంద్రబాబు మాట్లడులూ దెందులూరు వచ్చే ముందు జనసేన అధినేత పవన్‌కళా ్యణ్,బిజెపి నాయకులు సిద్దార్ధసింగ్ తో కలసి కూటమి ఎన్నికల మ్యానిఫెస్టో విడుదల చేసామని,కూటమి మ్యానిఫెస్టో అదిరిపోయిందని అన్నారు.మా కూటమి మ్యానిఫెస్టో ముందు సైకో మ్యానిఫెస్టో అడ్రస్ లేకుండా పోయిందని ఎద్దేవా చేసారు.యువతను గంజాయికి బానిస చేసే వాడు నాయకుడు కాదాన్నరు వ్యవసాయంలో పంటలు పండిస్తే గిట్టు బాటు ధర ఇవ్వలేదని అన్నారు చింతమనేని ప్రభాకర్‌పూ 43కేసులు పెట్టారని,కానీ ప్రజలు కూటమి వైపే ఉన్నారని అనా ్నరు.తండ్రి లేని బిడ్డను అని ఓట్లు అడిగి ఈ రోజు ప్రజలపై కోలుకోలేని విధంగా నాశనం చేసారని అన్నారు.నాశిరకం మద్యంతో ప్రజల ప్రాణలను తీస్తున్నారని అన్నారు వైసిపి మ్యానిఫెస్టోలో కనీసం మద్యనిషేదం గురించి ఊస్తే లేదని అన్నారు.జె బ్రాండ్‌లతో ప్రజల ప్రాణాలు తీస్తున్నారని అన్నారు.నా ప్రజలకు నేరుగా బటన్ నోక్కి వారికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని,వారికి 10రూ.లు ఇచ్చి మరోక చేతితో 100 రూ.లు లాక్కోంటుందని అన్నారు.రాష్ట్రంలో ఎక్కడైన అభివృది కనబడుతుందని అన్నారు.భవన కార్మిలకుల జివితాలను నాశనం చేసారు.ఏ ఎక్క రంగాన్నికుడా ఈ ప్రభుత్వం అండగా నిలబడలేదని అన్నారు.వైసిపి ప్రభుత్వ అధికారంలోకి వచ్చాక ప్రజల జివితాలను నాశనం చేసిందని అన్నారు.ప్రజారాజధాని అమరావతిని నాశనం చేసారని.సోంత కుటుంబానికి న్యాయం చేయలేని జగన్ రాష్ట్రనికి ఏం న్యాయం చేస్తాడని అన్నారు.పాదయాత్రలో అధికారంలోకి రాగనే విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని 9 సార్లు విద్యుత్ రెట్లు పెంచారని అన్నారు.ఆక్వా రంగానికి విద్యుత్ ధరలు తగ్గిస్తామని పూర్తిగా ఆక్వారంగాన్ని నాశనం చేసిన వ్యక్తి జగన్ అని అన్నారు.రాబోవు ఎన్నికల్లో ఏలూరు పార్లమెంట్ అభ్యర్ధి పూట్టా మహేష్‌యాదవ్.దెందులూరు అభ్యర్ధి చింతమెనేని ప్రభకార్‌కు ఓటు వేసి గేలిపించి ప్రజలు కూటమికి అండగా నిలువలని అన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
బుధవారం, 1 మే, 2024


## వీరాభిమానం...కుడిచేతి దండపై ఆడారి టాటూ

- ఆనంద్‌కుమార్‌పై అభిమానం చాటుకున్న కార్యకర్త


11లో

## 89వ వార్డులో ఆడారి ప్రచారం


9లో

## కొత్తపల్లి గీతకు విశేష ఆదరణ

ప్రచార మద్దతు తెలిపిన సీనియర్ నటి ఖుష్బూ, ప్రముఖ రాజకీయ నేతలు


10లో



## నేడు పేటకు సీఎం జగన్ రాక

విస్తృత ఏర్పాట్లను పరిశీలించిన ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి


12లో

## జగన్ పాలనలో రాష్ట్రం అధోగతి

విలేఖరుల సమావేశంలో నర్సీపట్నం కూటమి అభ్యర్థి అయ్యన్న


8లో

## శ్రీభరత్ గెలిస్తే విశాఖకు ఉజ్వల భవితే

- కూటమి ఎంపీ అభ్యర్థి ఎం. శ్రీభరత్ సోదరుడు శ్రీధర్


11లో



ఎస్.కోట నియోజకవర్గం మంగళపాలెంలో టీడీపీ కూటమి విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలితకుమారి ప్రచార కార్యక్రమం నిర్వహించారు.

- విశాఖపట్నం, ప్రభాతవార్త

## కార్మికుల సమస్యలు పరిష్కరిస్తా

అనకాపల్లి కూటమి అసెంబ్లీ అభ్యర్థి సీఎం రమేష్


12లో

## పదవి నాకు అలంకారం కాదు

36వ రోజు ప్రచారంలో భీమిలి అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాస్


12లో

## స్టీల్‌ప్లాంట్‌ను కాపాడటమే లక్ష్యం

బూత్ ఇంచార్జుల శిక్షణ శిబిరంలో పల్లా శ్రీనివాసరావు


10లో

## సుందరపు ప్రచారానికి జేజేలు


12లో

## మాకవరపాలెంలో ఇంటింటికి టిడిపి

ముఖ్యఅతిథిగా నర్సీపట్నం కూటమి అభ్యర్థి అయ్యన్న పాత్రుడు హాజరు


10లో

## 29వ వార్డు వైసీపీ నుంచి జనసేనలో చేరిక

మన్నాల శ్రీనివాస్, బొగ్గు శ్యామ్ ఆధ్వర్యం ... వంశీకృష్ణ శ్రీనివాస్ సమక్షంలో


11లో

## శ్రీభరత్ సోదరుడు భరద్వాజ్ ప్రచారం


12లో

## నాటి అనుగ్రహం... నేటి ఆగ్రహం

భీమిలి మండలంలో కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు పర్యటన


8లో





## వేళంగిణిమాత చర్చిలో కెకె రాజు ప్రార్థనలు

విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గంలోని 46వ వార్డు కైలాసపురం వద్ద గల వేళాంగిణి మాత చర్చిను నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కెకె రాజు సందర్శించారు. ఈ సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేసి కెకె రాజుకి ఆశీస్సులు అందజేశారు. చర్చి ఫాదర్ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## దేవరాపల్లిలో టీడీపీకి బిగ్ షాక్

- వైఎస్సార్సీపీలో చేరిన 25 కుటుంబాలు


11లో

## నేడు జనసేన అధినేత పవన్ రాక



**విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** ఎన్నికల నేపథ్యంలో ప్రచారం కోసం బుధవారం జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ పలు ప్రాంతాల్లో పర్యటించనున్నారు. ముందుగా ఆయన బుధవారం ఎలమంచిలి నియోజవర్గం అచ్చుతాపురం కూడలిలో బహిరంగ సభ నిర్వహించనున్నారు. అనం తరం ఆయన పెందుర్తి కూడలికి చేరుకొని అక్కడ కూడా బహిరంగ సభ నిర్వహిస్తారు. తమ అధినేత రాక కోసం అభి మానులు, నేతలు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు.

## విశాఖలో లోక్‌సభకు 33, అసెంబ్లీకు 101 మంది పోటీ

వెల్లడించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున్


11లో

## బయ్యవరంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి యువి రమణమూర్తి రాజు ప్రచారం



యలమంచిలి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

యలమంచిలి మండలం ఏటికొప్పాక పిఎసిఆర్ పేట, పేట బయ్యవరం గ్రామాలలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి యువి రమణమూర్తి రాజు మంగళవారం సాయంత్రం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్ షో నిర్వహించారు. స్థానిక ప్రజలు కార్యకర్తలు అభిమానులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానిక ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను మీకు అందించారని ఇవన్నీ కొనసాగించాలి అని అనుకుంటే తప్పనిసరిగా ఎమ్మెల్యేగా తాను ఎంపీగా బూడి ముత్యాలనాయుడిని గెలిపించాలని తిరిగి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని ఎన్నుకున్న వాళ్లని సూచించారు. ఎన్నికల సమయంలో ఎందరో తెరమీదకి వస్తారని వారు ఇచ్చే వాగ్దానాల ఏమి నిలబడవని మాట ఇచ్చి మాట మీద నిలబడే వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ,ఎంపీపీ బోదపు గోవిందు, రాజబాబు, ఎలమంచిలి మార్కెట్ కమిటీ చైర్పర్ ఎర్రయ్య దొర, కొల్లి త్రినాథ్, సేనాపతి సంధ్యారాణి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## సీఎం పాలనలో రాష్ట్రం అధోగతి..

నర్సీపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



సీఎం జగన్ పాలనలో రాష్ట్రం అధోగతి అంటూ ఎన్ఆర్ఐ బృందం ఆరోపించారు. మంగళ వారం నర్సీపట్నం మాజీ మంత్రి చింత కాయల అయ్యన్నపాత్రుడు ఇంటి వద్ద సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మంలో కెనడా, ఐర్లాండ్, ఆస్ట్రేలియా లండన్ నుండి ఎన్ఆర్ఐలు రాజేష్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.12 లక్షల కోట్ల అప్పు చేయడం జరిగిందన్నారు. అభివృద్ధి, సంక్షేమం ఏమి జరగలేదన్నారు. సీఎం దాచుకోవడానికి దోచుకోవడానికి అలవాటు పడిపోయారని ప్రజలకు చేసింది ఏమీ లేదని సర్టెన రోడ్ల సదుపాయం గాని మంచినీరు సాగునీరు వంటి పథకాలకు మళ్లించలేదని పేదవారు పేదవారుగానే ఉన్నారన్నారు. ఈ ప్రభుత్వాన్ని పడగొట్టి తిరిగి తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే అభివృద్ధి సంక్షేమం అంటే తెలుస్తుందని తిరిగి మళ్లీ ఈ ప్రభుత్వమే వస్తే దేశ పటంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనేది కనిపించదని ఇలాంటి నర్సీపట్నం నియోజకవర్గంలో అయ్యన్నపాత్రుడు తెలుగుదేశం పార్టీ నుండి గెలిస్తే అభివృద్ధి సంక్షేమ రెండు ఉంటాయని చంద్రబాబు నాయుడు తర్వాత సీనియర్ అయ్యన్నపాత్రుడికి ఉండని సంక్షేమ ఫలాలు మీరు చూడగలుగుతారని నర్సీపట్నం నియోజకవర్గంలో ఈ ఐదు సంవత్సరాల కాలంలో యువత చెడిపోయిందని గంజాయి మత్తు పదార్థాల అలవాటు పడిపోయారని తెలిపారు. డా.హరిప్రసాద్ మాట్లాడుతూ ఎన్ఆర్ఐ తెలుగుదేశం పార్టీ యువతకు వాగ్దానం అనే నినాదంతో ప్రతి నియోజకవర్గంలో యువత ఇతర దేశాలకు ఎలా వెళ్లాలి ఏ పద్ధతిలో వెళ్లాలనే విషయాలపై ఆఫీసులో ఏర్పాటు చేసి యువతను ముందు నడిపించాలని నేడు కట్టమని అందు గుజంచి ప్రతి నియోజక వర్గంలో ఒక ఎన్ఆర్ఐ ఆఫీస్ ఏర్పాటు చేసి లక్ష ఉద్యోగాలు ఇప్పటికే 24గం.లు హెల్ప్ లైన్ లో ఉండే లాగున చేస్తామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఎన్నారైలు పాల్గొన్నారు.

## నాటి అనుగ్రహం.. నేటి ఆగ్రహం

### జగన్‌ను గద్దె దించడానికి అక్కచెల్లెమ్మలు సిద్ధం

### -భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు



భీమిలి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

మద్య నిషేధం పేరుతో మాయమాటలు చెప్పి అక్క చెల్లెమ్మలను వంచించిన జగన్మోహన్ రెడ్డికి ఈ ఎన్నికల్లో తీవ్ర పరాభవం తప్పదని భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు అన్నారు. భీమిలి మండలం దాకమర్రి, బోడమెట్టపాలెం, తాటితూరు, మూలకుద్దు, టి.నగరంపాలెం, తాళ్లవలసలలో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీలను మహిళలు నమ్మడం వల్లే 50 శాతానికి పైగా ఓట్లతో 151 అసెంబ్లీ, 22 పార్లమెంట్ స్థానాలు సాధించారన్నారు. అధికారంలోకి వచ్చాక మద్య నిషేధం హామీ గాలికి వదిలేసిన జగన్మోహన్ రెడ్డి నాసిరకం మద్యాన్ని రెండు రెట్ల ధరకి విక్రయిస్తూ పేదల ఆరోగ్యాన్ని గుల్ల చేస్తున్నారని విమర్శించారు. అధికార దాహంతో ఎన్నికల ముందు హామీలతో మహిళాలోకాన్ని నమ్మించడం వల్ల పసుపు కుంకుమ కింద చంద్రబాబు ఇచ్చిన 10 వేలను సైతం వాళ్లు పట్టించుకోలేదని అన్నారు. ముఖ్యమంత్రి హోదాలో 25 ఏళ్ల పాటు మద్యం అమ్మకాలను గ్యారంటీగా చూపించి రుణం తీసుకుని మహిళలను మోసం చేశారని చెప్పారు. నిషేధం చేయకపోతే 2024 ఎన్నికల్లో ఓటు కూడా అడగనని ప్రగల్భాలు పలికిన జగన్మోహన్ రెడ్డి ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడగడానికి వస్తున్నారని నిలదీశారు.

### మెగా డీఎస్సీ మెగా మోసం..

తాను విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు మూడు సార్లు డీఎస్సీ ద్వారా ఖాళీలు భర్తీ చేశామని గంటా శ్రీనివాసరావు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండా కాలయాపన చేసిన ప్రభుత్వం గడువు తీరడానికి 3 నెలల ముందు కంటి తుడుపు చర్యగా మెగా డీఎస్సీ ప్రకటించిందని, ఇది నిరుద్యోగులను వంచించడమే అని తెలిపారు. రాష్ట్రంలో పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తరలిపోతుంటే యువతకు ఉద్యోగాలు ఎలా వస్తాయని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాళ్లవలసలో జనసేన యువత వైసీపీలోకి పలువురు చేరికలు

భీమునిపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



భీమిలి మండలం తాళ్లవలస పంచాయతీలో యాతపేట గ్రామానికి చెందిన జనసేన పార్టీ యువత జగనన్న పార్టీ పెట్టే మేనిఫెస్టో నచ్చి తమకు తాముగా వచ్చి వైసీపీలో చేరడానికి సిద్ధమయ్యారు ఎందుకంటే 2019 ఎన్నికల్లో నవరత్నాలను పూర్తిగా విజయవంతం చేయడం చూసి ఇచ్చిన మాట తప్పకుండా పని పూర్తి చేయటం చూసామని అందుకనే ఇక్కడ భీమిలి నియోజకవర్గంలో అవంతి కూడా ప్రజలలోనే ఉంటాడని గ్రామాలలో సమస్యలను పరిష్కరిస్తారని నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లి అడిగిన అవంతి ఇప్పటివరకు చేసిన అభివృద్ధి కార్యక్రమాలతో చూసి అన్నిటి దృష్టిలో పెట్టుకుని భీమిలిలో అవంతి కార్యాలయంలో భీమిలి మండలం వైసిపి యూత్ ప్రెసిడెంట్ దిల్లి హరి ఆధ్వర్యంలో అవంతి చేతుల మీదుగా వైసిపి కండువా వేసుకోవడం జరిగినది అనంతరం యువత మాట్లాడుతూ ఇకపై ఆ పంచాయతీలో గ్రామ అభివృద్ధి కోసం కష్టపడి అవంతిని గెలిపించుకుంటామని వైసిపిలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యలమంచిలి సూర్యనారాయణ, బోని నర్సింహులు, అక్కరమాని అప్పలనాయుడు, గోలగాని సన్యాసిరావు, చిల్లరాంబాబు, పాసి అప్పలనరసయ్య, ఎరుసుగోవింద, రమణ వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఆదివాసీల కోసం ఆలోచించేది బీజేపీయే!

### అరకు ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత

విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



ఆదివాసీల సంక్షేమం కోసం ఆలోచించేది భారతీయ జనతా పార్టీయేనని అరకు ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత స్పష్టం చేశారు. అందుకే మారుమూల గిరిజన ప్రాంతానికి చెందిన ద్రౌపది ముర్మును భారత రాష్ట్రపతిగా అందలమెక్కించారని గుర్తు చేశారు. అరకు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పెదబయలు మండలంలో మంగళవారం ఆమె ఎన్నికల ప్రచార సమావేశానికి విచ్చేశారు. అనంతరం అరకు అసెంబ్లీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి పాంగి రాజారావుతో కలిసి ఆమె మాట్లాడారు. గతంలో వైసీపీ నుంచి ఎంపీగా గెలిచిన అప్పట్లో కొంతమేరకు అరకు పార్లమెంట్ లో అభివృద్ధి చేయగలిగానన్నారు. ఆదివాసీలు కోసం ఆలోచించేది బీజేపీ పార్టీ అని ఈసారి జనతా పార్టీ తో గిరిజన ప్రాంతాల్లో మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. పర్యటన వంటి భారతీయ జనత పార్టీ మన గిరిజనులకు అండగా ఉంటుందన్నారు. దేశంలో 400పైచిలుకు సీట్లతో కేంద్రంలో తాము మళ్లీ అధికారంలోకి వస్తున్నామని, రాష్ట్రంలో గిరిజనులకు అందాల్సిన విద్య, వైద్యం పూర్తిస్థాయిలో అందడం లేదని, ఇప్పటికీ డోలిమోతలు తప్పడం లేదని, సొంతింటి కలకు గిరిజనులకు ఇప్పటికీ దూరంగా ఉన్నారని గీత ఆవేదన వ్యక్తం చేశారు. అడవి బిడ్డలు 60ఏళ్లుగా కష్టాలు అనుభవిస్తున్నారని, వచ్చే 60ఏళ్లు సుఖంగా బ్రతకాలంటే ఏపిలో వైఎస్ జగన్ ను ఓడించాలని ప్రజల్ని కోరారు. ఈ ప్రజా వ్యతిరేక రాక్షస పాలనను అంతమొందించేందుకు పవన్ కల్యాణ్ కంకణం కట్టుకున్నారని. వచ్చే ఎన్నికల్లో ఓడిన వెంటనే జైలుకు గానీ ఆస్పత్రికి గానీ, రిహాబిలిటేషన్ సెంటర్ కు గానీ జగన్ వెళ్లడం ఖాయమన్నారు.

## సింహాచలం 98వార్డు జనసేన టిడిపి నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

భీమునిపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



భీమిలి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు సమక్షంలో సింహాచలం 98వార్డుకు చెందిన విజినిగిరి పాలెం లండగురవు గ్రామాల నుండి 150 కుటుంబాలు గతంలో టిడిపి జనసేనకు చెందిన నాయకులు 98వ వార్డు వైవెస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెసు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ భీమిలి నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న ముత్తంశెట్టి శ్రీనివాసరావు అవినీతికి ఆమడ దూరంలో ఉంటారని అలాంటి వ్యక్తిని గెలిపించుకోవాలని 2019 మేనిఫెస్టో చేర్చిన ప్రతి పథకం నూటికి నూరుశాతం అమలు చేశారని 2024లో మేనిఫెస్టోకి ఆకర్షితులై భీమిలి నియోజకవర్గంలో అవంతి శ్రీనివాస్ గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సింహాచలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాబోయేది మహిళ పక్షపాత ప్రభుత్వం

### ఉపాధి హామీ కూలీలకు గంటా రవితేజ భరోసా

భీమునిపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



రాబోయేది మహిళ అభ్యున్నతికి కట్టుబడి ఉండే మహిళా పక్షపాతి ప్రభుత్వమని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు తనయుడు గంటా రవితేజ భరోసా ఇచ్చారు. మంగళవారం పద్మనాభం మండలం పొట్నూరు గ్రామంలో ఉపాధి కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సూపర్ సిక్స్‌లో మహిళల కోసం రూపొం దించిన పథకాలను వివరించారు. ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, 18 ఏళ్లు నిండిన మహిళలకు ప్రతి నెల 1,500 భృతి, తల్లికి వందనం కింద ఎంతమంది పిల్లలుంటే అన్ని రూ.15 వేలు, పెళ్లి కానుక కింద లక్ష రూపాయలు అందజేస్తామని ఆయా పథకాలపై అవగాహన కల్పిం చారు. మహిళల డ్వాక్రా పథకాన్ని రూపశిల్పి చంద్రబాబు ఆర్థిక స్వావలంభన కల్పించారని రవితేజ అన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్.పి.టి.సి. దామోదర్, మండల పార్టీ అధ్యక్షుడు కె.రమణ, మాజీ ఎంపీపీలు లీలావతి, కాళ్ల నగేష్ కుమార్, మజ్జి నందీశ్వరరావు, మాజీ సర్పంచ్ మజ్జి శ్రీనివాస్, వి.సురేష్, కాళ్ల సత్యన్నారాయణ, కె.ఎర్రినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత తెలక కులస్తులు అవంతి శ్రీనివాస్‌కి మద్దతు

### భీమిలి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి : ముత్తంశెట్టి శ్రీనివాసరావు



భీమునిపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

అవినీతికి ఆమడ దూరంలో ఉంటారని అలాంటి వ్యక్తిని గెలిపించుకోవాలని భీమిలి తెలక కులస్తులు అధ్యక్షుడు అం బటి శంకరరావు ఆధ్వర్యంలో వైఎ స్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన తెలికుల కుటుం బ సభ్యులు, ముఖ్యనాయకులు వారు మాట్లాడుతూ 2019 మేనిఫెస్టో చేర్చిన ప్రతి పథకం నూటికి నూరుశాతం అమలు చేసారని 2024లో మేనిఫెస్టోకి ఆకర్షితులై వైఎస్సార్ కాం గ్రెస్ పార్టీలో చేరామని భీమిలి నియోజకవర్గంలో అవంతి గెలుపుకోసం కృషి చేస్తానని అన్నారు.

## భీమిలి అభివృద్ధి అవంతితోనే ..

### ఫ్యాన్ గుర్తుకే ఓటేద్దాం..

భీమునిపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



లోకానికి వెలుగులు పంచే సూరీడుకి హద్దు పొద్దు ఉండదు- భీమిలి ప్రజలకు మూడోసారి మంచి చేయడానికి గెలుపే లక్ష్యంగా ప్రచారం చేయడా నికి అవంతి పాదాలకు అలసట ఉండదు అనేలా 37వ రోజు సాయంత్రం కూడా ప్రచారంలో అవంతి దూసుకుపోతున్నారు. భీమిలి వైసిపి పార్టీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 48వ వార్డు ఎన్నికల ప్రచార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 37వ రోజు ప్రచార కార్యక్రమంకి విచ్చేసిన అవంతికి అడుగడుగునా 48వ వార్డు ప్రజలు నాయకులు కార్యకర్తలు అభిమానులు జై జగన్ జై అవంతి రావాలి జగన్ కావాలి అవంతి అంటూ నినాదాలతో హోరెత్తిస్తూ మంగళ హారతులతో సాదర స్వాగతం పలికారు. 37వ రోజు ప్రచారంలో భాగంగా అవంతి 48వ వార్డులో దారిపొడుగునా ప్రజలకు అభివాదం చేసుకుంటూ ఫ్యాన్ గుర్తుపై ఓటేసి నన్ను - విశాఖ జిల్లా ఎంపి అభ్యర్థిగా బొత్సా ఝాన్సీని అఖండ మెజారిటీతో గెలిపించాలని అవంతి అభ్యర్థించారు. బుల్లితెర నటి టీవి యాంకర్ అయిన శ్యామల 48వ వార్డులో గడప గడపకు వెళ్ళి ప్యాన్ గుర్తుపై ఓటేసి అవంతిని ఎమ్మెల్యేగా విశాఖ జిల్లా ఎంపి అభ్యర్థి బొత్సా ఝాన్సీని అఖండ మెజారిటీతో గెలుపించాలని ప్రజలను ఓటు అభ్యర్థించడం చేశారు. ప్రజలను మన గుర్తు ఏంటని అడగగా కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా పైసా లంచం లేకుండా సచివాలయ వాలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా మా గడప దగ్గరకు వచ్చి పథకాలు అమలు చేసిన వైసిపి పార్టీ ప్యాన్ గుర్తు - అదే మా నమ్మకం మా జెండా రాబోయే ఎన్నికల్లో భీమిలిలో మిమ్మల్ని గెలిపించేందుకు మేమంతా ఓటు వేసే గుర్తు అదే బాబు మాకోసం 5ఏళ్ళు నిలబడ్డావు నీకోసం ఆ ఒక్క రోజు నిలబడతాం గెలిపించుకుంటాం అంటూ ప్రజలు ముక్తకంఠంతో పలికారు. అనంతరం అవంతి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పాలనకు వైసిపి ప్రభుత్వంలో జగనన్న అందించిన పాలనకు మద్య వ్యత్యాసం ప్రజలైన మీకే బాగా తెలుసునని, గత ప్రభుత్వాలు పాలన మాదిరిగా వైసిపి పాలనలో లంచాలు లేవు, దళారి వ్యవస్థ లేదు, ప్రభుత్వ అధికారులు కార్యాలయాలు చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగే పరిస్థితి లేదు,నాయకులు పథకాలు అమలు కానీయకుండా అడ్డుకునే పరిస్థితి లేదు,అర్హత ఉంటె చాలు కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అక్కడ కూర్చొని బటన్ నొక్కితే నేరుగా మీ ఖాతాల్లో కే డబ్బులు జమ అవుతున్నాయి. తొలి కోడి కూయక మునుపే మీ గడప దగ్గరకు వాలంటీర్లు వచ్చి తలుపు తట్టి చిరునవ్వుతో ఠంచన్‌గా పెన్షన్లుతో పాటు మీ పథకాలు అందించడం జరుగుతుంది. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా మళ్ళీ జగనన్న వస్తేనే మీకు అందించిన సంక్షేమ పథకాలు అమలు పాలన తో పాటు మరింత సుపరిపాలన అందించడం జరుగుతుంది. లేదంటే గతంలో మాదిరిగా కాళ్ళు అరిగేలా తిరిగే పరిస్థితి లంచాలు ఇవ్వడం ఇలా ప్రతీది నరకం చూడటమే కనుక మీకు అన్నం పెట్టె వారు కావాలో సున్నం పెట్టే వారు కావాలో మీకు మీరుగా ఆలోచించుకొని భీమిలీలో ఫ్యాన్ గుర్తు పై ఓటేసి నన్ను మూడోసారి ముచ్చటగా ఎమ్మెల్యేగా విశాఖ జిల్లా ఎంపి అభ్యర్థి బొత్సా ఝాన్సీని అఖండ మెజారిటీతో గెలుపించాలని గెలిపించాలని అభ్యర్థిస్తూ మాట్లాడారు. ఈ ప్రచార కార్యక్రమంలో 48వ వార్డు వైసిపి శ్రేణులు ఆయా ఆయా పదవుల్లో ఉన్న వారు - సచివాలయం కన్వీనర్‌లు గృహ సారథులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

## కార్మిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

### జాతీయ గ్రామీణ ఉపాధి కార్మికుల సమావేశంలో సీఎం రమేష్

అనకాపల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



రానున్న సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం యలమంచిలి నియోజకవర్గం, అచ్యుతాపురం మండలం, గొర్లె ధర్మవరం, ముద్దుతూరు గ్రామాలలో అనకాపల్లి పార్లమెంట్ బీజేపీ ఉమ్మడి ఎంపి అభ్యర్థి సిఎం రమేష్ కూటమి అభ్యర్థుల కోసం ప్రచారం చేసారు. యలమంచిలి అసెంబ్లీ జనసేన ఉమ్మడి అభ్యర్థి సుందరపు విజయకుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రచార కార్యక్రమంలో జాతీయ గ్రామీణ ఉపాధి కార్మికులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సిఎం రమేష్ కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలంగా పరిష్కారం కాని సమస్యలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తామన్నారు. వైసీపీ పాలన కొద్ది రోజులలోనే ముగిస్తుందని, రానున్నది కూటమి ప్రభుత్వమేనని అన్నారు. సుందరపు విజయకుమార్ మాట్లాడుతూ కేంద్రంలో మంచి పలుకుబడి కలిగిన సిఎం రమేష్ ఎంపిగా గెలిస్తే అందరి సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. డబుల్ ఇంజన్ సర్కారు ద్వారానే అభివృద్ధి సాధ్యమన్నారు. ఈకార్యక్రమంలో ప్రగడ నాగేశ్వరావు, బీజేపీ, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.



భీమునిపట్నం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గంటా శ్రీనివాసరావుతో సెల్ఫీ దిగుతున్న మహిళలు (విశాఖపట్నం - ప్రభాతవార్త)

## ఖుష్బూ.. కొత్తపల్లి గీత రోడ్ షో

**భారీగా తరలి వచ్చిన జనం -అరకు పార్లమెంట్ అభ్యర్థిని కొత్తపల్లి గీత ప్రచార పర్యటనకు అరకు విచ్చేసిన ప్రముఖ సినీ నటి ఖుష్బూ -అరకులో భారీ జనసందోహం మధ్య ప్రారంభమైన ఎన్డీఏ ఉమ్మడి పార్టీల రోడ్ షో -థింశా నృత్యాలు, సంప్రదాయ వాయిద్యాలతో స్వాగతం పలుకుతున్న ఆదివాసీ గిరిజనులు -గిరిజనులతో కలసి రోడ్డుపై థింసా నృత్యంలో పాల్గొన్న సినీనటి ఖుష్బూ, ఎంపీ అభ్యర్థిని కొత్తపల్లి గీత -బీజేపీ స్టార్ క్యాంపెయినర్‌గా అరకు ఎంపీ అభ్యర్థిని కొత్తపల్లి గీత, ఎమ్మెల్యే అభ్యర్థి పాంగి రాజారావు గెలుపుకు మద్దతుగా రోడ్ షో ద్వారా ప్రచారం**

అరకు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



అరకులో భారీ జనసందోహం మధ్య ప్రారంభమైన ఎన్డీఏ ఉమ్మడి పార్టీల అభ్యర్థులకు మద్దత్తుగా రోడ్ షోలో పాల్గొన్న ప్రముఖ నటి ఖుష్బూ. రోడ్డు పొడవునా అరకులో థింశా నృత్యాలు, సంప్రదాయ వాయిద్యాలతో స్వాగతం పలుకుతున్న ఆదివాసీ గిరిజనులు. గిరిజనులతో కలసి రోడ్డుపై థింసా నృత్యంలో పాల్గొన్న సినీనటి ఖుష్బూ, ఎంపీ అభ్యర్థిని కొత్తపల్లి గీత. బీజేపీ స్టార్ క్యాంపెయినర్‌గా అరకు విచ్చేసి ఎంపీ అభ్యర్థిని కొత్తపల్లి గీత, ఎమ్మెల్యే అభ్యర్థి పాంగి రాజారావు గెలుపుకు మద్దతుగా రోడ్ షో ద్వారా ప్రచారం చేసిన జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు, ప్రముఖ సినీ నటి ఖుష్బూ సుందర్. ఈ సందర్భంగా రోడ్ షోలో ఖుష్బూ మాట్లాడుతూ అరకు వచ్చి చాలా సంవత్సరాలు దాటిన ఇక్కడ ఎలాంటి అభివృద్ధి కనిపించలేదని 2035 వరకు జగన్‌కు అవకాశమిస్తే అభివృద్ధి చేస్తారట 5సం.లు ఏం చేశాడని ప్రశ్నించారు. 2047లో వికషిత్ భారత్ ద్వారా భారత దేశ అభివృద్ధికి మోది పాటుపాడుతున్నారు. కొవిడ్ సమయంలో కేవలం 6నెలల్లో వ్యాక్సిన్ అన్నిదేశాలకు పంపించిన ఘనత మోదికే దక్కుతుందని అన్నారు. చివరకు జగన్ చెల్లి కూడా బయటకు వచ్చి విమర్శలు చేశారని అరకు అభివృద్ధికి కమలం గుర్తుకు రెండు ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థన చేశారు. ఈ సందర్భంగా కొత్తపల్లి గీత మాట్లాడుతూ ప్రముఖ నటి ఖుష్బూ మా గెలుపుకు మద్దతుగా అరకు పర్యటనకు రావడం ఆనందంగా ఉందని, తమిళనాడులో సినీనటి ఖుష్బూ సుందర్‌ను ప్రజలు ఎంతగానో అభిమానిస్తారని జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలుగా ఉన్నారని తెలిపారు. సర్పంచ్ అకౌంట్లలో నిధులు లేకుండా చేశారనీ, 400 పైన పార్లమెంట్ సీట్లు గెలిచి అధికారంలోకి వస్తున్నారు. పవన్ కళ్యాణ్ వ్యతిరేక ఓటు చీలకుండా చేశారు. అరకులో బీజేపీకి రెండు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. అరకు ఎమ్మెల్యే అభ్యర్థి పాంగి రాజారావు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి సన్నబియ్యం ఇస్తానని మాట తప్పారు. గిరిజనులు నిరుద్యోగులుగా మిగిలి పోయారు. అరకులో రెండు ఓట్లను బీజేపీకి వేయాలని కోరారు.

## సినీతారలు, ప్రముఖ నేతల రాకతో గీతమ్మ శిబిరంలో సందడి

### అనకాపల్లి, కశింకోటల్లో ఖుష్బూ విస్తృత ప్రచారం -త్వరలో గిరిజన ప్రాంతాలకు ప్రధాని మోడీ, చంద్రబాబు, పవన్ రాక -కొత్తపల్లి గీతకు పెరుగుతున్న ప్రజాదరణ

విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

అరకు ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీతకు ప్రజాదరణ పెరుగుతోంది. ఆమె ఎన్నికల ప్రచారానికి సినీ తారలతో పాటు ప్రముఖ జాతీయ, రాష్ట్రీయ రాజకీయ నేతలు మద్దతు పలకుతుండడంతో ఆమె శిబిరంలో ఆనందాలు వెల్లివిరుస్తున్నాయి. ఇప్పటికే కొత్తపల్లి గీతకు సంఘీభావం ప్రకటిస్తూ ప్రముఖ సినీనటి భారతదేశ మహిళా కమిషన్ సభ్యురాలు ఖుష్బూ ప్రచారంలో పాల్గొంటున్నారు. త్వరలో ప్రధాని మోడీతో పాటు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కల్యాణ్ కూడా విచ్చేసి ప్రజల్ని చైతన్య వంతం చేయనున్నారు. కొత్తపల్లి గీత ఇప్పటికే అనేక ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె వెళ్లినచోటల్లా స్థానికులు హారతులు పడుతున్నారు. నేతలు నీరాజనాలు పలుకుతున్నారు. ఇదిలా ఉంటే ఇటీవల కేంద్రమంత్రి సింగ్ వచ్చి కొత్తపల్లి గీత సేవల్ని కొనియాడారు. గీతమ్మే ఎంపీ అవుతుందని భరోసా ఇచ్చి వెళ్లారు. ఈ క్రమంలో మే 1వ తేదీ నుంచి గీతమ్మ ప్రచారం మరింత వేడెక్కనుంది. ఖుష్బూ పర్యటనలో భాగంగా అనకాపల్లి, కశింకోట ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం చేపట్టి కమలం గుర్తుకే ఓటేయాలని కోరారు. దీంతో బీజేపీ ప్రధాన్యత పెరుగుతూ వస్తోందని విశ్లేషకులు చెబుతున్నారు.

### మీకేం కావాలో మీరే చెప్పండి..

అరకు పార్లమెంట్ పరిధిలో అరకు, పాడేరు, రంపచోడవరం, పాలకొండ, సాలూరు, పార్వతీపురం, కురుపాం ప్రాంతాల్లో కొత్తపల్లి గీత దాదాపు ప్రచారం పూర్తి చేశారు. అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థులతో పాటు కొత్తపల్లి గీత తన ప్రచార రథంపై నుంచి జనానికి అభివాదం చేస్తూ కూటమి అభ్యర్థుల్నే గెలిపించాలని కోరుతూ వచ్చారు. ఏజెన్సీలోని మహిళలకు ఉపాధి కల్పించేలా కొంతమందిని బౌన్సర్లగా నియమిస్తూ మహిళాభ్యుదయానికి తెరతీశారు. అదే విధంగా ఆమె వెళ్లినచోటల్లా జనం నీరాజనం పలుకుతుండడం చూస్తుంటే కచ్చితంగా ఆమె రెండోసారి ఎంపీ అవడం ఖాయం అనిపిస్తోంది. ఇప్పటికే ఆమె ఓసారి అరకు ఎంపీగా పని చేయడం వల్ల గిరిజన ప్రాంతాల్లోని సమస్యలపై గీతకు విపరీతమైన అనుభవం ఉంది. సమస్యల పరిష్కారంపైనా అవగాహన పెంచుకున్నారు. తన గీతాస్ ట్రస్టు ద్వారా ఆమె కోట్లాది రూపాయల ఖర్చుతో ప్రజాపయోగమైన పనులు చేపట్టారు. గిరిజనులకు రోడ్లు, తాగునీరు, విద్యుత్ సరఫరా, వీధిల్కెట్లు, తరగతి గదుల్ని డిజిటల్ క్లాస్ రూంల్లా మార్చారు. అవన్నీ ఇప్పుడు గిరిజనులు గుర్తు చేసుకుంటున్నారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వ సహకారంతో సుమారు రూ.5వేల కోట్లతో గిరిజన గూడేల్ని అభివృద్ధి చేశారు.

### ప్రత్యర్థుల గుండెల్లో గుబులు..

కొత్తపల్లి గీతకు లభిస్తున్న ఆదరణను చూసి ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. వాస్తవానికి ఏపీ వ్యాప్తంగా టీడీపీ-వైసీపీ మధ్యే పోటీ. కానీ కూటమి ఏర్పడడంతో జనసేన, బీజేపీలకు కూడా పోటీల్లో అవకాశం లభించింది. చాలా చోట్ల కూటమి అభ్యర్థులు వైసీపీ కంటే జోరుమీదున్నారు. ముఖ్యంగా అరకు విషయానికొస్తే ప్రత్యర్థి వైద్య పట్టాపై అనుమానాలున్నాయని గిరిజనులే చెబుతున్నారు. పైగా రాజకీయాల్లోకి కొత్తగా అడుగు పెట్టిన వ్యక్తికి వైసీపీ ఎంపీగా బరిలో పెట్టారు. అక్కడి సమస్యలపై బొత్తిగా ఆమెకు అవగాహన లేదు. అదే కొత్తపల్లి గీత విషయంలో అనేక ప్లస్‌పాయింట్లున్నాయి. ఆమె ఎంపీగా చేసినప్పుడు పార్లమెంట్‌లో అత్యధిక మార్లు అటెండెన్స్ ఉంది. అనేక సెషన్సులో పాల్గొన్నారు. అనేక సదస్సులకు హాజరవుతూ పేరొందారు. అప్పట్లో ఆమెకు అనేక పదవులిచ్చారు. అన్నింటా ఆమె తన ప్రతిభ కనబర్చారు. ఇప్పుడు కూడా సాక్ష్యాత్తూ ప్రధాని మోడీయే ఆమెను రంగంలోకి దించారనే ప్రచారం ఉంది. అంతేకాకుండా ఆమె గెలుపు కోసం అనేక అదృశ్య శక్తులు పని చేస్తున్నాయి. గిరిజనుల బతుకుల్లో వెలుగులు నింపేందుకే ఆమెను బరిలోకి దించారంటూ నేతలే చెబుతున్నారు. అందుకే కొత్తపల్లి గీత కూడా స్థానికుల్ని ఓట్లు అభ్యర్థిస్తూ మీకేం కావాలో మీరేం చెప్పడంటూ అడుగుతున్నారు. సమస్యల పరిష్కారానికి తానున్నానంటూ హామీ ఇస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో తనను అరకు ఎంపీగా గెలిపిస్తే కేంద్రం నుంచి అనేక నిధులు తెప్పించి అన్ని రంగాల్నీ అభివృద్ధి చేస్తానని భరోసా ఇస్తున్నారు.

## వైకాపా పాలనకు చరమగీతం పాడండి

### -76వ వార్డులో పల్లా సతీమణి లావణ్యదేవి ప్రచారం

గాజువాక, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



నియోజకవర్గం 76వ వార్డు నడుపూరు తదితర ప్రాంతాలలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ ప్రచారం కార్యక్రమాన్ని చేపట్టారు. మంగళవారం చేపట్టిన ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బీజేపీ కూటమి గాజువాక అసెంబ్లీ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు, విశాఖ ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పల్లా సతీమణి లావణ్య ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైకాపా పాలనలో అస్తవ్యాస్తంగా ఏపీ తయారైందని, దానిని ఘడిలో పెట్టేందుకు కూటమి గెలుపు అవసరమని, చంద్రబాబు ముఖ్యమంత్రి అవడం ఎంతైనా అవసరమని అన్నారు. ప్రజలను ఆప్యాయతగా పలకరిస్తూ సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఆమె కోరారు. ఆమె వెంట జనసేన, టిడిపి, బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

## పేట బరిలో 9మంది అభ్యర్థులు - ప్రశాంతంగా ముగిసిన ఉపసంహరణ..

నక్కపల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



పాయకరావుపేట (ఎస్సీ రిజర్వ్‌డ్) నియోజకవర్గం నుంచి నామినేషన్ల ఉప సంహరణ కార్యక్రమం ఆర్వో కే గీతాంజలి ఆధ్వర్యంలో సోమవారం ప్రశాంతంగా ముగిసింది. ఈ నామినేషన్ల ఉపసంహరణ అనంతరం 9 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. 18 మంది నామినేషన్లు వేయగా, ఒక నామినేషనన్ను తిరస్కరించారు. మిగిలిన 17 మందిలో 8మంది తమ నామినేషన్లను సోమవారం ఉపసంహరించుకున్నారు. 'దీంతో 9 మంది అభ్యర్థులు బరిలో ఉన్నట్లు ఆర్వో కే.గీతాంజలి స్థానిక విలేకరులకు తెలిపారు. బరిలో ఉన్న వీరికి గుర్తులను కేటాయించారు. వీరిలో అనిత వంగలపూడి(టీడీపీ), కాకర నర్సింహారావు (బహుజన సమాజ పార్టీ), జోగులు కంబాల(యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ), బోని తాతారావు(ఇండియన్ నేషనల్ కాంగ్రెస్), కృష్ణ స్వరూప్ వడ్లమూరి(దళిత బహుజన పార్టీ), దూలపల్లి నాగేశ్వరరావు (జై భారత్ నేషనల్ పార్టీ), పరవాడ రామకృష్ణ (ప్రబుద్ధ రిపబ్లికన్ పార్టీ), భూర్తి ఏసయ్య (స్వతంత్ర అభ్యర్థి), శెట్టి బత్తుల ధర్మరాజు(స్వతంత్ర అభ్యర్థి) పాయకరావుపేట అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి బరిలో నిలి చారు. ఇదిలా ఉండగా ఉపసంహరణ అనంతరం బరిలో ఉన్న అభ్యర్థులతో ఆర్.ఓ కే.గీతాంజలి సమావేశం నిర్వహించి పలు నియమ నిబంధనలను తెలియజేశారు. ఎన్నికల నియమాలు కట్టుబడి ప్రచారాలు నిర్వహించాలని సూచించారు. ప్రచారాలకు వెళ్ళేటప్పుడు ఎటువంటి విభేదాలకు పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## కైలాసపురం డి ఎల్ బి గ్రౌండ్‌లో మార్నింగ్ వాక్ నిర్వహించిన కె కె రాజు

విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిధి కైలాసపురం డిఎల్‌బి గ్రౌండ్లో విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు మార్నింగ్ వాక్ నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక క్రీడాకారులు, బాక్సింగ్ కోచ్‌లు వాకర్స్‌తో ముచ్చటించారు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సహకారంతో విశాఖ ఉత్తర నియోజకవర్గంలో గత ఐదు సంవత్సరములో ఈ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ కార్యాక్రమాలు గురించి వివరించారు. ఈ వచ్చే ఎన్నికల్లో వైసీపీ విజయానికి సహకరించాలని అభ్యర్ధించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ సీనియర్ నాయకులు జివి రవిరాజు సేనాపతి అప్పారావు, పామోటీ బాబ్జి పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## 34వ వార్డులో యువనేత సందీప్ ప్రచార జోరు

### ప్రచారంలో జోష్ నింపిన యువనేత సందీప్ - గాజుగ్లాసుకు ఓటు వేయాలని కోరుతు యువనేత ప్రచారం - యువనేత సందీప్ వెనుక తరలివచ్చిన జనసైన్యం

విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



34వ వార్డులో యువనేత సందీప్ ప్రచారం నిర్వహించారు. కొబ్బరితోట, నేతాజీ నగర్, అచ్చయ్యమ్మపేట, జెండాచెట్టు, భూపేష్ నగర్ ప్రాంతాల్లో ప్రచారంలో పాల్గొని స్థానిక ప్రజలను తన తండ్రి వంశీకృష్ణకు గాజుగ్లాసు గుర్తుపైనా, ఎంపి అభ్యర్థిగా పోటీచేస్తున్న శ్రీభరత్‌కు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. యువనేత రాకతో మహిళలు ఆప్యాయంగా పలకరిస్తూ, మెజార్టీతో గెలిపిస్తామని పలువురు మహిళలు యువనేతను ఆశీర్వదించారు. కార్యక్రమంలో టిడిపి, బిజెపి, జనసేన పెద్దలు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి దుష్ప్రచారం నమ్మొద్దు

### ఆడారి సోదరి రమాకుమారి



విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

ప్రజలను మోసం చేయడానికికూటమి పార్టీలు జగన్మోహనరెడ్డిపై తప్పుడు ప్రచారంచేస్తున్నాయని యలమంచిలి మున్సిపల్ ఛైర్మన్ విశాఖ డైరీ డైరెక్టర్ పిల్లా రమాకుమారి అన్నారు. జివిఎంసి 61వ వార్డు కార్పొరేటర్ కొణతాల సుధా ఆధ్వర్యంలో గాంధీవీధి, నగరాల వీధిలో నిర్వహించిన ఇంటింటి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో రమాకుమారి పాల్గొన్నారు. అడుగడుగునా రమాకుమారికిపూలదండలు, హారతులతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా రమాకుమారి మాట్లాడుతూ టిడిపి మాయ మాటలు నమ్మొద్దు అని 10 సంవత్సరాలు ఎమ్మెల్యేగా అధికారంలో ఉన్న ఈ నియోజకవర్గానికి ఏమి అభివృద్ధి చేసారని ఆమె ప్రశ్నించారు. ఆనంద్ కుమార్‌కి ఒక్క అవకాశం ఇస్తే మీకు తోడుగా ఉంటు ప్రజ సమస్యలు పరిష్కారంతో పాటు నియోజకవర్గం కూడా అభివృద్ధిచెందుతాదన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌కి, విశాఖ వైసిపి ఎంపి బొత్స ఝాన్సీ లక్ష్మికి తమ అమూల్యమైన రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను ఆమె అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు కేబుల్‌వాసు, బోగవిల్లి నాగభూషణం, లాయర్ రాజు, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థులకు మద్దతు పలికిన నాయిబ్రాహ్మణులు

జగదాంబ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



విశాఖ జిల్లా న్యాయబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం సోమవారం సీతమ్మధార ఫంక్షన్ హాల్లో విశాఖ ఎన్‌డిఎ ఉత్తర నియోజవర్గం ఉమ్మడి అభ్యర్థి పి.విష్ణుకుమార్ రాజుకి విశాఖ పార్లమెంట్ ఎన్‌డిఎ ఉమ్మడి అభ్యర్థి ఎం.శ్రీభరత్‌కు, నార్త్ నియోజకవర్గం నాయిబ్రాహ్మణులు సంపూర్ణ మద్దతును తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీభరత్ మాట్లాడుతూ నాయిబ్రాహ్మణులు కుల వృత్తి చేసుకునే ప్రతి ఒక్కరు నైపుణ్య వృత్తగా పరిగణించి భవిష్యత్‌లో ప్రభుత్వ సహకారంతో మోడరన్ సెలూన్లు పెట్టాల్సిన పరిస్తిఇ ఉందని, అలాగే ప్రతి సెలూన్ షాప్‌లకు రెండు వందలు యూనిట్లుఉ చిత కరెంటును ఇవ్వడానికి కృషిచేస్తానన్నారు. లాగే స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీవిష్ణుకుమార్‌రాజు మాట్లాడు తూ ఈ ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన భ్యాద్యత మనందిరై ఉందని అలాగే నా నియోజకవర్గంలో ఉన్న ఇల్లు లేని నాయిబ్రాహ్మణులకు టిడ్కో ఇల్లు ఇస్తామని, అలాగే నియోజకవర్గంలో ఒక కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని సాధ్యమైనంత వరకు మా అందరికి తోడుగా ఉంటానని హామి ఇచ్చారు. ఉత్తర నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ పరిశ్రైలకులు ఎండి నజీర్ మాట్లాడుతూ బిసిలు అంటేనే తెలుగుదేశంపార్టీ అని ప్రతి ఒక్కరు ఓటు వేసి ఎన్‌డిఎ ప్రభుత్వాన్నఏర్పాటు చేయాలన్నారు. జనసేన ఉత్తరనియోజవర్గం ఇన్‌చార్జి ఉషాకిరణ్ మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్ ఎన్నో త్యాగాలు చేసారని అందరూ అర్థం చేసుకోవాల్సి ఉందన్నారు.విశాఖ పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు నరవపైడిరాజు మాట్లాడుతూ విశాఖ విశాఖ పార్లమెంట్ పరిధిలో ఉన్న నాయి బ్రాహ్మణులు అందరూ వచ్చే ప్రతి కస్టమర్లకు చెబుతూ రాజధాని లేని పరిస్థితిలో రాష్ట్రం ఉందని మన పిల్లలు భవిష్యత్‌ను దృష్టిలోపెట్టుకుని ప్రతి ఒక్కరు టిడిపి,బిజెపి,జన సేన బలపరిచిన ఎన్‌డిఎ అభ్యర్ధులకు ఓటువేసి మూడోసారి ప్రధానమంత్రిగా నరేంద్రమోడీని, రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబు నాయుడిని చేయాల్సిన భాధ్యత మనపై ఉందన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు వార్డు అధ్యక్షులు అప్పన్ననల్ల బిల్లిసత్యనా రాయణ, కోడూరు గణపతిరావు, గల్కొండ కరుణాకర్‌వడ్లపూడి వెంకట్రావు, చింత ఆంజనేయులు, వడ్డాది సంతోష్ పాల్గొన్నారు.



రెండు ఓట్లు టిడిపికి వెయ్యండి వైసీపీ దుర్మార్గానికి బుద్ధి చెప్పాలి -పేదజాలరిపేట ను కాపాడుకోవాలి అని బాలకృష్ణ కుమర్తె ఎంపీ అభ్యర్థి ఎం శ్రీభరత్ సతీమణి తేజశ్విని ప్రధాన ప్రసంగం చేసి స్థానికుల్లో ఉత్తేజం నింపి టిడిపిని గెలిపించాలని కోరారు. విశాఖపట్నం, ప్రభాతవార్త



పశ్చిమ నియోజకవర్గంలో విస్తృతంగా వైసీపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ సతీమణి ఆడారి మాలతి మంగళవారం ప్రచార కార్యక్రమం పవలు వార్డులలో ప్రచార కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు. విశాఖపట్నం, ప్రభాతవార్త

# పశ్చిమలో జోరుగా వైయస్సార్సీపీ ప్రచారం

## 89వ వార్డులో ఆడారి ఆనంద్‌కుమార్ విస్తృత్త పర్యటన

విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



ఎన్నికల దగ్గర పడుతుండడంతో పశ్చిమ నియోజకవర్గంలో వైసీపీ ఎన్నికల ప్రచారం జోరుగా జరుగుతుంది ఎమ్మెల్యే అభ్యర్థి ఆనంద్‌కుమార్ విజయమే లక్ష్యంగా నియోజకవర్గం మొత్తం ప్రచారం సాగిస్తున్నారు. ఆయా వార్డులను కలియ తిరుగుతున్న ఆయనకు స్థానిక ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోంది., అడుగడుగునా జనం నీరాజనాలు అందుకుంటున్నారు ఈ మేరకు మంగళవారం 89వ వార్డు పరిది నాగేంద్ర కాలనీలో వార్డు అధ్యక్షులు ఐతం శెట్టి రేణుకగోపాలక్రిష్ణ వార్డు ఇంచార్జి దొడ్డి కిరణ్ ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కు మార్ ఇంటింట ప్రచారం నిర్వహిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ ఒక అవ కాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.ఇప్పటికే అనేక వార్డుల్లో అభివృద్ధి పనులు, సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని గెలిస్తే మరింత అబి వృద్ధి జరుగు తుందని వివరించారు. ఎమ్మెల్యే అభ్య ర్థిగా నాకు ఎంపీ అభ్యర్థిగా బొత్స ఝాన్సీలను ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కూటమి అభ్యర్థుల మాయ మాటలను నమ్మొద్దని హితవు పలి కారు ఈ కార్యక్రమంలో వైసీపీ రా ష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్ల శ్రీను, క్లస్టర్ ఇంచార్జి గేదెల మురళీకృష్ణ పి ఎసి ఎస్ చైర్మన్ ఆళ్ళ పైడ్రాజు, మా జీ కార్పొరేటర్ ఐతంశెట్టి కోటి సీని యర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మేడేను జయప్రదం చేయండి

రాజవొమ్మంగి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త




మే ఒకటో తేదీన రాజవొమ్మంగిలో నిర్వహించే మేడే కార్యక్రమంలో కార్మికులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చెక్కల రాజకుమార్ పిలుపు నిచ్చారు. మంగళవారం రాజవొమ్మంగి సిఐటియు కార్యాలయం వద్ద జిల్లా ఉపాధ్యక్షులు పుట్టా రామరాజు అధ్యక్షతన ప్రజాసంఘాల నేతలతో సమావేశం జరిగింది. ఈసందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు, పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలన్నారు. భవన నిర్మాణ కార్మికులు అందరికీసంక్షేమ బోర్డు పథకాలను పునరుద్ధరించాలని అన్నారు. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లు రద్దుచేయాలని, అసంఘిటిత కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలో సిఐటియు అనుబంద సంఘాల నాయకులు గొల్లపల్లి ప్రసాదు, తూరంగి కృష్ణ, మోర్త అప్పారావు, సిగిరెడ్డి వీరబాబు, నాగు,పలివెల వీరబాబు పాల్గొన్నారు.

## పాడేరు అసెంబ్లీ బరిలో 16 మంది ఎమ్మెల్యే అభ్యర్థులు

### వైసిపి అభ్యర్థిగా మత్స్యరాస విశ్వేశ్వరరాజు - టిడిపి అభ్యర్థిగా గిడ్డి ఈశ్వరి - అరకు అసెంబ్లీ బరిలో ఉన్న 17 మంది ఎమ్మెల్యే అభ్యర్థులు - అరకు అసెంబ్లీ అభ్యర్థులు రేగం మత్స్యలింగం - బిజెపి అభ్యర్థి పాంగి రాజారావు



పాడేరు,ఏప్రిల్30,ప్రభాతవార్త:

ఈనెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక పాడేరు అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తున్న ప్రధాన పార్టీలు,స్వతంత్ర్య అభ్యర్థులకు గుర్తులను కేటాయిస్తూ పాడేరు అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి,జిల్లా జాయింగ్ కలెక్టర్ భావన వైష్టవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఉపసంహరణ అనంతరం పాడేరు అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేయడానికి 16 మంది ఎన్నికల బరిలో ఉన్నారు. ఎన్నికల పోటీల్లో ఉన్న అభ్యర్థులకు గుర్తులను రిటర్నింగ్ అధికారి కేటాయించారు.గుర్తింపు పొందిన జాతీయ మరియు రాష్ట్ర రాజకీయ పార్టీల అభ్యర్థుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. అప్పారావు సుర్ల(బిఎస్పీ ఏనుగు),ఈశ్వరి గిడ్డి(తెలుగుదేశం పార్టీ సైకిల్), బుల్లిబాబు సతక భారతజాఈయ కాంగ్రెస్ పార్టీ హస్తం),మత్స్యరాస విశ్వేశ్వరరాజు (యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ వైసిపి సీలింగ్ ఫ్యాన్),కిల్లో రంగారావు(భారత చైతన్య యువజన పార్టీగున్నా కిషాన్),డుమంతి నాగేశ్వరరావు(జై భారత్ జాతీయ పార్టీ బ్యాటరీ టార్చ్‌లైట్),బొంకు అర్జునరావు(జై మహా భారత్ ఫ్లూట్),మినుముల రాంబాబు (సమాజ్‌వాదీపార్టీ బైసికల్ పంప్),అడపా విష్టుమూర్తి( స్వతంత్ర్య అభ్యర్థి కుండ),కొక్కుల కన్నబాబు (స్వతంత్ర్య అభ్యర్థి గాజు టంబ్లర్),చెట్టి శంకరరావు(స్వతంత్ర్య అభ్మర్థి గ్రీన్ చిల్లీ),చెర్రికిఈప్రయం బాబు (స్వతంత్ర్య అభ్యర్థి బ్యాట్),దొంకాడ శివప్రసాద్(స్వతంత్ర్య అభ్యర్థి గ్యాస్ సిలిండర్),వల్లా మౌనిక(స్వతంత్ర్య అభ్యర్థికి యాపిల్)వంతాల సుబ్బారావు (స్వతంత్ర్య అభ్యర్థిపనసపండు) గుర్తులను కేటాయిస్తూ రిటర్నింగ్ అధికారి బావన వైష్టవ్ పేర్కొన్నారు.

### అరకు అసెంబ్లీ బరిలో 17 మంది అభ్యర్థులు:

అరకు అసెంబ్లీ ఎన్నికల బరిలో నామినేషన్లు ఉపసంహరణ అనంతరం ఎన్నికల బరిలో 17 మంది పోటీలో ఉన్నారని అరకు అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి,పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ ప్రకటించారు.అరకు ఎమ్మెల్యే అభ్యర్థులుగా ఉపసంహరణ అనంతరం బరిలో ఉన్న అభ్యర్థులకు ఎన్నికల గుర్తును రిటర్నింగ్ అధికారి అభిషేక్ కేటాయించారు.అరకు అసెంబ్లీ బరిలో 17 మంది పోటీలో ఉండగా వారికి కేటాయించిన గుర్తుల వివరాలు అభ్యర్థుల వివరాలు ఈవిధంగా ఉన్నాయి.గంగా ధర్‌స్వామి(జాతీయ కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తు),పాంగి రాజారావు(భారతీయ జనతా పార్టీ కమలం గుర్తు),రేగం మత్స్యలింగం(యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ సీలింగ్ ఫ్యాన్ గుర్తు),లకే రాజారావు (బహుజన సమాజ్ పార్టీ ఏనుగు గుర్తు),కిల్లో అనీల్ కుమార్ (లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ బావి గుర్తు),చుంచురాజబాబు(గోండ్వానా దండకారణ పార్టీ మనిషి ఊదే తుర్హా గుర్తు),బురిడి ఉపేంద్ర(జైభారత్ జాతీయ పార్టీ బ్యాటరీ టార్చ్ గుర్తు),డా.రామకృష్ణ పుచ్చపుండి(భారత్ ఆదివాసీ పార్టీ హాకీ అండ్ బాల్ గుర్తు),అబ్రహం సివేరి( స్వతంత్ర అభ్యర్థి పనసకాయ గుర్తు),ఏలియా చెండా (స్వతంత్ర అభ్యర్థి కుండ గుర్తు),కమ్మిడి నిర్మల స్వతంత్ర అభ్యర్థి కెమెరా గుర్తు),గెమ్మెలి కృష్ణారావు(స్వతంత్ర అభ్యర్థి ఉంగరం గుర్తు)నరాజీ మధుబాబు( స్వతంత్ర అభ్యర్థి గ్యాస్ సిలిండర్ గుర్తు),మొస్య సుజాత( స్వతంత్ర అభ్యర్థి టైర్లు గుర్తు),రఘునాథ్ సమర్ధి(స్వతంత్ర అభ్యర్థి మంచం గుర్తు),వంతాల రామన్న ( స్వతంత్ర అభ్యర్థి విజల్ గుర్తు),సమర్ది భవానీ( స్వతంత్ర అభ్యర్థి ప్రెజర్ కుక్కర్ గుర్తు కేటాయించినట్టు అరకు అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి అభిషేక్ ప్రకటించారు.

## కెవైసీ మోసాన్ని గుర్తించడం-నివారణ మార్గం

అల్లిపురం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

సైబర్ క్రైమ్‌లలో ఎక్కువగా జరిగే మోసం మీ కస్టమర్‌ను తెలుసుకొండి ఈరకమైన మోసంలో సైబర్ నేరస్తులు అమాయకులైన అవగాహన లేని యూజర్లకు నేరుగా కాల్ చేసి కెవైసీ చేసి కెవైసీ నిపూర్తి చేయడం కోసం తక్కువ ఫీజు చెల్లిస్తే సరిపోతుందని చెప్పారు ఈ స్కామ్‌లో ఎక్కువగా ఆధార్/పాన్ నంబర్‌లు లేదా బయోమెట్రిక్ డేటా వంటి వ్యక్తిగత సమాచారాన్ని నేరస్థుడు దొంగిలించి మోసపోయిన వ్యక్తిలాగ నటిస్తాడు కెవైసీ ధృవీకరణను వేగంగా పొందాలనే తొందరలో చాలా మంది వ్యక్తులు ఈస్కామ్‌బారిన పడిమోసపోతునాన్నరు. అంతటితో ఆగకుండా స్క్రీన్ షేరింగ్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని కూడా సూచిస్తారు. కాల్ చేయడం ద్వారా లేదా ఏదైనా థర్డ్ పార్టీ యాప్‌లనను డౌన్‌లోడ్ చేయడం ద్వారా కెవైసీ చేయడం సాధ్యం కాదు. కాలర్‌తో ఎన్నడూ బ్యాంకు ఖాతా కార్డులేదా ఏదైనా ఇతర వివరాలను పంచుకోవద్దు వ్యక్తి అడిగినప్పటికీ స్క్రీన్ షేరింగ్ యాప్‌లను ఎట్టిపరిస్థితులోనూ డౌన్‌లోడ్ చేయ్యద్దు. నమ్మకమైన ఫోన్ పే ప్రతినిదులు ఎన్నడూ ఫోన్‌లో మీ కెవైసీ చేసేందుకు కాల్ చేయడం లేదా థర్డ్ పార్టీ యాప్‌లను డౌన్‌లోడ్ చేయాలని కోరారు.ఫోన్ పే ఎన్నడూ మీ గోప్యమైన వివరాలను కోరదు ఫోన్ పే ప్రతినిధులమని చెప్పుకుని ఎవరైనా ఇలాంటి వివరాలను ఇవ్వాలని మిమ్మల్నీ కోరితే దయచేసి ఇమెయిల్ పంపాలని ఫోన్‌పే డాట్ కాం డొమైన్ నుంచి వచ్చిన ఇమెయిళ్లకు మాత్రమే స్పందించండి.సోషల్ మీడియా హ్యాండిల్స్‌లో అలాంటి స్కామ్‌ల గురించి తెలియజేయండి ఆ తర్వాత మీకు జరిగిన మోసం గురించి సమీపంలో ఫిర్యాదు ఇవ్వండి లేదా హెచ్‌టిటిపిఎస్://డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.సైబర్‌క్రైమ్ .జీవోవి.ఇన్/ కు వెళ్లి అన్‌లైన్‌లో ఫిర్యాదు రిజిస్ట్రార్ చేయండి. లేదా 1930కు కాల్ చేసి సైబర్ క్రైమ్ సెల్ హెల్ప్‌లైన్‌ను సంప్రదించండి

## పోలింగ్ సిబ్బంది రెండో విడత ర్యాండమైజేష్ ప్రక్రియ పూర్తి

విశాఖపట్నం,ఏప్రిల్ 30 ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పోలింగ్ సిబ్బంది రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తయ్యిం ది.ఈ మేరకు నియోజవర్గ సాధారణ పరిశీలకులు అమిత్ శర్మ, గాజువాక, పశ్చిమ,ఎస్.కోట అసెంబ్లీ నియోజవర్గాల సాధారణ పరిశీలకులు సీతారామ్ జాట్ సమక్షంలో జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున మంగళవారం ఉదయం స్థానిక కల్టెరేట్ వీసీ సమావేశంలో ఆన్లైన్ విధానంలో ఈ ప్రక్రియను పూర్తి చేశారు. విశాఖపట్నం పార్లమెంటు పరిధిలో ఏడు నియోజవర్గాల ఉండగా ఆయా పోలింగ్ కేంద్రాలకు సరిపడా సిబ్బందిని కేటాయిస్తూ ర్యాండమైజేషన్ నిర్వహించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను అనుసరిస్తూ అధికారులకు పివోలు, ఏపీవోలు, ఓపివోలుగా మొత్తం 12,626 మందికి విధులు కేటాయించారు. సంబంధిత సమూనా ఆర్డర్ కాపీలను పరిశీలకులకు చూపించారు. జిల్లాలో మొత్తం 1991 పోలింగ్ కేంద్రాలు ఉండగా 10 శాతం అదనపు సిబ్బంది కేటాయింపు నిబంధనను అనుసరించి వాటికి సరిపడా 2,184 మంది పివోలను, 2193 మంది ఏపీవోలను కేయాయిస్తూ మంగళవారం ర్యాండమైజేషన్ నిర్వహించారు. పోలింగ్ కేంద్రంలో ఓటర్లు సంఖ్య 800కి లోపు ఉంటే ముగ్గురు 800 దాటితో నలుగురు ఓపీవోలను కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ విధానం మేరకు 7,361 మంది ఓపీవోల అవసరం కాగా పది శాతం అదనపు సిబ్బంది కేటాయింపు నిబంధన మేరకు 8,249 ఓపీవోలను కేటాయించారు. భీమిలో 359 తూర్పులో 293,దక్షిణంలో 237,ఉత్తరంలో 275,గాజువా కలో 306, పెందుర్తిలో 299 పోలింగ్ కేంద్రాలు ఉండగా అదే సంఖ్యను అనుసరిస్తూ వివోలను, ఏపీవోల కేటాయింపు ప్రక్రియ జరిగింది. 800కిల ఓపు ఓటర్లను చోట కేంద్రానికి ముగ్గురు, 800కి దాటిన చోట కేంద్రానికి నలుగురు చొప్పున ఓపీవోలను కేటాయిస్తూ మంగళవారం జరిగిన రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియలో జిల్లా ఎన్నికల అధికారి నిర్ణయం తీసుకున్నారు.భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని రిజర్వ్ సిబ్బందిని కూడా కేటాయించారు. ఈమేరకు సంబంధిత ఆర్డర్ కాపీలను సిబ్బందికి అందజేసేందుకు అధికారులు నిర్ణయం తీసుకున్నారు. వీరందరికీ మేనెల 5,6వ తేదీల్లో నిర్ధేశించిన ప్రాంతాల్లో శిక్షణ ఉంటుందని అందరూ శిక్షణ శిబిరాలకు హాజరుకావాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్ల రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్, ఎన్ఐసీ అధికారులు చంద్రశేఖర్, పాపా, కలెక్టరేట్ ఏవో దేవ్ ప్రసాద్, ఎన్నికల అ ధికారులు తదితరులు పాల్గొన్నారు.


వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, MUDUNURI LATHA W/O NADIMPALLI SANKEERTH VARMA R/O FNO. 202, PNO. 346, SRI SAI VENKATADRI ENCLAVE, SARDAR PATEL NAGAR, HYDERABAD, changing my name from MUDUNURI LATHA to MUDUNURI LALITHA W/O NADIMPALLI SANKEERTH VARMA henceforth being called as MUDUNURI LALITHA for all purposes.

(Ro.No.4471)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.


**Format C-1**

Declaration about criminal cases

**(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)**

Name and address of candidate: **GANTA SRINIVASA RAO S/o (Late) CHINA ROSAIAH, Door No.1-84-16/1, Plot No.231,Sector No 4, MVP Colony, Visakhapatnam**

Name of political party: **TELUGU DESAM PARTY**

Name of Election : **GENERAL ELECTION TO LEGISLATIVE ASSEMBLY OF ANDHRA PRADESH 2024**

*Name of Constituency: **20-BHIMILI ASSEMBLY CONSTITUENCY**

I **GANTA SRINIVASA RAO** (name of candidate), a candidate for the Above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of case (s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | **NOT APPLICABLE** | **Cr.No.334/2023 Muvvalavanipalem Police Station Visakhapatnam Dated : 29-10-2023** | **Under investigation** | **u/s 153/A, 285r/w 34 IPC and 188 IPC r/w 30 of Police Act 1861 Protest without permission, acted negligently and disobedience of orders** |
| 2 | **Special Court for the trial of Criminal Cases relating to Elected M.Ps and M.L.As of the state of Andhra Pradesh, Vijayawada** | **C C No/35/2023 In Cr. No. 133/2009 SHO Anakapalli Town Police Station Dated: 04-04-2009** | **For Arguments** | **u/s 171(E) 511 of IPC Punishment for Bribery and punishment for attempting offences punishable with imprisonment for life or other imprisonment** |
| 3 | **XIth Additional Metropolitan Magistrate cum Ist Additional Jr. Civil Judge at Anakapalli** | **PRC No. 4/2023 in Cr.No.15/2009 of SHO Anakapalli Town Police Station Dated: 11-01-2009** | **For Committal (For Submission of sureties** | **u/s 147,148,332, 307,447,188, r/w 149 IPC, 3 & 4 of P.D.P.P Act Rioting, armed with deadly weapon, Voluntarily causing Harm, attempt to Murder, Criminal Trespass, disobedience to order and damaging public property** |

(B) Details about cases of conviction for criminal offences: NOT APPLICABLE

| Sl. No. | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| | **NOT APPLICABLE** | **NOT APPLICABLE** | **NOT APPLICABLE** |

## పోటీచేసే అభ్యర్థులకు ఎన్నికల నియమ నిబంధనపై అవగాహన వుండాలి

### సాధారణ పరిశీలకులు దర్జీత్ సింగ్ మంగత్



అనకాపల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎన్నికల నియమావళిపై సంపూర్ణ అవగాహన కలిగించుకోవాలని సాధారణ పరిశీలకులు దర్జీత్ సింగ్ మంగత్ చెప్పారు. మంగళవారం కలెక్టరు కార్యాలయంలో ఎం.పి.లుగా బరిలో వున్న అభ్యర్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిబంధనల ననుసరించి స్వేచ్ఛాయుత వాతావరణంలో పోటీచేసే ప్రతి అభ్యర్థి ప్రచారం నిర్వహించుకో వచ్చని తెలిపారు. ఎవరిపైనా దుష్ప్రచారం చేయకూడదని, ప్రార్థనా స్థలాలు, మతపర ప్రదేశాలు ప్రచారానికి నిషిద్ధమన్నారు. ప్రచార వాహనాలు, సామగ్రి మొలైన వాటికి ముందుగా అనుమతి తీసుకోవలసి వుంటుందన్నారు. కలెక్టరు కార్యాలయంలో వున్న ఎన్నికలకు సంబంధించిన వివిధ విభాగాలలో ఆయా అనుమతులు ఇస్తారని చెప్పారు. నిబంధనలను పాటించని వారిపై చర్యలు తప్పవన్నారు. వ్యయ పరిశీలకులు గోపాలస్వామి మాట్లాడుతూ అభ్యర్థులు ప్రత్యేక బ్యాంకు ఖాతా ప్రారంభించాలన్నారు. సదరు ఖాతా ద్వారా తమ ప్రచార వ్యయ లావాదేవీలు నడపవలసి వుంటుందన్నారు. ఖర్చుకు సంబంధించి మూడు పర్యాయాలు తనిఖీలు జరుగుతాయన్నారు. నిర్దేశించిన సమయంలో అక్కౌంట్స్ అధికారికి వివరించాలన్నారు. రూ.10 వేల వరకు నగదు చెల్లింపులు చేయాలని, అంతకు మించితే బ్యాంకు చెక్, అక్కౌంట్ పే ద్వారా జరపాలన్నారు. ప్రచార సామగ్రికి ముందస్తు అనుమతులు తప్పని సరిగా తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి ప్రారంభోపన్యాసం చేస్తూ ఎన్నికల్లో అభ్యర్థులందరూ సమానమేనని, అందరికీ సమాన హక్కులు, బాధ్యతలు వుంటాయని చెప్పారు. ఎన్నికలకు సంబంధించి ఏవిషయాన్నైనా సంబంధిత ఎన్నికల విభాగాల నుండి పొందవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో పోలీసు పరిశీలకులు డాక్టర్ రాకేష్ కుమార్, అనకాపల్లి పార్లమెంటుకు పోటీ చేస్తున్న అభ్యర్థులు వారి ఏజెంట్లు ఎన్నికల విభాగాల నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మపాల సోషల్ రామలక్ష్మికి ఘనమైన వీడ్కోలు

పీఎం పాలెం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయినిగా పని చేస్తున్న మజ్జి రామలక్ష్మి పదవీ విరమణ సందర్భంగా తమ్మపాల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు ఘనమైన వీడ్కోలు పలికారు. సెలవు రోజు అయినప్పటికీ తమ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయిని మజ్జి రామలక్ష్మి అమ్మపై తమ అభిమానాన్ని చాటుకోవడానికి పెద్దఎత్తున విద్యార్థులు, గ్రామస్తులు తరలివచ్చారు. ఉదయం నుంచీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలతో అహూతులందరినీ అలరించారు. మధ్యాహ్నం లంచ్ తర్వాత జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.శంకరరావు అధ్యక్షతన సభ మొదలయ్యింది. ఆయన మాట్లాడుతూ ఆమె మంచి ఉపాధ్యాయిని మాత్రమే కాక గొప్ప వితరణశీలి అనీ పాఠశాలకు అవసరమైన ఫర్నిచర్, ఫ్యాన్లు వంటివి అందించారని అదేవిధంగా విద్యార్థులకు ముఖ్యంగా ఆడపిల్లలకు అవసరమైన రిబ్బన్లు వంటివి ప్రతీ సంవత్సరం క్రమం తప్పకుండా సమకూర్చేవారనీ, పదవ తరగతి పరీక్షలకు వెళ్లే విద్యార్థులకు కాంపాస్ బాక్స్‌లు, ప్లాంక్‌లు అందించేవారనీ, అదే విధంగా పాఠ్యాంశాలు బోధనలో ఎంతో అంకిత భావం చూపేవారనీ ఆమె సేవలను కొనియాడారు. అంతటి అంకిత భావం కలిగిన ఆమె ఆవిడ కోరుకోకుండానే జిల్లా ఉత్తమ ఉపాధ్యాయిని, సావిత్రీ బాయి పూలే వంటి ఎన్నో అవార్డులు, సత్కారాలు ఆమెను వరించాయన్నారు. పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గొంతిన శ్రీనివాసరావు మాట్లాడుతూ మదర్ థెరిస్సాని మనఎవరం చూడలేదని కానీ రామలక్ష్మిని చూశాక మదర్ థెరిస్సా ఎలా ఉండి ఉంటారో అన్నది అర్థమవుతుంది అన్నారు. కుటుంబ సభ్యులు రామలక్ష్మి భర్త ఎర్నాగుల మాధవరావు, రిటైర్డ్ సీనియర్ మేనేజర్, స్టీల్‌ప్లాంట్ కుమార్తె అమూల్య(సాఫ్ట్వేర్) అల్లుడు ఉదయ కృష్ణ(సాఫ్ట్వేర్), కుమారుడు అఖిలేష్ (సాఫ్ట్వేర్), సోదరి వరలక్ష్మి, సోదరుడు శ్రీనివాస్, ఆడపడుచు మీనాకుమారి, వారి వియ్యంకులు గొంటి గిరిధర్ రామలక్ష్మితో తమ అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. తదనంతరం పాఠశాల సిబ్బంది ఘనంగా రామలక్ష్మిని సన్మానించారు. ఆ తర్వాత యూటిఎఫ్ లీడర్స్ అయిన శ్రీలక్ష్మి, చిన్నబ్బాయి, గొంతి గిరిధర్, సుభాష్, బాబూరావు, వెంకటప్పరావు, ప్రకాష్, శ్రీనివాసరాజు, పీఆర్టీయూ నాయకులు పెద్దినాయుడు, వై.డీ.వీ.కే.ప్రసాద్ తమ యూనియన్ల తరుపున ఆమెకి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్.ఎం. దాసు, తుమ్మపాల పూర్వ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, ఆవరాజం ఊరి పూర్వ విద్యార్థులు, పాఠశాల సిబ్బంది ఇంకా మండు టెండను కూడా లెక్క చెయ్యకుండా గతంలో రామలక్ష్మితో పని చేసిన టీచర్లు, వారి దగ్గర చదువుకున్న పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల పీ.డి కుంచం నాయుడు, సైన్స్ ఉపాధ్యాయులు బి.కే.వి.గోవిందరావు పర్యవేక్షించారు. తదుపరి రామలక్ష్మిని పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బంది ఊరేగింపుగా అగనంపూడిలోని ఆమె ఇంటివరకూ దిగబెట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

## సీతం కళాశాలలో క్రియేటివ్ ఎగ్జిబిషన్

మాధవధార, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబెడ్డెడ్ సిస్టమ్స్ అండ్ ఐటీలను అనుసరించి ఎలక్ట్రానిక్స్‌లో కొత్త కొత్త ఆలోచనలతో విద్యార్థులు మొత్తం 20 డిజైన్లని తయారు చేయడం జరిగింది. ఈ ఎగ్జిబిషన్‌ని పర్యవేక్షించారని జెఎన్‌టియు గురజాడ విజయనగరం నుండి అసోసియేట్ ప్రొఫెసర్ డా.ఆర్.గురునాథ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఒక్కొక్క డిజైన్ విధానం, ఆలోచనను పరిశీలించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ ఇంకా కొత్త రంగాలలో ఎలా ఆలోచనలు అభివృద్ధి చేసుకోవాలన్న విషయంపై చర్చించారు. ఈ ఎగ్జిబిషన్‌లో కళాశాల ఈసీఈ విభాగాధిపతి డా.టి.డి. వి.ఏ.నాయుడు, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

### కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున

మాధవధార, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

జిల్లాలో రోడ్డు ప్రమాద మరణాలు సంభవించకుండా అవసరమైన పటిష్టమైన రవాణా భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లికార్జున అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మంగళవారం సాయంత్రం జిల్లా రోడ్డు భద్రతా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇందుకు సంబంధించి రవాణా, జీవీఎంసీ, పోలీస్, ఎన్.హెచ్.ఏ.ఐ, ఆర్ అండ్ బి, తదితర శాఖల అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన సంయుక్త తనిఖీల నివేదిక ప్రకారం ఎండాడ నుండి ఎయిర్ పోర్టు వరకు జాతీయ రహదారిపై, తెలుగుతల్లి ఫ్లైఓవర్ పై, గాజువాక నుండి కణితి రోడ్డులో గుర్తించిన లోపాలకు సంబంధించిన పనులను రహదారి భద్రతా దృష్ట్యా వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. పలు రద్దీ కూడళ్ల వెడల్పు పనులను త్వరిత గతిన ప్రారంభించి పూర్తి చేయాలని జీవీఎంసీ అధికారులకు సూచించారు. జూ పార్క్, విశాఖ వేలీ స్కూల్ వద్ద మలుపు వద్ద వేగాన్ని తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని జి.వి.ఎం.సి, వి.ఎం.ఆర్.డి.ఏని ఆదేశించారు. అలాగే అవసరమైన చోట్ల రోడ్ల మార్జిన్లను, స్పీడు బ్రేకర్లను అమర్చాలని, అలాగే ప్రమాదాలు జరిగినపుడు గోల్డెన్ అవర్‌లో ఆసుపత్రికి తరలిస్తున్న వారిని గుర్తించి వారికి ప్రభుత్వం ఇస్తున్న రూ. 5వేల పారితోషికాన్ని ఎక్కువ మందికి ఇచ్చే విధంగా ఆదేశించారు. ఇప్పటికే ప్రారంభించిన వివిధ దశలలో ఉన్న పనులను పూర్తి చేసి తదుపరి సమావేశానికి నివేదిక సమర్పించాలని, ఇప్పటి వరకు ప్రారంభించని పనులను ఎలక్షన్ కోడ్ ముగిసిన తర్వాత చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కమీషనర్, జీవీఎంసీ సి.ఎం.సాయికాంత్ వర్మ, ఉప రవాణా కమీషనర్, జిసి రాజరత్నం, ఆర్.టి.ఓ ఆర్.సి.హెచ్ శ్రీనివాస్, డిఎంహెచ్ఓ డా.పి.జగదీశ్వరరావు, ఎస్.ఈ జి.వి.ఎం.సి సత్యనారాయణ రాజు, ఎస్.ఈ, వి.ఎం.ఆర్.డి.ఏ, ఎస్.ఈ ఆర్ అండ్ బి కె.కంతిమతి, డి.పి.ఆర్.ఓ, మణిరాం, ఆర్.ఎం.వి.ఎస్.ఆర్.టి.సి అప్పలరాజు, ప్రొఫెసర్ ముకుంద్, గీతం యూనివర్సిటీ, దిలీప్ పాత్రో, ఫౌండర్ ఎలిలిని పీపుల్ పాల్గొన్నారు.

## నేడు అచ్యుతాపురం జంక్షన్‌లో వారాహి విజయభేరి యాత్ర

యలమంచిలి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు అచ్యుతాపురం జంక్షన్‌లో వారాహి విజయభేరి యాత్ర నిర్వహిస్తున్నట్లు యలమంచిలి కూటమి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయకుమార్ అన్నారు. స్థానిక ఎన్టీ బీస్ జనసేన కార్యాలయంలో మంగళవారం పత్రికా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బుధవారం జరిగే వారాహి విజయభేరి యాత్ర జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పాల్గొంటున్నారని ఈ కార్యక్రమాన్ని నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రధానంగా ఆంధ్రప్రదేశ్‌ని ఎన్డీఏ కూటమి ప్రభుత్వమైన ప్రాంతాన్ని ఇవ్వడమన్నది పరిశ్రమలన్ని అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇస్తాయని ఇకనుంచి విదేశాలకు ఎగుమతులు జరుగుతాయని అటువంటిది ఈ ఐదు సంవత్సరాలుగా ఎస్ఈ జెడ్ మీద పూర్తిగా నిర్లక్ష్యం వహించిందని, వీటి అన్నిటి పైన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాట్లాడతారని స్థానికులకు 75% ఉద్యోగ అవకాశాలు ఈ కంపెనీల్లో కల్పిస్తామని జగన్మోహన్ రెడ్డి మోసం చేశారని ఎలమంచిలి నియోజకవర్గం అభివృద్ధి కుంటుపడిందని ప్రతి సమస్య మీద జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాట్లాడతారని సుందర విజయకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు ఈ బహిరంగ సభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## సుందరపు ప్రచారానికి జేజేలు..

యలమంచిలి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో ఎన్టీఆర్ కాలనీ కొక్కిరాపల్లి, అగ్రహారం, వెంకటాపురం గ్రామాలలో కూటమి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్, సీఎం రమేష్ సోదరుడు రాజేష్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎన్టీఆర్ కాలనీలో స్థానిక ప్రజలు కార్యకర్తలు అభిమానులు సుందరపు విజయ్ కుమార్‌కి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎన్టీఆర్ కాలనీలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరపు విజయ్‌కుమార్ మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధి జరగాలంటే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన నన్ను గాజు గ్లాస్‌పై ఓటు వేసి గెలిపించాలని పార్లమెంటరీ అభ్యర్థి సీఎం రమేష్ కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. మున్సిపాలిటీగా అవతరించిన తర్వాత కనీసం మంచి నీటి సదుపాయం కూడా పూర్తిస్థాయిలో అందించలేదని ఎద్దేవా చేశారు. తాము ఈసారి అవకాశం ఇచ్చి గెలిపించండి మీకు అండగా నేను ఉంటానని హామీ ఇచ్చారు. మున్సిపాలిటీలో అభివృద్ధి ఏమిట న్నది చేసి చూపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ జనసేన పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీను, తెలుగు దేశం పార్టీ నాయకులు ఆదారి ఆదిమూర్తి, బిజెపి నాయకులు నక్కా శివశంకర్, జనసేన పార్టీ నాయకులు ఠాగూర్, స్థానిక జనసేన తెలుగుదేశం బిజెపి నాయకులు కార్యకర్తలు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

## ఎన్నికలలో అభ్యర్థులు నైతిక విలువలు పాటించాలి

### సాధారణ పరిశీలకులు కె.వివేకానందన్

పాడేరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికలలో అభ్యర్థులు నైతిక విలువలు పాటించి, నిజాయితీగా వ్యవహరించాలని సాధారణ పరిశీలకులు కె.వివేకానందన్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో అరకు అసెంబ్లీ నియోజక వర్గం, పాడేరు అసెంబ్లీ నియోజక వర్గాలకు చెందిన పోలింగ్ ఏజెంట్లుతో సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తు.చ తప్పకుండా పాటించాలని చెప్పారు. సజావుగా ఎన్నికలు నిర్వహించడానికి అందరూ సహకరించాలని సూచించారు.

### ఖర్చులను ఖశ్చితంగా నమోదు.. వ్యయ పరిశీలకులు పంకజ్ సింగ్

వ్యయ పరిశీలకులు పంకజ్ సింగ్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో అభ్యర్థులు ఖర్చులను కచ్చితంగా రిజిష్టర్లలో నమోదు చేయాలని స్పష్టం చేశారు. రోజు వారీ వ్యయాలను సంబంధిత రిజిష్టరులో నమోదు చేయాలని చెప్పారు. బ్యాంకు రిజిష్టర్, నగదు పుస్తకం, రోజూ వారీ వ్యయ పుస్తకాలను పకడ్బందీగా నిర్వహించాలని స్పష్టం చేసారు. పార్లమెంటుకు రూ.95లక్షలు, అసెంబ్లీకి పోటీ చేస్తున్న అభ్యర్థులు రూ.40 లక్షల మించి ఖర్చు చేయకూడదన్నారు. ప్రతీ ఖర్చులను కొత్తగా ప్రారంభించిన బ్యాంకు ఖాతాల నుండి చెక్కు రూపంలో చెల్లించాలని పేర్కొన్నారు. నగదు రూపేణా రూ.20 వేలకు మించి చెల్లించ కూడదన్నారు. అభ్యర్థుల రిజిష్టర్లను ఈనెల 30 వతేదీ, మే 6, 11 తేదీలలో పరిశీలిస్తామని చెప్పారు. పోలింగ్ పూర్తయిన 24 వ రోజు పుస్తకాలను ఆడిట్ చేస్తామని చెప్పారు. పాడేరు అసెంబ్లీ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి జాయింట్ కలెక్టర్ భావనా వశిస్ట్ మాట్లాడుతూ వివి పాట్, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈవి ఎంలు రెండవ ర్యాండమైజేషన్, కమిషనింగ్ చేస్తామన్నారు. ఓటు వినియోగంపై ఓటర్లకు అవగాహన కల్పించాలన్నారు. గ్రీవెన్స్ సెల్, ఎన్నికల ప్రవర్తనా నియమావళి సెల్ ఏర్పాటు చేసామన్నారు. 695 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసామని అన్నారు. పోలింగ్ రోజు ఉదయం ఐదు గంటలకు మాక్ పోలింగ్ నిర్వహించి ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభించాలని చెప్పారు. అరకు అసెంబ్లీ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి, ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్ మాట్లాడుతూ బ్యాలెట్ యూనిట్లో అక్షర మాల ప్రకారం బ్యాలెట్ యూనిట్లో అభ్యర్థుల పేర్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఫారం 7ఎలను ఎన్నికల కమిషన్కు పంపించడం జరిగిందని అన్నారు. అరకు వ్యాలీ నియోజక వర్గంలో 134, పాడేరు నియోజక వర్గంలో 86 మంది సర్వీసు ఓటర్లు ఉన్నారని సర్వీసు ఓటర్ల వినియోగానికి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. పోలింగ్ సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు తరలించడానికి తగిన విధంగా భద్రతా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ఓటర్ల స్లిప్పులు పంపిణీలో రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొనకూడదన్నారు. బూత్ స్థాయి అధికారులు ఓటర్ల స్లిప్పులను పంపిణీ చేస్తారని అన్నారు. ఈ సమావేశంలో అరకు వ్యాలీ అసెంబ్లీ నియోజక వర్గం, పాడేరు నియోజక వర్గాలకు చెందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతి నిధులు పాల్గొన్నారు.

## సచివాలయాలకు వెళ్ళకుండానే పింఛనులు : జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత

పాడేరు, ఏప్రిల్30,ప్రభాతవార్త



ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఎన్నికల నియమావళికి లోబడి రాష్ట్ర ప్రభుత్వము జారీ చేసిన మార్గదర్శకాలను అనుసరించి మే, జూన్ 2024 నెలల్లో సామాజిక భద్రతా పించనులు పంపిణీ చేయుట జరుగుతుందని జిల్లా కలక్టర్ ఎం.విజయ సునీత స్పష్టం చేశారు. జిల్లాలో 1,27,435 మంది సామాజిక భద్రతా పథకం క్రింద పించనులు పొందుతున్నారని, ఐతే ఏ ఒక్కరు కూడా పించనులు కోసం సచివాలయలకు వెళ్ళనవసరం లేదని జిల్లా కలక్టర్ తెలిపారు. ఇందులో 1,08,626 మంది పించనుదారులకు వారి వారి ఖాతాలకు జమ చేయడం జరుగుతుందని మిగిలిన దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులు, వీల్ చైర్, మంచానికే పరిమితం అయినవారు, డిబిటి పేమెంట్ రెజెక్ట్ అయినవారు తదితర 18,809 మందికి వారి ఇంటి వద్దకే వెళ్ళి పించనులు పంపిణీ చేయడం జరుగుతుందని కలక్టర్ విజయ సునీత వివరించారు.

## టీడీపీ కంచుకోటలో బీటలు ..

### జగనన్న సంక్షేమ పథకాలు ఆకర్షితులై పాడేరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వర రాజు సమక్షంలో చేరిన గొందిపాకలు గ్రామస్తులు

పాడేరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



ప్రభుత్వం పరిపాలన జగనన్న సంక్షేమ పాలన చూసి మత్స్యరాస విశ్వేశ్వరరాజు అభ్యర్థిగా నియామకంపై సంపూర్ణ మద్దతుతో తెలుగుదేశం పార్టీ కంచుకోట చింతపల్లి మండలం గొంది పాకలు పంచాయితీ కేంద్రం నుండీ పాడేరు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వర రాజు సమక్షంలో పార్టీలోకి చేరారు. వీరికి వైసిపి కండువా కప్పి అభ్యర్థి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారు జనకని సింహాచలం, జనకని తరుణ్‌మూర్తి, గాము శ్రావణ్ కుమార్, బౌడ సాయిచరణ్, బి.రూపకంత్, బి.చిన్నబాబు, బోనంగి



మధు, బోనంగి మనోహర్, జనకని భగవాన్, జి.రామకృష్ణ, జి.సాయిరాం, బౌడు దుర్గ, గెమ్మెలి చిన్నం నాయుడు, లోచలి నాయుడు, జనకని చిన్నబాబు, వనుము రాజు, జె.నూకరాజు, భౌడు రవి కిరణ్, బి.కీర్తి శంకర్, బోనంగి హరి కృష్ణ, లోచలి రాజబాబు, వంజరి గణేష్, పాంగి రాజబాబు, వనుము సూరిబాబు, వనము సుధీర్ కుమార్, వి.గోపి, బి.బిలవ్వభు వీర వెంకట్, వనము దేముళ్ళు, వి.గంగారాజు, వి.చిన్నాబాయి, వి.రాంబాబు, వంతాల లవరాజు, సుమారు 50 కుటుంబాలు పార్టీలో చేరారు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పోతురాజు బాలయ్య, ఎంపీటీసీ మోహన్ రావు, పెదబరడ ఎంపీటీసీ లోవరాజు, ట్రైకార్ డైరెక్టర్ సుర్ల లోవరాజు, మాజీ సర్పంచ్ బోయిన సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ భూసరి కృష్ణారావు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పప్పుశెట్టిపాలెంలో వైసిపి నుండి టిడిపిలో చేరిక

### అయ్యన్న సమక్షంలో కండువాలు వేసి ఆహ్వానం


గొలుగొండ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



పప్పుశెట్టిపాలెం గ్రామపంచాయతీ నుండి ఎస్సీ వర్గానికి చెందిన 20 కుటుంబాలు మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు సమక్షంలో టిడిపిలో చేరారు. గోగేటి అప్పలరాజు, గోగేటి అప్పారావు ఆధ్వర్యంలో కుపరాల నూకరాజు కుపరాల అచ్చియమ్మ, లంక లక్ష్మి,మంకిన నూకరాజు, మజ్జి రాంబాబు, మజ్జి వెంకటలక్ష్మి, బోడపాటి కుమార్, బోడపాటి లలిత కుమారి, వేపాడ లక్ష్మణ, బోడపాటి రమణ, కళ్ళెంపూడి రమణ, మాస నాగరాజు, గోగేటి సత్యవతి, బోడపాటి నూకరత్నంలకు పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. పంచాయతీ నుండి మాజీ సర్పంచ్ బెల్లపు కొండలరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు లగుడు లక్ష్మణనాయుడు, దట్టెం వెంకటరమణ, రాజు, నర్సిపల్లి మోహన్, రాయపురం రాయపురెడ్డి నరసింహారెడ్డి, అడిగర్ల ప్రదీప్, మాకిరెడ్డి స్వామి, మాకిరెడ్డి బంగారు బాబు,అల్లి స్వామి, రాయపరెడ్డి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు. మండల పార్టీ అధ్యక్షుడు అడిగేళ్ల అప్పలనాయుడు, చోద్యం సర్పంచ్ ఆదపురెడ్డి గోపాలకృష్ణతోపాటు నాయకులు పాల్గొన్నారు.

## పాడేరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు విస్తృతంగా ప్రచారం

పాడేరు, ఏప్రిల్30, ప్రభాతవార్త



పాడేరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ పాడేరు మండలం వైసిపి అధ్యక్షులు సీదరీ రాంబాబు ఆధ్వర్యంలో పాడేరు మండలం వంట్ల మామిడి పంచాయితీ మల్కపొలం, పూలబంధ, కుమ్మరితోమ్, గుంజిగెడ్డ, వంజబర్తి, జోడూరు, సలుగు పంచాయితీ కప్పరమజ్జి గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో వైసిపి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసిపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించండి

### వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు పాంగి పద్మారావు

### -పలు గ్రామాల్లో జోరుగా వైసిపి శ్రేణులు ఎన్నికల ప్రచారం

ముంచింగిపుట్టు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



సంక్షేమ రాజ్యం రావాలంటే వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం, పార్లమెంట్ అభ్యర్థి గుమ్మా తనూజరాణిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు పాంగి పద్మారావు అన్నారు. మండల పరిధిలో గల లక్ష్మీపురం పంచాయితీ బిరిగూడ, కోడాపుట్టు, కెందుగూడ మోహులపుట్టు గ్రామాల్లో మంగళవారం వైఎస్ఆర్సిపి పార్టీ మండల అధ్యక్షులు పాంగి పద్మారావు ఆధ్వర్యంలో వైసిపి శ్రేణుల మేమంతా సిద్ధం కార్యక్రమం నిర్వహిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి వైఎస్సార్సీపీ అరకు పార్లమెంట్ అభ్యర్థి గుమ్మా తనూజరాణి, అసెంబ్లీ అభ్యర్థి రేగం మత్స్యలింగం లను అత్యధిక భారీ మెజారిటీతో మళ్లీ వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జగనన్న పాలనలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు మళ్లీ అమలు కావాలంటే జగన్మోహన్ రెడ్డిని మళ్లీ గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పేదోడి ముఖంలో చిరునవ్వుని చూస్తున్నామంటే అది జగనన్న పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలే. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అవినీతికి తావు లేకుండా నేరుగా వారి ఖాతాల్లో అందుతున్నాయని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు మీ యొక్క అమూల్యమైన ఓటుహక్కును వినియోగించి వైఎస్సార్సిపి అభ్యర్థులను గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా జెసిఎస్ కోఆర్డినేటర్ అరబీరు జగబందు, సుజనకోట ఎంపీటీసీ మజ్జి సుబ్బలక్ష్మి, వైసిపి నేతలు సాధురం,పాంగి పులిరాజు, కూడా దాసు, మఠం జగన్నాథం పడాల్ నాగేష్, సాధురం, బుద్ధ, జోగారావు, స్థానిక గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు, గ్రామస్తులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జికేవీధిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు : డిసిహెచ్ఎస్ డా.కృష్ణారావు

గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పురుషులకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసినట్టు పాడేరు డిసిహెచ్ఎస్ డా.కృష్ణారావు తెలిపారు. మంగళవారం జికేవీధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక కుటుంబ నియంత్ర శాస్త్ర చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 34 మంది గిరిజన పురుషులకు డిసిహెచ్ఎస్, దారకొండ వైద్యాధికారి డీకే హిమబిందు, లోతుగడ్డ వైద్యాధికారి లక్ష్మీకాంత్, కోరుకొండ వైద్యాధికారి శివప్రసాద్ ఆపరేషన్లు చేశారు. ఈ సందర్భంగా డిసిహెచ్ఎస్ విలేకరులతో మాట్లాడుతూ, చింతపల్లి అదనపు ఎస్పీ కే.ప్రతాప్ శివకిషోర్, పాడేరు సబ్ కలెక్టర్ దాత్రి రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జమాల్ బాషా ఆదేశాల మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇద్దరకు మించి అధిక సంతానం కలిగి ఉన్న కుటుంబ సభ్యుల్లో ఒకరు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసుకోవాలన్నారు. అధిక సంతానం వల్ల మహిళలు, చిన్నారులు రక్తహీనతకు గురి కావాల్సి వస్తుందన్నారు. ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి అన్నారు. గిరిజనులు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆపరేషన్లు చేయించుకున్న వ్యక్తులకు రూ.1100 ఆర్థిక ప్రోత్సాహం అందించడం జరుగుతుందన్నారు. ఆర్వి నగర్ వైద్యాధికారి సౌమ్య, జీకే విధి వైద్యాధికారులు వినయ్, అచ్యుత కిరణ్ పాల్గొన్నారు.

## స్టీల్‌ప్లాంట్ కాపాడడమే నా లక్ష్యం..

### అందుకు ప్రాణత్యాగానికైనా సిద్ధం -గెలుపే లక్ష్యంగా పనిచేయాలి -వైసిపి అరాచకాలను అడ్డుకోవాలి -భూత్ లెవల్ ఇన్‌చార్జ్‌లకు పల్లా దిశానిర్దేశం

గాజువాక, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజలను దోచుకొని దాచుకున్న అవినీతి సొమ్ముతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడేందుకు సిద్ధంగా ఉన్నారని దానిని తిప్పికొట్టేందుకు ప్రతీ ఒక్కరూ సంసిద్ధం కావాలని జనసేన, బీజేపీ, తెదేపా కూటమి గాజువాక అసెంబ్లీ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ భూత్ ఇంచార్జ్ ల శిక్షణ శిబిరంలో గాజువాక కూటమి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు పాల్గొని వారికి పలు సూచనలు చేశారు. గెలుపే లక్ష్యంగా పనిచేయాలని భూత్ లెవల్ ఇంచార్జ్‌లకు దిశానిర్దేశం చేశారు. ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో గాజువాక నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడటం ఖాయమని అన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ కాకుండా కాపాడటమే తన జీవిత లక్ష్యం దానికోసం ఎంతటి త్యాగానికైనా వెనుకాడనని స్పష్టం చేశారు. ఉక్కు ఉద్యోగులు, నిర్వాసితుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానన్న పల్లా వైసిపి నాయకులు అక్రమంగా ఆర్జించిన ధనబలాన్ని నమ్ముకుంటే తాను ప్రజా బలాన్ని నమ్ముకున్నానని పేర్కొన్నారు. ప్రస్తుత నివేదికలు అనుగుణంగా 50వేల మెజారిటీతో రానుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి 87వ కార్పొరేటర్ బోండా జగన్. జివిఎంసి డిప్యూటీ ఫ్లోర్లీడర్ గంధం శ్రీనివాసరావు. కార్పొరేటర్లు పల్లా శ్రీనివాసరావు, రౌతు శ్రీనివాసరావు. మొల్లిముత్యాలు నాయుడు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రసాదు శ్రీనివాస్, రాష్ట్ర పార్టీ పరిశీలికుడు ఎంవి చౌదరి, పలువురు పోలింగ్ బూత్ ఇన్చార్జిలు,వార్డు ఇన్చార్జు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు క్లస్టర్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

## మాకవరపాలెంలో ఇంటింటికి టీడీపీ

### మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి సీఎం రమేష్, నర్సీపట్నం ఎక్స్ ఎమ్మెల్యే బోలెం ముత్యాలపాప

విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో మాకవరపాలెం మండలంలోని గిడుతురు పంచాయతీలో ఏర్పాటుచేసిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ఏర్పాటు చేయగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు, అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి సీఎం రమేష్, నర్సీపట్నం ఎక్స్ ఎమ్మెల్యే బోలెం ముత్యాల పాప పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా అయ్యన్న మాట్లాడుతూ ఈరోజు తెలుగుదేశం జనసేన, బీజేపీ, ఎన్డీఏ కూటమిలో భాగంగా విడుదల చేసిన మేనిఫెస్టోలో అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి జరిగే విధంగా మేనిఫెస్టో రూపొందించారని, కుల, మత, వర్ణ సంబంధం లేకుండా అన్ని వర్గాల వారిని దృష్టిలో ఉంచుకొని రూపొందించిన మేనిఫెస్టో అమలు అవ్వాలి అన్న, మన రాష్ట్రం అభివృద్ధి పదంలో నడవాలి అన్న ఎన్డీఏ కూటమిని అధికారంలోకి తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా గత ఐదేళ్లుగా రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని అధిక ధరలు, పన్నుల భారంతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని తెలిపారు. మరల ఈ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తే ఇప్పటివరకు కోల్పోయినవే కాకుండా మన సొంత భూములకు కూడా రక్షణ లేకుండా చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశారని తెలిపారు. అలా జరగకుండా ఉండాలి అంటే ప్రతి ఒక్కరు మీ అమూల్యమైన ఓటు హక్కును కూటమి అభ్యర్థులకు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి అయిన సీఎం రమేష్ మాట్లాడుతూ, నర్సీపట్నంను చూస్తే గత ఐదేళ్లుగా ఎలాంటి అభివృద్ధి లేకుండా ఉందని గతంలో అయ్యన్నగారు చేసిన అభివృద్ధి తప్ప మరొక ఇటుక ముక్క కూడా కదల్చలేదు ఈ వైసీపీ ప్రభుత్వం అని తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా అయ్యన్నని, ఎంపీ అభ్యర్థిగా తనను అఖండ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. తాము అధికారంలోకి వస్తే నర్సీపట్నంను అభివృద్ధిలో మరో మెట్టు ఎక్కిస్తాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎక్స్ ఎమ్మెల్యే బోలెం ముత్యాలపాప, పెదబాబు, సిరం రెడ్డి, చిన్నబాబు, బుచ్చినాయుడు, కన్నమ్మ దార్, నాగరాజు, గంగిరెడ్డి శ్రీనుతో పాటుగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు జనసేన, బిజెపి కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అరకు పార్లమెంట్ అభ్యర్థిని కొత్తపల్లి గీత ప్రచార పర్యటనకు అరకు విచ్చేసిన ప్రముఖ సినీ నటి ఖుష్బూ

## నాయీ బ్రాహ్మణ సంఘం ఫ్లెక్సీ ఆవిష్కరణ

### ఐక్యతతోనే హక్కులు సాధించుకోగలం : సంఘం గౌరవ అధ్యక్షుడు గులిమి రాజు

గాజువాక, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



విద్య, వైద్య, ఆర్థిక, రాజకీయ రంగాలలో వెనుకబడి ఉన్న మనం ఐక్యంగా ఉన్నప్పుడే హక్కులు సాదించుకోగలమని శ్రీ విజయదుర్గ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు, ప్రముఖపాత్రికేయులు గులిమి రాజు స్పష్టం చేశారు. గాజువాక ఉడా కాలనీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద శ్రీ విజయదుర్గ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఫ్లెక్సీని సంఘం సభ్యులు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంఘం గౌర అధ్యక్షుడు గులిమి రాజు పాల్గొని మాట్లాడారు. సంఘ సభ్యులకు ఎటువంటి కష్టం వచ్చినా మేమున్నామంటూ సంఘం అధ్యక్షుడు రామకృష్ణ,కార్యదర్శి శ్రీను, కోశాధికారి సతీష్‌లు సంఘం కోసం ఎంతగానో కష్టపడుతూ సంఘం తరపున ఒక పొదుపు ఖాతా ప్రారంభించి సభ్యులు సంఘానికి చెల్లించిన సుమారు రూ.25 వేలను పొదుపు చేయడం చాలా సంతోషకరమని అన్నారు. అందరూ ఒకే మాట మీద ఉండి సంఘం కోసం ప్రతి ఒక్క సభ్యుడు కష్టపడాలని కోరారు. అధ్యక్షుడు రామకృష్ణ మాట్లాడుతూ సంఘ సభ్యులు ఎంతగానో సహకరిస్తూ ప్రతి నెల పొదుపును క్రమం తప్పకుండా చెల్లిస్తూ సంఘాన్ని ప్రోత్సహిస్తున్నారని కొనియాడారు. నాయీ బ్రాహ్మణ సోదరులు అచ్యుతరావు, సీతారాం, కామేష్, నాగార్జున, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# 29వ వార్డు వైసీపీ నుంచి జనసేనలో చేరిక

విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

దక్షిణ నియోజకవర్గం 29వ వార్డు నుంచి జనసేన నాయకులు మన్యాల శ్రీనివాస్ , జనసేన సీనియర్ నాయకులు బొగ్గు శ్యామ్ ఆధ్వర్యంలో వెంకటేశ్వర నగర్ నుంచి దక్షిణ కూటమి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ సమక్షంలో వైసీపీలో కీలకంగా ఉన్నటువంటి కర్రి చిన్న యువత అందరూ కూడా పెద్ద సంఖ్యలో జనసేన పార్టీ కండువా వేసుకుని పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ పార్టీలోకి రావడం చాలా సంతోషంగా వుంది అని జరగబోయే ఎన్నికల్లో వంశీకృష్ణ శ్రీనివాస్ గెలుపు తథమని అత్యధిక మెజార్టీ కోసం తమంతాసైనికుల్లా కృషి చేస్తామని చెప్పారు. యువత అంతా కూడా జనసేనా నినాదాలతో హోరెత్తించారు. మన్యాల శ్రీనివాస్ మాట్లాడు తూ ఎన్నికలకు సమాయత్తం అవుతున్న సమయంలో అధికార పార్టీ వైసీపీ నుంచి మరింత మంది జనసేన పార్టీ తీర్ధంపుచ్చుకోవడానికి సిద్ధంగా ఉన్నారని అధికార మధంతో కొట్టుమిట్టాడుతున్న వాళ్ళందరికీ కచ్చితంగా కాలమే సమాధానం చెప్తుందని హితవు పలికారు. అందరూ కలసి సమిష్టి బాధ్యతతో మరింత కృషి చేయాలని పిలుపు నిచ్చారు. చిత్రంలో కార్పొరేటర్ కందుల నాగరాజు దువ్వి గోవింద్, వెంకటేశ్వర నగర్ వాస్తవ్యులు పి.శివకుమార్, దుర్గ రాంబాబు, యశ్వంత్ సతీష్ సన్నీ రాం చరణ్, శ్రీను, త్రినాధ్ సాయి, తదితరులు పాల్గొన్నారు.

# దేవరాపల్లిలో టీడీపీకి బిగ్ షాక్

దేవరాపల్లి , ఏప్రిల్ 30, ప్రభాతవార్త

దేవరాపల్లి గ్రామానికి చెందిన 25 కుటుంబాల తెలుగు తమ్ముళ్ళు ఆ పార్టీకి షాక్ ఇచ్చారు. ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు నాయకత్వం పట్ల విశ్వాసంతో నిరంతరం స్దానికంగా ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేసే ఆయన సారథ్యంలో దేవరాపల్లి మండల వ్యాప్తంగా ఎనలేని అభివృద్ధి జరిగిందని సంక్షేమాభివృద్ధి చేసిన ఆంధ్రప్రదేశ్ నిర్మాత సీఎం జగన నాయకత్వంలో మాడుగులలో నాయకత్వంలో మాడుగులలో సమిష్టిగా మరింత అభివృద్ధి చేసుకుంటామని నూతనంగా చేరిన వారు వాపోయారు. ఈసందర్భంగా గుల్లిపల్లి వెంకట సన్యాసి నాయుడు ఆధ్వర్యంలో చిటికిరెడ్డి రమణమ్మ చిటికిరెడ్డి ఈశ్వరరావు, శ్రీను, నాయుడు కొలపోరి నరసింహామూర్తి ఈరిబిల్లి అప్పాల నాయుడు, తదితరులు తారువలో జిల్లా పార్లమెంట్ అభ్యర్థి ముత్యాలనాయుడు సమక్షంలో పార్టీలో చేరగా వారికి కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి పార్టీ పరంగా అన్నీ వేళలా అండగా ఉంటానని ముత్యాలనాయుడు హామీ ఇచ్చారు. సార్వత్రిక ఎన్నికలలో సమిష్టిగా కృషి చేయాలని సూచన చేశారు.

# శ్రీభరత్ గెలిస్తే విశాఖకు ఉజ్వల భవితే

విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

విశాఖ పార్లమెంట్ అభ్యర్థిగా శ్రీభరత్, ఎమ్మెల్యేగా వెలగపూడి రామకృష్ణ బాబును గెలిపిస్తే అభివృద్ధి వస్తుందని ఎంపీ అభ్యర్థి ఎం. శ్రీభరత్ సోదరుడు శ్రీధర్ పేర్కొన్నారు. తూర్పు నియోజకవర్గం 21వ వార్డు చినవాల్తేరు ఎన్టీఆర్ విగ్రహం, పరిసర ప్రాంతాల్లో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం . శ్రీధర్ మాట్లాడుతూ కష్టం విలువ తెలిసిన వారందరికీ విలువైన జీవితం అందాలని ఆరాట పడే మంచి వారు , నిత్యం ప్రజల కోసమే మనిచేసే వారు భరత్ వెలగపూడి అన్నారు. పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు పాల్గొన్న ఈ ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్ది వెలగపూడి రామకృష్ణబాబు తదితరులతో పండుగ వాతావరణాన్ని గుర్తు చేశారు.

# వీరాభిమానం...కూడిచేతి దండపై ఆడారి టాటూ చిత్రం

విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

పశ్చిమ నియోజకవర్గం పరిధి 89వ వార్డుకు చెందిన వైసీపీ వీరాభిమాని యాచర్ల అనీల్‌కుమార్ తన కుడి చేతి దండపై పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ చిత్రం టాటూ వేసుకుని అభిమానం చాటుకున్నారు. గత 19 నెలలుగా పశ్చిమ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఆడారి అన్ని వర్గాల వారికి సమాన దృక్పథం ప్రదర్శించారు. ముఖ్యంగా యువతకు ఉద్యోగాల కల్పన విషయంలో ఆయన తీసుకుంటున్న చర్యలు అందరినీ ఆకర్షస్తున్నాయి ఈ నేపథ్యంలో యువతకు ఆడారి ఆనంద్ కంటే విపరీతమైన అభిమానం పెరిగింది. ఈ అభిమానమే ఓ యువకుడు చేతి దండపై టాటూ వేసుకున్నంత వరకు వచ్చింది. ఇంత అభిమానం చూపించిన అనీల్‌కుమార్‌ని ఆయన అభినందించారు. వైసీపీ విజయానికి యువత కీలకపాత్ర పోషించాలని కోరారు. వైసీపీ అధికారంలోకి రావాల్సిన అవసరాన్ని తెలియజేశారు.

# విశాఖలో లోక్‌సభకు 33, అసెంబ్లీకు 101 మంది పోటీ

విశాఖపట్నం,ఏప్రిల్ 30, ప్రభాతవార్త:

జిల్లాలో నామినేషన్ల ప్రక్రియను పూర్తిపారదర్శక విధానాల మధ్య అత్యంత విజయవంతంగా నిర్వహించామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున పేర్కొన్నారు. పరిశీలన ఉపసంహరణ ప్రక్రియల అనంతరం విశాఖపట్నంలో లోక్‌సభ స్థానంలో 33 మంది , అసెంబ్లీల బరిలో 101 మంది వెరసి మొత్తం 134 మంది పోటీలో ఉంటున్నారని తెలిపారు. మే 13న జరిగే పోలింగ్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అధికార యంత్రాంగం సంసిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఈ మేరకు పోలింగ్ పర్సనల్,మైక్రో అబ్జర్వర్లకు సంబంధించి రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను ఎన్నికల పరిశీలకుల సమక్షంలో నిర్వహించామని వెల్లడించారు. జాయింట్ పోలీసు కమిషనర్ ఎస్.ఫక్కీరప్పతో కలిసి మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ సమావేశం హాలులో విలేకరుల సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ సార్వ త్రిక ఎన్నికల్లో భాగంగా జిల్లాలో చేపడుతున్న చర్యలను వివరించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు చేస్తున్నామని దానిలో భాగంగా ఇప్పటి వరకు వస్తు, ధన రూపేణా రూ.13.41కోట్ల నగదును జప్తు చేశామని తెలిపారు. నియమావళి ఉల్లంఘనకు సంబంధించి 82 ఘటనల్లో కేసులు నమోదు చేశామని నిబంధనలు అతిక్రమించిన 71 ఉద్యోగులపై చర్యలు తీసుకున్నామని ,28 మందిపై ఎఫ్ఐఆర్ లు నమోదు చేశామని వివరించారు. ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన ఘటనల్లో రాజకీయ పార్టీలపై 54 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశామని అన్నారు. కంప్లైంట్ రిడ్రెస్సల్ సెల్ ద్వారా సాధారణ పౌరులకు సంబంధించిన 61కేసుల్లో 57కేసులను పరిష్కరించామని నాలుగుపెండింగ్‌లో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. సింగిల్ విండో డెస్కు ద్వారా 351 దరఖాస్తులు 276 కి నిర్ణీత కాలంలో అనుమతులు జారీ చేశామని 53 ఇతర అంశాలకు సంబంధించినవి అని మిగిలినవి పురోగతిలో ఉన్నాయని వివరించారు.

**మే 7,8,9 తేదీల్లో హోం ఓటింగ్ ...**

ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు జిల్లాలో 85 ఏళ్ల దాటిన వయోవృద్ధులకు 40శాతం అంగవైకల్యం పై బడిన వారికి మే నెల 7,8 తేదీల్లో హోం ఓటింగ్ నిర్వహిస్తామని, ఒక వేళ ఆ రెండు తేదీల్లో ఎవరైనా మిగిలిపోతే మే 9వ తేదీన మరోసారి అవకాశం కల్పిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో 1,523 మంది హోం ఓటింగ్ కోసం దరఖాస్తు చేసుకున్నారని , ఆ మేరకు అన్ని ఏర్పాట్లు చేశామని వివరించారు. ఏడుగురు సభ్యులతో కూడిన అధికార బృందం ఈ ప్రక్రియను నిర్వహిస్తుందని పేర్కొన్నారు.

**మే 5,6,7,8 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ...**

ఎన్నికల విధుల్లో భాగస్వామ్యమయ్యే అధికారులకు సిబ్బందికి మే నెల 5,6,7వ తేదీల్లో ఆంధ్రా యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రం ద్వారా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ఉంటుందని తెలిపారు. మొత్తం 11,221 మంది దరఖాస్తు చేసుకున్నారని ,సంబంధిత ఏర్పాట్లు పూర్తి చేశామని వివరించారు. ఈ జిల్లాలో పనిచేస్తున్న వారి కోసం ఇతర జిల్లాలకు చెందిఇక్కడ పని చేస్తున్న వారి (5,626 మంది) కోసం ఏయూలో ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటుచేశామని చెప్పారు. ఇదిలా ఉండగా ఏప్రిల్ 25వ తేదీ నాటికి జిల్లాలో 20,12,373 మంది ఓటర్లు నమోదయ్యారని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున తెలిపారు. పోలీసు జాయింట్ కమిషనర్ పోలీసు విభాగం తరుపున జిల్లాలో చేపట్టిన చర్యలను వివరించారు.జిల్లాలో ఐదు చెక్ పోస్టుల ద్వారా నిత్యం తనిఖీలు చేస్తున్నామని సుమారు ఆరు వేల మంది పోలీసులు ఎన్నికల విధుల్లో భాగస్వామ్యం అవుతున్నారని పేర్కొన్నారు.

# ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ ఆర్థిక ఫలితాలు వెల్లడి

జగదాంబ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

సంక్షిప్తంగా ఆర్థిక ఫలితాలు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ బ్యాంక్ డైరెక్టర్ల బోర్డు సోమవారం జరిగిన సమావేశంలో మార్చి 31,2024తో ముగిసిన త్రైమాసికం సంవత్సరానికి ఆడిట్‌చేయబడిన ఆర్థిక ఫలితాలను ఆమోదించింది. వార్షిక లాభదాయకత నికరలాభం ఇయర్ ఆన్ ఇయర్ 21 శాతం పెరిగి ఆర్థిక సంవత్సరం (ఎఫ్‌వై2023లో రూ.2,437 కోట్ల నుంచి ఆర్థిక సంవత్సరం (ఎఫ్‌వై)204లో రూ.2,957 కోట్లకు చేరింది.ఈరెండు సంవత్సరాల ట్రేడింగ్ లాభాలను మినహాయించినప్పుడు పిఎటి వృద్ధి ఇయర్ ఆన్ ఇయర్ 28 శాతం వృద్ధి ఉంది. కోర్‌ప్రీ-ప్రొవిజనింగ్ ఆపరేటింగ్ (ప్రాఫిట్ (వర్తక లాభాలు మినహాయించి పిపిఓపి)ఇయర్‌ఆన్ ఇయర్ 31 శాతం పెరిగి ఆర్థిక సంవత్సరం (ఎఫ్‌వై) 2023లో రూ.4,607కోట్ల నుండి ఆర్థిక సంవత్సరం (ఎఫ్‌వై) 2024కిరూ.6,030కోట్లకు చేరుకుంది.

# ఎన్నికల్లో పోటీలో ఉన్న అభ్యర్థులకు సూచనలు

విశాఖపట్నం,ఏప్రిల్ 30 ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గంలో జగదాంబ ఎన్నికల్లో పోటీలో ఉన్న అభ్యర్థులకు పలు సూచనలు చేశారు. అభ్యర్థులు యొక్క ఎన్నికల ఖర్చుల తనిఖీ చేయు నిమిత్తం భారత ఎన్నికల కమిషన్ వారిచే నియమించబడిన వ్యయ పరిశీలకులు బుధవారం ఉదయం 9.30 గంటలకు సూర్యబాగ్ జీవిఎంసీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయబడినదన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులు వారు నామినేషన్ వేసిన తేదీ నుండి నేటి వరకు వారికి ఇచ్చిన అకౌంట్స్ రిజిస్టర్లు నమోదు చేసి సంబంధిత రసీదులు ,ఓచర్లు, బ్యాంకు పాసుపుస్తం తో పైన తెలుప బడిన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంనకు9 విధిగా హాజరు కావలసిందిగా తెలియచేశారు.

# జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం వాయిదా

విశాఖపట్నం,ఏప్రిల్ 30 , ప్రభాతవార్త



జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం వాయిదా పడింది. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి జరగవలసిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం స్థాయి సంఘాల సమావేశాలు కోరం సభ్యులు లేని కారణంగా వాయిదా వేసినట్లు జిల్లా పరిషత్ ముఖ్యకార్య నిర్వహణ అధికారి ఎం.పోలినాయుడు తెలిపారు.

# జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేయనున్న నెస్లే డాక్టర్ రెడ్డీస్

ఆరిలోవ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :

వినియోగదారులకు వినూత్న న్యూట్రాస్యూటికల్ బ్రాండ్లను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు నెస్లే ఇండియా లిమిటెడ్, డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ లిమిటెడ్ సంస్థలు ఒక జాయింట్ వెంచర్లు ఏర్పాటు చేయడానికి ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు ప్రకటించాయని మీడియా ప్రతినిధి ఒక ప్రకటనలో తెలపారు. ఈ రెండింటి సంయుక్త భాగస్వామ్యాన్ని జేవీ పార్ట్నర్స్ పిలుస్తారని ఈ భాగస్వామ్యం భారత్‌లో డాక్టర్ రెడ్డీస్ బలమైన, స్థిరపడిన వాణిజ్య బలాలతో నెస్లే హెల్త్ సైన్స్ విటమిన్, మినరల్స్, హెర్బల్స్, సప్లిమెంటో పాటు ప్రపంచ ప్రసిద్ధ శ్రేణి పోషకాహార ఆరోగ్య పరిష్కారాలను తీసుకు వస్తుందన్నారు. డాక్టర్ రెడ్డీస్ బ్రాండెడ్ మార్కెట్స్ సీఈఓ ఎం.వి. రమణ మాట్లాడుతూ ఈ జాయింట్ వెంచర్ మంచి ఆరోగ్యాన్ని అందించాలన్న ఉద్దేశం కలిగి ఉన్న రెండు కంపెనీల వినూత్న విధానమని నెస్లే హెల్త్‌సైన్స్ గ్లోబల్ పోర్ట్ఫోలియో నుంచి ఆవిష్కరణలను భారత్తోని వినియోగదారులక అందుబాటులోకి తీసుకురావడానికి నెస్లే ఇండియాతో భాగస్వామ్యం కావడానికి సంతోషిస్తున్నామని రెండు మాతృ సంస్థల పరస్పర బలాన్ని పెంచే ఈ వినూత్న విధానం వినియోగదారులకు నాణ్యమైన , సరసమైన ధరల్లో ఉత్పత్తులను అందుబాటులోకి తెస్తుందన్నారు.

# బీజేపీ చేసిన ద్రోహం, నష్టాన్ని ప్రజలకు గుర్తు చేస్తాం

**- ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు శీర రమేష్ వెల్లడి**

విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసిన ద్రోహం , నష్టం రాష్ట్ర ప్రజలకు గుర్తు చేస్తామని రాష్ట్రంలో బీజేపీ పోటీ చేసిన అన్నిస్థానాల్లో బిజేపీ ని ఓడిస్తామని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు శీర రమేష్ అన్నారు. రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఆమ్ ఆద్మీపార్టీ ఆంధ్రప్రదేశ్ నాయకులు, కార్యకర్తలు దేశమంతటా జరుగుతున్న సాధారణ ఎన్నికలలో బిజేపీ రాష్ట్రానికి చేసిన ద్రోహం రాష్ట్ర ప్రజలకు గుర్తు చేస్తామని అన్నారు డిపాజిట్లు కూడా దక్కకుండా చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కేంద్రంలో పార్టీ జాతీయ కన్వీనర్ ఆరవింద్ కేజ్రీవాల్ అక్రమ అరెస్ట్ కారణంగా జాతీయ కమిటి మన రాష్ట్రంలో పార్టీ పోటీ చేయకూడదన్న నిర్ణయం తీసుకుందని రాష్ట్ర అధ్యక్షుడు శీరరమేష్ తెలియజేశారు. రాష్ట్రానికి ప్రత్యేక తరగతి హోదా 10సంవత్సరాల ఇస్తామని బూటకపు మాటలతో మోసం చేసిన బిజేపీకి బుద్ధిచెప్పామనీ ఈ సందర్భంగా అన్నారు నిస్వార్థంగా ప్రజా సేవకే వచ్చిన నిజాయితీ గల నాయకుడైన అరవింద్ కేజ్రీవాల్‌ని అక్రమంగా అరెస్ట్ చేసిన అప్రజాస్వామిక పార్టీని దేశ ప్రజలు బుద్ధి చెప్తారని కక్ష సాధింపు రాజకీయాలు లేని దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించే ప్రభుత్వం కేంద్రంలో వస్తుందని వ్యాఖ్యానించారు.

# లైబ్రేరియన్ ఝాన్సీ రత్నాబాయి సేవలు ఆదర్శనీయం

**సమాచారం శాఖ ఆర్‌జెడి వి.మణిరామ్**

విశాఖపట్నం,ఏప్రిల్ 30, ప్రభాతవార్త:

రాష్ట్ర సమాచార కేంద్రంలో సుదీర్ఘకాలం లైబ్రేనియన్‌గా ఎనలేనిసేవలు అందించిన డీ.ఝాన్సీ రత్నాబాయి సమాచార కేంద్రానికి ,సమాచార శాఖకు మంచి గుర్తింపు తెచ్చారని ఆర్‌జేడీ మణిరామ్ తెలిపారు. మంగళవారం సమాచార కేంద్రంలో నిర్వహించిన ఝాన్సీరత్నాబాయి పదవీవిరమణ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరై ఆయన మట్లాడుతూ 32 సంత్సరాల సర్వీసులో ఆమె ఎల్లప్పుడూ సంయమనంతో విధులు నిర్వహించే వారని తెలిపారు. విశాఖలో ఆర్‌టిసి కాంప్లెక్స్‌లో రాష్ట్ర సమాచార కేంద్రం వున్నసమయంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం డాక్టరేట్‌చేసి వారికి పోటీ పరీక్షలకు హాజరయ్యే వారికి అవసరమైన విజ్ఞాన గ్రంధాలు ,చారిత్రక,సామాజిక,విషయాలకు సంబంధించిన సమాచారాన్ని జనరల్ నాలెడ్జ్ పుస్తకాలను లైబ్రరీలో అందుబాటులో వుంచి అందరి మన్ననలను పొందాలని తెలిపారు. పైడి గోవిందరావు మాట్లాడుతూ పదవీవిరమణ అనేది ఉద్యోగంలో చేరిన ప్రతి ఒక్కరికీ తప్పనిసరి అని రాష్ట్ర సమాచార కేంద్రంలో ఎంత మంది అధికారుల విధులు నిర్వర్తించి వారందరి మన్ననలను ఝాన్సీ పొందారని కొనియాడారు. విశ్రాంత ఆర్డీడీ ఆర్.త్యాగరాజు ,విశ్రాంత ప్రాంతీయ సమాచార ఇంజనీరు పి.వెంకటప్పారావు, విశ్రాంత ఉప సంచాలకులు ఎ.బాబ్జి ఈ సందర్భంగా ఝాన్సీ సేవలను గుర్తు చేశారు. ఇన్‌చార్జ్ ఉప సంచాలకులు ఎస్.వి.రమణ ,విజయనగరం ఏడీ డి.రమేష్, అనకాపల్లి డిపిఆర్‌వో డి.సాయిబాబా, పర్యవేక్షకులు జి.వి.ఎస్.ప్రసాద్ పాల్గొన్నారు.

# ప్రతి రైలులో సాధారణ భోగీలను ఐదుకు పెంచాలి

**ప్రధానమంత్రి సన్నిధికి దేశ్యాప్త కోటి ఉత్తరాల కార్యక్రమం - రైలు సాధరణ భోగీల సాధన సమితి జాతీయ కన్వీనర్ డా.పరికిపండ్ల అశోక్**




అల్లిపురం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

ప్రతి రైలులో సాధారణ భోగీల సంఖ్యను ఐదుకు పెంచాలని ఐదు సాధరణ భోగీల సాధన సమితి జాతీయ కన్వీనర్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ తెలిపారు. మంగళవారం డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైలులో సాధారణ భోగీల సంఖ్యను ఐదుకు పెంచాలని కోరారు. ఏపీ రాష్ట్ర ంలో మొట్టమొదటి ఉత్తరాల కార్యక్రమం చేపట్టామన్నారు. సెసిఐ సహకారంతో కోటి ఉత్తరాల కార్య క్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రధానమంత్రికి దేశవ్యాప్తంగా కోటి ఉత్తరాల గాంధీ మార్గంలో ఉద్య మాన్ని వివిధ ప్రాంతాల్లో ప్రజలను చైతన్యం చచేస్తూ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు దేశవ్యా ప్తంగా సుమారు 80కోట్ల మంది రైళ్లద్వారా ప్రయాణిస్తున్నట్లు అనధికార అంచనా ఉండగా ఈ ప్రయాణ ంలో జనరల్ భోగీల్లో ప్రయాణించే సామాన్యుల పరిస్దితి దయనీయంగా ఆగమ్యగోచరంగా ఉంటుందని వివరించారు. ఈ అంశాన్ని ప్రతి ఒక్కరూ ఒక సామాజిక బాద్యతగాటు, ది ప్రైమ్ మనిస్టర్, ఆఫీస్ 152సౌత్ బ్లాక్, రౌసినా హీల్స్ న్యూఢీల్లీ 110011చిరునామాకు మన బాదను తెలుపుతూ ఉత్తరం రాసి పంపాలని కోరారు. ఈకార్యక్రమంలో పురప్రముఖులు, ఉపాధ్యయులు, విద్యార్థిని విద్యార్థులు ఉత్తరా లు రాసి పోస్ట్ డబ్బాలో వేశారు. ఈకార్యక్రమంలో రైలులో సాధారణ బోగీల సాధన సమితి ఏపీ కన్వీ నర్ జి కిషన్ చంద్ర జెసిఐ విశాఖ నైట్స్ ప్రెసిడెంట్ కిరణ్ పోలిపల్లి,నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 22న మెగా స్టార్ ఫ్యాన్ చిత్రం విడుదల

**క్రాంతి పిక్చర్స్ అధినేత ఎన్ వి రెడ్డి కీలక పాత్ర పోషణ - మెగాస్టార్ ఫ్యాన్ చిత్ర దర్శకుడు కిరణ్‌వారియర్**

అల్లిపురం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త




మెగా స్టార్ ఫ్యాన్ అనే చిత్ర దర్శకుడు కిరణ్ వారియర్ చిత్రం పూర్తి అయిందని త్వరలో ఆగస్టు 22న మెగాస్టార్ ఫ్యాన్ చిత్రం విడుదల కానుందని తెలిపారు. మెగా ఫామిలి చిరంజీవి ఫ్యామిలి ఆశీస్సులతో విడుదల చేసినటువంటి క్రాంతి పిక్చర్స్ ఎన్ వి రెడ్డిని ఈచిత్రంలో ఒక కీలక పాత్రని చేయడం జరిగిందని చిత్రం కథ విని వెంటనే ఒప్పుకోవ డంతో ఈచిత్రంలోని పాత్ర పోషించడం ఆనందంగా వుందన్నారు. ఎన్‌విరెడ్డి హీరోగా ఇప్పుడు ఇంకోక పెద్ద ప్రాజెక్ట్‌కు దర్శకత్వం వహిస్తున్నట్లు దర్శకుడు కిరణ్‌వారియర్ చెప్పారు. ప్రతీ చిరంజీవి అభిమాని గర్వంగా చెప్పుకునేటట్లు డైలాగ్స్, ఫైట్స్, అలాగే యువతను అలరించేలా డ్యాన్స్‌లు వుంటాయన్నారు. ఈచిత్రంలో అయిదు పాటలు అలాగే ఫైట్స్‌తో హీరోగా లుక్స్ రాజ్, హీరోయిన్ సోనురెడ్డి సై మూవీ ఫేమ్ సూర్య యువి కె రియేషన్స్ నరసింహ, సారిపల్లి సతీష్, జబర్ధస్త్ అప్పారావు, బాబాయ్, గెడ్డం మురళి, ప్రకాష్ తదితరులు నటిం చారని ఈచిత్రం ప్రోడ్యుషర్ అల్లు శ్రీరాములు నాయుడు తెలిపారు.

# అలరించిన స్నేహాంజలి సంగీత నృత్యాలయ 15వ వార్షికోత్సవం



జగదాంబ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

స్నేహాంజలి సంగీత నృత్యాలయ 15వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ద్వారకానగర్ పౌర గ్రంధాలయంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా డా.జాలాది విజయ హాజరై ఆమె మాట్లాడుతూ కళాకారులను ప్రోత్సహించడానికి స్నేహాంజలి వ్యవస్థాపకుడు, గాయకుడు వి.ఎన్ మూర్తి ఈ నృత్యాలయంను స్థాపించి ఎందరికో డ్యాన్స్‌లో మెలకువలు నేర్పించారన్నారు. అంతేకాకుండా ఎంతో మంది గాయకులను ప్రోత్సహించారన్నారు.గౌరవ అతిధి మాజీ ఎడిసిపి మహమ్మద్‌ఖాన్, విఎన్ మూర్తి సతీమణి శైలజామూర్తి, కుమారులు బాలసుబ్రహ్మణ్యం,సత్యనారాయణ విజయనిర్మాణ్ కంపెనీ అధిపతి విజయ్‌కుమార్ అతిధులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అతిధుల చేతుల మీదుగా 'తారలు దిగివచ్చిన వేళ' పోస్టర్‌ను ఆవిష్కరించారు.

# అమరేశ్వర హత్య కేసులో వైసీపీ నేతను అరెస్టు చేయాలి

**- కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ వెల్లడి**

విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



రాష్ట్రంలో జగన్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక ఎక్కడ చూసిన ఆరాచకాలు హత్య రాజకీయాలు జరుగుతున్నాయని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ అన్నారు. మంగళవారం విశాఖ టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరిలోవలోని దళిత యువకుడు అమరేశ్వర్ పై జరిగిన దారుణం విషయంలో కనీసం చర్యలు తీసుకోలేదని ఆయన వాపోయారు, వైసీపీ నేతగా చెప్పుకునే మహిళ దళిత యువకుడు ను ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి అతని నుంచి డబ్బు తీసుకొని మరికొంత మందిని చేరిస్తే వారికి కూడా ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ సుమారుగా మూడు కోట్లు రూపాయలు వసూలు చేసుకొని ఇతడిని ఇబ్బంది పెట్టి అక్రమ సంబంధం అనిచెప్పి హత్య చేసి నడిరోడ్డుపై పడేసారు. బాధిత కుటుంబానికి తగిన న్యాయం చేయకపోతే డీజీపీకి ఫిర్యాదు చేస్తామన్నారు. అమరేశ్వర్ను సినీ పక్కిలో రాళ్ళతో కొట్టి చంపేశారని ఆరోపించారు. నేరం చేసిన వారు వైసీపీ నాయకులే అనుచరులే అని చెప్పిన చర్యలు తీసుకోలేదని అన్నారు. దళిత యువకుడు పై ఇంతటిధర్నానికి పాల్పడిన వారి పై చర్యలు తీసికోవాలని మూర్తి యాదవ్ డిమాండ్ చేశారు. అయితే ఈ కేసు వషయంలో ఉపకార్ చారిటబుల్ ట్రస్టు అధినేత కంచర్ల అచ్యుతరావు పార్టీలకు అతీతంగా అమరేశ్వర్ కుటుంబం కోసం చేసు_్తన్న పోరాటానికి తమ మద్దతు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఈసందర్భంగా అచ్యుతరావు మాట్లాడుతూ బాదిత కుటుంబానికి ఆర్థిక సహాయంతో పాటు అన్ని ర కాలుగా ఆదుకుంటున్నామన్నారు. తన కోసం నిత్యం కష్టపడి పనిచేసే వ్యక్తుల కోసం తాను ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉంటానని అమరేశ్వర్ తన ట్రస్టేలో పనిచేసిన వ్యక్తి కావడంతో ఆయన కోసం తాను ఇంతటి పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబానికి వైసీపీ నేతలు ఎవరు స్పందించలేదని పరామర్శించలేదని వాపోయారు. పోరాటం వారు కూడా ముందుకు రావడంభాధిత కుటుంబానికి న్యాయం జరుగుతుందనే ఆశాభావం తనకు ఉందన్నారు. సమావేశంలో టీడిపి నేత పోతనరెడ్డి, బిజెపీ తూర్పు నియోజకవర్గం ఇన్చార్జి మురళీమోహన్ రాజు జనసేన పార్టీ నాయకులు నాగలక్ష్మీ పోతు వెంకటప్రసాద్ బాధిత కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు సరైన ఇమ్యునైజేషన్ షెడ్యూల్‌ను ఖచ్చితంగా పాటించాలి

విశాఖసిటీ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

పిల్లలకు సరైన ఇమ్యునైజేషన్ షెడ్యూల్ ను ఖచ్చితంగా పాటించాలని ప్రముఖ పిల్లల వైద్యులు ఓమి న్ ఆర్కే ఆసుపత్రి ఎండి డాక్టర రాధకృష్ణ కందుల సూచించారు. ఈ ప్రపంచ ఇమ్యునైజేషన్ వారం ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎక్స్‌పాండెడ్ ప్రోగ్రామ్ ఆన్ ఇమ్మునైజేషన్ యొక్క 50వ వార్షికోత్సవ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మైలు రాయి గ్లోబల్ ఇమ్యునేజేసన్ ప్రయత్నాల వారసత్వాన్ని గత ఐదు దశాబ్దాలుగా టీకా ద్వారా రక్షించుబడిన లెక్కలేనన్ని జీవితాలను కమ్యూనిటీలకు గుర్తు చేస్తుందన్నారు. భారతదేశంలో యూనివర్సల్ ఇము య్నేజేషన్ ప్రోగ్రామ్ 90శాతం కంటే ఎక్కువ మంది పిల్లలకు రోగనిరోధక శక్తిని విస్తరించడంలో విజయవంతమైందన్నారు. మొదటి సంవత్సరంలో కవరేజ్

# విశ్వేశ్వర్రాజు గెలుపుకై వైసిపిప్రచారం

కొయ్యూరు, ఏప్రిల్30, ప్రభాతవార్త



పాడేరు వైసిపి అసెంబ్లీఅభ్యర్థి మత్యరాస విశ్వేశ్వర్రాజు గెలుపుకై మండలవైసిపినేతలు ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇందులోభాగంగా సోమవారం మండలంలోని కినపర్తి పంచాయితీలోని భీమవరం, చుట్టుబంద, రిట్టమానుపాలెం, వలసంపేట, రామరాజుపాలెం, కినపర్తి గ్రామా ల్లోనూ, మం గళవారం పి.మాకవరం,నడింపాలెం పంచాయితీల్లోనూ గడపగడపకూ వైసిపి కార్యక్రమం నిర్వహించి, మత్యరాస విశ్వేశ్వర్రాజును, గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బడు గురమేష్, జెడ్పీటిసి వారానూకరాజు, వైస్ఎంపిపి అప్పనవెంకటరమణ, అంబటినూకాలమ్మ, మండల వైసిపి అధ్యక్షుడు జల్లిబాబులు, ఎంపిపిచైర్మన్ కొప్పురాజులమ్మ, ఎఎస్ఆర్ వైసిపిప్రధానకార్యదర్శి గాడిసత్యనారాయణ, జెసిఎస్‌కన్వీనర్ బండిసుధాకర్, ట్రైకార్‌డైరెక్టర్ సరస్వతి, సర్పంచ్ రేగటిముసిలి నాయుడు, బూత్‌కమిటి కన్వీనర్ పొట్టికపోతురాజు, పిఎసిఎస్ చైర్మన్ సుమర్లసూరిబాబు, సర్పంచ్‌లు పొట్టికశ్రీను, సుర్లచంద్రరావు, సోషల్‌మీడియా కన్వీనర్ గాడిఅచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.

**యు.చీడిపాలెంలో మాజీవాలంటీర్లు ప్రచారం :**

కాగా మండలంలోని మారుమూల యు.చీడిపాలెంపంచాయితీలో మాజీవాలంటీర్లు వైసిపి స్టార్‌క్యాం పెయినర్లగా తయారై పాడేరుఅసెంబ్లీ అభ్యర్థి మత్యరాస విశ్వేశ్వర్రాజు గెలుపుకోరుతూ ప్రజలను అభ్యర్థిం చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దడాలరమేష్, వైస్‌సర్పంచ్ చిరంజీవి, వార్డుమెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయం ఎఎన్ఎంలకు హెచ్‌బిపై శిక్షణ

కూనవరం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :



అల్లూరి జిల్లా కూనవరం మండ లం కోతులగుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు సచివాలయాలలో పనిచేస్తున్న ఎఎన్ఎంలకు హెచ్‌బిపై శిక్షణను మంగళవారం నిర్వహిం చారు. ఈ శిక్షణలో ట్రైనర్లు హెచ్‌బి శాతం తెలుసుకునే అంశాలను వివరి ంచడం జరిగింది. చింతూరు డిప్యూ టీ డిఎంహెచ్‌ఓ డాక్టర్ పుల్లయ్య ఆదేశాల మేరకు నిర్వహించగా కూనవరం, విఆర్‌పురం, మండలాలలోని సచివాలయాల ఎఎన్ఎంలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో సిహెచ్‌సి సూపరింటెండెంట్ డాక్టర్ మహేష్‌బాబు, ట్రైనర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యసేవల్లో వైద్యులు మధ్య పెరుగుతున్న వివాదాలు

**అడిషినల్ డియంఅండ్‌హెచ్‌ఓ బాదితులు పిర్యాదు**




రాజవొమ్మంగి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

ప్రభుత్వ వైద్యులు రోగులకు మెరుగైన వైద్యసేవలు కంటే వారి మద్య వివాదాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. రాజ వొమ్మంగి పిహెచ్‌సిలో మొదటి వైద్యా ధికారి అధిక మోతాదులో మందు ఇవ్వ మని చెప్పడంతో ఆరోగి పరిస్దితి ప్రాణా పాయం ఏర్పడంతో రెండో వైద్యాధికారి ప్రాణాపా యంలో ఉన్న రోగి నుండి లిఖిత పూర్వకంగా తీసుకుని వైద్యం చేసిన విషయం తెలిసిందే. రాజవొమ్మంగి పిహెచ్‌సి రెండో వైద్యాధికారి తనకు ఐదు నెలలుగా జీతం లేదని, పలు సమస్యలుపై జిల్లాకలెక్టర్, పిఒకు పిర్యాదు ఇవ్వడంపైఈనెల 27 తేదీన రంపచోడవరంలో రాజవొమ్మంగి పిహెచ్‌సిలో పనిచేస్తున్న ఇద్ధరు వైద్యులు, ఇద్ధరు స్టాఫ్‌నర్సులు, ఒక రెండో ఎఎన్ఎమ్, ఇద్ధరు యం.యల్.హెచ్‌పిలు, ఫుడ్‌వెండర్, అంబులెన్స్ డ్రైవరుని విచారించారు. మంగళవారం రాజవొమ్మంగి పిహెచ్‌సికి వచ్చిన అడిసినల్ డియంఅండ్‌హెచ్‌ఓ అధిక మోతాదులో మందుపై కనీసం విచారణ జరుపలేదు. రెండో వైద్యాధికారి మొదటి వైద్యాధికారిపై పోలీసులకు పిర్యాదు చేయడం జరిగింది. మంగళవారం కొత్త వివాదం వెలుగులోకి వచ్చింది, పిహెచ్‌సి రెండో వైద్యాధికారి తనకు మూడో నెలలో బ్లీడింగ్ అవ్వడంతో రాజవొమ్మంగి పిహెచ్‌సికి వస్తే రెండో వైద్యాధికారి రూ.10 వేలు ఫోన్‌పై చేయించుకుని వైద్యం చేసారని, ల్యాబ్ పరీక్షలకు రూ.7వేలు అయ్యాయని రాజవొమ్మంగికి చెందిన బండి లక్ష్మి అడిషినల్ డియంఅండ్‌హెచ్‌ఓకు లిఖితపూర్వకంగా పిర్యాదు ఇవ్వడం జరిగింది. కుట్లు వేయడంలో కనీస వైద్యనిబందనలను పాటించలేదని, అబార్షన్ కూడా అయ్యిందని పిర్యాదులో పేర్కొంది, తను చేసిన విచారణల వివరాలను ఉన్నతస్దాయి అధికారులు పంపుతానని అడిషినల్ డియంఅండ్‌హెచ్‌ఓ అన్నారు.

# భద్రతా ప్రమాణాలను పెంచిన స్కోడా

ఆరిలోవ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :

స్కోడా కుషాక్ ఎస్ యువీ, స్లావియా సెడాన్ భద్రతా ప్రమాణాల పరంగా అత్యున్నత స్థాయిలో ఉన్నాయని, ఇప్పుడు ఆ భద్రతా ప్రమాణాలను మరింత పెంచేందుకు స్కోడా ఆటో ఇండియా నడుంబిగించిందని మీడియా ప్రతినిధి తెలిపారు. అందులో భాగంగా కుషాక్ స్లావియాలోని అన్ని వేరియంట్‌లలో ఆరు ఎయిర్బ్యాగ్‌లను ప్రవేశ పెటి ందని కంపెనీ యొక్క మై 24 అఫ్ డెట్ ద్వారా ల్యాండ్ మార్క్ విజన్ అయినటువంటిమేడిన్ ఇన్ ప్రమాణాలను అనుగుణంగా ఇవి తీర్చబడ్డాయన్నారు. ఈ సందర్భంగా అప్ గ్రేడ్‌ల గురించి మాట్లాడుతూ స్కోడా ఆటో ఇండియాబ్ రాంబ్ డైరెక్టర్ పీటర్ జానెబా మాట్లాడుతూ భద్రత అనేది స్కోడా డీఎన్‌ఏలో ఎల్లప్పుడూ అంతర్గతంగా ఉంటుందని గ్లోబల్ ఎన్.సి.ఏపీ పరీక్షల్లో పెద్దలు పిల్లలకు పూర్తి భద్రత కల్పించేలా 5-స్టార్ రేటింగ్ స్కోర్ చేసిన మొదటి బ్రాండ్ స్కోడా భద్రతపై ప్రధాన్యత హ్యూమన్ టచ్ విధానాన్ని కలిగి ఉంటుందని అన్నింటికి మించి కుటుంబ బ్రాండ్ గా ఉండటంపై మా దృష్టిని ఇదినొక్కి చెబుతుందన్నారు.

# నావికాదళానికి 26వ చీఫ్‌గా అడ్మిరల్ దినేష్ కె.త్రిపాఠి

విశాఖపట్నం,ఏప్రిల్ 30, ప్రభాతవార్త

అడ్మిరల్ దినేష్ కె.త్రిపాఠి నావికాదళ సిబ్బందికి 26వ చీఫ్‌గా భారత నావికాదళానికి నాయకత్వం వహించనున్నారు. అతను భారత నావికాదళంలో అద్భుతమైన అనుభవం కలిగి ఉన్నారు. ఇప్పటి వరకు ఉన్నా అడ్మిరల్ ఆర్.హరికుమార్ పదవీవిరమణ పొందారు. అడ్మిరల్ దినేష్ కె.త్రిపాఠి ఖడక్వాస్లాలోని సైనిక్ పాఠశాలలోని రేవా నేషనల్ డిఫెన్స్ అకాడమీ పూర్వవిద్యార్థి ఆయన 1985 సంత్సరంలో నావికాళంయొక్క ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్‌లో నియమితులయ్యారు.

## భీమిలి సమగ్ర అభివృద్ధికి లోకల్ మేనిఫెస్టో : అసెంబ్లీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావు

భీమిలి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

భీమిలి సమగ్ర అభివృద్ధికి ప్రత్యేకంగా ఒక లోకల్ మేనిఫెస్టోను ప్రకటించనున్నట్లు అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు వెల్లడించారు. ఒక ఎలక్ట్రానిక్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ విశాఖ, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం మధ్య ఉన్న భీమిలి అభివృద్ధికి విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని చెప్పారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి, మాదాపూర్, కొండాపూర్ లా భీమిలి నియోజకవర్గం అభివృద్ధికి అపార అవకాశాలున్న ప్రాంతమని చెప్పారు. ఇతర ప్రాంతాల నుంచి విశాఖకు వలసలు వచ్చిన వారు కూడా భీమిలి నియోజకవర్గంలోనే స్థిర నివాసం ఏర్పరచుకుంటున్న కారణంగానే రాష్ట్రంలోనే అధిక సంఖ్యలో ఓటర్లు నమోదయ్యారని పేర్కొన్నారు. టిడిపి, జనసేన, బీజేపీ ఉమ్మడి మేనిఫెస్టో రాష్ట్రానికి సంబంధించినదని, స్థానికంగా పరిష్కరించగలిగే సమస్యలను లోకల్ మేనిఫెస్టోలో పొందుపరుస్తానని చెప్పారు. పంచగ్రామాల భూ సమస్య, ఇనాం భూ సమస్య, చిట్టివలస జూట్ మిల్లు కార్మికుల సమస్య వంటి అనేక అపరిష్కృత సమస్యలకు పరిష్కారం చూపిస్తామని వివరించారు.

### భీమిలిలో 3,800 కోట్ల అభివృద్ధి పనులు..

మంత్రిగా ఉన్నప్పుడు అప్పటి సీఎం చంద్రబాబు నాయుడు, అధికారులతో బస్సులో భీమిలి నియోజకవర్గం అంతా పర్యటించి ఇక్కడి అభివృద్ధి అవకాశాలను వివరించానని తెలిపారు. దానికి సంతృప్తి చెందిన చంద్రబాబు నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు రూ.3,800 కోట్లు కేటాయించారన్నారు.

### భారీ మెజారిటీ ఖాయం...

ఎన్నికల ప్రచారంలో జన స్పందన చూస్తుంటే 2014 ఎన్నికల్లో వచ్చిన 37,500 ఓట్ల మెజారిటీని మించిన మెజారిటీ రాబోతుందని అర్థమవుతోందని గంటా చెప్పారు. ఏ గ్రామానికి వెళ్లినా ఎన్నికల ప్రచారానికి వెళ్లినట్టు కాకుండా విజయోత్సవ సభకు వెళ్లినట్టుగా ప్రజలు పూలవర్షంతో తడిపి ముద్ద చేస్తున్నారని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. 2019 ఎన్నికల్లో జనసేన అభ్యర్థి సందీప్‌కు 25 వేల పైచిలుకు ఓట్లు వచ్చాయని, అవన్నీ ఈసారి అఖండ మెజారిటీ రావడానికి దోహదం చేస్తాయన్నారు. మోడీ నాయకత్వం, చంద్రబాబు విజన్, పవన్ కళ్యాణ్ చరిష్మా సహా స్థానికంగా తనపై ఉన్న అభిమానం, వైసీపీ పాలనపై తీవ్ర వ్యతిరేకత కారణంగా రాష్ట్రం చర్చించుకునే స్థాయి మెజారిటీ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

### వ్యక్తిగత విమర్శలకు దూరం..

వ్యక్తిగత విమర్శలకు తాను ఎప్పుడూ దూరమని వ్యక్తుల గురించి మాట్లాడి తన స్థాయి తగ్గించుకోనని గంటా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. అవతలి వ్యక్తులు తన గురించి వంద మాట్లాడినా స్పందించనని, కేవలం అభివృద్ధి గురించి, పార్టీ పాలసీల గురించి మాత్రమే మాట్లాడి ఓట్లు అడుగుతానని తెలిపారు.

## పదవి నాకు అలంకారం కాదు- ప్రజాసేవ : అవంతి

భీమునిపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



నగర మేయర్ గొలగాని హరి కుమారి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు పిలుపు మేరకు సీనియర్ నాయకులు అక్కరమాని రామానాయుడు పిలుపు మేరకు వార్డు నాయకులు 36వ రోజు ఎన్నికల ప్రచారం 1వ వార్డులో ఘనంగా నిర్వహించారు. 36వ రోజు 1వ వార్డులో జరిగిన గడప గడపకు వెళ్ళి ఫ్యాన్ గుర్తుపై ఓటేసి నన్ను మూడోసారి ముచ్చటగా ఎంపీ అభ్యర్థి బొత్సా ఝాన్సీని అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం భీమిలి వైసిపి పార్టీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేశారు. 36వ రోజు ఎన్నికల ప్రచారంకి విచ్చేసిన అవంతికి ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టగా నాయకులు కార్యకర్తలు భారీ ర్యాలీతో సాదర స్వాగతం పలకడం జరిగింది. 36వ రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఫ్యాన్ గుర్తుపై ఓటేసి నన్ను ఎమ్మెల్యేగా బొత్సా ఝాన్సీని పార్లమెంట్ సభ్యురాలుగా గెలిపించ దానికి మీరు సిద్ధమా అని అవంతి ప్రజలను అడగ్గానే మేమంతా సిద్ధం అంటూ నినాదాలతో హోరెత్తిం చారు. ఈ 5ఏళ్ళ పరిపాలనలో భీమిలిలో ఎన్నో సేవలు అందించాను నాకు బాగా సంతృప్తి ఇచ్చింది మాత్రం జ్యూట్ మిల్లు కార్మికులకు అందాల్సిన బకాయిలు అందించడం అని అవంతి ప్రజలకు వివరిం చారు. కార్యక్రమంను ఉద్దేశించి నగర మేయర్ గొలగాని హరి కుమారి మాట్లాడుతూ మాట్లాడుతూ కార్పొరేటర్‌గా ఉండి సేవలు అందిస్తే చాలు అనుకున్న నన్ను మేయర్‌ని చేసిన గొప్ప నాయకుడు జగనన్న అని, ఆయన పాలనలో జీవిఎంసి నిధులతో విశాఖ జిల్లాలో ఎన్నో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని, వివక్ష చూపని పాలనకు నిదర్శం వైసిపి పాలన అలాంటి పాలన మీకు మళ్ళీ కావాలి అంటే మళ్ళీ జగనన్న ముఖ్యమంత్రి కావాలని ఆయన రావాలి అంటే భీమిలిలో అవంతి ఎమ్మెల్యేగా గెలవాలని అందుకు మీరు ఫ్యాన్ గుర్తు పై ఓటేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ 5ఏళ్ళలో 1వ వార్డులో వైసిపి ప్రభుత్వ పాలనలో అవంతి అందించిన సంక్షేమం కోసం చేసిన అభివృద్ధి కోసం 1వ వార్డు నాయకులు ప్రజలకు వివరించారు. అనంతరం కార్యక్రమంను ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ నాకు పదవి అంటే అలంకారంగా ఏనాడు భావించలేదని, పదవి అంటే నమ్మి ఓట్లు వేసిన ప్రజలకు మంచి సేవలు అందించడమే అని భావించానని, కత్తి మీద సాము లాంటి ఇదే భీమిలిలో ప్రజలు నన్ను రెండు మార్లు అషామాషీగా గెలిపించలేదని నిరంతరం ప్రజలు మధ్య ఉండి వారికి అవసరమయ్యే సేవలు అందించాలన్నదే లక్ష్యంతో భీమిలి ప్రజలు పట్ల అంకిత భావంతో పని చేయడం వల్లనే ప్రజలు నాకు ఎప్పుడూ మద్దతు పలకడం చేశారని, ఎలక్షన్ ముందు మాటలు చెప్పి తరువాత కనపడకుండా ఉండటం నాకు రాదని చేతలతో ప్రజలకు మంచి సేవలు అందించడం నాకు తెలిసిన పాలన అని, చాలా మంది భీమిలిలో అభివృద్ధి ఎక్కడ అని సోషల్ మీడియాలో ఏవేవో ప్రచారాలు చేస్తూ ఉంటారు.వారందరకి నేను చెప్పేది ఒకటే అభివృద్ధి అనేది వాట్సప్ గ్రూపుల్లో సోషల్ మీడియాలోనే మీ లేనిపోని ఆరోపణలు కనపడదు ఒకసారి గ్రామాల్లో వార్డుల్లో వెళ్ళి చూస్తే కనపడుతుంది. ఇదే భీమిలి నియోజకవర్గంలో గత ఎన్నో ఏళ్ళ నుంచి ఉన్న దీర్ఘకాలిక సమస్యలను చాలా వరకూ పరిష్కారం చేయడం జరిగిందని, ఈ 5ఏళ్ళలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తోడ్పాటుతో 2,500 కోట్లు సంక్షేమం అభివృద్ధి క్రింద ఖర్చు చేయడం జరిగిందని, గత ప్రభుత్వాలు పాలనలో సం.కి ఒక నియోజకవర్గంకి కేవలం 4 కోట్లు మాత్రమే నిధులు మంజూరు చేసే పరిస్థితి ఉండేదని, వైసిపి ప్రభుత్వం జగనన్న పాలనలో వేల కోట్ల రూ మంజూరు చేసి అభివృద్ధి పథంలో నడపడం రాజకీయ చరితలో ఇదే ప్రప్రథమం అని, జీవిఎంసి మధురవాడ జోన్‌లో పార్కులు నిర్మాణం అలాగే పార్కులు అభివృద్ధి చేయడం జరిగిందని, గడప గడపలో గుర్తించిన సమస్యలు పరిష్కారం చేయడం జరిగిందని, మాయ మాటలతో కోటలు కట్టడం మాకు రాదు చేతలతో చేసి చూపించడమే మాకు తెలిసిన పాలన అని, ఎలక్షన్‌కి ముందు ఏదైతే మాటిచ్చానో అదే మాట ప్రకారం అంచె అంచెలుగా భీమిలి అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని గతంలో రెండు సార్లు ఇదే భీమిలిలో నన్ను గెలిపించారని రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి నన్ను మూడోసారి ముచ్చటగా గెలిపించాలని కోరుతూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జీవిఎంసి 1వ వార్డు వైసిపి శ్రేణులు, ఆయా ఆయా పదవుల్లో ఉన్న వారు, సచివాలయం కన్వీనర్లు గృహ సారథులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు పాయకరావుపేటకు జగన్ రాక .. విస్తృత ఏర్పాట్లు

నక్కపల్లి/పాయకరావుపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం పాయకరావుపేట ప్రాంతంలో జరిగే బహిరంగ సభకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వస్తున్న సందర్భంగా పార్టీ శ్రేణులు ఉత్తరాంధ్ర రీజినల్ కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు, వైకాపా అభ్యర్థి కంబాల జోగులుతోపాటు జిల్లా పార్టీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. బహిరంగ సభకు వైకాపా పార్టీ శ్రేణులు రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి, గొల్ల బాబురావు, వైవి సుబ్బారెడ్డి, జిల్లా అధ్యక్షులు బొడ్డేటి ప్రసాద్, వైకాపా అనకాపల్లి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు, అసెంబ్లీ అభ్యర్థి కంబాల జోగులు, జిల్లా వ్యవసాయ మండల చైర్మన్ చిక్కాల రామారావు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణలు మంగళవారం సంబంధించిన ఏర్పాటుపై పర్యవేక్షించారు. బుధవారం జగన్మోహన్ రెడ్డి మంగవరం రోడ్డు సమీపంలో అనుకూలంగా ఉన్న ప్రాంతంలో ఎంపిక చేసి జగన్మోహన్ రెడ్డి హెలికాప్టర్ దిగి అక్కడ నుండి నేరుగా బహిరంగ సభ జరగనున్న పాయకరావుపేట పట్టణ మంగవరం సెంటర్ వద్ద ఉన్న పార్కు సెంటర్ వద్దకు రానున్నారు. జగన్మోహన్ రెడ్డి మధ్యాహ్నం 12:30 గంటల ప్రాంతంలో బహిరంగ సభకు నిర్దేశించిన సమయానికి చేరుకుంటారని పార్టీ శ్రేణులు స్థానిక విలేకరులకు తెలిపారు.

## ఘన స్వాగతం పలికిన బీజేపీ, టీడీపీ, జనసేన నేతలు

అరకులోయ,ఏప్రిల్30, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి కావాలంటే బీజేపీ, టీడీపీ జనసేన ఉమ్మడి అభ్యర్థులకు కమలం గుర్తుకు ఓటు వేయాలని బీజేపీ జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు ఖుష్బూ పిలుపునిచ్చారు. మంగళవారం ఆమె అరకులో భారీ జనసందోహం మధ్య ప్రారంభమైన ఎన్డీఏ ఉమ్మడి పార్టీల రోడ్ షోలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. థింశా నృత్యాలు, సంప్రదాయ వాయిద్యాలతో స్వాగతం పలుకుతున్న ఆదివాసీ గిరిజనులు. గిరిజనులతో కలసి రోడ్డుపై థింసా నృత్యంలో పాల్గొన్న సినీనటి ఖుష్బూ, ఎంపీ అభ్యర్థిని కొత్తపల్లి గీత. బీజేపీ స్టార్ క్యాంపెయినర్‌గా అరకు ఎంపీ అభ్యర్థిని కొత్తపల్లి గీత, ఎమ్మెల్యే అభ్యర్థి పాంగి రాజారావు గెలుపుకు మద్దతుగా రోడ్ షో ద్వారా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి గీతను పాంగి రాజారావును భారీ మెజారిటీతో గెలిపించాలని ఖుష్బూ కోరారు. రాష్ట్రంలో వైసిపి పాలనలో అభివృద్ధి జరగలేదు అని కేంద్రం ఇస్తున్న పథకాలను స్టిక్కర్ వేసి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నారు తప్ప ప్రజలును మోసం చేస్తూ ఇసుక దోపిడీ, నకిలీ మద్యం అమ్మకాలు ద్వారా రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి లేదని విమర్శించారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం వస్తే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతుందని ఆమె తెలిపారు. కొత్తపల్లి గీత అరకు పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించండి అభివృద్ధి చెందుతుందని ఆమె తెలిపారు. బీజేపీ ఉమ్మడి అభ్యర్థులకి కమలం గుర్తుకు ఓటు వేయాలని ఆమె ప్రజలు అభ్యర్ధించారు. ఈ కార్యక్రమంలో టీడీపి అసెంబ్లీ ఇంచార్జి ధోన్ను దొర, టీడీపి సీనియర్ నాయకుడు బొర్రా నాగరాజు, టీడీపీ ఎంపీపీ వెచంగి కొండయ్య, టీడీపీ దారెల సర్పంచ్ పాండు రంగస్వామి, ఒనభసింగి సర్పంచ్ లక్ష్మణ్, టీడీపీ సీనియర్ నేత వంతాల రామస్వామి, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ధర్మ రాజు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మఠం శాంతకుమారి, బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ, జిల్లా రాష్ట్ర యువ మోర్చా నాయకులు నందోలి ఉమ మహేష్, మత్యకొండబాబు, శివ, టీడీపి బిజెపి, జనసేన మండల అధ్యక్షులు అధిక సంఖ్యలో కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



టెక్కలి నియోజకవర్గం కోటబొమ్మాళి మండలంలో పలువురు ప్రజాప్రతినిధులు, బూత్ కన్వీనర్‌లు, పలువురు నాయకులతో ఏర్పాటు చేసిన ఎలక్షన్‌కు ముందస్తు సమీక్షా సమావేశంలో గౌరవ టెక్కలి నియోజకవర్గం పరిశీలకులు కాయల వెంకటరెడ్డి పాల్గొన్నారు. (టెక్కలి- ప్రభాతవార్త)

## ఘనంగా లఘు చిత్రం "విధి నా సారధి" నిర్మాణానికి పూజా కార్యక్రమం

గాజువాక, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



గాజువాక మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గాజువాక జీమ కార్యాలయంలో సోమవారం "విధి నా సారధి" అనే లఘు చిత్రానికి మంగళవారం పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ పూజా కార్యక్రమానికి సిరసుపల్లి నూకరాజు క్లాప్ కొట్టికొట్టగా, గండేపల్లి అప్పారావు కెమెరా ఆన్ చేసి ప్రారంభించారు. ఈ చిత్రానికి దుబాయ్ రాజు రచన దర్శకత్వం వహించగా, హీరోయిన్‌గా కోమల, హీరోగా సంతోష్ గున్న నటిస్తున్నారు. తిలక్ కెమెరామెన్‌గా ఈ చిత్రాన్ని చిత్రికరిస్తున్నారు. నిర్మాణం పూర్తి చేసి త్వరలోనే చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నామని, చూసి ఆదరించాలని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిమా సభ్యులు పైడ్రాజు నూనెల, గుడివాడ శ్రీనివాసరావు, ఊక్కోటి వెంకటేశ్వరరావు (నాని) పూజారి అప్పలనాయుడు, ఈవిఆర్ ఆర్ట్స్ అధినేత ఈ విఆర్, సాదీ సురేష్, జ్యోతి కుమారి, కే.మంగ, బి.వరలక్ష్మి, నవీన్ తేజస్, సోముదేవ్ గాంధీ, షాట్ ఓకే జీవన్, సిరసపల్లి వెంకటరమణ, గణేష్, శరత్, చిరంజీవి, అల్లు జోగిన్, తదితరులు పాల్గొన్నారు.

## నేత్రపర్వం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం

### పాల్గొన్న కేఎన్ఆర్ జ్యోతి దంపతులు

గాజువాక, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



పాత కర్నవానిపాలెం శ్రీ సీతా రామాంజనేయ స్వామి సహిత కళ్యాణ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో తృతీయ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం సుబ్రహ్మణ్యేశ్వర కళ్యాణ మహోత్సవాన్ని వేద పండితులు రవిశర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. భాజపా గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు జ్యోతి దంపతులు సిరసపల్లి అప్పారావు మరిడమ్మ దంపతులు చేతులమీదుగా జరిగింది. మేళతాళాలు, మంగళ వాయిద్యాలు,వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య కళ్యాణం నేత్ర పర్వంగా జరిగింది. మొదట శాంతి హోమం చేసారు. శ్రీనగర్, భరత్ నగర్,సుందరయ్య కోలనీ, దుర్గా నగర్ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు కేఎన్ఆర్ సౌజన్యంతో ప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానికులు గొంతిన దేమపడు కరణం కనకారావు కరణంరెడ్డి రాము కరణం రామకృష్ణ జనపరెడ్డి మణి, రమణ తదితరులు పాల్గొన్నారు.

## మధురవాడలో శ్రీభరత్ సోదరుడు భరద్వాజ ప్రచారం

భీమునిపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం మధురవాడ పరిధిలోని ఆరోవార్డు పీఎం పాలెం లక్ష్మువానిపాలెం గ్రామంలో విశాఖ పార్లమెంట్ అభ్యర్థి శ్రీభరత్ తరపున ఆయన సోదరుడు భరద్వాజ మంగళవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. రాష్ట్ర అభివృద్ధికి కూటమి అభ్యర్థులను గెలిపించాల్సిందిగా కోరారు. శ్రీభరత్ వంటి ఉన్నత విద్యావంతుడు పార్లమెంట్ కు వెళితే విశాఖ అభివృద్ధికి దోహద పడుతుందని తెలిపారు. మధురవాడ ప్రాంతం లో టిడిపి హయాంలో ఐటి అభివృద్ధికి జరిగిన కృషి వైసిపి హయాంలో కుంటుపడిందన్నారు. నగరం మధురవాడ వైపు విస్తరిస్తున్న కొద్ది నూతన నివాస ప్రాంతాలు తీవ్ర తాగునీటి ఎద్దడి ఎదుర్కొంటున్నాయని దీనికి సరైన ప్రణాళికాలోపం లేకపోవడం కారణమన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 70వ వార్డులో కూటమి అభ్యర్థులు గెలుపును ఆకాంక్షిస్తూ బీజేపీ ప్రచారం

గాజువాక, ఏప్రిల్ 30,ప్రభాతవార్త



నియోజకవర్గం 70వ వార్డు ఆటోనగర్ తదితర ప్రాంతాలలో బీజేపీ నేత అన్నపూర్ణ ఆధ్వర్యంలో మంగళవారం ప్రచారం చేపట్టారు. గడప గడపను తడుతూ జనసేన, బీజేపీ, తెదేపా కూటమి గాజువాక అసెంబ్లీ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావును, విశాఖ పార్లమెంట్ అభ్యర్థి శ్రీభరత్‌ను గెలుపించాలని, సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ విజయం చేకూర్చాలని కోరారు. ఈ సందర్భంగా పాతగాజువాక మండల అధ్యక్షురాలు దేనంకొండ పావని మాట్లాడుతూ వైకాపా పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులకు గురైయ్యారని అన్నారు. ప్రస్తుత పరిస్థితిలో కూటమి గెలుపు అవసరం అని అన్నారు. కూటమికి ఘన విజయం చేకూర్చాలని కోరారు. ప్రచారంలో బీజేపీ నేతలు రమాదేవి, రాధాదేవి, నిర్మల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గాజువాక బరిలో 14 మంది

గాజువాక, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో గాజువాక నియోజకవర్గం నుంచి పలు పార్టీలకు చెందిన అభ్యర్థులతో పాటు స్వతంత్రులు కలిపి 14మంది బరిలో నిలిచారని గాజువాక ఎన్నికల అధికారి లక్ష్మారెడ్డి తెలిపారు. టీడీపీ నుంచి పల్లా శ్రీనివాసరావు, వైకాపా నుంచి గుడివాడ అమర్నాథ్, సిపిఎం నుంచి ఎం.జగ్గునాయుడు,బీఎస్పీ నుంచి నందికోళ్ల అప్పారావు, ప్రజశాంతి పార్టీ నుంచి కేఏ. పాల్,జైమహా భారత్ నుంచి కె.ఆదినారాయణ, లోక్ తాంత్రిక్ నుంచి తోట అక్కయ్య, ప్రజాప్రస్థానం నుంచి తలుపుల శైలజ,నవ భారత నిర్మాణ సేవ పార్టీ నుంచి బత్తుల నీలకంఠం, శ్యాముల్ జాన్ ధర్మరాజు దళిత బహుజన పార్టీ నుంచి,సుంకసురి సారజ్యోతి నవతరం పార్టీ నుంచి బరిలో నిలవగా స్వతంత్రులుగా కృష్ణ ప్రదీప్, కృష్ణ, శ్రీనివాసరావు పోటీలో ఉన్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు.

## ఆలయానికి విరాళం

నక్కపల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



నక్కపల్లి మండలం వివర్స్ కాలనీ నందు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించబడిన శ్రీ విఘ్నేశ్వర ఆలయానికి వచ్చిన రాజమండ్రి వానపల్లి వీరబాబు రమావతి దంపతులు దర్శించుకుని ఆలయానికి 5016 రూపాయలు బొడ్డు శ్రీనివాసు చేతుల మీదుగా ఆలయానికి అందజేశారు. ఆలయ కమిటీ వారు వారిని అభినందించారు.

## నక్కపల్లిపట్నంలో విస్తృతంగా వైకాపా నాయకులు ప్రచారం..

నక్కపల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



పాయకరావుపేట వైకాపా అసెంబ్లీ అభ్యర్థి కంబాల జోగులు అనకాపల్లి పార్లమెంటు అభ్యర్థి బూడి ముత్యాల నాయుడుల విజయాన్ని కాంక్షిస్తూ నక్కపల్లి పట్టణంలోని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ నాయకత్వంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, ఉపసర్పంచ్ వీసం అచ్చిరాజు, వీసం శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ యెల్లేటి సత్యనారాయణ, తుమ్మ కల్పన, సొసైటీ అధ్యక్షులు గిడుతూరి నాగబాబులతోపాటు పలువురు పార్టీ నాయకులు విస్తృతంగా ఇంటింటికి వెళ్లి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన అనేకమైన సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ కంబాల జోగులను గెలిపించాలని కోరుతూ ప్రచారం కొనసాగించారు. వార్డు సభ్యులు గొడుగులు బంగారాజు, అల్లాడ కొండబాబు, కర్రి బాబ్జి, కొల్నాటి నానాజీ, మాజీ ఉపసర్పంచ్ దేశెట్టి గంగా నాగేశ్వరరావు, వైకాపా నాయకులు ముద్ద శ్రీను, దార్ల కొండలరావు, టైలర్ అంబి, లంక సత్తిబాబు, మీసాల సత్తిబాబు, ఉప్పలపు శ్రీనివాసరావు తదితరులు ప్రచారంలో ఉన్నారు.

## పల్లా నాయకత్వాన్ని కోరుకునేవారంతా కూటమిలోకి

### రోజురోజుకూ పెరుగుతున్న చేరికల సంఖ్య -వైసీపీకి" గుడ్ బై"చెప్పి పసుపు కండువా కప్పుకున్న 73,75 వార్డు వైసీపీ కార్యకర్తలు

గాజువాక, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో గాజువాక కూటమి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావుకు మద్దతు లభిస్తోంది. ఉదయం మొదలుకొని సాయంత్రం పొద్దుపోయే వరకు జనం కార్యాలయానికి వచ్చి పల్లాను కలుస్తున్నారు. కొందరు పార్టీలోకి స్వచ్ఛందంగా వచ్చి కండువాలు కప్పుకుంటున్నారు. తాజాగా 73వ వార్డు వైసీపీకి చెందిన ఎస్ రమణ ఆధ్వర్యంలో 40 మంది, 75వవార్డు వైసీపీ నేత నమ్మి రమణారావు ఆధ్వర్యంలో 45 మంది పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గాజువాక అభివృద్ధి పల్లాతోనే సాధ్యమని భావించి తాము టీడీపీలో చేరుతున్నట్లు తెలిపారు. పదేళ్లుగా వైసీపీలో ఉన్నప్పటికి కనీస గౌరవం అన్నది అక్కడ కరువైందని అందుకే పేదల పక్షపాతి అయిన తెదేపాలో పని చేయడం కోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చామని తెలిపారు.తనపై నమ్మకంతో పార్టీలో చేరిన వారందరికీ పల్లా కృతజ్ఞతలు తెలిపారు.

## నక్కపల్లిలో ప్రచారం..

నక్కపల్లి, ఏప్రిల్ 30,ప్రభాతవార్త

నక్కపల్లి పట్టణంలో టిడిపి, బిజెపి, జనసేన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో నక్కపల్లి పట్ట అధ్యక్షుడు అద్దూరి లోవరాజు, బిజెపి మండల శాఖ అధ్యక్షులు కోసూరి శ్రీనివాసరావు, జనసేన అధ్యక్షుడు కోసూరి నానిల ఆధ్వర్యంలో ఇంటింట ప్రచారం నిర్వహించారు అనకాపల్లి పార్లమెంట్ సభ్యులుగా పోటీలో ఉన్న సీఎం రమేష్ కు కమలం గుర్తుకి వంగలపూడి అనితకు సైకిల్ గుర్తుకి ఓటు వేయాలని టిడిపి మేనిఫెస్టో వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఆదివారం సాయంత్రం నిర్వహించిన ప్రచారంలో అల్లాడ తాతారావు, కోప్పిశెట్టి వీర నాగేశ్వరరావు, అద్దూరి చిన్న, మీసాల ఉమామహేశ్వరరావు, దేవరపు లోవరాజు, పోలినాటి సతీష్, సకూరు అప్పారావు, అల్లాడ రాము, నడిగట్ల రమణ, సగురు స్వామి, కొల్లాటి సాయి, మునుకోటి అప్పన్న, కాంద్రకోట రాజారావు పాల్గొన్నారు.

## అనిత తనయుడు ప్రచారం..

నక్కపల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



నక్కపల్లి మండలంలోని రాజయ్యపేట పంచాయతీ శివారు గ్రామం బోయపాడులో పాయకరావుపేట నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అనిత వంగలపూడి విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజాగళం యాత్ర చేపట్టారు. అనిత తనయుడు నిఖిల్ వంగలపూడి కొప్పికిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతూ, వారి కష్టాలు అడిగి తెలుసుకొన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక చేపట్టబోయే అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించి, వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ పర్యటనలో పెద్దఎత్తున టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అడ్మిషన్‌లకై ఉద్దండపురం హైస్కూలు ఉపాధ్యాయులు స్పెషల్ డ్రైవ్

నక్కపల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



మంగళవారం మండలంలో ఉద్దండపురం హైస్కూలులో ప్రధానోపాధ్యాయుడు డి.సత్యారావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఉద్దండపురం, రమణయ్య పేటలో ప్రవేశాలకొరకు క్యాంపెయిన్ నిర్వహించారు. పాఠశాలలో సాధించిన ప్రగతిని తెలియజేయడంతో పాటు, పాఠశాలలో విద్యార్థుల ప్రగతి కొరకు తీసుకుంటున్న చర్యలను తల్లిదండ్రులకు వివరించారు. వేసవిసెలవులు ప్రారంభం నుండి ఉపాధ్యాయులు గ్రామాల్లో తమ పాఠశాలలో విద్యా బోధనా తీరు, సాధిస్తున్న ఫలితాలు, తల్లిదండ్రులకు వివరిస్తూ తమ పిల్లలను తమ పాఠశాలలోనే చేర్చాలని, ఉజ్జ్వల భవిష్యత్ అందిస్తామని వారికి ఒక భరోసా కల్పిస్తున్నారు. పాఠశాలలు పున:ప్రారంభ మయ్యేసరికి విద్యార్థులు హాజరు పెంచేందుకు గ్రామాల్లో ఇంటింటా తిరుగుతున్నాట్లు వెల్లడించారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో చేర్పించవలసినదిగా తల్లిదండ్రులను హెచ్ఎం సత్యా రావు కోరారు. ఈ ఏడాది పదోతరగతి ఫలితాలలో 98% సాధించి మండలంలోనే ప్రథమస్థానంలో ఉద్దండపురం హైస్కూలు నిలిచిందని, గతేడాది కంటే మెరుగైన విధంగా ఫలితాలు సాధించడం జరిగిం దని, అదేవిధంగా 500 మార్కులు దాటి 11 మందికి రావడమే కాకుండా 38 మందికి ఫస్ట్ క్లాసులు రావడంతో గ్రామంలో అడ్మిషన్ లకొరకు ప్రభుత్వ పాఠశాలలో చదివించడానికే ఆసక్తి చూపిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఎన్ రోల్ మెంట్ డ్రైవ్లో ప్రధానోపాధ్యాయుడు డి.సత్యారావుతో పాటు గణిత ఉపాధ్యాయులు శేఖర్, వేంకటేశ్వరరావు, నీలకంఠకుమార్, డైమండ్, సూర్య విశ్వమ్మ, సీతాకుమారి, హరితకుమారి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిలో చేరిన పలువురు...

నక్కపల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



మండలంలోని ఉద్దండపురం గ్రామానికి చెందిన 30 కుటుంబాలు వైఎస్సార్ పార్టీని వీడి పాయకరావుపేట నియోజకవర్గ ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి వంగలపూడి అనిత వంగలపూడి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో మంగళవారం చేరారు. పార్టీలోకి వచ్చిన వీరికి అనిత టీడీపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. నియోజకవర్గం నుండి పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని చెప్పారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. క్రిష్ టౌన్ షిప్ వద్ద గల అనిత స్వగృహం వద్ద మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## పల్లెల్లో వంగలపూడి అనితకు బ్రహ్మరథం పడుతున్న మహిళలు

### మా ఆడపడుచు నువ్వే.. నీకు తిరుగులేదు అంటూ హారతులు పడుతూ స్వాగతం

నక్కపల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



పాయకరావుపేట బిజెపి, జనసేన, టిడిపి ఉమ్మడి అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర టిడిపి మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనితకు అడుగడుగున మహిళలు బ్రహ్మరథం పడుతున్నారు. పార్టీ కార్యకర్తలు అభిమానులు శ్రేణులు ఎదురుపడి ఆమెకు మా ఆడపడుచు వచ్చిందంటూ హారతులు పడుతూ నీకు భయం లేదమ్మా మేము అందరం ఉన్నాం నువ్వే మా ఎమ్మెల్యే అంటూ ఘనంగా స్వాగతం పలుకుతున్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలోని నక్కపల్లి మండలం ఉపమాక శివారు కొర్రవానిపాలెం, మన బాలవానిపాలెం, సారిపల్లివాణిపాలెం, సిహెచ్ఎల్ పురం గ్రామంలో మంగళవారం పాయకరావు పేట నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అనిత వంగలపూడి ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజాగళం యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఈ గ్రామాలకు వెళ్లిన ఆమెకు పార్టీ శ్రేణులు మహిళలు ప్రధానంగా ఉపాధి హామీ కూలీలు ఆమెను అక్కరకు చేర్చుకొని నీకు మేమున్నామంటూ ధైర్యం చెప్పారు. మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, మాజీ జడ్పిటిసి కొప్పిశెట్టి కొండబాబు, మాజీ ఉపమాక దేవస్థానం చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, పార్టీ నాయకులు ఎలమంచిలి బుజ్జి, సత్తిబాబు, జగదీష్‌తో పాటు పలువురు టిడిపి నాయకులు, యాదవ సంఘం నాయకులు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కురందాసు నూకరాజు, జనసేన పార్టీ నాయకులు పాము గణేశ్వరరావు, కురందాసు అప్పలరాజు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పోలినాటి నానాజీ, మండల పార్టీ అధ్యక్షులు కోసూరి శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో ప్రచారాన్ని ముమ్మరంగా కొనసాగించారు. ఉదయాన్నే ప్రచారంకి వెళ్లిన ఆమెకు దారిలో పెద్ద ఎత్తున మహిళలు ఉపాధి కూలీలు ఎదురుపడి ఆమెకు స్వాగతం పలుకుగా ఉపాధి హామీ కూలీలకు టిడిపి అధికారులకు వస్తే కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రధాని అవుతున్నారు. కనుక రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతున్నారు కనుక ఎన్డీఏ భాగస్వామి పక్షాలు ఉపాధి హామీ కూలీలకు కనీస వేతనం 400 రూపాయలతో పాటు ఊహించిన విధంగా పేద బడుగు బలహీన వర్గాల కోసం ఉమ్మడి భాగస్వామి పక్షాలు మేనిఫెస్టో పేదలకు మేలు చేసే విధంగా ప్రవేశపెట్టారని, ఇది దేశ చరిత్రలోనే ఇటువంటి మేనిఫెస్టో ఉండదని అనిత వారికి చెప్పారు. బాబు- షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా పూర్తి స్థాయిలో ప్రజలకు గ్యారెంటీ కల్పించే ప్రభుత్వం రాబోతుందని అని చెప్పారు. పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గానికి అనిత గుర్తు సైకిల్ అని పార్లమెంట్ అభ్యర్థిగా బిజెపి తరపున సీఎం రమేష్ కమలం గుర్తుపై పోటీ చేస్తున్నారని, ఈ రెండు గుర్తులు పై ఓట్లు వేసి గెలిపించి చట్టసభలకు పంపించాలని, ఈ జగన్ ప్రభుత్వానికి చర్మ గీతం పాడాలని ఆమె పిలుపునిచ్చారు. అనిత ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతూ, వారి కష్టాలు అడిగి తెలుసుకొన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక చేపట్టబోయే అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించి, వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుకు పార్లమెంట్ అభ్యర్థి సీఎం రమేష్ గుర్తు కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ పర్యటనలో పెద్ద ఎత్తున టీడీపీ, జనసేన, బీజేపీ వెలగ సుధాకర్, ఎలమంచిలి చందు నాయకులు పాల్గొన్నారు.




పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గానికి టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉపమాక శివారు యాదవ పల్లెలో బాబును మళ్ళీ రప్పిద్దాం అనే కార్యక్రమాన్ని తెలుగు యువకులు ఆధ్వర్యంలో ఆమె ప్రారంభించిన దృశ్యం ... (నక్కపల్లి -ప్రభాతవార్త)

1-5pg9 ELECTION-ff.qxd:1-5pg9 ELECTION-ff.qxd 1/1/02 5:53 AM Page 1






# ఆంధ్రప్రదేశ్ ఎన్నికల బరిలో నిలిచిన ప్రధాన పార్టీల అభ్యర్థులు

| అసెంబ్లీ నియోజకవర్గం | వైసీపీ | తెలుగుదేశం కూటమి | కాంగ్రెస్ |
|---|---|---|---|
| | | శ్రీకాకుళం జిల్లా | |
| ఇచ్ఛాపురం | పిరియా విజయం | బెందాళం అశోక్ | ఎం.చక్రవర్తి రెడ్డి |
| పలాస | సిదిరి అప్పలరాజు | గౌతు శిరీష | ఎం.త్రినాథ్ బాబు |
| టెక్కలి | దువ్వాడ శ్రీనివాస్ | కె.అచ్చెన్నాయుడు | కిల్లి కృపారాణి |
| పాతపట్నం | రెడ్డి శాంతి | మామిడి గోవిందరావు | కె.వెంకట్రావు |
| శ్రీకాకుళం | ధర్మాన ప్రసాదరావు | గొండు శంకర్ | పి.నాగభూషణ్‌రావు |
| ఆముదాలవలస | తమ్మినేని సీతారాం | కూర రవికుమార్ | ఎన్ అన్నాజీరావు |
| ఎచ్చెర్ల | జి కిరణ్‌కుమార్ | ఎన్ ఈశ్వరరావు(బిజెపి) | కే.మల్లేశ్వరరావు |
| నరసన్నపేట | ధర్మాన కృష్ణదాస్ | బి.రమణమూర్తి | ఎం.నరసింహమూర్తి |
| రాజాం | టి.రాకేష్ | కె.మురళీమనోహర్ | రాజవర్ధన్ |
| పాలకొండ | వి.కళాభారతి | ఎన్.జయకృష్ణ(జెఎస్‌పి) | వి.చంటిబాబు |
| | | విజయనగరం జిల్లా | |
| కురుపాం | పుష్పవాణిశ్రీ | బి.జగదీశ్వరి | ఎం.రమణ(సిపిఎం) |
| పార్వతీపురం | ఎ.జోగారావు | విజయచంద్ర | బత్తిన మోహన్‌రావు |
| సాలూరు | పి.రాజన్నదొర | జి.సంధ్యారాణి | ఎం.మోహన్‌రావు |
| బొబ్బిలి | చిన అప్పలనాయుడు | రంగారావు | ఎం.పుష్పారావు |
| చీపురుపల్లి | బొత్స సత్యనారాయణ | కిమిడి కళావెంకట్రావు | ఎం.విద్యాసాగర్ |
| గజపతినగరం | బొత్స అప్పలనర్సయ్య | కే.శ్రీనివాస్ | డి.శ్రీనివాస్ |
| నెల్లిమర్ల | బి.అప్పలనాయుడు | నాగమాధవి (జెఎస్‌పి) | రమేష్‌కుమార్ |
| విజయనగరం | కే.వీరభద్రస్వామి | ఎ.విజయలక్ష్మి | ఎస్.సతీష్‌కుమార్ |
| ఎస్ కోట | కె.శ్రీనివాసరావు | కె లలిత కుమారి | గెదెల తిరుపతి |
| | | విశాఖపట్నంజిల్లా | |
| భీమిలి | ముత్తంశెట్టిశ్రీనివాసరావు | గంటా శ్రీనివాసరావు | ఎవి ధర్మరాజు |
| విశాఖ ఈస్ట్ | ఎంవివిసత్యనారాయణ | వి.రామకృష్ణబాబు | గుత్తుల శ్రీనివాసరావు |
| విశాఖ సౌత్ | వి.గణేష్‌కుమార్ | వంశీకృష్ణ (జెఎస్‌పి) | వి.సంతోష్ |
| విశాఖ నార్త్ | కేకే రాజు | విష్ణుకుమార్‌రాజు(జెఎస్‌పి) | ఎల్.రామారావు |
| విశాఖ వెస్ట్ | ఆదారి ఆనంద్ | పీజీవిఆర్ నాయుడు | అత్తిలి విమల (సిపిఐ) |
| గాజువాక | గుడివాడ అమర్నాథ్ | పి.శ్రీనివాసరావు | ఎం.జగ్గునాయుడు(సిపిఎం) |
| చోడవరం | కరణం ధర్మశ్రీ | కేఎస్ఎన్ఎస్ రాజు | జగత్ శ్రీనివాస్ |
| మాడుగుల | అనురాధ | బి. సత్యనారాయణమూర్తి | బిబిఎస్ శ్రీనివాసరావు |
| అరకు | మత్స్యలింగం | పొంగిరాజారావు (బిజెపి) | శెట్టి గంగాధరస్వామి |
| పాడేరు | ఎం.విశ్వేశ్వరరావు | గిడ్డి ఈశ్వరి | ఎస్.బుల్లిబాబు |
| అనకాపల్లి | ఎం.భరత్‌కుమార్ | కె.రామకృష్ణ(జెఎస్‌పి) | ఇ.గంగాధరరావు |
| పెందుర్తి | ఎ.అదీప్ రాజు | పంచకర్ల రమేష్ | పి.భగత్ |
| యలమంచిలి | యు.రమణమూర్తిరాజు | విజయ్‌కుమార్(జెఎస్‌పి) | నరసింగరావు |
| పాయకరావుపేట | కే.జోగులు | వి.అనిత | బోని తాతారావు |
| నర్సీపట్నం | పి.ఉమాశంకర్‌గణేష్ | సిహెచ్ అయ్యన్నపాత్రుడు | ఆర్.శ్రీరామమూర్తి |
| | ?" <?"p | fi˙J >» x | |
| తుని | దాడిశెట్టి రాజా | యనమల దివ్య | జి.శ్రీనివాసరావు |
| ప్రత్తిపాడు | వరుపుల సుబ్బారావు | వరుపుల రత్నప్రభ | ఎన్‌వివి సత్యనారాయణ |
| పిఠాపురం | వంగా గీత | పవన్ కల్యాణ్ (జనసేన) | ఎం.సత్యానందరావు |
| కాకినాడ రూరల్ | కురసాల కన్నబాబు | పంతం నానాజీ (జెఎస్‌పి) | పిల్లి సత్యలక్ష్మి |
| పెద్దాపురం | దువులూరి దొరబాబు | నిమ్మకాయల చినరాజప్ప | టి.దొరబాబు |
| అనపర్తి | పత్తిసూర్యనారాయణరెడ్డి | ఎన్.రామకృష్ణారెడ్డి(బిజెపి) | శ్రీనివాసరావు |
| కాకినాడ సిటీ | ద్వారంపూడిచంద్రశేఖర్‌రెడ్డి | వి.వెంకటేశ్వరరావు | నూకరాజు |
| రామచంద్రపురం | పిల్లి సూర్యప్రకాశ్ | వాసంశెట్టి సుభాష్ | కోట శ్రీనివాసరావు |
| ముమ్మిడివరం | పి.వెంకటసతీష్ కుమార్ | దాట్ల సుబ్బరాజు | పి.ధర్మారావు |
| అమలాపురం | పినిపె విశ్వరూప్ | ఎ. ఆనందరావు | ఎ.సుభాషిణి |
| రాజోలు | గొల్లపల్లి సూర్యారావు | దేవ వరప్రసాద్(జెఎస్‌పి) | ఎన్.ప్రసన్నకుమార్ |
| పి గన్నవరం | వి.వేణుగోపాల్ | సత్యనారాయణ(జెఎస్‌పి) | కొండేటి చిట్టిబాబు |
| కొత్తపేట | చిర్ల జగ్గారెడ్డి | బండారు సత్యానందరావు | రైతు ఈశ్వరరావు |
| మండపేట | తోట త్రిమూర్తులు | వి.జోగేశ్వరరావు | కే.ప్రభాకర్‌రావు |
| రాజానగరం | జక్కంపూడి రాజా | బి.బలరామకృష్ణ(జెఎస్‌పి) | ఎం.వెంకటశ్రీనివాస్ |
| రాజమండ్రి సిటీ | మార్గాని భరత్ | ఆదిరెడ్డి వాసు | బోడా వెంకట్ |
| రాజమండ్రి రూరల్ | సిహెచ్ వేణుగోపాల కృష్ణ | గోరంట్ల బుచ్చయ్యచౌదరి | బి.మురళీధర్ |
| రంపచోడవరం | ఎన్.ధనలక్ష్మి | మిరియాల శిరీష | లోతా రామారావు(సిపిఎం) |
| | | పశ్చిమగోదావరి జిల్లా | |
| కొవ్వూరు | తలారి వెంకట్రావు | ముప్పిడి వెంకటేశ్వరరావు | అరుణకుమార్ |
| నిడదవోలు | జి.శ్రీనివాసనాయుడు | కందుల దుర్గేష్(జెఎస్‌పి) | పెద్దిరెడ్డి సుబ్బారావు |
| ఆచంట | సిహెచ్.శ్రీరంగనాథరాజు | పితానిసత్యనారాయణ | ఎన్‌వి సత్యనారాయణ |
| పాలకొల్లు | జి.శ్రీహరి గోపాలరావు | నిమ్మల రామానాయుడు | కే అర్జునరావు |
| నరసాపురం | ఎం.ప్రసాదరావు | బొమ్మిడినాయకర్(జెఎస్‌పి) | కె.ఉదయ భాస్కర్ |
| భీమవరం | గ్రంధి శ్రీనివాస్ | పి.ఆంజనేయులు(జెఎస్‌పి) | అంకం సీతారాము |
| ఉండి | నరసింహరాజు | రఘురామ కృష్ణంరాజు | గోపాలకృష్ణమ్ |
| తణుకు | కారుమూరి నాగేశ్వరరావు | ఎ.రాధాకృష్ణ | కదిలి రామారావు |
| తాడేపల్లిగూడెం | కొట్టు సత్యనారాయణ | బి. శ్రీనివాస్(జెఎస్‌పి) | ఎం.శేఖర్ |
| ఉంగుటూరు | పుప్పాల శ్రీనివాసరావు | పి.ధర్మరాజు (జెఎస్‌పి) | పి.హరికుమారరాజు |
| దెందులూరు | అబ్బయ్యచౌదరి | చింతమనేని ప్రభాకర్ | ఆలపాటి నరసింహమూర్తి |
| ఏలూరు | ఆళ్ల కృష్ణ శ్రీనివాస్ | బి.రాధాకృష్ణ | బి.వెంకటేశ్వరరావు |
| గోపాలపురం | తానేటి వనిత | మద్దిపాటి వెంకటరాజు | ఎస్.మార్లిన్ లూథర్ |
| పోలవరం | రాజ్యలక్ష్మి | చిర్రి బాలరాజు(జెఎస్‌పి) | దువ్వెల సృజన |
| చింతలపూడి | కంభం విజయరాజు | ఎస్ రోషన్‌కుమార్ | విఆర్ ఎలీజా |
| | | కృష్ణాజిల్లా | |
| తిరువూరు | ఎన్.స్వామిదాస్ | కే శ్రీనివాసరావు | తాంతియా కుమార్ |
| నూజివీడు | ఎంవివి అప్పారావు | కొలను పార్థసారథి | మరిదు కృష్ణ |
| గన్నవరం | వల్లభనేని వంశీమోహన్ | యార్లగడ్డ వెంకట్రావు | కే.వెంకటేశ్వరరావు సిపిఎం |
| గుడివాడ | కొడాలి వెంకటేశ్వరరావు | వెనిగండ్ల రాము | వడ్డాది గోవిందరావు |
| కైకలూరు | దూలం నాగేశ్వరరావు | కామినేని శ్రీనివాస్(బిజెపి) | బొడ్డు నోబెల్ |
| పెడన | ఉప్పాల రాము | కాగిత కృష్ణప్రసాద్ | శొంఠి నాగరాజు |
| మచిలీపట్నం | పేర్ని కృష్ణకుమార్ | కొల్లు రవీంద్ర | అబ్దుల్ మతీన్ |
| అవనిగడ్డ | సింహాద్రి రమేష్‌బాబు | ఎం.బుద్ధప్రసాద్(జెఎస్‌పి) | ఎ.శ్రీరామమూర్తి |
| పామర్రు | కె.అనిల్‌కుమార్ | వర్ల కుమార్‌రాజా | డివై దాస్ |
| పెనుమలూరు | జోగి రమేష్ | బోడె ప్రసాద్ | ఎ.సుబ్రహ్మణ్యం |
| విజయవాడ వెస్ట్ | షేక్ ఆసీఫ్ | సుజనా చౌదరి | జి.కోటేశ్వరరావు |
| విజయవాడ సెంట్రల్ | వెల్లంపల్లి శ్రీనివాస్ | బోండా ఉమ | సిహెచ్ బాబూరావు |
| విజయవాడ ఈస్ట్ | దేవినేని అవినాశ్ | గద్దె రామ్మోహన్‌రావు | పి.నాంచారయ్య |
| మైలవరం | తిరుపతిరావు | వసంత కృష్ణప్రసాద్ | బొర్రా కిరణ్ |
| నందిగామ | ఎం.జగన్మోహన్‌రావు | తంగిరాల సౌమ్య | మందా వజ్రయ్య |
| జగ్గయ్యపేట | సామినేని ఉదయభాను | శ్రీరామ్ రాజగోపాల్ | కర్నాటి అప్పారావు |
| | | గుంటూరు జిల్లా | |
| మంగళగిరి | మురుగుడు లావణ్య | నారా లోకేష్ | జొన్నా శివశంకర్ (సిపిఎం) |
| పొన్నూరు | అంబటి మురళీకృష్ణ | ధూలిపాళ్ల నరేంద్ర | జక్కా రవీంద్రనాథ్ |
| వేమూరు | వి.అశోక్‌బాబు | నక్కా ఆనంద బాబు | బి.సుబ్బారావు |
| రేపల్లె | ఈపూరు గణేష్ | అనగాని సత్యప్రసాద్ | ఎం.శ్రీనివాసరావు |
| తెనాలి | అన్నాబత్తుని శివకుమార్ | ఎన్.మనోహర్(జెఎస్‌పి) | చందు సాంభశివుడు |
| బాపట్ల | కోన రఘుపతి | వి.నరేంద్ర వర్మ | గంటా అంజిబాబు |
| ప్రత్తిపాడు | బి.కిరణ్‌కుమార్ | బి.రామాంజనేయులు | కే.వినయ్‌కుమార్ |
| గుంటూరు వెస్ట్ | విడుదల రజని | పి.మాధవి | ఆర్ జాన్‌బాబు |
| గుంటూరు ఈస్ట్ | నూర్ ఫాతిమా | మహ్మద్ నజీర్ | షేక్ మస్తాన్ వలీ |
| చిలకలూరిపేట | మనోహర్‌నాయుడు | ప్రత్తిపాటి పుల్లారావు | ఎం.రాధాకృష్ణ |
| నరసరావుపేట | గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి | పి.అరవిందబాబు | షేక్ మహబూబ్‌బాష |
| సత్తెనపల్లి | అంబటి రాంబాబు | కన్నా లక్ష్మినారాయణ | చుక్కా చంద్రపాల్ |
| వినుకొండ | బి.బ్రహ్మనాయుడు | జీవీ ఆంజనేయులు | చెన్నా శ్రీనివాసరావు |
| గురజాల | కాసు మహేష్‌రెడ్డి | శ్రీనివాసరావు | టి.యలమందారెడ్డి |
| మాచర్ల | పిన్నెల్లి రామకృష్ణారెడ్డి | జూలకంటిబ్రహ్మానందరెడ్డి | వై.రామచంద్రారెడ్డి |
| తాడికొండ | మేకతోటి సుచరిత | తెనాలి శ్రావణ్‌కుమార్ | మంచాల సుశీల్ రాజా |
| | | ప్రకాశం జిల్లా | |
| యర్రగొండపాలెం | తాటిపర్తి చంద్రశేఖర్ | జి.ఎరిక్షన్‌బాబు | బూదాల అజిత్‌రావు |
| దర్శి | బి.శివప్రసాద్‌రెడ్డి | గొట్టిపాటి లక్ష్మి | పి.కొండారెడ్డి |
| పర్చూరు | యడం బాలాజీ | ఏలూరు సాంబశివరావు | శివశ్రీ లక్ష్మిజ్యోతి |
| అద్దంకి | పి.చిన్నహనిమిరెడ్డి | గొట్టిపాటి రవికుమార్ | ఎ.కిశోర్‌బాబు |
| చీరాల | కరణం వెంకటేశ్ | ఎంఎం కొండయ్య | ఆమంచి కృష్ణప్రసాద్ |
| సంతనూతలపాడు | మేరుగ నాగార్జున | బిఎన్ విజయకుమార్ | పి.విజేశ్‌రాజ్ |
| ఒంగోలు | బాలినేని శ్రీనివాసరెడ్డి | దామచర్ల జనార్ధన్ | టి.నాగలక్ష్మి |
| కందుకూరు | బి.మధుసూదన్‌యాదవ్ | ఇంటూరి నాగేశ్వరరావు | సయ్యద్ గౌస్ మొహిద్దీన్ |
| కొండపి | ఆదిమూలపు సురేష్ | డి.శ్రీబాలవీరాంజనేయస్వామి | పసుమర్తి సుధాకర్ |
| మార్కాపురం | అన్నా రాంబాబు | కందుల నారాయణరెడ్డి | సయ్యద్ జావేద్ అన్వర్ |
| గిద్దలూరు | కుందురు నాగార్జునరెడ్డి | ఎం.అశోక్‌రెడ్డి | పి.పెద్ద రంగస్వామి |
| కలిగిరి | బినారాయణయాదవ్ | ముక్కు ఉగ్రనరసింహారెడ్డి | డి.సుబ్బారెడ్డి |
| | | నెల్లూరు జిల్లా | |
| కావలి | రామిరెడ్డి ప్రతాప్‌రెడ్డి | కావ్య కృష్ణారెడ్డి | పి కల్యాణ్ |
| ఆత్మకూరు | మేకపాటి విక్రమ్‌రెడ్డి | ఆనం రామనారాయణరెడ్డి | చెరువు శ్రీధర్‌రెడ్డి |
| కోవూరు | నల్లపరెడ్డిప్రసన్నకుమార్‌రెడ్డి | వేమిరెడ్డిప్రశాంతిరెడ్డి | ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి |
| నెల్లూరు సిటీ | మహ్మద్ ఖలీల్ అహ్మద్ | పొంగూరు నారాయణ | మూలం రమేష్ (సిపిఎం) |
| నెల్లూరు రూరల్ | ఆదాల ప్రభాకర్‌రెడ్డి | కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి | షేక్ ఫయాజ్ |
| సర్వేపల్లి | కాకాని గోవర్ధన్‌రెడ్డి | సోమిరెడ్డిచంద్రమోహన్‌రెడ్డి | పివి శ్రీకాంత్‌రెడ్డి |
| గూడూరు | మేరుగ మురళీధర్ | పాశం సునీల్‌కుమార్ | యు రామ కృష్ణారావు |
| సూళ్లూరుపేట | కలివేటి సంజీవయ్య | నెలవల విజయశ్రీ | సిహెచ్ శివ |
| వెంకటగిరి | ఎన్. రాంకుమార్‌రెడ్డి | కురుగొండ్ల రామకృష్ణ | పి.శ్రీనివాసులు |
| ఉదయగిరి | మేకపాటి రాజగోపాల్‌రెడ్డి | కాకర్ల సురేష్‌సోము | అనిల్‌కుమార్‌రెడ్డి |
| | | కడప జిల్లా | |
| బద్వేల్ | దాసరి సుధ | బొజ్జ రోశన్న (బిజెపి) | ఎన్.విజయజ్యోతి |
| రాజంపేట | ఎ.ఆమర్‌నాథ్‌రెడ్డి | బాలసుబ్రహ్మణ్యం | బి.విశ్వనాథనాయక్ |
| కడప | అంజద్ బాషా | రెడ్డపగారి మాధవీరెడ్డి | టికె అఫ్జల్ అలీఖాన్ |
| కోడూరు | కే.శ్రీనివాసులు | ఆరవ శ్రీధర్ | గోశాల దేవి |
| రాయచోటి | గండికోట శ్రీకాంత్‌రెడ్డి | ఎం.రాంప్రసాద్‌రెడ్డి | షేక్ అల్లాభక్ష్ |
| పులివెందుల | వైఎస్ జగన్మోహన్‌రెడ్డి | బిటెక్ రవి | ఎం.ధృవకుమార్‌రెడ్డి |
| కమలాపురం | పి.రవీంద్రనాథ్‌రెడ్డి | పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి | జి.చంద్ర |
| జమ్మలమడుగు | ఎం.సుధీర్‌రెడ్డి | ఆదినారాయణరెడ్డి(బిజెపి) | పి.బ్రహ్మానందరెడ్డి |
| ప్రొద్దుటూరు | రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి | ఎన్.వరదరాజులురెడ్డి | షేక్ అహ్మద్ నజీర్ |
| మైదుకూరు | శెట్టిపల్లి రఘురామిరెడ్డి | పుట్టా సుధాకర్‌యాదవ్ | జి.శ్రీరాములు |
| | | కర్నూలు జిల్లా | |
| ఆళ్లగడ్డ | గంగుల బిజేంద్రరెడ్డి | భూమా అఖిలప్రియ | బి.హుస్సేన్ |
| శ్రీశైలం | శిల్పా చక్రపాణిరెడ్డి | బుడ్డా రాజశేఖర్‌రెడ్డి | ఇస్మాయిల్ |
| నందికొట్కూరు | దారా సుధీర్ | గిత్తా జయసూర్య | టి ఆర్థర్ |
| కర్నూలు | ఎ.మహ్మద్ ఇంతియాజ్ | టిజి భరత్ | షేక్ జిలానీ బాషా |
| పాణ్యం | కె.రాంభూపాల్‌రెడ్డి | గౌరు చరితారెడ్డి | గౌస్ దేశాయ్ (సిపిఎం) |
| నంద్యాల | శిల్పా రవిచంద్రారెడ్డి | ఎన్ఎండి ఫరూఖ్ | షేక్ జిలానీ బాషా |
| బనగానపల్లి | కాటసాని రామిరెడ్డి | బీసీ జనార్ధన్‌రెడ్డి | జి.పుల్లయ్య |
| డోన్ | బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి | కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి | జి.మద్దిలేటి |
| పత్తికొండ | కంగాటి శ్రీదేవి | కేఈ శ్యాంబాబు | పి.రామచంద్రయ్య (సిపిఐ) |
| కొడుమూరు | ఆదిమూలపు సతీష్ | బొగ్గుల దస్తగిరి | పి.మురళీకృష్ణ |
| ఎమ్మిగనూరు | బుట్టా రేణుక | బి.జయనాగేశ్వరరెడ్డి | ఎం.ఖాశీం వలీ |
| మంత్రాలయం | ఎల్లారెడ్డిగారి నాగిరెడ్డి | రాఘవేంద్ర | మురళీకృష్ణంరాజు |
| ఆదోని | వై.సాయిప్రసాద్‌రెడ్డి | డాక్టర్ పార్థసారథి(బిజెపి) | గొల్ల రమేష్ |
| అలూరు | బి.విరూపాక్షి | వీరభద్రగౌడ్ | నవీన్‌కిశోర్ |
| | | అనంతపురం జిల్లా | |
| రాయదుర్గం | మెట్టు గోవిందరెడ్డి | కాలువ శ్రీనివాసులు | ఎంబి చిన్న అప్పయ్య |
| ఉరవకొండ | ఎల్లారెడ్డిగారి విశేశ్వర్‌రెడ్డి | పయ్యావుల కేశవ్ | వై.మధుసూదన్‌రెడ్డి |
| గుంతకల్లు | వై.వెంకట్రామిరెడ్డి | గుమ్మలూరు జయరాం | కావలి ప్రభాకర్ |
| తాడిపత్రి | కేతిరెడ్డి పెద్దారెడ్డి | జేసీ అశ్మిత్‌రెడ్డి | గుజ్జల నాగిరెడ్డి |
| శింగనమల | వీరాంజనేయులు | బండారు శ్రావణిశ్రీ | సాకే శైలజానాథ్ |
| అనంతపురం అర్బన్ | అనంత వెంకట్రామిరెడ్డి | దగ్గుపాటివెంకటేశ్వరప్రసాద్ | సి.జాఫర్ (సిపిఐ) |
| కళ్యాణదుర్గం | తలారి రంగయ్య | ఎ.సురేంద్రబాబు | పి.రామ్‌భూపాల్‌రెడ్డి |
| రాప్తాడు | తోపుదర్తి ప్రకాశ్‌రెడ్డి | పరిటాల సునీత | ఎ.ఆంధ్రా శంకరయ్య |
| మడకశిర | ఈర లక్కప్ప | ఎంఎస్ రాజు | కే.సుధాకర్ |
| హిందూపురం | టి నారాయణదీపిక | నందమూరి బాలకృష్ణ | ఇనయతుల్లా |
| పెనుగొండ | కేవీ ఉషశ్రీ చరణ్ | సంజీవరెడ్డిగారి కవిత | పి.నరసింహప్ప |
| పుట్టపర్తి | డి.శ్రీధర్‌రెడ్డి | పల్లె సింధూరరెడ్డి | టి.మధుసూదన్‌రెడ్డి |
| ధర్మవరం | కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి | కే.సత్యకుమార్ | ఆర్.అశ్వత్థనారాయణ |
| కదిరి | బిఎస్ మఖ్బూల్‌అహ్మద్ | కందికుంటవెంకటప్రసాద్ | కేఎస్ షానవాజ్ |
| | | చిత్తూరు జిల్లా | |
| తంబళ్లపల్లి | పెద్దిరెడ్డిద్వారకానాథ్‌రెడ్డి | డి.జయచంద్రారెడ్డి | ఎంఎస్ చంద్రశేఖర్‌రెడ్డి |
| పీలేరు | చింతల రామచంద్రారెడ్డి | నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి | బి.సోమశేఖర్‌రెడ్డి |
| మదనపల్లి | నిసార్ అహ్మద్ | షాజహాన్ బాషా | పవన్‌కుమార్‌రెడ్డి |
| పుంగనూరు | పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి | చల్లా రామచంద్రారెడ్డి | జి.మురళీమోహన్ యాదవ్ |
| చంద్రగిరి | చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి | పులివర్తి నాని | కనుపర్తి శ్రీనివాసులు |
| తిరుపతి | భూమన అభినయ్‌రెడ్డి | ఆరణి శ్రీనివాసులు | పి.మురళీ |
| శ్రీకాళహస్తి | బి.మధుసూధన్‌రెడ్డి | బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి | పి.రాకేశ్ నాయుడు |
| సత్యవీడు | మాకతోటి రాజేష్ | కోనేటి ఆదిమూలం | బి.బాబు |
| నగిరి | ఆర్‌కె రోజా | గాలి భానుప్రకాశ్ | పోచారెడ్డి రాకేశ్‌రెడ్డి |
| జిడి నెల్లూరు | కే.కృపాలక్ష్మి | పిఎం థామస్ | రమేష్‌బాబు |
| చిత్తూరు | ఎంవి విజయానదరెడ్డి | గురజాల జగన్‌మోహన్ | జి.తికారాం |
| పూతలపట్టు | ఎం.సునీల్‌కుమార్ | కే.మురళీమోహన్ | ఎంఎస్ బాబు |
| పలమనేరు | ఎస్ వెంకటేశ్ గౌడ | ఎన్ అమన్నాథ్‌రెడ్డి | బి.శివశంకర్ |
| కుప్పం | కేఆర్‌జే భరత్ | నారాచంద్రబాబునాయుడు | ఆవుల గోవిందరాజులు |

| పార్లమెంటు నియోజకవర్గం | వైసీపీ | తెలుగుదేశం కూటమి | కాంగ్రెస్ |
|---|---|---|---|
| అరకు | చెట్టి తనూజా రాణి | కొత్తపల్లి గీత | పి.అప్పలనర్స |
| విజయనగరం | బి.చంద్రశేఖర్ | కలిశెట్టిఅప్పలనాయుడు | బొబ్బిలి శ్రీను |
| విశాఖపట్నం | బొత్స ఝాన్సీ | ఎం శ్రీభరత్ | పి.సత్యనారాయణరెడ్డి |
| అనకాపల్లి | బి.ముత్యాలనాయుడు | సిఎం రమేష్ | వేగి వెంకటేశ్ |
| కాకినాడ | సిహెచ్ సునీల్ | టి.ఉదయ్ శ్రీనివాస్ | ఎంఎం పల్లంరాజు |
| అమలాపురం | రాపాక వరప్రసాద్ | గంటి హరీష్ | జంగా గౌతమ్ |
| రాజమండ్రి | గూడూరు శ్రీనివాసులు | దగ్గుబాటి పురందేశ్వరి | గిడుగు రుద్రరాజు |
| నరసాపురం | గూడూరి ఉమాబాల | బిహెచ్ శ్రీనివాస్ | కె బ్రహ్మానందరావు |
| ఏలూరు | కే.సునీల్ కుమార్ | పుట్టా గోపాల్ యాదవ్ | కావూరి లావణ్య |
| మచిలీపట్నం | సింహాద్రిచంద్రశేఖర్‌రావు | వల్లభనేని బాలశౌరి | నల్లూరి భార్గవ |
| గుంటూరు | కిలారి రోశయ్య | పెమ్మసాని చంద్రశేఖర్ | జంగాల అజయ్‌కమార్ |
| నరసరావుపేట | పి.అనిల్‌కుమార్ | లావు కృష్ణదేవరాయలు | జి.అలగ్జాండర్ |
| బాపట్ల | నందిగం సురేష్ | టి.కృష్ణప్రసాద్ | జెడీ శీలం |
| ఒంగోలు | చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి | ఎంశ్రీనివాసులురెడ్డి | ఈదా సుధాకర్ |
| నంద్యాల | పోచా బ్రహ్మానందరెడ్డి | బైరెడ్డి శబరి | లక్ష్మీ నరసింహా యాదవ్ |
| కర్నూలు | బివై రామయ్య | బి.నాగరాజు | రాంపులయ్య యాదవ్ |
| అనంతపురం | ఎం.శంకర నారాయణ | అంబికా లక్ష్మినారాయణ | వి.మల్లికార్జున |
| హిందూపురం | జె.శాంత | బికే పార్థసారథి | సమద్ షాహిన్ |
| కడప | వైఎస్ అవినాష్‌రెడ్డి | సిహెచ్ భూపేష్‌రెడ్డి | వైఎస్ షర్మిలారెడ్డి |
| నెల్లూరు | విజయసాయిరెడ్డి | వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి | కొప్పుల రాజు |
| తిరుపతి | మద్దిల గురుమూర్తి | వి.వరప్రసాదరావు | చింతా మోహన్ |
| రాజంపేట | పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి | నల్లారికిరణ్‌కుమార్‌రెడ్డి | షేక్ బషీద్ |
| చిత్తూరు | ఎన్.రెడ్డప్ప | దగ్గుమళ్ల ప్రసాద్ | ఎం జగపతి |
| విజయవాడ | కేశినేని శ్రీనివాస్(నాని) | కేశినేని శివనాద్(చిన్ని) | వల్లూరి భార్గవ్ |

## మెదక్ పార్లమెంట్‌లో త్రిముఖ పోటీ

(ప్రభాతవార్త /సంగారెడ్డి బ్యూరో)

తెలంగాణ రాష్ట్రంలోనే మెదక్ పార్లమెంట్ స్థానానికి ఓ ప్రత్యేకమైన స్థానం ఉంది. మెదక్, సంగారెడ్డి, పటాన్‌చెరు, నర్సాపూర్, సిద్ధిపేట, గజ్వేల్, దుబ్బాక ఏడు అసెంబ్లీ సెగ్మెంట్‌లతో కలిసిన ఈ స్థానానికి పార్లమెంట్ ఎన్నికల్లోనే ప్రత్యేక స్థానం ఉంది. గతంలో దేశంలోనే కాంగ్రెస్ గడ్డు పరిస్థితి ఎదుర్కొంటున్న సమయంలో ఇందిరా గాంధీని పార్లమెంట్‌కు పంపి ప్రధానిని చేసిన ఘనత ఈ ప్రాంత ప్రజలకే దక్కుతుంది. అదేవిధంగా తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న సమయంలోనూ 2004 నుంచి తెలంగాణ రాష్ట్ర సమితి వరుస విజయాలను సొంతం చేసుకుంటూ గులాబీ కంచుకోటగా మారింది. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా గులాబీ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పటికీ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్‌తో పాటు ట్రబుల్ షూటర్‌గా ఉన్న హరీష్‌రావులు సొంత గడ్డ అయిన ఈ స్థానం పైనే బీఆర్ఎస్ ఎక్కువ ఆశలు పెట్టుకుంది. అదేవిధంగా రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నూతన ఉత్సాహంతో ఉన్న కాంగ్రెస్ పార్టీ తమ సత్తా చాటాలనే ప్రయత్నం చేస్తుంది. ఇక దేశ వ్యాప్తంగా ఉన్న మోడీ మేనియా పైనే కమలం పార్టీ అభ్యర్థి ఆశలు పెట్టుకున్నారు. మెదక్ పార్లమెంట్ సెగ్మెంట్‌పై 1952లో మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం మొదటి సారిగా ఏర్పాటైంది. అప్పటి నుండి ఇప్పటి వరకు పలు ధపాలుగా 16 సార్లు మెదక్ పార్లమెంట్‌కు ఎన్నికలు జరిగాయి. మెదక్ పార్లమెంట్ మొదటి ఎంపీగా పీపుల్స్ డెమోక్రటిక్ ఫ్రంట్ పార్టీ నుండి జయసూర్య ఎన్నిక కాగా, 1957, 1962లలో కాంగ్రెస్ పార్టీ నుండి హనుమంతరావు, 1967లో అదే పార్టీ నుండి లక్ష్మీబాయి, 1971, 1977లలో తెలంగాణ ప్రజా సమితి పార్టీ నుంచి మల్లికార్జున్‌గౌడ్, 1980లో కాంగ్రెస్ నుంచి ఇందిరా గాంధీ, 1984లో టీడీపీ నుంచి మాణిక్‌రెడ్డి, 1989-96 వరకు వరుసగా నాలుగు సార్లు కాంగ్రెస్ పార్టీ నుంచి బాగారెడ్డి, 1999లో బీజేపీ నుండి ఆలె నరేంద్ర, 2004లో బీఆర్ఎస్ నుంచి ఆలె నరేంద్ర, 2009లో బీఆర్ఎస్ నుంచి విజయశాంతి, 2014-19వరకు కేసీఆర్, కొత్త ప్రభాకర్‌రెడ్డిలు ఎన్నికయ్యారు. 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో దాదాపు 12 లక్షల మంది ఓటర్లు ఉండగా బీఆర్ఎస్ అభ్యర్థి కొత్తప్రభాకర్‌రెడ్డికి 5,96,048, కాంగ్రెస్‌అభ్యర్థి గాలిఅనిల్‌కు 2,79,621 బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావుకు 2,01,567 ఓట్లు వచ్చాయి. ప్రస్తుతం జరుగుతున్న 2024 పార్లమెంట్ ఎన్నికల్లో ఏడు సెగ్మెంట్ల పరిధిలో 18లక్షలకు పైగా ఓటర్లు ఉన్నారు.

-బీఆర్ఎస్ కంచుకోట బద్ధలయ్యేనా
-కాంగ్రెస్ ఇందిరమ్మ చరిత్ర తిరగరాసేనా
-మోడీ మేనియా పైనే కమలం ఆశలు



### బీఆర్ఎస్ కంచుకోట బద్ధలయ్యేనా..

2004 నుంచి 2019 వరకు మెదక్ పార్లమెంట్ స్థానంపై గులాబీ జెండాను ఎగురవేస్తూ వరుస విజయాలతో మెదక్ స్థానం గులాబీ కంచుకోటగా మారింది. బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి, ట్రబుల్ షూటర్ హరీష్‌రావుల సొంత గడ్డ కావడంతో పార్టీ ఆవిర్భావం నుంచే ఇక్కడ గులాబీ పార్టీ తమ సత్తా చాటుతూ వస్తుంది.



### కాంగ్రెస్ ఇందిరమ్మ చరిత్ర తిరగరాసేనా..

మెదక్ పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ పార్టీలో ఓ ప్రత్యేకమైన స్థానం ఉంది. ఇక్కడి నుంచి గెలుపొందిన ఇందిరా గాంధీ ప్రధాని కావడంతో పాటు బాగారెడ్డి వరుస విజయాలతో మెదక్ పార్లమెంట్‌పై కాంగ్రెస్ పార్టీ తిరుగులేని పార్టీగా నిలిచింది. కానీ తెలంగాణ రాష్ట్ర ఉద్యమం ఉవ్వెత్తున ఎగిపడుతున్న సమయంలో పార్టీ పుట్టిన నేల కావడంతో కాంగ్రెస్ తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకోలేపోయింది. 1999 నుంచి ఇప్పటి వరకు 24 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ ఒక్క పర్యాయం కూడా గెలుపొందలేదు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనుహ్యాంగా పుంజుకొని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంతో నాయకులు, కార్యకర్తల్లో నూతన ఉత్సాహం వెల్లువెత్తింది. అంతేకాకుండా బీసీ ముదిరాజ్ వ్యక్తి అయిన నీలం మధుకు టికెట్ కేటాయించి బీసీలకు సముచిత స్థానం కల్పించామంటూ కాంగ్రెస్ ప్రచారం చేసుకుంటుంది. బీసీలు, ముదిరాజ్‌ల హక్కుల కోసం తన గళం వినిపిస్తూ రాష్ట్రంలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని కల్పించుకున్న నీలం మధు ముదిరాజ్‌కు టికెట్ కేటాయించడంతో కాంగ్రెస్ శ్రేణులు మరింత ఉత్సాహంతో ఉన్నారు.



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాలుగు నెల్లోనే ప్రజలకు ఇచ్చిన ఐదు గ్యారెంటీలను అమలు చేశామని, గతంలో కాంగ్రెస్ గడ్డు పరిస్థితుల్లో ఉన్నప్పుడు ఇందిరమ్మను ప్రధానిని చేసిన మెదక్ ప్రజలు ఈసారి కాంగ్రెస్ పార్టీని ఆదరించి రాహుల్‌ను ప్రధానిని చేస్తుందని, 24 ఏళ్ల చరిత్రను కాంగ్రెస్ పార్టీ తిరగరాస్తుందన్న ధీమాను వ్యక్తం చేస్తున్నారు.


### మోడీ మేనియా పైనే కమలం ఆశలు..

రెండు పర్యాయాలు దేశ ప్రధానిగా మోడీ చేస్తున్న అభివృద్ధితో పాటు దశాబ్ధాల నాటి కల అయిన అయోధ్య రామ మందిర నిర్మాణం పూర్తి చేయడంతో దేశ వ్యాప్తంగా మోడీ మేనియా పెరిగిపోయింది. అంతేకాకుండా ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ బీజేపీ మరింతగా పుంజుకుంది. మెదక్ పార్లమెంట్‌పై 1999లో ఆలె నరేంద్ర బీజేపీ నుంచి ఒక సారి మాత్రమే గెలుపొందారు. ప్రస్తుత అభ్యర్థి రఘునందన్‌రావు గత ఎన్నికల్లోనూ పార్టీ చేసినప్పటికీ మూడవ స్థానానికి పరిమితమయ్యారు. కానీ ప్రస్తుతం ప్రచారంలో ఉన్న మోడీ మేనియాతో గట్టెక్కుతామన్న ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

emtpy file:Layout 1 1/1/02 6:17 AM Page 1



# ఆనంద్ దేవరకొండ 'గం..గం. గణేశా'



బేబి..వంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ ప్రేక్షకుల ముందు కొస్తున్న సినిమా 'గం..గం.గణేశా'. ఈసినిమాను హైలైఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై కేదార్ సెలగంశెట్టి వంశీ కారుమంచి నిర్మిస్తున్నారు. ఉదయ్‌శెట్టి ఈచిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఆనంద్ దేవరకొండ తన కెరీర్‌లో చేస్తున్న తొలి యాక్షన్ మూవీ కావటం విశేషం. తాజాగా ఈసినిమా రిలీజ్‌డేట్‌ను ప్రకటించారు. మే 31న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసందర్భంగా పోస్టర్‌ను విడుదలచేశారు. హీరో ఆనంద్ దేవరకొండ లుక్ ఆకట్టుకుంది. సరికొత్త కంటెంట్‌తో ఈ సమ్మర్‌లో అన్ని వర్గాల ప్రేక్షకులను ఈచిత్రం ఎంటర్‌టైన్ చేయనుందని మేకర్స్ తెలిపారు.

**కామెడీ కింగ్ అల్లరి నరేష్ తాజా చినరతం 'ఆ ఒక్కటీ అడక్కు'. మల్లి అంకం దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈసినిమాను చిలక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలక నిర్మిస్తున్నారు. ఇందులో ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటిస్తోంది.. అల్లరి నరేష్ చాలా గ్యాప్ తర్వాత చేస్తున్న కామెడీ ఎంటర్‌టైనర్ కావటంతో ఈసినిమాపై ఆసక్తి పెరిగింది. మే 3న ఈచిత్రం విడుదల కానున్న నేపథ్యంలో దర్శకుడు మల్లి అంకం మీడియాతో మాట్లాడారు.**



## అందరికీ కనెక్ట్ అయ్యే కథ

**'ఆ ఒక్కటీ అడక్కు' క్లాసిక్ టైటిల్ కదా.. ఈసినిమాకు పెట్టాలన్నపుడు బరువుగా అన్పించలేదా?**

ఈ టైటిల్ ఈకథకు యాప్ట్ ..ఈ టైటిల్ పెట్టాలనే ఆలోచన కూడ నరేష్‌గారిదే. కేవలం టైటిల్ వరకే తీసుకున్నాం. ఈ కథకు, ఆ సినిమాకు సంబంధం లేదు. పెళ్లి చుట్టూ ఎలాంటి ఎమోషన్స్ ఉంటాయి? కొందరు ఆ ఎమోషన్స్‌ను ఎలా క్యాష్ చేసుకుంటారు? చాలా వినోదాత్మకంగా చూపిస్తూనే ఎమోషనల్ కనెక్ట్ అయ్యేలా ప్రజెంట్ చేశాం. ఇందులో ఉండే కంటెంట్ అందరూ కనెక్ట్ అయ్యేలా ఉంటుంది. ఇది అందరినీ అలరించే ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మూవీ.

**ఇందులో సందేశం ఏమైనా ఉందా?**

పెళ్లి ఎపుడు? అని అడగటం కన్నా మీ దగ్గర ఏదైనా మంచి సంబంధం ఉంటే చూసి పెట్టండనే ఆలోచనతో సినిమా ఉంటుంది.

**కామెడీ సినిమాల్లో నరేష్‌కు ఇది రీఎంట్రీ కదా. ఆయన్ని ఎలా ఒప్పించారు?**

నరేష్‌గారిని అమ్మిరాజు గారి ద్వారా కలిశాను. అప్పటికే ఆయన నాలుగు సినిమాలతో బిజీగా ఉన్నారు. కామెడీ కథ, అనేసరికి మొదట అంత ఉత్సాహం చూపించలేదు. అయితే నేను కథ చెప్పటం మొదలుపెట్టాను. ఫస్ట్ హాఫ్ విని షేక్ హ్యాండ్ ఇచ్చి ఈ కథ మనం చేసేద్దాం అన్నారు. చిలక ప్రొడక్షన్ రాజీవ్ గారు చాలా సపోర్ట్‌చేశారు. ఈ కథకు కావాల్సిన బడ్జెట్‌ను సమకూర్చారు. వారితో నాకు ముందే అనుబంధం ఉంది. చోటా టీమ్స్‌కి సంబంధించిన కొన్ని పనులు నేనే చేసేవాడిని. వారికి ఎప్పటి నుంచో సినిమా చేయాలని ఉంది.

# దాదా సాహెబ్ ఫాల్కే ఫిలిం ఫెస్టివల్‌కు 'మా ఊరి పొలిమేర 2' ఎంపిక



టాలీవుడ్‌లో సక్సెస్‌ఫుల్ ఫిలిం సిరీస్‌గా ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది 'మా ఊరి పొలిమేర'. ఈ సిరీస్‌లో వచ్చిన రెండు సినిమాలు సూపర్‌హిట్ అయ్యాయి. కాగా గత ఏడాది నవంబర్‌లో ప్రేక్షకులముందుకు వచ్చిన మా ఊరి పొలిమేర2 సస్పెన్స్ థ్రిల్లర్ కథతో ఆకట్టుకుంది.. ఈసినిమాను నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ వంశీ నందిపాటి డిస్ట్రిబ్యూట్ చేశారు. ఇపుడీ చిత్రం అరుదైన గౌరవం దక్కించుకుంది. ప్రతిష్టాత్మక దాదా సాహెబ్ ఫాల్కే ఫిలింఫెస్టివల్ 2024లో మా ఊరి పొలిమేర 2 అధికారికంగా ఎంపికైంది.. ఢిల్లీలో ఈవెంట్ జరగనుంది. ఈచిత్రాన్ని గౌరు గణబాబు సమర్పణలో శ్రీ కృష్ణక్రియేషన్స్ బ్యానర్‌పై గౌరీ కృష్ణ నిర్మించారు. డాక్టర్ అనిల్ విశ్వనాథ్ దర్శకత్వం వహించారు. సత్యం రాజేష్, బాలాదిత్య, కామాక్షి భాస్కర్ల, గెటప్ శీను, రవి వర్మ, రాకేందు మౌళి , చిత్రం శ్రీను, సాహిత్య నటించారు..



## పెళ్లి ప్రస్తావన!

అందాల భామ కీర్తి సురేష్.. ఇపుడు ఆమె చేతిలోఉన్న ప్రాజెక్టులు పూర్తిచేసిన తర్వాత పెళ్లిచేసుకుంటుందనే ప్రచారం జరుగుతోంది. తాజాగా ఆమె కెరీర్ పీక్స్‌లో ఉంది. వరుసగా సినిమాలు చేస్తూ వస్తోంది. అందునా తమిళంలోచాలా బిజీగా ఉంది.. ఈనేపథ్యంలో బాలీవుడ్‌లోనూ లాంచ్ అవుతోంది.. బేబి జాన్ అనే సినిమాలో నటిస్తోంది. అంతేకాకుండా ఓ వెబ్‌సిరీస్‌లో కూడా నటిస్తోంది. కెరీర్ విషయం పక్కనపెడితే గ్లామర్ విషయంలో ఎలాంటి కండిషన్స్ పెట్టుకోకుండా పనిచేస్తోందని తెలుస్తోంది.. కాగా ఈ తరుణంలోనే ఆమె పెళ్లి విషయం ప్రస్తావనకు రావటం విశేషం. అయితే ఇందులో నిజమెంతో తెలియాల్సి ఉంది..

## ఈ కాన్సెప్ట్‌తో ఇప్పటివరకూ ఏ సినిమా రాలేదు...

యంగ్ టాలెంటెడ్ సుహాస్ హీరోగా రూపొందిన యూనిక్ సస్పెన్స్ థ్రిల్లర్ 'ప్రసన్న వదనం'. స్టార్ డైరెక్టర్ సుకుమార్ వద్ద అసోసియేట్‌గా పనిచేసిన అర్జున్ వై.కె దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని జెఎస్ మణికంఠ, టిఆర్ ప్రసాద్‌రెడ్డి నిర్మిస్తున్నారు. పాయల్ రాధాకృష్ణ, రాశిసింగ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. మే3న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈనేపథ్యంలో నిర్మాత జెఎస్ మణికంఠ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.. కలర్‌ఫొటో, ఫ్యామిలీ డ్రామా చిత్రాలకు సహ నిర్మాతగా పనిచేశాను. ఓ స్నేహితుడి ద్వారా ప్రసన్న వదనం కథ నా దగ్గరకు వచ్చింది. ఈచిత్ర దర్శకుడు అర్జున్, సుకుమార్ గారి వద్ద పనిచేశారు. అర్జున్ చెప్పిన కథ నాకు చాలా నచ్చింది. సుహాస్‌కి విన్పిస్తే ఆయనకు కూడ నచ్చింది. అలా ప్రాజెక్టు మొదలైంది. ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇచ్చేలా సినిమా చేశాం.



నిర్మాణంలోఅన్ని జాగ్రత్తలు తీసుకున్నాం. బిజినెస్ పరంగా లాభాల్లో ఉన్నాం. మైత్రీ, హోంబలే లాంటి పెద్ద సంస్థలు ఈసినిమాను విడుదల చేయటం ఆనందంగా ఉంది. అర్జున్ చెప్పిన కథ చాలా ఎక్స యిటింగ్‌గా అన్పించింది.. సుహాస్‌కి యూనిక్ కాన్సెప్ట్. కథలు భలే నప్పుతాయి.. ఈసినిమా ఫేస్ బ్లైండ్‌నెస్ కాన్సెప్ట్‌తో వస్తుంది. ఇలాంటి కాన్సెప్ట్ ఇండియన్ సినిమాలో ఇప్పటివరకూ రాలేదు. ఇది అన్నివర్గాల ప్రేక్షకులను అలరించేలా ఉంటుంది.చివరి వరకు సర్‌ప్రైజ్ అయ్యే కంటెంట్ ఉంటుంది.తమిళం నుంచి ఓ పెద్ద ఆఫర్ వచ్చింది. డబ్బింగ్ చేయాలా? రీమేక్ చేయాలా? అనేది చర్చిస్తున్నాం. అర్జున్ అద్భుతమైన వర్క్‌చేశాడు. కథను చాలా పకడ్బందీగా రాశారు.. దాని కోసం చాలా కసరత్తులు చేశాడు.

# 'బ్రమ్మాచారి' రిలీజ్ డేట్ విశేషాలు



అద్వితీయ ఎంటర్‌టైనర్స్ బ్యానర్‌పై రాంభూపాల్‌రెడ్డి నిర్మాతగా ఎన్నో చిన్నచిత్రాలకు పనిచేసిన నర్సింగ్ దర్శకుడిగా పరిచయం అవుతూ, తెరకెక్కిస్తున్న చిత్రం బ్రమ్మాచారి.. తెలంగాణ యాసలో వస్తున్న పర్ఫెక్ట్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈసినిమా రూపొందింది. యూట్యూబ్‌లో షార్ట్ ఫిల్మ్స్ చేసే మల్లేశం హీరోగా నటించిన ఈచిత్రం మే10న థియేటర్లలో విడుదల కానుంది.. ఈసందర్భంగా యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్‌నునిర్వహించారు.. ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగిన కార్యక్రమంలో దర్శకుల సంఘం అధ్యక్షుడు వీరశంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొనాననరు. కార్యక్రమంలో తుమ్మలపల్లి రామసత్యనారాయణ, తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణగౌడ్, సీనియర్ డైరెక్టర్ చంద్ర మహేష్ తదితరులు పాల్గొన్నారు. వీరశంకర్ మాట్లాడుతూ, ఈచిత్రం ట్రైలర్‌లో మంచి టైమింగ్ ఉందన్నారు.

# 'తిండిబోతు దెయ్యం' ప్రారంభం



నూతన చిత్ర నిర్మాణ సంస్థ శ్రీ శౌర్య క్రియేషన్స్ తన ప్రొడక్షన్ నెం.1గా 'తిండిబోతు దెయ్యం' అనే చిత్రాన్ని పూజా కార్యక్రమాలో ప్రారంభించింది.. నరసింహ దోదాసు, మోనికా సమ త్తార్, తస్నీరు వాసవి హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈచిత్రాన్ని తన స్వీయ దర్శకత్వంలో నరసింహ బోదాసు తెరకెక్కిస్తున్నారు. ఈచిత్రానికి సంబంధించి మంగళవారం ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగిన ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ దర్శకుడు నంది అవార్డు గ్రహీత రేలంగి నరసింహారావు క్లాప్ ఇవ్వగా, నిర్మాత శిరీష నరసింహ బోదాసు కెమెరా స్విచ్చాన్ చేశార. రేలంగి నరసింహారావు మాట్లాడుతూ,కామెడీ అనేది ఎవర్‌గ్రీన్ అంశమే అన్నారు. చలనచిత్ర పరిశ్రమలో కామెడీకి తిరుగులేదనాననరు. ఈచిత్రం ఘన విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. నిర్మాత, దర్శకుడు, హీరో నరసింహ బోదాసు మాట్లాడుతూ, మంచి చిత్రాలను ఇండస్ట్రీకి అందించాలని తమ సంస్థను ప్రారంభించినట్టు తెలిపారు..

# ఇంట్లో ఈగల బెడదా?



వేసవికాలం ఇంట్లో ఈగల బెడద మొదలవుతుంది. డైనింగ్ టేబుల్, వంటగట్టు మీద, గచ్చుపైనా, పెంపుడు జంతువుల చుట్టూ వాలి ఇబ్బంది పెడుతుంటాయి. దీనినుంచి బయట పడాలంటే ఈ కింది చిట్కాలను పాటించేయండి.

రెండు నిమ్మ చెక్కలను లీటరు వేడినీటిలో వేసి మరిగించాలి. ఆపై దానికి కొన్ని చుక్కల రోజ్‌మెరీ నూనెను కలిపి ఒక స్ప్రేబాటిల్లో పోసుకోవాలి. ఈగలు ఉన్నచోట చల్లితే సరి సమస్య పోవడమే కాదు పరిమళాలూ వెదజల్లుతాయి.

- కప్పు నీటికి, రెండుకప్పుల వెనిగర్, అరకప్పు నిమ్మరసం కలిపి ఇంట్లోనే ఈగల మందునూ తయారు చేసుకోవచ్చు.
- వచ్చేవి వేసవి సెలవులు. చిన్నపిల్లలు ఉంటే ఆహారపదార్థాలు కింద పడకుండా తినరు. సోఫా, కార్పెట్లు ఇలా ఎక్కడబడితే అక్కడ పడేస్తారు. వీటిని శుభ్రం చేయడమూ కష్టమే. ఇలాంటప్పుడు వంటసోడాను వీటిపై చల్లి మందపాటి బ్రష్‌తో రుద్ది, కొద్దిసేపయ్యాక దులిపేయాలి. దీంతో కంటికి కనిపించని ఈగల గుడ్లు కూడా తొలగిపోతాయి. *

# అటుకులతో జంతికలు

కావాల్సినవి : బియ్యప్పిండి, అటుకులు-కప్పు చొప్పున, కారం-టీస్పూన్, నువ్వులు-రెండు టీస్పూన్లు, వాము-టీస్పూన్, పసుపు-చిటికెడు, ఉప్పు-తగినంత.


తయారీ : అటుకుల్లో నీళ్ల పోసి కాసేపు నానబెట్టి నీటిని వంచేయాలి. తర్వాత వీటిని మెత్తని పేస్టులా చేయాలి. గిన్నెలో బియ్యప్పిండి, అటుకుల పేస్టు, మిగతా పదార్థాలన్నీ వేయాలి. కొద్దిగా నీళ్ల పోస్తూ ఈ మిశ్రమాన్ని ముద్దలా కలపాలి. జంతికల గొట్టంలో కాస్త నూనె రాసి, పిండి మిశ్రమాన్ని పెట్టాలి. కడాయిలో నూనె పోసి వేడి చేసి జంతికలు వేయాలి. వీటిని మధ్యస్థంగా ఉండే మంట మీద రెండు వైపులా వేయించి తీయాలి. కొన్ని జంతికలను సన్నగా, మరికొన్నింటిని కాస్త లావుగానూ వేసుకోవచ్చు. *



# బఫే ల్యాడర్

కొన్నిసార్లు బంధు మిత్రులను పిలిచి విందు ఇస్తుంటాం. అలాంటప్పుడు. కూర, చారు, పచ్చడి, రసం.. ఇలా ఒక్కో పాత్రనూ విడివిడిగా తెచ్చే బదులు.. అన్నీ ఒక స్టాండ్‌లో ఉన్నాయనుకోండి. వీలుగా ఉంటుంది కదూ! ఈ ఆలోచనతో రూపొందించే 'బఫే ల్యాడర్'. ఇందులో అన్నం, కూరలే కాదండోయ్. పండ్లు, స్వీట్లు, డ్రైఫ్రూట్స్ ఇలా వేటినైనా అమర్చవచ్చు. అదివ్వు, ఇదివ్వు.. అంటూ ఎవరూ, ఎవర్నీ అడగాల్సిన అవసరం లేకుండా.. ఈ స్టాండ్‌లో ఉంచామంటే ఎంచక్కా అందరూ కలిసి ఆనందంగా ఆరగించవచ్చు.

# అంధ పరంపర



ఒకసారి కంచి పరమాచార్య అనుకరణ గురించి మాట్లాడుతూ మీకో కథ చెబుతాను. సంపూర్ణ చంద్రగ్రహణ సమయంలో ఒక సాధువు నదీస్నానం చేసేందుకు వచ్చాడు. జనం ఎక్కువగా ఉన్నందున నా చేతిలోని రాగి కమండలం ఒడ్డున ఉంచితే ఎవరైనా పట్టుకుపోవచ్చు. పోనీ చేతిలోనే ఉంచుకుని నీళ్లలోకి దిగితే ప్రవాహ వేగానికి కొట్టుకుపోవచ్చు అనుకుని, జనరద్దీ లేని చోటుకు వెళ్లి.. ఇసుక తవ్వి, కమండలాన్ని గోతిలో ఉంచాడు. గురుతగా కోసం ఇసుకను లింగాకృతిలో కుప్పగా అమర్చి. ఇక పదిలం అనుకునానడు తిరిగి ఇవతికి వచ్చి స్నానం చేశాడు. సాధువు ఇసుకతో లింగాకృతి చేయం గమనించిన ఓ వ్యక్తి గ్రహణం రోజున సాధువు, సైకత లింగాన్ని చేశారంటే అదెంతో పుణ్యప్రదం అన్నమాట అనుకున్నాడు. అతడు కూడా మరో ఇసుక లింగం చేసి వెళ్లాడు. అది చూసి అంధ పరంపరగా ఇంకొకరు. మరొకరు సైకత లింగాలను చేశారు. స్నానం ముగించి వచ్చిన సాధువుకు అసంఖ్యాకంగా ఇసుక లింగాలు కనిపించి ఆశ్చర్యపోయాడు. లోకులు చాలా స్నానం ముగించి వచ్చిన సాధువుకు అసంఖ్యా కంగా ఇసుక లింగాలు కనిపించి ఆశ్యర్చపోయాడు. లోకులు చాలా సంద ర్భాల్లో ఎదుటివారు ఎందుకు చేశారనే విచక్షణ లేకుండా అనాలోచితంగా అనుకరి స్తుంటారు. మన ఎవరు? ఈ లోకానికి ఎందుకొచ్చాం? ఏం చేయాలి? జీవిత పరమార్థం ఏమిటి అనే విషయాల పట్ల ద్యాస ఉండాలి. అంతే గానీ ఆచారం, విశ్వాసం పేరుతో అనాలోచితంగా దేన్నీ అనుకరించ కూడదు. ఏది ముక్తం, ఏది అయుక్తం అనే విచక్షణతో చేయాలి అంటూ వివరించారు. *

# అమ్మాయిలు చేయలేని పని లేదు ..

## చెలి

ఎసి గదుల్లో కొలువులు, బ్రాండెడ్ దుస్తులూ, డిజిటల్ గ్యాడ్జెట్లూ, వారాంతాల్లో విహారయాత్రలు.. ఇదే మా స్టైల్ అంటోంది ఈ తరం. కానీ, హైదరాబాద్‌కి చెందిన బండి గాయత్రి..మాత్రం బిందాస్‌గా గడిపే ఉద్యోగాన్ని కాదనుకుని.. మగవాళ్లు సైతం కష్టంగా భావించే భూగర్భ గనిలో కొలువుని ఎంచుకుంది. 114 ఏళ్ల టాటా స్టీల్ చరిత్రలో ఈ అవకాశాన్ని దక్కించుకున్న మొదటి మహిళగా గుర్తింపు పొందింది.

ఏ పని చేసినా నాదైన ప్రత్యేకత ఉండాలనుకోవడం చిన్నప్పటి నుంచీ అలవాటు. అందుకే సంప్రదాయ చదువునీ, కొలువుల్నీ వద్దనుకున్నా నాన్న కెప్టెన్ బండి వేణు సైన్యంలో పనిచేసి పదవీ విరమణ తీసుకున్నారు. అమ్మ తారక జెపి మోర్గాన్ అండ్ ఛేజ్‌లో వైస్ ప్రెసిడెంట్. అక్క ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ రంగంలో స్థిరపడింది. ఫిజిక్స్, మ్యాథ్స్‌పై ఉన్న ఇష్టంతో నేను డేటా సైన్స్‌లో నైపుణ్యం సాధించా. పలు హ్యాక్‌థాన్‌లలో బహుమతులెన్నో అందుకున్నా. ఈ రంగంలో పలు ఉద్యోగావకాశాలు వచ్చాయి. కానీ, నా లక్ష్యం ఇది కాదు.

**కాలు విరిగినా పరీక్ష రాసి...** చిన్నప్పటి నుంచీ ఏది పాడైనా మరమ్మతులు చేసేదాన్ని. అది చూసి అమ్మ.. నువ్వు పెద్దయ్యాక మెకానికల్ ఇంజినీర్‌వి అవుతావు అనేది. కానీ, అందరి అంచనాలకూ దూరంగా నేను మైనింగ్ ఇంజనీరింగ్‌లో కెరియర్‌ని వెతుక్కున్నా. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో ప్లస్ టూ వరకు చదివా. దాంతో పాటు క్రీడలూ, సాంస్కృతిక విభాగాల్లోనూ నన్ను నేను నిరూపించుకోవాలని తపన పడేదాన్ని. లాన్‌టెన్నిస్‌తో పాటు కర్ణాటక సంగీతంలోనూ పట్టు సాధించా. పన్నెండు తరవాత ఉన్నత చదువులకోసం పోటీపరీక్షలకు సన్నద్ధమయ్యే సమయంలో అనారోగ్యం వెంటాడింది. దాంతో ఇంట్లోనే ఉండి సొంతంగా ప్రిపేరయ్యా. తీరా జెఇఇ పరీక్ష రాసే సమయానికి కాలు విరిగింది. అయినా సరే, బాధని పంటిబిగువున భరిస్తూ పరీక్షకు హాజరవ్వాలని నిర్ణయించుకున్నా. నా కష్టం వృథాపోలేదు. మంచి ర్యాంకు సాధించి వారనాసిలోని ఐఐటి బిహెచ్‌యులో మైనింగ్ ఇంజినీరింగ్ చేరా. అక్కడా అమ్మాయిల సంఖ్య తక్కువే. తరచూ అక్కడి అధ్యాపకులు మీరీ చదువుతో భవిష్యత్తులో విదేశాలకు వెళ్లి జాబ్‌లు చేస్తారని అనేవారు. కానీ, నేనందుకు విరుద్ధమని చెప్పాలనుకునేదాన్ని. మాటలతో కంటే దాన్ని ఆచారణలో పెట్టి చూపించాలని నిర్ణయించుకున్నా. ఐఐటి ఐఎస్ఎమ్ ధన్‌బాద్ నుంచి ప్రతిష్టాత్మక చాణక్య టెక్స్ మిన్ ఫెలోషిప్ దక్కించుకున్నా. ఇది మైనింగ్‌లో హైపర్ స్పెక్టల్ ఇమేజెస్‌పై పరిశోధన చేసే దిశగా నన్ను నడిపించింది.



**వింటారో లేదోనని భయపడ్డా...** ప్రతిష్టాత్మక విద్యా సంస్థల్లో చదివిన వారంతా ఎసి గదుల్లో ఉద్యోగం చేస్తుంటే నువ్వెందుకు మైనింగ్ ఇంజినీరింగ్‌లోకి అడుగు పెట్టావని చాలామంది అడుగుతూ ఉంటారు. కష్టానికి భయపడితే. ఎదగలేం. దేశ భవిష్యత్తునీ ఊహించలేం. అమ్మాయిలు అరుదుగా ఉన్న రంగాల్లో ఇదీ ఒకటని తెలిసి ముందడుగు వేశా. బిటెక్ అయ్యాక టాటా స్టీల్‌లో ఉద్యోగంలో చేరా. మొదట ఆరునెలలు నోవాముండీలోని ఓపెన్ కాస్ట్ మెటల్ మైన్స్‌లో పనిచేశా. తరవాత ఝరియాలోని అండంగ్రౌండ్ కోల్ మైన్సలో పనిచేసే అవకాశం లభించింది. అయితే, ఆడపిల్ల భూగర్భ గనిలో పనిచేయచడం కష్టమేమో అన్న మాటలు చెవిన పడినా నేను మాత్రం వెనక్కి తగ్గలేదు. గత 114 ఏళ్లలో ఒక్క మహిళా ఇంజినీరూ అక్కడ పనిచేయలేదనీ, నేనే మొదటి దాన్నీ సంస్థ ప్రకటించడం భలే సంతోషంగా అనిపించింది..

**అంత సులువేం కాదు ...** మైనింగ్ ఉద్యోగం అంత సులువేం కాదు. భూగర్భగనిలో 500 మీటర్ల లోతులో పనిచేయాలి. చిమ్మ చీకటి. ఏ పై కప్పు ఎప్పుడు కూలుతుందో తెలియదు. పైగా ఝరియా మైన్స్‌లో గ్యాస్ ఆవరించి ఉండటం వల్ల లోనికి డిజిటల్ పరికరాలు కానీ, ఫోన్లూ, వాచ్‌లు వంటివేవీ తీసుకెళ్లడానికి లేదు. ఇక్కడ అత్యధిక ఉష్ణోగ్రతలతోపాటు 90-100 శాతం హ్యుమిడిటీ ఉంటుంది. ఇలాంటి చోట రోజంతా నడుసూనతనే విధులు నిర్వర్తించాలి. కొన్నిసార్లు బరువుల్నీ మోయాలి. దేనకీ వెనుకాడని తత్వమే నన్ను ధైర్యంగా ముందడుగు వేసేలా చేసింది. అయినా కొత్తల్లో ఆస్తమా, గాయాలు.. మరెన్నో అనారోగ్యాలు ఇబ్బంది పెట్టాయి. వీటన్నింటినీ గుర్తించి శారీరకంగానూ దృఢత్వాన్ని పెంచుకుంటూ, అన్ని సమస్యలూ సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్తున్నా. ఆరంభంలో 300 మందిలో ఒకరిగా పనిచేయడం మొదలుపెట్టిన నేను.. ఇప్పుడు 1000 మంది పనిచేస్తోన్న కీలక విభాగంలో కొన్ని బాధ్యతలు తీసుకున్నా ముఖ్యంగా గనిలోని వస్తువుల రవాణా, నట్రాక్స్ లైన్, షాఫ్ట్ డ్రెస్సింగ్ వంటివాటిని చూసే కొద్ది మందిలో నేనొకదాన్ని. నా స్నేహితుల్లా నేను ఎసి గదుల్లో పనిచేయకపోయినా.. సామాజిక మాధ్యమాల్లో గడిపేయలేకపోయినా సంతృప్తిగా పనిచేయ గలుగుతున్నా. అమ్మాయిలు చేయలేని పనులంటూ ప్రత్యేకంగా ఏమీ ఉండవు. ఇష్టంగా చేసే పని ఏదైనా కష్టమనిపించదు. ఇందుకు నేనే ఉదాహరణ. *

# ఎండకి స్క్రీన్ వేసేద్దాం !



చర్మ సంరక్షణ కోసం ఏవేవో క్రీములు వాడుతుంటాం. ఏ కాలమైనా సన్‌స్క్రీన్ రాయమంటే మాత్రం అబ్బా.. మావల్లకాదు అనేస్తారు చాలామంది. అసలే ఎండాకాలం. అది ముఖాన్ని మరింత జిడ్డు చేస్తుందని కొందరంటే.. పొరలుగా ఊడొస్తుంది, తెల్ల మచ్చల్లా కనిపిస్తుంది. అంటూ కారణాలు చెప్పేవారు మరికొందరు. కానీ చర్మ ఆరోగ్యానికి ఇది తప్పనిసరి అని తెలుసా? ముప్పైల్లోనే ముడతలు, గీతలు వగైరా ముఖంపైకి చేరి, అసలు వయసు కంటే పెద్ద కనిపిస్తున్నారా? ఎండ చలవే ఇదని తెలుసా? ముడతలు, వృద్ధాప్యఛాయలకు 90 శాతం కారణం ఎండేనట. పైగా వేసవిలో వేడే కాదు. అతినీలలోహిత కిరణాల తాకిడీ ఎక్కువే. ఇవి చర్మకణాలను దెబ్బతీస్తాయి. దానినన అరికట్టాలంటే సన్‌స్క్రీన్ రాయాల్సిందే !

- చర్మం ఆరోగ్యంగా నిగనిగలాడాలంటే ఎలాస్టిన్, కొల్లాజెన్ వంటి న్యూట్రియంట్లు తప్పనిసరి. ఎండ ప్రభావం వీటి విడుదలలో ఆటంకాలను కలుగజేస్తుంది. కొద్దిసేపు ఎండకి ఏమవుతుందిలే అనుకున్నా.. అది చేసే నష్టం ఇంతా అంతా కాదు. అదే సన్‌స్క్రీన్ లోషన్ వాడితే, అది రక్షణ పొరగా ఏర్పడి, ఈ హాని నుంచి కాపాడుతుంది.
- కాసేపు అలా బయటకు వెళ్లి వస్తే చాలు. ముఖం ఎర్రబడటం, దద్దుర్లు, మంట వగైరా పలకరిస్తాయి కదూ! వీటి నుంచీ సన్‌స్క్రీనే రక్షణ. ఇవేం అంత ప్రమాదం. కొద్దిసేపట్లో తిరిగి అంతా చక్కబడుతుందిగా అని తేలిగ్గా తీసుకోవద్దు. దీనివల్ల చర్మ క్యాన్సర్ ప్రమాదమూ ఉంది.
- నల్లబడొద్దనేగా రాసుకునేది! నా చర్మమెలాగూ నలుపే. ఇక అవసరమేముంటుంది అని వాదించేవారికీ లోటు లేదు. లేత వర్ణం చర్మం వారికి ఎక్కువ సమస్య అన్నది వాస్తవమే! కానీ డార్క్ స్కిన్ వారికీ యాక్నే, వృద్ధాప్యఛాయలతోపాటు క్యాన్సర్‌కీ దారితీయొచ్చు కాబట్టి, నిర్లక్ష్యం వద్దు. *

# శ్రీకాకుళం వార్త



## టెక్కలి నియోజకవర్గంలో వైసీపీ ఎన్నికల ప్రచారం

టెక్కలి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజక వర్గం, గొల్లపూరు, గొర్రిడిపల్లి, చిన్నపేట, కొంతనూరు, రాంపురం, ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ పార్లమెంట్ అభ్యర్థి పేరాడ తిలక్ పాల్గొన్నారు. టెక్కలి ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ భారీగా తరలి వస్తున్న గ్రామస్తులు, అశేష అదరాభిమానాలు చూపిస్తూ జనం తరలి రావడంతో ఎంపీ పేరాడ తిలక్ చాలా ఆనందంగా వుంది అంటూ నాకు, ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనుకి ఒక్క అవకాశం ఇవ్వండి, తప్పకుండా ప్రభుత్వం సహకారంతో మీకు అన్నివిధాలుగా అండగా ఉంటాను అన్నారు. అనంతరం దువ్వాడ శ్రీనివాస్ మాట్లాడుతూ నేను మీ వాడిని మీతో ఉంటాను టెక్కలి ఎమ్మెల్యేగా నన్ను గెలిపించండి, నా వంతు నేను మన టెక్కలి ప్రజల కోసం కష్టపడే వ్యక్తిని మీ అందరికీ తెలుసు, అలానే ప్రభుత్వ పథకాలు విషయంలో ప్రతీ ఒక్కరికీ అందేలా చూసుకుంటా నన్నారు. అలానే మూలపేట పోర్ట్‌లో కావలసిన ఉద్యోగాలు అన్ని కూడా మన టెక్కలి ఉన్న గ్రామస్తులకే వచ్చేలా చేస్తాను, దయచేసి మీ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుకు వేసి గెలిపించవలసిందిగా కోరుకుంటున్నానని మాట్లాడారు.







టెక్కలి నియోజకవర్గం కోటబొమ్మాళి మండలంలో పలువురు ప్రజాప్రతినిధులు, బూత్ కన్వీనర్‌లు, పలువురు నాయకులుతో ఏర్పాటు చేసిన ఎలక్షన్‌కు ముందస్తు సమీక్షా సమావేశంలో గౌరవ టెక్కలి నియోజకవర్గం పరిశీలకులు కాయల వెంకటరెడ్డి పాల్గొన్నారు. (టెక్కలి- ప్రభాతవార్త)

## ఈ వేసవిలో చింపిరి జుట్టు గురించి ఆందోళన చెందుతున్నారా?

### మృదువైన, పోషకయుక్తమైన జుట్టు కోసం డై హెయిర్ మాస్క్‌ని ప్రయత్నించండి

ఎన్టీఆర్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

వేసవి కాలంలో తేమ, కాలుష్యం తదితర హానికరమైన ప్రభావాల నుంచి మీ జుట్టును రక్షించే శిరోజ సంరక్షణ దినచర్యను క్రమం తప్పకుండా అనుసరించడం చాలా ముఖ్యం. ఈ కాలుష్య కారకాల కలయిక తరచూ నిస్తేజంగా, పొడిగా ఉండే చింపిరి జుట్టుకు దారి తీస్తుంది. కఠిన జలాల (హార్డ్ వాటర్)కు ఎక్కువగా గురి కావడం వల్ల నష్టం మరింత తీవ్రమవుతుంది. అది మీ జుట్టును నిస్తేజంగా, చిట్లిపోయేలా చేస్తుంది. చింపిరి నియంత్రించడానికి, మీ జుట్టుకు చక్కటి పోషణను అందించడానికి ఒక ప్రభావవంతమైన మార్గం ఒక సాధారణ హెయిర్ ఆయిల్ రొటీన్‌లో పాల్గొనడం, ఎంచుకోవడానికి అనేక హెయిర్ ఆయిల్ ఎంపికలు ఉన్నప్పటికీ మీ జుట్టుకు సరైన పదార్థాలతో ఒక దాన్ని ఎంచుకోవాలి. కలబంద చాలా సంవత్సరాలుగా వేసవిలో ఇష్టపడే వాటిలో ఒకటి.

## నూతన గ్రేడ్ టొయోటా రూమియన్‌ను పరిచయం చేసిన టొయోటా కిర్లోస్కర్ మోటార్

అరసవిల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) ఈ రోజు అధికారికంగా టొయోటా రూమియన్ యొక్క కొత్త గ్రేడ్ జీ - ఏ టీ ధరతో పాటు ఈసీఎస్‌ఎల్ బుకింగ్‌లను తిరిగి తెరిచినట్లు అధికారికంగా ప్రకటించింది. కొత్తగా విడుదల చేసిన జీఏటీ వేరియంట్ దాని సాటిలేని స్టైల్, సౌకర్యం, అద్భుతమైన ఇంధన సామర్థ్యం, ఆకర్షణీయమైన, ప్రీమియం బాహ్య డిజైన్‌తో రూమియన్ యొక్క మార్కెట్ ఆమోదాన్ని మరింత పెంచుతుందని భావిస్తున్నారు. టీకేఎం యొక్క తాజా ఆఫరింగ్‌ను అత్యంత ఆకర్షణీయమైన ఎక్స్‌షోరూం ధర రూ.13,00,000 డెలవరీలు మే 5 నుంచి ప్రారంభమవుతాయని భావిస్తున్నారు. వినియోగదారులు రూ.11,000ల బుకింగ్ రుసుంతో ఏదైనా అధీకృత డీలర్‌షిప్‌లలో లేదా ఆన్‌లైన్‌లో వాహనాన్ని బుక్ చేసుకోవచ్చు. టీకేయం వైస్ ప్రెసిడెంట్-సేల్స్ అండ్ స్ట్రాటజిక్ మార్కెటింగ్, శబరి మనోహర్ మాట్లాడుతూ టొయోటా రూమియన్ లైనప్‌కి కొత్త గ్రేడ్‌ను జోడించడానికి మేము సంతోషిస్తున్నామన్నారు. జీఏటి వేరి యంట్ బుకింగ్‌లు ఇప్పుడు తెరవబడ్డాయన్నారు. ఆగస్టు 23లో విడుదల చేసినప్పటి నుంచి టయోటా రూమియన్ కస్టమర్‌లలో ఉత్సాహాన్ని సృష్టించిందన్నారు. ఆరోగ్యవంతమైన బుకింగ్‌కు దారి తీసిందని అన్నారు.

## రెడీ టూ డ్రింక్ గ్లూకాన్ డి యాక్టివర్స్

### అందుబాటులోకి తెచ్చిన జైడస్ వెల్‌నెస్

గార, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

సైన్స్ ఆధారిత ఎఫ్‌ఎంసీజీ కంపెనీ జైడస్ వెల్‌నెస్, గ్లూకాన్ పైలట్ లాంచ్‌తో ఎలక్ట్రోలైట్ ఎనర్జీ రెడీ టు డ్రింక్ (ఆర్‌టిడి) పానీయాల విభాగంలో తన ఐకానిక్ బ్రాండ్ గ్లూకాన్ డి ఆక్టివేటర్లను విస్తరించనున్నట్లు ప్రకటించింది. వినియోగదారుల తీవ్రమైన వేగవంతమైన జీవనశైలి ప్రయాణాల వల్ల రెడీ టూ డ్రింక్ (ఆర్‌టిడి) పానీయాలకు డిమాండ్ పెరుగుతోంది. భారతదేశ ఎఫ్‌ఎంసీజీ సెక్టార్‌లో, ఆర్టీడీ ఎలక్ట్రోలైట్ పానీయాల పరిశ్రమ వేగంగా పెరుగుతోంది. ప్రస్తుతం దీని మార్కెట్ విలువ రూ.1200 కోట్ల వరకు ఉంటుందని అంచనా. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న విభాగాలలో ఇది ఒకటి. దక్షిణ భారతదేశం నుంచి అమ్మకాలు భారీగా ఉన్నాయి. దేశవ్యాప్త అమ్మకాలలో దాదాపు 50శాతం దక్షిణాది నుంచే ఉంది.


## వడదెబ్బతో వ్యక్తి మృతి

టెక్కలి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

టెక్కలి మండలం బన్నువాడ గ్రామానికి చెందిన పోలాకి రామారావు (70) అనే వృద్ధుడు మంగళవారం వడదెబ్బకు గురై మృతి చెందాడు. మంగళవారం గ్రామంలో పొలంకి వెళ్ళి సమయంలో ఒక్కసారిగా తీవ్ర అస్వస్థతకు గురై అపస్మారక స్థితికి చేరుకోవడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన టెక్కలి జిల్లా ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. దీంతో కుటుంబంలో విషాదం నెలకొంది.

## టీడీపీ నాయకులు కోడ్ ఉల్లంఘించారని ఎంపీడీఓకు ఫిర్యాదు

కోటబొమ్మాళి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఓట్లు కోసం కోటబొమ్మాళి మేజర్ పంచాయతీ పరిధిలో గల ఉప్పరపేట గ్రామానికి స్థానిక టీడీపీ నాయకులు కృష్ణస్వామి మంచినీటి ట్యాంకరు ద్వారా ఎన్నికల కోడ్ ఉల్లంఘించి నీరు అందిస్తున్నారని స్థానిక సర్పంచ్ కాళ్ల సంజీవరావు స్థానిక ఎంపీడీఓ ఎ.పద్మజకు ఫిర్యాదు చేశారు. గడచిన ఐదు సంవత్సరాల్లో ఎప్పుడు ఆ గ్రామం వైపు కన్నెత్తి చూడని టీడీపీ నాయకులు ప్రస్తుతం ఎన్నికలు తరుణంలో ఆ గ్రామ ప్రజలు మంచినీరు ట్యాంకు ద్వారా నీరు అందించి ఓట్లు పొందాలని చూస్తున్నారని ఆయనతోపాటు పలువురు గ్రామస్తులు ఫిర్యాదులో పేర్కొన్నారు.

## ఇంటర్మీడియట్ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

రామభద్రపురం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

మండలంలోని ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రవేశాలకు ఆదరణ లభించేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని బొబ్బిలి డివిజన్ ఉప విద్యాశాఖాధికారి మోహనరావు హైస్కూల్ హెచ్‌ఎంలను ఆదేశించారు. స్థానిక జడ్పీ పాఠశాల ఎంఈవో తిరుమల ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది నుంచి ఎంపిసి, సీఈసీ గ్రూపులతో ఇంటర్ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ప్రజల తలరాతలు మార్చే ఎన్నికలు

టెక్కలి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



రానున్న ఎన్నికలు ప్రజల తలరాతలు మార్చే ఎన్నికలని, ప్రతి ఒక్కరూ విజ్ఞులై రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన నాయకుడిని ఎన్నుకోవాలని టెక్కలి ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం నందిగాం మండలం మదనాపురం, తామరపల్లి, గొల్లూరు, దిమ్మిడిజోల, దీనబంధుపురం, నౌగాం తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుల కల్లబొల్లి మాటలు నమ్మవద్దని గత ఐదేళ్ల కాలంలో మీకు జగనన్న వల్ల ఏ మాత్రం లబ్ధి పొందినా మీరు మీ ఓటు ఫ్యాన్ గుర్తుపై వేసి టెక్కలి ఎమ్మెల్యేగా దువ్వాడ శ్రీనివాస్‌తో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వైసీపీ మేనిఫెస్టో పేద, బడుగు, బలహీన వర్గాల వారిని తమ కాళ్ల మీద తాము నిలబడే విధంగా రూపొందించారని కొనియాడారు. మేనిఫెస్టోలోని ప్రతి అంశం పేదల అభివృద్ధికి కేటాయించడం జగనన్నకే చెందిదని పొగడ్తలతో ముంచెత్తారు. గత ఐదేళ్లుగా అమలులో ఉన్న అన్ని సంక్షేమ పథకాలను కొనసాగించడంతో పాటు పెన్షన్ సొమ్మును 3000 నుంచి 3500, రైతు భరోసా సొమ్మును 13,500 నుంచి 16వేలుకు పెంచడం శుభపరిణామమని అన్నారు. ప్రతి ఒక్కరు సైనికుల్లా మారి జగనన్న సంక్షేమ పథకాలను మీ తోటి వారికి ప్రచారం చేసి ఓటింగ్‌శాతం పెంచాలని సూచించారు. మీరే సైనికులై జగనన్నకు అండగా నిలవాలని కోరారు. రానున్నది వైసీపీ ప్రభుత్వం అని పలు సర్వేలు స్పష్టం చేస్తున్న నేపథ్యంలో కూటమికి బీటలు పడ్డాయని దెప్పి పొడిచారు. సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజల చెవిలో మళ్లీ క్యాబేజీ పువ్వు పెట్టడానికి చంద్రబాబునాయుడు ప్రయత్నిస్తున్నారని నిప్పులు చెరిగారు. జగనన్న చేయలేని అభివృద్ధి పనులు దేశంలో ఇంకే ముఖ్యమంత్రికి సాధ్యం కాదని వివరించారు. ఈ ఎన్నికల్లో టీడీపీకి ఎదురీత తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పీఎసిఎస్ అధ్యక్షులు సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, వివిధ హోదాల్లో గల వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రాష్ట్ర భవిష్యత్తు టీడీపీతోనే సాధ్యం : కూన రవికుమార్

ఆముదాలవలస, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



రాష్ట్ర భవిష్యత్తు టీడీపీతోనే సాధ్యమని ఆముదాలవలస నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కూన రవికుమార్ అన్నారు. మండంలోని పొన్నంపేట, రామచంద్రాపురం, చవ్వాకులపేట, చిట్టివలస, గాజుల కొల్లివలస, పెద్ద జొన్నవలస, ఆర్‌ఆర్.కాలనీ, శ్రీహరిపురం, గోవిందపురం గ్రామాల్లో శంఖారావం కార్యక్రమంలో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా కూన రవికుమార్ మాట్లాడుతూ ప్రజలు ఎంతో నమ్మకంతో జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేస్తే, అధికారం చేపట్టిన తర్వాత ప్రజల నమ్మకాన్ని ఒమ్ము చేస్తూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని అన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి అరాచక పాలన పెరిగిపోయిందని, కనీసం ప్రజల ఆస్తులను కూడా రక్షణ లేకుండా పోయిందని దుయ్యబట్టారు. ప్రజల ఆస్తులను దోచుకునేందుకు టైటిలింగ్ యాక్ట్ తీసుకొచ్చారని మండిపడ్డారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు అధికారం చేపట్టిన వెంటనే సూపర్‌సిక్స్ పథకాలను పక్కా ప్రణాళికలతో అమలు చేస్తామని అన్నారు.



నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన వెంటనే 3000 పింఛను 4000 రూపాయలు అందించడం జరుగుతుందని ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో పరిశ్రమలు వస్తాయని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. ఉద్యోగం రాని యువతకు నిరుద్యోగ భృతి కల్పించిన ఘనత టీడీపీకే సాధ్యమని అన్నారు. రాష్ట్రాన్ని జగన్మోహన్‌రెడ్డి బారి నుంచి రక్షించుకోవల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే సంపద సృష్టించి ప్రజలకు పంచుతామన్నారు. వైసీపీ నాయకులు చేతకాని పాలనతో రాష్ట్రంలో తీవ్ర ఆర్థిక సంక్షోభం నెలకొందని అన్నారు. వైకాపా పాలన వస్తే ప్రజల ఆస్తులను కూడా తాకట్టు పెట్టి పరిపాలన సాగిస్తాడని అన్నారు. విజ్ఞులైన ఓటర్లు రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థి అయిన నన్ను సైకిల్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గత టీడీపీ హయాంలో నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం అందించానని, నీతివంతమైన పాలన అందించానని వివరించారు. ఇక్కడున్న ప్రజా ప్రతినిధి దాచుకోవడం దోచుకోవడం తప్ప నియోజకవర్గం అభివృద్ధికి ఏ మాత్రం పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పేడాడ రామ్మోహన్‌రావు, బిజెపి నాయకులు పేడాడ సూరపునాయుడు, మండల నాయకుడు తమ్మినేని చంద్రశేఖర్, నూకరాజు, సనపల ఢిల్లీశ్వరరావు, ఎండ అప్పలనాయుడు, తమ్మినేని అమర్నాథ్, నాని, గొండు రవి, అన్నెపు భాస్కరరావు, స్థానిక నాయకులు కోటేశ్వరరావు, గుజ్జల జగదీశ్వరి, లక్ష్మణ రావు, ఎడ్ల బాలకృష్ణ, మోకాళ్ల మల్లేశ్వరరావు, శ్రీనివాసరావు, లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు రేణుక కళ్యాణి

గరివిడి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త




శ్రీరాంనగర్ ఎస్‌డిఎస్ స్వయం ప్రతిపత్తి కళాశాలకు చెందిన రేణుక కళ్యాణి అనే విద్యార్థిని జాతీయస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైంది. మే 18 నుంచి తమిళనాడులో జరిగే జాతీయ ఇంటర్ విశ్వవిద్యాలయ పోటీల్లో ఆంధ్రా విశ్వ విద్యాలయం తరపున కల్యాణి పాల్గొనున్నారు. ఎస్‌డిఎస్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్‌లో ప్రథమ సంవత్సరం చదువుతున్న కల్యాణి 84 కిలోల విభాగంలో రేణుక కల్యాణి జాతీయ పోటీల్లో పాల్గొంటున్నారు. ఆంధ్రా యూనివర్సిటీ స్థాయిలో జరగిన పోటీల్లో కల్యాణి పసిడి పతకం సాధించి జాతీయ పోటీలకు అర్హత సాధించింది. కాగా తమ కళాశాల విద్యార్థిని జాతీయ వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికవడం పట్ల కళాశాల కార్యదర్శి బలిజిపల్లి రవి, ఫిజికల్ డైరెక్టర్ బి.శ్రీనివాసరావు, మినరల్ బెనిఫిషియేషన్ విభాగపు అధిపతి డాక్టర్ బాల భారతి తదితరులు హర్షం వ్యక్తం చేసి రేణుకను అభినందించారు.

## త్రాగునీటి సమస్య లేకుండా చూసుకోవాలి : ఎంపీపీ ఉమామల్లేశ్వరరావు

కోటబొమ్మాళి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



మండలంలో అన్ని గ్రామాల్లో మంచినీటి సమస్య లేకుండా చూసుకోవాలని స్థానిక మండల పరిషత్ అధ్యక్షుడు రోణంకి ఉమామల్లేశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల అభివృద్ధి అధికారి ఎచ్చెర్ల పద్మజ ఆధ్వర్యంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ కావ్యశ్రీకి తమ తమ గ్రామాల్లో మంచినీరు బోర్లు, బావులు మరమ్మతులు గూర్చి వివరించారు. ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి గ్రామానికి తాగునీటి సమస్య లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అవసరమైతే ఆయా గ్రామాలకు మంచినీటి ట్యాంకులు పెట్టి తాగునీరు అందించాలని ఏఈకి సూచించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు బొడ్డు అప్పన్న, నూక సత్యరాజు, సంపతిరావు హేమసుందరరాజు, మెట్ట ధనలక్ష్మి, సింహాచలం, పేడాడ జ్యోత ్న్న వెంకటరావు, బోనెల ఎల్లయ్య, దుక్క రోజా రామకృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

## ఓటమి భయంతోనే అచ్చెన్నాయుడు చేరికల డ్రామాలు ఆడుతున్నారు : మండల వైకాపా నాయకులు

కోటబొమ్మాళి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



టీడీపీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఎన్నికల్లో ఓడిపోతానని భయంతో ప్రతీరోజు వైకాపా నాయకులు టీడీపీలో కలుస్తున్నారని చేరికల డ్రామా ఆడుతున్నారని మండల వైకాపా నాయకులు రోణంకి ఉమామల్లేశ్వరరావు, నూక సత్యరాజు, కవిటి రామరాజు తదితరులు అన్నారు. మంగళవారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ప్రజలకు మభ్య పెట్టేందుకు వైకాపా నుంచి టీడీపీకి వస్తున్నారని రోజు ఫోటోలు పెడుతున్నారని, నిజానికి టీడీపీ వారికే పార్టీ కండువ వేసి ఫోటోలు తీసి పేపర్లో, సోషల్ మీడియాలో పెడుతున్నారని వారు ఆరోపించారు. ప్రతిసారి ఎన్నికల్లో అచ్చెన్నాయుడు రిగ్గింగ్ చేసి పోలింగ్ బూత్‌లపై ఈసారి ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు చేశామని, ఈ సారి రిగ్గింగ్ జరగదన్నారు. ముఖ్యంగా ఎన్నికల రోజు కింజరాపు హరివరప్రసాద్‌కు హౌస్ అరెస్ట్ చేయాలని సూచించారు. వాలంటీర్లు అంటే నచ్చని వాడు ఇప్పుడు నిమ్మాడ సచివాలయంలో పలువురు వలంటీర్లను భయపెట్టి తమ పార్టీలో చేర్చుకున్నారని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు రోణంకి ఉమామల్లేశ్వరరావు, నూక సత్యరాజు, బోయిన నాగేశ్వరరావు, బొడ్డు అప్పన్న, కవిటి రామరాజు, పేడాడ వెంకటరావు, మెట్ట సింహాచలం, బగాది దివాకర్, పూజారి సత్యం, కోతి చిన్నారావు, బోనెల ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శాశ్వత అన్నదానానికి రూ.11వేలు విరాళం

చీపురుపల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

మండల కేంద్రంలో గల శ్రీశ్రీశ్రీ బాపూజీ వృద్ధాశ్రమానికి మండలంలోని ఇటకర్లపల్లి గ్రామానికి చెందిన గొర్లె నారాయణమ్మ తన భర్త గొర్లె మణ వర్ధంతి సందర్భంగా వృద్ధాశ్రమానికి శాశ్వత అన్నదాన పథకం కోసం వృద్ధాశ్రమ నిర్వాహకులు కొల్ల లక్ష్మణరావుకి మంగళవారం నాడు 11 వేలు నగదుని విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపాధ్యాయులు మీసాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## శర్వాణి అంటే సర్వ కళల సమ్మిళితం


శ్రీకాకుళం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



శ్రీకాకుళం పట్టణంలో గల శర్వాణి విద్యాలయ వార్షికోత్సవ మహోత్సవం ఆదివారం సాయంత్రం స్థానిక బాపూజీ కళామందిర్‌లో శర్వాణి వ్యవస్థాపకులు అంధవరపు సూరిబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విఘ్నేశ్వరుని ప్రార్ధనతో ప్రారంభమైన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. రామాయణం బ్యాలెట్ అందరి మన్నలను పొందింది. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ పరబ్రహ్మణే నమః పర్యావరణ పరిరక్షణ నాటిక పలు ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కళా ప్రాంగణంలో హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులకు వార్షిక నివేదికను హెచ్‌ఎం డాక్టర్ కె.రేఖ వివరించారు. సంస్థ వ్యవస్థాపకులు అంధవరపు సూరిబాబు మాట్లాడుతూ శర్వాణిలో విద్యనభ్యసిస్తున్న ప్రతి విద్యార్థి ఉన్నత విద్యతో పాటు ఏదో కళలలో నిష్ణాతులు కావాలని సమాజ సేవలో తమ వంతు పాత్ర పోషించాలని దేశ ఔన్నత్యాన్ని, గౌరవాన్ని పెంపొందించాలని ఆకాంక్షించారు. ఇటీవల విడుదలైన 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో శతశాతం ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత, ప్రతి విద్యార్థి అత్యుత్తమ ఫలితాలు సాధించడం ఎంతో గర్వకారణంగా ఉందని, ఇంతటి విజయాన్ని అందించిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందిస్తూ విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు. సంస్థ కరస్పాండెంట్ ఎ.ఆంజనేయులు మాట్లాడుతూ విద్యతో పాటు ఉన్నత విలువలను సనాతన సంస్కృతిని ప్రతి విద్యార్థికి అందించాలనే ధ్యేయంతో సూరిబాబు లక్ష్యానికి అనుగుణంగా విహారయాత్రలు, ఫీల్డ్ ట్రిప్స్, మెరిట్ క్యాంపు, భగవద్గీత, యోగా, కరాటే, డ్యాన్స్, మ్యూజిక్ వంటి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అవి దాని ఫలితంగా ఎంతో మంది శర్వాణి పూర్వ విద్యార్థులు ఉన్నత స్థానాలలో బాధ్యతలు నిర్వహించడం ఎంతో గర్వకారణమని ఆనందాన్ని వ్యక్తపరిచారు. సంస్థ అకడమిక్ అడ్వయిజర్, విశ్రాంత జిల్లా విద్యాశాఖాధికారి బలివాడ మల్లేశ్వరరావు మాట్లాడుతూ శర్వాణి అంటే సర్వకళల సమ్మిళితం అని విద్యతో పాటు ఇటువంటి వినూత్న కార్యక్రమాల నిర్వహణ శర్వాణికే సాధ్యమని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం వివిధ పోటీ పరీక్షలలో వివిధ అంశాలలో ప్రతిభ కనబర్చిన శర్వాణి విద్యార్థులందరికీ బహుమతులు అందజేశారు. ఈ కార్యామంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, పెద్దలు పాల్గొన్నారు.

## జగనన్న గెలుపుతో భావితరాలకు భవిష్యత్

చీపురుపల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



ఈ నెల 13న జరగనున్న అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో జగన్మోహన్‌రెడ్డి గెలుపుతోనే భావితరాల భవిష్యత్ ఆధారపడి ఉంటుందని వైఎస్సార్‌సిపి ఉత్తరాంధ్ర రీజనల్ డిప్యూటీ కోఆర్డినేటర్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. అదేవిధంగా మంత్రి బొత్స సత్యనారాయణ తనయుడు బొత్స సందీప్ చీపురుపల్లి మండలంలోని నిమ్మలవలస, దేవరపొదిలాం, బేవరపేట, కర్లాం గ్రామాలలో పర్యటించి ఉపాధి హామీ కూలీలతో మాట్లడారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపైన ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా బొత్స సత్యనారాయణను ఎం.పి అభ్యర్థిగా బెల్లాన చంద్రశేఖర్‌ను గెలిపించాలని కోరారు.

## ఎస్.కోటలో పురుషులపై మహిళల ఓటర్లే అధికం

శృంగవరపుకోట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

ఎస.కోట నియోజకవర్గంలో పురుషుల ఓటర్లపై మహిళల ఓటర్ల అధికంగా ఉన్నారు. గత 1999 నుంచి 2009 వరకు నియోజకవర్గంలో పురుషులపై మహిళా ఓటర్లు స్వల్ప సంఖ్యలో అధికంగా ఉండగా 2014, 2019, 2024లలో మహిళల ఓటర్ల సంఖ్య వేలల్లో పెరిగిది. ముందుగా 2014,2019లలో జరగిన ఎన్నికల్లో మహిళా ఓటర్ల సంఖ్యను పరిశీలిస్తే 2014లో నియోజకవర్గంలోని మొత్తం ఓట్లు 2,02,265 లక్షలు కాగా ఇందులో పురుషుల ఓటర్లు 99,275 వేలు, మహిళా ఓటర్లు 1,02,985 లక్షలు ఉన్నారు. పురుషులపై 3,710 వేల మంది మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు. ఇక 2019లో మొత్తం ఓట్లు 2,13,623 లక్షల కాగా ఇందులో పురుషుల ఓటర్లు, 1,04,125 లక్షలు, మహిళల ఓటర్లు 1,08,492 లక్షలు ఉన్నారు. పురుషులపై 4,307 వేల మంది మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు. మరి ప్రస్తుతం 2024లో మొత్తం ఓట్లు 2,22,475 లక్షల ఉండగా ఇందులో పురుషల ఓటర్లు 1,08,227 లక్షలు, వమిళల ఓటర్లు 1,13,240లక్షలు ఉన్నారు. ఇప్పుడు పురుషులపై దాదాపు ఆరు వేల వరకు మహిళా ఓటర్లు పెరిగారు. మొత్తం మీద గత 2014 నుంచి ప్రస్తుతం 2024 వరకు మహిళ ఓటర్ల సంఖ్య వేలల్లో మరింత పెరుగుతూ వచ్చారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో మహిళా మణులు ఎవరికి పట్టం కడతారో చూడాల్సిందే.

## ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షునిగా మీసాల

గరివిడి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



ఏపిటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షునిగా మీసాల వెంకటరమణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గరివిడి మండలం కె.పాలవలస ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న వెంకటరమణ రెండసారి జిల్లా గౌరవాధ్యక్షునిగా ఎంపికయ్యారు. కాగా అదనపు ప్రదాన కార్యదర్శిగా ఏ.వి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఎపిటిఎఫ్ బలోపేతమే ధ్యేయంగా పని చేస్తామని ఈ సందర్భంగా మీసాల స్పష్టం చేశారు. జిల్లా గౌరవాధ్యక్షులుగా వెంకటరమణ, అదనపు ప్రదాన కార్యదర్శిగా శ్రీనివాస్‌లు ఎన్నిక పట్ల ఆ యూనియన్ జాతీయ ఉపాధ్యక్షుడు వై.తస్యం, పి.జగన్నాథరావు, ఆర్.రాముడునాయుడు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
మందస బ్రాంచ్ (03121), శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్-532242

**ఋణగ్రహీత కొరకు డిమాండు నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు (ఇక మీదట "చట్టం"గా పరిగణించబడును)

1) ఋణగ్రహీత యొక్క పేరు మరియు చిరునామా : 1) మెస్సర్స్ శ్రీ సాయి సూర్య క్యాష్యూ ప్రాసెసింగ్, ప్రొప్రయిటర్ : శ్రీమతి టి. జయ లక్ష్మీ, సర్వే నెం.65-2ఇ, ఖాట నెం.459, భాదపల్లి గ్రామం మరియు పంచాయితీ, భాదపల్లి, మందస, శ్రీకాకుళం జిల్లా-532243.
2) శ్రీమతి తిమ్మల జయ లక్ష్మీ, భర్త. ఉమాపతి, నల్ల బొడ్డులు గ్రామం, భాదపల్లి మందస మండలం, శ్రీకాకుళం జిల్లా-532243.
హామీదారు : శ్రీ బొడ్డు ఉదయ్ కుమార్, తండ్రి. సూర్యనారాయణ, డి.నెం.6-61, సర్వే నెం.72/18, నల్ల బొడ్డులు గ్రామం, భాదపల్లి, మందస మండలం, శ్రీకాకుళం జిల్లా-532243.

2) లోన్ పేరు మరియు అకౌంట్ నెం. : CC HYP Loan A/c No.39267004139 & TL A/c No.39260969309

3) చెల్లించవలసిన బకాయి మొత్తము : తేది.30.12.2023 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.9,97,081/- (అక్షరాల తొమ్మిది లక్షల తొంభై ఏడు వేల ఎనభై ఒక్క రూపాయలు మాత్రమే) మరియు తేది.31.12.2023 నుండి తదుపరి వడ్డీతో కలిపి చెల్లించవలెను ఒప్పందపూర్వక వడ్డీ రేటుతోనూ మరియు సంబంధిత ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥వి కూడ పై బకాయి మొత్తముతో చెల్లించుటకు మీరు బాధ్యత వహింపవలెను.

4) డిమాండు నోటీసు తేది : 01.01.2024 ఎన్‌పిఏ తేది : 30.12.2023

5) తనఖా ఉంచబడిన స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-సి : భాగం-1 : (షెడ్యూలు బి) నందు చెప్పబడిన దస్తావేజుల నందు ఉన్న అన్ని తనఖా ఆస్తి అనగా, ప్రస్తుతము ఉన్న ఆస్తి, నిల్వలు, పుస్తక జమలు, ఇంకనూ రావలసినవి, వినియోగ స్టోర్స్, విడిభాగములుతో కలిపి ఉన్న మరియు తనఖా ఉంచబడిన చర ప్లాంటు & మిషనరీ మొదలగునవి.,
హైపోథికేషన్‌లో ఉన్న ప్లాంట్ & మిషనరీ, స్టాక్స్ మరియు రావలసిన బకాయిలు.
భాగం-2 : శ్రీకాకుళం మున్సిపాలిటీ, కాశీబుగ్గ ఎస్.ఆర్.ఓ, మందస మండలం, భాదపల్లి గ్రామం మరియు పంచాయితీ, సర్వే నెం.65/3ఇ వద్ద గల పట్టా నెం.459 నందు విస్తీర్ణం ఎకరా 0.12 సెంట్లు (0.48 హెక్టార్లు) లేదా 580.80 చ॥గ॥లులోని నిర్మించబడిన క్యాష్యూ ఫ్యాక్టరీ శ్రీమతి తిమ్మల జయలక్ష్మీ, భర్త. ఉమాపతి గారి పేరున ఉన్న రిజిష్టర్డ్ అమ్మకం డీడ్ నెం.1363/2019, తేది.17.04.2019 ప్రకారం హద్దులు : ఉత్తరం : హక్కుదారులు యొక్క భూమి, తూర్పు : రోడ్డు, దక్షిణం : బొడ్డు సింహాద్రి గారి భూమి, పడమర : హక్కుదారులు యొక్క భూమి.

పైన చెప్పబడిన ఋణగ్రహీతలు / హామీదారులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మందస బ్రాంచ్ (03121), శ్రీకాకుళం జిల్లా వారి నుండి ఋణ సౌకర్యములు పొంది ఉన్నారు. సదరు ఋణ సౌకర్యములు పైన పేర్కొన్న ఆస్తిని ఋణగ్రహీత హామీగా ఇచ్చియున్నారు. ఋణం యొక్క నియమ నిబంధనలననుసరించి సకాలంలో చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమ నిబంధనల ప్రకారము నిరర్థక ఖాతాగా పరిగణింపబడినది. బ్యాంకు వారు రిజిష్టర్ పోస్టు ద్వారా పంపించిన డిమాండు నోటీసులు తిరిగి వచ్చినందున / తిరుగు రశీదులపై ఋణగ్రహీత సంతకములు సరిగా లేనందున ఈ పత్రికా మూలకముగా మీకు మరల నోటీసు జారీ చేయడమగుచున్నది. కావున సదరు ఋణగ్రహీత పైన పేర్కొన్న మొత్తములను ఈ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంకు బకాయిలకు రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమైనది.

తేది : 30.04.2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : మందస స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మందస బ్రాంచ్

1-5pg10.qxd OK:1-5pg10.qxd 1/1/02 6:03 AM Page 1



# టి 20 టీమిండియా కెప్టెన్‌గా రోహిత్



## వైస్ కెప్టెన్‌గా హార్ధిక్ పాండ్యా
## పంత్ ఇన్, రాహుల్ ఔట్
## 15 మందితో జట్టును ప్రకటించిన బిసిసిఐ

**ఢిల్లీ:** వెస్టిండీస్, యూఎస్ వేదికగా జూన్ నుండి ప్రారంభమయ్యే ఇంటర్నేషనల్ టీ 20 ప్రపంచ కప్ టోర్నీ-2024లో పాల్గొనే టీమిండియా జట్టును భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ప్రకటించింది. రోహిత్ శర్మ నాయకత్వంలో జరుగనున్న ఈ మెగా టోర్నీ కోసం 15 మందితో కూడిన టీమిండియా జట్టు పేర్లను వెల్లడించింది. అహ్మదాబాద్ వేదికగా మంగళవారం జరిగిన సెలక్షన్ కమిటీ సమావేశంలో కమిటీ ఛైర్మన్ అజిత్ అగార్కర్ జట్టు పేర్లను ప్రకటించాడు. రోహిత్ శర్మ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. వైస్ కెప్టెన్‌గా హార్దిక్ పాండ్యా ఎంపికయ్యాడు. ఈ జట్టులో రిషబ్ పంత్, సంజు శాంసన్, యుజువేంద్ర చావల్, శుభమన్ గిల్ కూడా చోటు దక్కించుకున్నారు. అయితే కేఎల్ రాహుల్‌కు మాత్రం టీమిండియా జట్టులో స్థానం దక్కలేదు. కమిటీ ఛైర్మన్ ప్రకటించిన టీ 20లో పాల్గొనే టీమిండియా పూర్తి జట్టులో బ్యాట్స్‌మన్లుగా రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్‌లు, వికెట్ కీపర్‌గా రిషబ్ పంత్, సంజు శాంసన్, ఆల్ రౌండర్లుగా హార్దిక్ పాండ్య (వైస్ కెప్టెన్), శివమ్ దూబే, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్‌లు, బౌలర్లుగా కుల్దీప్ యాదవ్, యజ్వేంద్ర చాహల్, అర్షదీప్ సింగ్, జస్ప్రిత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్‌లు ఉన్నారు. ఈ సారి టీ 20 ప్రపంచ కప్‌కు యూఎస్, వెస్టిండీస్ వేదికగా జరగనున్నాయి. భారత్ తన తొలి మ్యాచ్‌ను జూన్ 5వ తేదీన ఐర్లాండ్‌తో ఆడ నుంది. ఇక ఈ మెగా టోర్నీ ప్రారంభ మ్యాచ్‌లో ఆ తిధ్య అమెరికాతో కెనడా తలపడనుంది. గ్రూప్ ఏలో ఉన్న భారత్-పాక్ జట్టు న్యూయార్క్ వేదికగా జూన్ 9వ తేదీన తలపడనున్నాయి. మొత్తంగా ఈ ప్రపంచ కప్ సిరీస్‌లో మొత్తం 20 జట్లు పోటీ పడనున్నాయి. అమెరికాలో 3, వెస్టిండీస్‌లో 6 వేదికల్లో మొత్తం 55 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఫైనల్ మ్యాచ్ జూన్ 29వ తేదీన నిర్వహించనున్నారు. కాగా అత్యంత ఉత్కంఠ భరితంగా సాగుతున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్, 17వ సీజను త్వరలో ముగియనుంది. ఈ నేపథ్యంలో మరో నెల రోజుల్లో ప్రారంభం కానున్న ఇంటర్నేషనల్ టీ 20 వరల్డ్ కప్ టోర్నీ-2024కి సంబంధించి క్రికెట్ అభిమానుల్లో ఫీవర్ మొదలైంది. ఇప్పుడు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) నిర్వహిస్తున్న ప్రపం కప్‌పై క్రికెట్ లవర్స్ ఫోకస్ అంతా మళ్లుతోంది. ఈ టీ 20లో పాల్గొనే టీమ్‌ను అన్ని దేశాల కంటే ముందు న్యూజిలాండ్ తమ జట్టును ప్రకటించింది. ఇక భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) కూడా టీమిండియా జట్టు కూర్పుపై ఇప్పటి వరకూ కసరత్తు చేసింది. ఈ నేపథ్యంలో బీసీసీఐ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ అహ్మదాబాద్ వేదికగా మంగళవారం భేటీ అయింది. ఇప్పటికే రోహిత్ శర్మకు టీమిండియా జట్టు కెప్టెన్సీని కట్టబెట్టే విషయంపై క్లారిటీ వచ్చింది. ప్రస్తుత ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో పర్‌ఫార్మెన్స్, ఫామ్ ఆధారంగా ప్లేయర్లను ఎంపిక చేసింది. ఈ నేపథ్యంలో టీ 20లో పాల్గొనేందుకు టీమిండియా జట్టును బీసీసీఐ మంగళవారం ప్రకటించింది.

# ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీకి పాక్ ఆతిథ్యం

## మూడు నగరాలను ఎంపిక చేసిన దాయాది దేశం



**దిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఛాంపియన్స్ ట్రోఫీ వేదికల విషయంలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. 2025లో జరగనున్న టోర్నీ కోసం ఆతిథ్యం ఇచ్చేందుకు ముందుకొచ్చింది. ఇందుకు గాను పాకిస్థాన్‌లోని లాహోర్, రావల్పిండి, కరాచీలను ఎంపిక చేసింది. ఈ టోర్నీకి సంబంధించి తమ షెడ్యూల్‌తో పాటు, ఈ నగరాల పేర్లను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్‌కు పంపించింది. ఈ నేపథ్యంలో ఐసీసీకి చెందిన భద్రతా విభాగం పాకిస్తాన్‌కు వచ్చి ప్రతిపాదిత మూడు వేదికలను పరిశీలించినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా వాళ్లు చేసిన ఏర్పాట్లను పర్యవేక్షించిన ఈ బృందం అందుకు ఓకె చెప్పినట్లు సమాచారం. కాగా పాకిస్థాన్ చివరిసారిగా 1996 ఐసీసీ వన్డే వరల్డ్ కప్‌నకు ఆతిథ్యం ఇచ్చింది. తదుపరి 2009 ఛాంపియన్స్ ట్రోఫీ, 2011 వరల్డ్ కప్ నిర్వహించే అవకాశం వచ్చింది. కానీ 2009లో లాహోర్‌లో శ్రీలంక ప్లేయర్లపై ఉగ్రదాడి జరగడం వల్ల భద్రతా కారణాల రీత్యా ఆ రెండు ఈవెంట్లను అక్కడి నుండి తరలించారు. చివరిసారిగా 2012-2013లో టీమిండియా పాకిస్థాన్ మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు జరిగాయి. ఆ సమయంలో పాకిస్థాన్ క్రికెట్ టీమ్ భారత్‌లో పర్యటించింది. కానీ ఆ తర్వాత ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఇరు దేశాల మధ్య సరిహద్దు, ఇతర సమస్యల కారణంగా భారత్, పాక్ జట్లు ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడటం లేదు. ఐసీసీ ఈవెంట్లలో మాత్రం తలపడుతున్నాయి. గత ఏడాది పాకిస్థాన్ వేదికగా జరగాల్సిన ఆసియా కప్‌ను కూడా హైబ్రిడ్ మోడల్‌లోనే నిర్వహించారు. టీమిండియాను పాకిస్థాన్‌ను పంపేందుకు భారత ప్రభుత్వం నిరాకరించడంతో మధ్య మార్గంగా హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించారు. అయితే 2025 మెగా టోర్నీ కోసం వేదికను మార్చడం లేదా గత ఆసియా కప్ స్టైల్‌లోనే హైబ్రిడ్ మోడల్‌ను ఏర్పాటు చేయడంపై ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయి. అలాగే భవిష్యత్‌లో పాకిస్థాన్‌తో ద్వైపాక్షిక సిరీస్‌లు కూడా జరిగ విషయమై దాదాపు దారులన్నీ మూసుకుపోయాయి. కనీసం ఛాంపియన్స్ ట్రోఫీ కోసం కూడా టీమిండియా పాకిస్థాన్ గడ్డకు వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. అవసరమైతే వేదిక మార్చడం లేదంటే హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించడమే మార్గమని భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు బావిస్తోంది. ఇదే సమయంలో భారత్, పాకిస్థాన్ మధ్య ఛాంపియన్స్ ట్రోఫీకి సబంధించిన మ్యాచ్‌లకు తమ దేశంలో వేదికలను ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే ఆస్ట్రేలియా ముందుకొచ్చింది. మరికొన్ని దేశాలు కూడా ఈ రెండు జట్ల మధ్య మ్యాచ్‌లు నిర్వహించేందుకు వీలుగా వేదికలు ఇచ్చేందుకు ఆసక్తి చూపడంతో త్వరలో వీటిపై బిసిసిఐ, పిసిబిలు ఒక నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నాయి.



# టాప్స్‌లోకి ఆర్చర్ దీపిక

**ఢిల్లీ:** రెండు రోజుల క్రితమే షాంఘై వేదికగా ముగిసిన ఆర్చరీ వరల్డ్ కప్ (గ్రూప్ స్టేజ్-1లో మహిళల వ్యక్తిగత రికర్వ్ ఈవెంట్‌లో రజతం గెలిజిన భారత్ సీనియర్ రికర్వ్ ఆర్చర్ దీపికా కుమారి టార్గెట్ ఒలింపిక్ పోడియం స్కీమ్ (టాప్స్)లో చోటు దక్కించుకుంది.

ఈ మేరకు దీనికి సంబంధించి కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఉన్న మిషన్ ఒలింపిక్ సెల్ (ఎంవోసీ) ఈ నిర్ణయం తీసుకుంది. గత ఏడాది బిడ్డకు జన్మ నివ్వడంతో ఆటకు దూరమైన దీపిక ఇటీవల దేశవాళీతో పాటు, అంతర్జాతీయ స్థాయిలోనూ రాణిస్తోంది. దీపికతో పాటు, మరో ఆర్చర్ మృణాల్ చౌహాన్, స్క్వాష్ ప్లేయర్లు అనంత్ సింగ్, అభయ్ సింగ్, వెలవన్ సెంధిల్ కుమార్‌ను టాప్స్‌లో చేర్చుతున్నట్లు ఎంవోసీ ఒక ప్రకటనలో తెలిపింది.



# థామస్ కప్ టోర్నీలో క్వార్టర్స్‌లోకి భారత్

**ఢిల్లీ:** థామస్ అండ్ ఉబర్ కప్ ఫైనల్స్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన భారత్ షట్లర్లు తమ జోరు కొనసాగిస్తున్నారు. చైనాలోని చెంగ్డూ వేదికగా జరుగుతున్న ఈ ఈ వెంట్‌లో భాగంగా భారత్ 5-0 తేడాతో ఇంగ్లండ్‌ను చిత్తుగా ఓడించింది. దీంతో క్వార్టర్స్‌లో బెర్త్ ఖరారు అయింది. ముగ్గురు సింగిల్స్ ఆటగాళ్ల హెచ్‌ఎస్ ప్రణయ్, కిడాంబి శ్రీకాంత్, కిరణ్ జార్జితో పాటు, డబుల్స్‌లో స్టార్ జోడీ సాత్విక్-చిరాగ్, అర్జున్-ధృవ్ వరుస విజయాలతో అదరగొట్టారు. మొదటి సింగిల్స్‌లో ప్రపంచ 9వ ర్యాంకర్ హెచ్‌ఎస్ ప్రణయ్ 21-15, 21-15 తేడాతో హ్యారీ హువాంగ్‌ను ఓడించి భారత్‌ను ఆధిక్యంలోకి తెచ్చాడు. ఆ తర్వాత డబుల్స్ జోడీ సాత్విక్-చిరాగ్ 21-17, 19-21, 21-15 తేడాతో ప్రపంచ 3వ ర్యాంకు జంట బెన్ లేన్-సీన్‌ను ఓడించింది. రెండో సింగిల్స్‌లో శ్రీకాంత్ 21-16, 21-19తో నదీమ్ దల్విపై వరుస సెట్లలో గెలిచి భారత్‌కు విజయాన్ని ఖాయం చేశాడ,. రెండో డబుల్స్‌లో అర్జున్-కపిల్ ద్వయం 21-17, 21-19 తేడాతో రోరీ ఈస్టన్-అలెక్స్ గ్రీన్‌పై గెలిచింది. ఇక ఆఖరి సింగిల్స్‌లో కిరణ్ జార్జి 21-18, 21-12 తేడాతో చమన్ చౌలన్‌ను ఓడించి ఇంగ్లండ్‌పై విజయాన్ని పరిపూర్ణం చేశాడు..

# వాణిజ్యం

# ధర పెరిగినా తగ్గని డిమాండ్!

## త్రైమాసికంలో 20% పెరుగుదల

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** బంగారం ధరలు పెరిగినా కొనుగోళ్లలో ఏమీ మార్పులు లేవు. మార్చితో ముగిసిన త్రైమాసికంలో దేశవ్యాప్తంగా పసిడి గిరారీ వార్షికప్రాతిపదికన 8శాతంపెరిగి 136.6 టన్నులకు చేరింది. బలమైన ఆర్థిక పరిస్థితులే అందుకు కారణమని ప్రపంచ స్వర్ణమండలి వెల్లడించింది. ఆర్బీఐ పెద్ద ఎత్తున కొనుగోలు చేయడం కూడా డిమాండ్ పుంజుకోవడానికి దోహదంచేసింది. జనవరి మార్చి త్రైమాసికంలో బంగారం డిమాండ్ విలువ పరంగా క్రితం ఏడాదితో పోలిస్తే 20శాతం పెరిగి 75,470 కోట్లకు చేరింది మొత్తం పసిడి గిరాకీలో ఆభరణాల వాటా 95.5 టన్నులు. ఇది వార్షికప్రాతిపదికన నాలుగుశాతం పెరిగింది. పెట్టుబడులకోసం కొనుగోలు చేసే బంగారం కడ్డీలు, నాణేలు ఇతరత్రా 19శాతం పుంజుకుని 41.1 టన్నులకు పెరిగింది. భారత్‌లో కొనసాగుతున్న బలమైన స్థూల ఆర్థిక వాతావరణమే బంగారు ఆభరణాల గిరాకీకి దోహదం చేసిందని ప్రపంచ పసిడి మండలి ఇండియా సిఇఒ సచిన్‌జైన్ తెలిపారు. మార్చిలో ధరలు ఒక్కసారిగా పెరగడంతో చివరిలో విక్రయాలు నెమ్మదించాయని వెల్లడించారు. ఈ ఏడాది మొత్తం బంగారం గిరాకీ 700 నుంచి 800 టన్నులకు చేరవచ్చని జైన్ అంచనా. 2023లో ఇది 747.5 టన్నులుగా ఉన్న సంగతి తెలిసిందే. సాధారణంగా పసిడి ధరలు తగ్గినపుడు భారత్,చైనా వంటి మార్కెట్లలో కొనుగోళ్లు పుంజుకుంటాయన్నారు. పాశ్చాత్య మార్కెట్‌లో మాత్రం ధరలు పెరిగినపుడు డిమాండ్ ఎగబాకుతుందని గుర్తుచేసారు. కానీ ఈ సారి ధోరణి అందుకు భిన్నంగా కనిపించిందని చెప్పారు. ఆభరణాలతో పాటు బంగారం బిసెనకట్లు, నాణేలు, ఈటీఎఫ్‌లకు గిరాకీ పెరిగిందని తెలిపారు. ఆర్‌బిఐబంగారం కొనుగోళ్లనుపెంచడం కూడా డిమాండ్ పుంజుకోవడానికి దోహదంచేసిన మరోకారణమని జైన్ అన్నారు. 2023 మొత్తంలో 16 టన్నులుకొను గోలు చేసిన కేంద్ర బ్యాంకు ఈసారి ఒక్కమార్చి త్రైమాసి కంలోనే 19 టన్ను లు కొన్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లోనూ దీన్ని కొనసాగిస్తామని ఆర్బీఐ తెలిపింది. విలువల పరంగా చూస్తే ఆభరణాల వాటా 15శాతం పెరిగి 52,750కోట్లకు చేరింది. పెట్టుబడుల వాటా 32శాతం పెరిగి 22,720 కోట్లకు చేరింది. మొత్తంగా కొనుగోళ్ల విలువ మార్చి త్రైమాసికంలో 20శాతం పెరిగి 75,470 కోట్లకు చేరింది. మరోవైపు భారత్‌లో బంగారం పునర్వినియోగం పదిశాతం పెరిగి 38.3 టన్నులకు చేరింది. మొత్తం 2024 తొలి మూడు నెలల వ్యవధిలో బంగారం దిగుమతులు 25శాతం పెరిగి 179.4 టన్నులకు చేరాయి. ఈ త్రైమాసికంలో పదిగ్రాముల సగటు ధర 55,247.20 రూపాయలుగా నమోదయింది.




# 49% క్షీణించిన ఇండియన్ ఆయిల్ నికరలాభం!

**ముంబయి, ఏప్రిల్ 30:** ప్రభుత్వరంగ సంస్థ అయిన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ నాలుగో త్రైమాసికంలో నికరలాభాలు 49శాతం క్షీణించాయి. మార్చి మాసాంతానికి ఉన్న త్రైమాసికంలో నికరలాభం 5148 కోట్లుగా నమోదయింది. వార్షిక పద్ధతిన చూస్తే నికరలాభం భారీగా క్షీణించిందనే చెప్పాలి. గత ఏడాది ఇదే త్రైమాసికంలో నికరలాభం 10,289.82 కోట్లుగా ఉంది. క్రమానుగతంగా చూస్తే నికరలాభం రానురాను 42.97శాతం మేర క్షీణించి 9029.56 కోట్లుగా ఉన్న గత త్రైమాసికం నుంచి కూడా క్షీణించింది. కంపెనీ రాబడులు కూడా 3.06శాతం క్షీణించాయి. 2,23,649.85 కోట్లుగా నమోదయింది. గత ఏడాది ఇదేకాలంలో 2,30,711.56 కోట్లు ఉన్న రాబడులు క్షీణించాయి. ఇక త్రైమాసికం వారీగా చూసినా రాబడులు 2,26,892.08 కోట్లుగా ఉంది. ఆ మొత్తం నుంచి కూడా క్షీణించినట్లు స్పష్టం అయింది. కంపెనీ మొత్తం రాబడులు 2,25,103.37 కోట్లుగా నమోదు చేసింది. గత ఏడాది ఇదే కాలంలో ఉన్న 2,31,989.60 కోట్లతో పోలిస్తే 2.96శాతం క్షీణించినట్లు తేలింది. త్రైమాసికం వారీగాచూస్తే 1.33శాతం క్షీణించి 2,28,160.31 కోట్లనుంచి కూడా తగ్గినట్లు తేలింది. మొత్తం ఆర్థిక సంవత్సరానికిగాను కంపెనీ నికరలాభం పెరిగింది. 326.15 శాతం పెరిగి 41,729.69 కోట్లుగా నమోదయింది. అదే గత ఏడాది మొత్తం నికరలాభం 9792.12 కోట్లుగా ఉంది. కంపెనీ రాబడులు 7.37శాతం క్షీణించి 8,81,235.45 కోట్లుగా ఉంది. అదే గత ఏడాది 9,51,409.94 కోట్లు అని కంపెనీ ప్రకటించిం ది. కంపెనీ మొత్తం రాబడులు 7.38శాతం క్షీణించి 8,85,078.30కోట్లకు తగ్గాయి అదే గతఏడాది 9,55,671.64 కోట్లుగా ఉన్న రాబడులు ఈ ఏడాది క్షీణించాయి. మంగళవారం ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ తాత్కాలిక డివిడెండ్ ప్రతి షేరుకు ఏడు రూపాయలు చొప్పున ప్రకటించింది. మార్కెట్లు ముగిసే సమయానికి కంపెనీ షేర్లు 168.85గా నడుస్తు న్నాయి.




# 1.7 బిలియన్ డాలర్లు ఇన్వెస్ట్ చేయనున్న సత్యనాదెళ్ల

**వాషింగ్టన్, ఏప్రిల్ 30:** మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్ల ఇండోనేసియా ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను అభివృద్ధి చేయడానికి 1.7 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టనున్నట్లు ప్రకటించారు. ఈ ఇన్వెస్ట్‌మెంట్‌తో కృత్రిమ మేధ, క్లౌడ్ కంప్యూ టింగ్‌లో కీలక మార్పులు తీసుకురాబోతున్నట్లు తెలిపారు. మంగళవారం సత్యనాదెళ్ల ఆర్చిపెలాగో సంస్థ అధ్యక్షుడు జాన్‌ప్లడ్‌తో సమావేశం తర్వాత ఈ వ్యాఖ్యలు చేశారు. ఇండోనేసియా ఆగ్నేయాసియాలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతోంది. దాదాపు 28 కోట్ల జనాభా కలిగిన ఈదేశంలో ఏఐ డేటా సెంటర్‌ల ఏర్పాటుకు డిమాండ్ పెరుగుతోందని నిపుణులు చెబుతు న్నారు. దాంతో కంపెనీ ఈ చర్యలకు సిద్ధమైనట్లు తెలిసింది. ఇండోనేసియా పర్యటనలో భాగంగా సత్యనాదెళ్ల జకార్తా అధ్యక్షుడువ జోకో విడోడోతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా సత్య మాట్లాడుతూ 'ఇండోనేసియాలో దాదాపు 1.7 బిలియన్ డాలర్లతో డేటా సెంటర్లు, ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఏర్పాటు చేయబోతున్నాం. తరువాతి తరం ఏఐ మౌలిక సదుపాయాలు భవిష్యత్తులో ఎంతో ఉపయోగ పడనున్నాయి. ఇండోనేసియాలోని ప్రతి సంస్థ లార్జ్ ఏఐను సద్వినియోగం చేసుకోవా లి. సమీపభవిష్యత్తులో సంస్థ వేలమందికి ఏఐ శిక్షణ ఇవ్వబోతుంది. 2025 నాటికి ఏసియా ప్రాంతం లో దాదాపు 2.5 మిలియన్ల మందికి ఇందులో శిక్షణ ఇవ్వబోతున్నాం' అని అన్నారు. గ్లోబల్ కన్సల్టింగ్ సంస్థ కెర్నీ చేసిన పరిశోధన లో 2030 నాటికి ఆగ్నేయాసియా జిడిపిలో ఏఐ ద్వారా ఒక లక్ష కోట్ల డాలర్లు సమకూరుతాయని అంచనా వేసింది. ఆపిల్ సిఇఒ టిమ్ కుక్ ఇటీవల ఇండోనేసియా అధ్యక్షుడు జోకో విడోడోతో సమావేశమైన విషయం విదితమే. ఆ దేశంలో తయారీ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆపిల్ దృష్టిసారిస్తోందని టిమ్ చెప్పారు.




# మస్క్ సంపద రూ.3 లక్షల కోట్లు హైజంప్

**వాషింగ్టన్, ఏప్రిల్ 30:** టెస్లా, స్పేస్ఎక్స్ అధినేత, బిలియనీర్ ఎలాన్ మస్క్ సంపద ఇటీవల గణనీయంగా పెరిగింది. గత ఐదు ట్రేడింగ్ సెషన్లలో ఆయన వాటాల విలువ 37.3 బిలియన్ డాలర్లు పెరిగింది. 2022 మార్చి తర్వాత ఒక వారం వ్యవధిలో ఆయన ఈ స్థాయిలో లబ్ధిపొందడం తొలిసారి. 2020, 2021లో భారీగాపెరిగిన ఆయన సంపద ట్విట్టర్ కొనుగోలు తర్వాత ఒక దశలో క్రమంగా క్షీణించిన విషయం విదితమే. సోమవారం టెస్లా షేర్లు భారీగా పుంజుకున్నాయి. చైనాలో 'ఫుల్ సెల్ఫ్ డ్రైవింగ్' సిస్టమ్ ను అమలు చేసేందుకు సూత్రప్రాయ ఆమోదం లభించిందనే వార్తలు షేర్ల ర్యాలీకి దోహదం చేశాయి. అలాగే త్వరలో అందుబాటు ధరలో కారును తీసుకురానున్నామనే ప్రకటన కూడా దన్నుగా నిలిచింది. సోమవారం ఒక్క సెషన్‌లోనే మస్క్ సంపద 18.5 బిలియన్ డాలర్లు పెరిగింది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ సూచీలోని ఏ సంపన్నుడికైనా ఇది 13వ అతిపెద్ద మార్కెట్ ఆధారిత రోజువారీ లాభం. మస్క్ ప్రస్తుతం 202 బిలియన్ డాలర్లతో అత్యధిక సంపద కలిగిన మూడో వ్యక్తిగా కొనసాగుతున్నారు. బెర్నార్డ్ ఆర్నాల్ట్ 217 బిలియన్ డాలర్లు, జెఫ్ బెజోస్ 203 బిలియన్ డాలర్లు వరుసగా తొలి, ద్వితీయ స్థానంలో ఉన్నారు. మస్క్ సంపదలో అత్యధిక భాగం టెస్లా, స్పేస్ఎక్స్, ఎక్స్ షేర్ల రూపంలో ఉంది. తాజా ర్యాలీకి ముందు వరకు టెస్లా షేర్లు ఈ యేడాది నష్టాల్లో కొనసాగుతూ వచ్చాయి. విక్రయాలు కుంగడం, ధరలు తగ్గించడం ప్రతికూల ప్రభావం చూపింది. అయితే స్పేస్ఎక్స్ వాటాలు మాత్రం 2022 మధ్య నుంచి 2023 పూర్తయ్యే నాటికి 40శాతానికిపైగా పుంజుకున్నాయి.



# చివరి అరగంటలో క్షీణించిన సూచీలు

**ముంబై, ఏప్రిల్ 30:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో ఉదయం రాణించిన సూచీలు, గరిష్టాల వద్ద ఇన్వెస్టర్లు అమ్మకాలకు దిగడంతో ఆఖర్లో నష్టాల్లోకి జారుకున్నాయి. ముఖ్యంగా చివరి అరగంలో సూచీలు ఒక్కసారిగా భారీగా కుదుపునకు లోనయ్యాయి. దీంతోఇంట్రాడేలో 22,783.35 పాయింట్ల వద్ద సరికొత్తగరిష్టాలకు చేరుకున్న నిఫ్టీ మళ్లీ 22,600 స్థాయికి చేరిం ది. ఉదయం సెన్సెక్స్ 74,800 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. దాదాపు రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 75,111.39 పాయింట్ల వద్ద గరిష్టాలకు చేరిన సూచీ, తర్వాత కుదేలైంది. చివరికి సెన్సెక్స్ 188.50 పాయింట్లు క్షీణించి 74,482.78 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 38.55 పాయింట్లు నష్టపోయి 22,604.85 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.43గా ఉంది. మహీంద్రా అండ్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇండస్ ఇండ్ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టెక్ మహీంద్రా, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా స్టీల్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, సన్‌ఫార్మా వంటి షేర్లు ముఖ్యంగా నష్టపోయాయి.



# ఎమ్‌ఫోర్స్ ఆటోటెక్ లిస్టింగ్ భేష్

**ముంబై, ఏప్రిల్ 30:** ఎమ్‌ఫోర్స్ ఆటోటెక్ షేర్లు 90శాతం లాభంతో రూ.186.20 వద్ద బలమైన జాబితాను మంగళవారం నమోదు చేసింది. వాస్తవానికి కంపెనీ ఇష్యూ సమయంలో ఇన్వెస్టర్లు ఒక్కో షేరుకు రూ.98 ధరకు కొనుగోలు చేశారు. దేశంలోని రిటైల్ ఇన్వెస్టర్ల పెట్టుబడి కోసం ఐపిఒ ఏప్రిల్ 23 నుంచి ఏప్రిల్ 25 వరకు తెరచి ఉన్న విషయం విదితమే. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.53.90 కోట్లను సమీకరించింది. లిస్టింగ్ తర్వా త ఎమ్‌ఫోర్స్ ఆటోటెక్ షేర్లు 5శాతం ఎగువ సర్క్యూట్‌తో రూ.195.51కి చేరా యి. ఆటోటెక్ షేర్లు లిస్టింగ్ రోజునే పెట్టుబడిదారుల డబ్బును రెట్టింపు చేశాయి. ఐపిఒలో పాల్గొని షేర్లను పొందిన ఇన్వెస్టర్లు తొలిరోజే ఒక్కో షేరుపై ఏకంగా రూ.97.51 భారీలాభాన్ని ఆదాయంగా పొందారు. తాజా ఐపిఒకి ముందు కంపెనీలో 100శాతంగా ఉన్న ప్రమోటర్ల వాటా ప్రస్తుతం 73.17శాతానికి పరిమితమైంది. ఐపిఒ పై మొత్తం 364.37 రెట్లు బెట్టింగ్‌లు జరిగాయి. కంపెనీ ఐపిఒలో రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 267.62 రెట్లు, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కోటా 861.98 రెట్లు, క్వాలిఫైడ్ ఇనిస్టిట్యూషనల్ బయ్యర్స్ విభాగంలో 160.58 రెట్లు బెట్టింగ్ జరిగాయి. రిటైల్ పెట్టుబడిదారులు కంపెనీ ఐపిఒ ఒక లాట్‌కు 1200 షేర్లను లాట్ పరిమాణంగా నిర్ణయించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.